12-09Pg1exHMNWJQEVK.qxd:12-09Pg1exHMNWJQEVK.qxd 1/1/02 6:53 AM Page 1

వారంతపు అనుబంధం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

శ్రీకాకుళం

భారత్, మారిషస్ మధ్య దృఢమైన ద్వైపాక్షిక బంధం
అమెరికాలో ఉధృతంగా 'కిస్సింగ్ బగ్' 5

: fb.com/vaartha Digital

Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

12-9-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 222 పేజీలు: 16 వెల: 6.50

## పెండింగ్ బిల్లుల ఆమోదంపై ఇంకా సస్పెన్స్



### తీర్పు రిజర్వు చేసిన 'సుప్రీం'!

**రాష్ట్రపతి, గవర్నర్ల వ్యవహారంపై 10 రోజులపాటు సాగిన విచారణలు**

**సుప్రీం తీర్పుకోసం పలురాష్ట్రాలు ఉత్కంఠతో ఎదురుచూపు**

**భవిష్యత్తులో అనుసరించే మార్గదర్శకాలపై సుప్రీం ఏం చెప్పబోతోంది!**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11:** పెండింగ్ బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణీత సమయం లోపు ఆమోదం తెలపాలంటూ జరిగిన విచారణపై సుప్రీంకోర్టు తన తీర్పును గురువారం రిజర్వ్ చేసింది. ఈ అంశంపై దాదాపు 10 రోజులపాటు సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. అనంతరం ఈ కేసులో తుది తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటించింది. రాష్ట్రపతి కానీ, గవర్నర్లు కానీ బిల్లులు ఆమోదించకుండా పెండింగ్‌లో పెడితే ఆటోమెటిక్‌గా మూడు నెలల తర్వాత అవి ఆమోదం పొందినట్లేనంటూ గతంలో సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇక ఈ

>>2


# అంచనాలు అందుకోండి

## ప్రభుత్వ విజయాల్లో కలెక్టర్లు కీలకం

### మానవీయకోణంతో పనిచేయండి

### 12 జిల్లాలకు కొత్త కలెక్టర్ల నియామకం

### వారితో విసిలో మాట్లాడిన సిఎం చంద్రబాబు



గురువారం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ విజయాల్లో కలెక్టర్లే కీలకం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో 12 జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించారు. ఈ సందర్భంగా అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిఎం మాట్లాడారు. సమర్థవంతమైన పాలన అందించే విషయంలో వారికి దిశా నిర్ధేశం చేశారు. 360 డిగ్రీల్లో పనితీరు పరిశీలించి మీకు కలెక్టర్లుగా అవకాశం ఇచ్చాను...నా ఆలోచనలు, అంచనాలు అందుకోండి...బెస్ట్ పెర్ఫామెన్స్ ఇవ్వండి అని సిఎం సూచించారు. సిఎం అంటే కామన్ మ్యాన్ అని నేను చెపుతున్నా.. మీరూ అదేపాటించండి.. ప్రజలకు అందుబాటులో ఉండండి.. నిత్యంవారితో మమేకం అవ్వండి... అన్నింటికీ రూల్స్ కాదు... మానవీయ కోణంలో పనిచేయండి. అప్పుడే మీకు, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది అని సిఎం అన్నారు.

**ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చాలి**

కలెక్టర్లుగా పోస్టింగులు ఇస్తున్న సందర్భంగా సిఎం మాట్లాడుతూ" నేను 1995లో మొదటి సారి సిఎం అయ్యాను. 30 ఏళ్లలో 15 యేళ్లు సిఎంగా ఉన్నాను. ఎంతో మంది అధికారులను నియమించాను. చాలా మందితో పనిచేయించుకున్నాను. అయితే ఈ సారి కలెక్టర్లకు పోస్టింగ్‌ల విషయంలో మరింత గట్టి కసరత్తు నిర్వహించాను. గతంలో ఎప్పుడూ ఇంత కసరత్తు చేయలేదు. దీనికి కారణంఉంది. అనేక సమస్యల మధ్య ఏడాది క్రితం మనం పాలన ప్రారంభించాం. ప్రజలు మాపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. వాటిని తీర్చాల్సిన అవసరం ఉంది. ఈ క్రమంలో ఇప్పటికే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. వీటిని మరింత వేగంగా ముందుకు తీసుకువెళ్లాల్సి ఉంది. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే కలెక్టర్లే కీలకం. మీపనితీరే ప్రభుత్వానికి విజయాలను తెచ్చి పెడుతుంది. 1995లో

>>2



డెహ్రాడూన్‌లో వరదబాధితులతో ప్రధాని మోడీ

## వరద బాధిత ఉత్తరాఖండ్‌కు రూ.1200 కోట్ల తక్షణసాయం: ప్రధాని మోడీ

**డెహ్రాడూన్, సెప్టెంబరు 11:** వరదలు, భారీ వర్షాలతో అతలాకుతలం అయిన ఉత్తరాఖండ్ రాష్ట్రానికి తక్షణ ఉపశమనంగా రూ.1200 కోట్లు ఆర్థికసాయం అందిస్తామని ప్రధాని నరేంద్రమోడీరాష్ట్ర ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు. కుండపోత వర్షాలు, కొండచరియలు విరిగిపడటం, ఆపై వరదలతో అతలాకుతలం అయిన రాష్ట్రాన్ని అన్నివిదాలా ఆదుకుంటామని చెప్పారు. ఇందుకోసం ప్రధానిమోడీ మరణించిన కుటుంబాలకు రూ.2 లక్షలు, తీవ్ర గాయాలపాలయిన వారికి ఒక్కొక్కరికీ 50 వేల వంతున పరిహారం అందించనున్నట్లు తెలిపారు.



గురువారం తిరుమలలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలమ్మకి స్వాగతం పలుకుతున్న టిటిడి అధికారులు

## తిరుమలలో కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్

### నేటి ఉదయం అభిషేకసేవ దర్శనం

**తిరుమల,సెప్టెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సు లందుకోవడానికి కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ గురువారం సాయంత్రం ఇక్కడకు చేరుకున్నారు. ఆమెకు పద్మావతి అతిధిగృహాల ప్రాంతంలో టిటిడి అదనపు ఇఒ. చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ మురళీకృష్ణ పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. కాగా నేటి ఉదయం స్వామివారి అభిషేకసేవలో పాల్గొని శ్రీవారిని దర్శించుకోనున్నారు. రెండురోజుల తిరుపతి,తిరుమల పర్యటనకోసం ఆమె గురువారం మధ్యాహ్నం తిరుపతికి విచ్చేశారు. రాష్ట్రమంత్రి పయ్యావుల కేశవ్, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ స్వాగతం పలికారు.

# విషజ్వరాలతో విలవిల

### ఎన్టీఆర్ జిల్లాలో ఇద్దరు మహిళలు మృతి



అర్బన్ ఆస్పత్రిలో రోగులను పరామర్శిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

**విజయవాడ,సెప్టెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** డయేరియా, విష జ్వారాలతో ఎన్టీఆర్ జిల్లాలో ఇద్దరు మహిళలు మరణించారు. విజయవాడలో డయేరియా ప్రబలి ఒకరు మరణించారు, సుమారు 50 మంది వరకు వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు..విరోచనాలు, వాంతులతో బాధపడుతున్న విజయవాడ న్యూ రాజరాజేశ్వరి పేటకు చెందిన శ్రీరామ నాగమణి (61) ప్రభుత్వాస్పత్రిలో చేరారు. చికిత్స పొందుతూ మరణించారు. అతిసార బారిన పడిన సుమారు 50 మంది వరకు విజయవాడ ప్రభుత్వాస్పత్రి, వివిధ అర్బన్ హెల్త్ సెంటర్లలో చికిత్స పొందుతున్నారు. రాజరాజేశ్వరిపేటలో నమోదు ప్రబలుతున్న డయేరియా కేసుల నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ పలు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం 41 మందికి చికిత్స అందిస్తున్నామని, అందరి పరిస్థితి నిలకడగా

>>2



### తురకపాలెంలో వైద్యనిపుణుల బృందం

## సమగ్ర పరిశీలన

**గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి వెల్లడి**

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 11:** గుంటూరు గ్రామీణ మండలం తురకపాలెం గ్రామంలో వైద్యారోగ్య పరిస్థితిని జాతీయ వ్యాధుల నియంత్రణ కేంద్రం(ఎన్ సీ డీ సీ) ఎన్ సీ డీ సీ సంయుక్త సంచాలకులు డా. హేమలత, డా. ప్రవీణ్ నేతృత్వంలోని నిపుణుల బృందం సమగ్ర పరిశీలన గురువారం కొనసాగిందని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ తెలిపారు. గుంటూరు మెడికల్ కళాశాలలోని ఎస్ పీ ఎం బృందం మరియు ప్రైవేటు ఆసుపత్రులలోని ఇన్ఫెక్షన్స్ వ్యాధుల నిపుణులు మరణకారణాలపై విశ్లేషణ కొనసాగుతుందన్నారు. గుంటూరు సమగ్ర ఆసుపత్రి నిపుణులైన వైద్యులు రోగులకు వీశి సెషన్లు నిర్వహించి, మందులు ఇతర పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. వ్యక్తిగత శుభ్రత, పరిసరాల శుభ్రత, సురక్షిత ఆహార అలవాట్లపై అవగాహన కార్యక్రమాలు వైద్యారోగ్యశాఖ అధికారులు విస్తృతంగా నిర్వహిస్తున్నారన్నారు. వైద్యరోగ్య శాఖ రాష్ట్ర స్థాయి నిపుణుల కమిటీ గ్రామ ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షిస్తూ అసాధారణ మరణాలపై విచారణ

>>2

# ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు



### పురోగమనంలో పారిశ్రామిక అభివృద్ధి

### రూ.11 లక్షల కోట్ల పెట్టుబడులు ఖరారు: మంత్రి భరత్

**విజయవాడ,సెప్టెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రధాన ప్రతి పక్షం ఎన్ని అడ్డంకులు సృష్టించినా సరే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగ అవకాశాలను కల్పించి తీరుతామని పరిశ్రమలు, వాణిజ్యం.ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ స్పష్టం చేశారు. గురువారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం అన్నిరంగాల్లో సమగ్రాభివృద్ధి చెందుతున్నదన్నారు. గత ప్రభుత్వ హయాంలో తిరోగమనంలో ఉన్న పారిశ్రామిక అభివృద్ధి నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నేతృత్వంలో పురోగమనంలో ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రే మన రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్నందున, ఆయన మీద ఉన్న విశ్వాసంతో ప్రభుత్వం ఏర్పడి కేవలం 15 మాసాల కాల వ్యవధిలోనే దాదాపు రూ.11 లక్షల కోట్ల పెట్టుబడులు ఖరారు అయ్యాయన్నారు. అయితే రాష్ట్రంలో జరుగుచున్న పారిశ్రామిక పురోగమనాన్ని ఓర్వలేని ప్రధాన ప్రతి పక్షం తప్పుడు కథనాలతో విషం చిమ్ముతున్నదన్నారు. ఏ పరిశ్రమకు అయినా భూమిని కేటాయించే విషయంలో ప్రభుత్వం ఎంతో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ ఎన్నో స్థాయిల్లో వెరిఫికేషన్లు అయిన తదుపరి మాత్రమే ఆ భూమికి సేల్ అగ్రిమెంట్ చేయడం జరుగుతుందన్నారు. పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన విషయంలో ప్రభుత్వం నిర్ధేశించిన నిబంధలను నెరవేర్చిన తదుపరే సేల్ డీడ్

>>2

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్‌న 10 మంది నక్సల్స్ హతం

**కేంద్రకమిటీ సభ్యుడు మనోజ్ మృతి**



కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రత బలగాలు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని గరియాబాద్, సుక్మా జిల్లాల సరిహద్దు దండకారణ్యంలోని ధానా మలేవాహి ప్రాంతంలో గురువారం ఉదయం 10.30 గంటల ప్రాంతంలో ఆపరేషన్ కగార్‌లో భాగంగా భద్రత బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు తారాస పడడంతో ఇరు వర్గాల మధ్య ఒక్కసారిగా ఎదురుకాల్పులు చోటు చేసుకున్నట్లు చత్తీస్‌ఘడ్ సుక్మాజిల్లా పోలీస్ అధికారులు వెల్లడించారు. ఈ భీకర భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మోడం బాలకృష్ణ అలియాస్ మనోజ్ మృతి చెందినట్లు తెలుస్తుంది. ఈయనతో పాటు ఈ ఎన్‌కౌంటర్‌లో మరో 10మంది మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. మరోపక్క సత్తర్ వంతెన ప్రాంతంలో 800 మీటర్ల ముందు నక్సలైట్లు అమర్చిన మందు పాతరలను గుర్తించిన భద్రత బలగాలు ఆ ఎల్‌ఈడి మందు పాతర పేళడంతో సెర్చ్ అపరేషన్‌లో ఉన్న భద్రత బలగాల ఇన్‌స్పెక్టర్ దివాన్‌సింగ్ గుర్జార్,

>>2



### నేపాల్ తాత్కాలిక ప్రధానిగా

## కుల్మన్ ఘీసింగ్!

**హింసాకాండ నుంచి తెప్పరిల్లుతున్న జనం**

**కఠ్మాండూ, సెప్టెంబరు 11:** రాజకీయ అస్థిరతలో కూరుకుపోయిన నేపాల్‌కు తాత్కాలిక ప్రధానిగా కుల్మన్ ఘీసింగ్ బాధ్యతలు తీసుకోకున్నట్లు తెలుస్తోంది. ఆయన పేరును జన్-జడ్ ప్రతిపాదించగా.. అన్ని వర్గాల నుంచి ఆమోదం లభించినట్లు సమాచారం. మారికాసేపట్లో ఈ నియామకంపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. నేపాల్‌లో తాత్కాలిక ప్రభుత్వాధినేత రేసులో మాజీ చీఫ్ జస్టిస్ సుశీల కర్కి, కాఠ్మాండూ మేయర్ బాలేంద్ర షా, విద్యుత్ బోర్డు మాజీ ఎండి కుల్మన్ ఘీసింగ్ పేర్లు వినిపించాయి. ఇందులో కర్కి నేపాల్ అత్యున్నత న్యాయస్థానానికి సిజెగా పనిచేసిన ఏకైక మహిళ కావడం విశేషం. ఇక బాలేంద్ర షా.. బెంగళూరులో ఉన్నత విద్యను అభ్యసించారు. తాత్కాలిక నేత ఎంపికలో అధ్యక్షుడికి,జెన్-జెడ్‌కు సహకరిస్తామని నేపాలీ కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన

>>2



నేపాల్ నుండి ఎపికి ప్రత్యేక విమానంలో బయలుదేరిన తెలుగు వారు

### నేపాల్‌లోని ఎపి వాసుల

# తరలింపు వేగిరం

**ఇప్పటికి సురక్షితంగా భారత్ చేరుకున్న 22 మంది**

**ప్రత్యేక విమానంలో మరో 12 మంది తరలింపు**

### రెండో రోజు సమీక్ష చేసిన మంత్రి లోకేష్

**విజయవాడ,సెప్టెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** నేపాల్‌లోని తెలుగువారినందరిని తమతమ స్వస్థలాలకు చేర్చేందుకు చేపట్టిన కార్యచరణ మంచి ఫలితాలను ఇస్తోందని ఏపీ మానవ వనరుల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు.ఇప్పటికే అక్కడ చిక్కుకున్న తెలుగువారిని స్దానికంగానే సురక్షిత ప్రాంతాల్లో ఉంచామన్నారు.వారందరిని ఖట్మాండునుంచి విమానాల్లో విశాఖ,విజయవాడ చేరుస్తున్నామన్నారు.రేపటి కల్లా వారందరిని వారి స్వస్ధలాలకు చేర్చాలనే లక్ష్యంతో ఉన్నామన్నారు. నేపాల్ లో చిక్కుకున్న ఏపీ వాసులను సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడంపై ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా గురువారం రెండో రోజు మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో సమీక్షలో పాల్గొన్న హోంమంత్రి అనిత, మంత్రులు కందుల దుర్గేష్, కొండపల్లి శ్రీనివాస్, ఇతర ఉన్నతాధికారులుపరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశంఇప్పటికే ఖాట్మండూ

>>2



ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ వద్ద సమీక్ష నిర్వహించిన మంత్రులు లోకేష్, దుర్గేష్

### నర్రెడ్డి సునీల్ రెడ్డి కంపెనీల్లో


# 'సిట్' సోదాలు

**విజయవాడ,సెప్టెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ లిక్కర్ స్కాంలో సిట్ అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సన్నిహితుడైన నర్రెడ్డి సునీల్ రెడ్డి కంపెనీల్లో సిట్ అధికారులు సోదాలు చేస్తున్నారు. సునీల్ రెడ్డికి చెందిన పదికంపెనీల్లో సోదాలు జరుగుతున్నాయి. పది కంపెనీలకు గానూ ఐదు కార్యాలయాల్లో సిట్ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. హైదరాబాద్, విశాఖపట్నంల్లోని ఐదు కార్యాలయాల్లో సోదాలు నిర్వహిస్తున్నారు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్3 స్నేహ హౌస్, బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 2 సాగర్ సొసైటీ, కాటేదాన్ రాజేందర్ నగర్, ఖైరతాబాద్ కమలాపురి కాలనీ ఫేజ్ వన్‌లో ఉన్న కార్యాలయాల్లో సోదాలు చేస్తున్నారు. వాల్తేర్‌రోడ్ వెస్ట్‌వింగ్ విశాఖపట్నంలో ఉన్న మరో కార్యాలయంలో సోదాలు జరుగుతున్నాయి. హైదరాబాద్ విశాఖపట్నంల్లో ఏక కాలంలో సోదాలు నిర్వహిస్తున్నారు సిట్ అధికారులు హైదరాబాద్‌లోని 8 కంపెనీలకు గానూ 4 కార్యాలయాలు, విశాఖపట్నంలోని రెండు కంపెనీల్లో ఒక కార్యాలయం ఏర్పాటు చేసుకున్నారు సునీల్ రెడ్డి.ఆర్ ఆర్ గ్లోబల్ ఎంటర్ ప్రైజెస్, గ్రీన్ స్మార్ట్ ఇన్‌ఫ్రా కాన్, గ్రీన్ టెక్ ఇంజనీరింగ్

>>2

12-09pg2exHMNWJQE.qxd:12-09pg2exHMNWJQE.qxd 1/1/02 7:01 AM Page 1





బెంగళూరులో గురువారం జరిగిన పార్లమెంటరీ అసోసియేషన్ 11వ సమావేశంలో పాల్గొన్న అనంతరం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ డిప్యూటీ స్పీకర్ హరివంశ్, సిఎం సిద్దరామయ్య

## బిల్లుల ఆమోదంపై ఇంకా సస్పెన్స్!

>> తీర్పులోని అంశాలపై ఉన్నత న్యాయస్థానం రిఫరెన్స్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోరిన విషయం విదితమే. అయితే గతంలో తమిళనాడు కేసులో గవర్నర్లు నిరవధికంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచే అధికారం లేదని.. నిర్దిష్ట సమయంలోగా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇక ప్రస్తుతం ఈ తీర్పు ప్రకారం కోర్టు నిజంగా అలాంటి టైమ్ లైన్‌లు విధించే అధికారాన్ని కలిగి ఉందా?, గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలు న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయా? అనే అంశాలపై విస్తృత చర్చ జరిగింది. వాదనల సందర్భంగా కేంద్రం తరఫు న్యాయవాది ఇలాంటి సమయ పరిమితులు విధించడం రాజ్యాంగ సమతుల్యతను దెబ్బ తీయవచ్చని సుప్రీంకోర్టు ధర్మాసనం ఎదుట వాదించారు. అలాగే తమిళనాడు, కేరళ, పంజాబ్ తదితర రాష్ట్రాలు మాత్రం ప్రజాస్వామ్య దేశంలో బాధ్యతగా గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలకు సమయం అవసరమని స్పష్టం చేశాయి. అయితే ఈ తుది తీర్పులో మాత్రం సుప్రీంకోర్టు.. గవర్నర్, రాష్ట్రపతి అధికారాలపై క్లారిటీ ఇవ్వడమే కాకుండా.. ఈ తరహా బిల్లులు నిలిపివేతపై భవిష్యత్తులో అనుసరించాల్సిన మార్గదర్శకాలపైనా స్పష్టతనిచ్చే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఈ అంశం దేశంలో తీవ్ర చర్చనీయాంశమైంది. అలాంటి వేళ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ అంశంపై ఎలాంటి తీర్పు వెలువరించనుందనే అంశంపై కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఏలుబడిలోని రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్కంఠతతో చూస్తున్నాయనే చర్చ సాగుతోంది.

## సమగ్ర పరిశీలన

>> కొనసాగుతుందన్నారు. ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ లు ఇళ్లను సందర్శించి సేకరించిన 103 రక్తనమూనాలలో ద్వివిళీ - 23, లీళిళీతి - 1, లీళీళీతి - 4, ప్రొసెస్లో - 6, నెగటివ్ - 69 ఉన్నాయన్నారు. మెలియోడోసిస్ అనుమానిత కేసులలో ప్రస్తుతం 5 మంది రోగులు ఆసుపత్రిలో చేరి ఉన్నారని . వీరి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని, నిపుణులైన వైద్యులు నిరంతర పర్యవేక్షణలో చికిత్స జరుగుతుందని, అవసరమైన మందులు అందిస్తున్నారన్నారు. జిల్లా పంచాయితీ శాఖ ఆధ్వర్యంలో గురువారం గ్రామంలో 22 మంది మునిసిపల్ శానిటరీ కార్మికులు, ఒక శానిటరీ సూపర్వైజర్ పర్యవేక్షణలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. 22 కీమీ రహదారులు శుభ్రపరచారని, 9 ఆహార శిబిరాల వద్ద పారిశుధ్ధ్య పనులు నిర్వహించారన్నారు. ట్రాక్టర్లు, జెసీబీ సహాయంతో కాలువలలో పూడిక తీత, జెసీబీ సహాయంతో చెత్త తొలగిస్తున్నారన్నారు. ఆర్ డబ్ల్యూ ఎస్ ఆధ్వర్యంలో గ్రామంలో 4,000 లీటర్ల సామర్థం గల 27 ట్యాంకర్లు 4000 సామర్థం, 3 ట్యాంకర్లు 12,000 సామర్థం తో త్రాగునీటిని సరఫరా చేస్తున్నారని, అదనంగా గ్రామస్తులకు 549 వాటర్ క్యానులు సరఫరా చేస్తున్నారన్నారు. గ్రామంలో బుధవారం రాత్రి భోజనం 3,066 మందికి ,గురువారం ఉదయం అల్పాహారం 3189మందికి, మధ్యాహ్న భోజనం 3,321 మందికి అందించడం జరిగిందన్నారు.

## 10 మంది నక్సల్స్ హతం

>> కానిస్టేబుల్ ఆలం మునేష్‌లు తీవ్ర గాయాలపాలవడంతో వారిని హుటాహుటిన విమానంలో రాయపూర్ ఆసుపత్రికి తరలించారు. ఎన్‌కౌంటర్ మృతుల్లో తెలంగాణ ప్రాంతానికి చెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మోడం బాలకృష్ణకు సంబంధించిన మరిన్ని పూర్తి వివరాలు తెలియవల్సి ఉందని, సుక్మాజిల్లా పోలీసులు వెల్లడించారు. ఒక్కసారిగా చత్తీస్‌ఘడ్ దండకారణ్యంలో పచ్చటి చెట్ల ఆకులపై రక్తపు మరకలు మరోసారి ఎర్రవనంగా మార్చాయి. ఇప్పటికే కొంతకాలంగా కాల్పుల మోతలతో అట్టుడుకిపోయిన దండకారణ్యం రెండు మాసాలుగా పడుతున్న వర్షాలతో అభయారణ్యం ఒక్కసారిగా పచ్చటి చీర పర్చినట్లుగా మారిపోయింది. దండకారణ్యంలో పగలు, రేయి బేధంలేకుండా భద్రత బలగాలు ఇంక చెట్టు, పుట్ట శోదిస్తునే ఉన్నారు. కొద్ది రోజుల క్రితం బీజాపూర్‌లోని నేషనల్ పార్క్‌లో జరిగిన ఆపరేషన్‌లో పదుల సంఖ్యలో మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఇది జరిగిన కొద్ది రోజులకే తిరిగి కేంద్ర కమిటీ మావోయిస్టు నేత పాత మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన నాయకుడిగా తెలుస్తుంది. ఈయనతో పాటు పదిమంది మావోయిస్టులను కోల్పోవడం ఆపార్టీకి పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్లు అయింది. ఈ నెల 21నుండి మావోయిస్టు పార్టీ స్థాపన వార్షికోత్సవాలు జరుపుకోవడానికి మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీలు ఇప్పటికే సన్నదమవుతున్న తరుణంలో పిఎల్జిఎ బలగాలకు భారీ నష్టం చవిచూడవల్సి వచ్చింది. ఈ ఎన్‌కౌంటర్‌పై పూర్తి వివరాలు తెలియవల్సి ఉంది.

## రాజధాని అమరావతిలో వరల్డ్ బ్యాంకు, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు బృందం పర్యటన

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 11:** రాజధాని అమరావతిలో ప్రపంచ బ్యాంకు ఆసియా అభివృద్ధి బ్యాంకుల(జూతీ తిదీతీ) బృందం పర్యటప్రజారాజధాని అమరావతి నగర అభివృద్ధి, మౌలిక వసతుల ప్రాజెక్టు కింద అమలవుతున్న పర్యావరణ, సామాజిక రక్షణ కార్యకలాపాలను పరిశీలించేందుకు వరల్డ్ బ్యాంక్, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు బృందం 2 రోజులపాటు రాజధానిలో పర్యటిస్తోంది. తొలి రోజు బృందంలోని సభ్యులు మొదటగా గెజిటెడ్ అధికారుల టైప్ 1 2 నివాస సముదాయాలు, నాన్ గెజిటెడ్ అధికారుల నివాస సముదాయాలు, ని6 ట్రంక్ రోడ్, ఎల్పీఎస్ జోన్ 2తి, 1తి నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, ఆయా సైట్లలో పనిచేస్తున్న కార్మికులకు గుత్తేదారు సంస్థలు అందిస్తున్న మౌలిక వసతులను జూతీ తిదీతీ బృందం పరిశీలించి దిళిదీతి అధికారులు, ఆయా సంస్థల ప్రతినిధులకు పలు సూచనలు చేసింది. తర్వాత అనంతవరంలో ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్ నర్సరీ, తుళ్లూరులోని దిళిదీతి స్కిల్ హబ్ ప్రాంగణం, వి9 ట్రంక్ రోడ్ పనులు, శాఖమూరు, నీరుకొండ రిజర్వాయర్‌ల వద్ద పర్యావరణ, సామాజిక రక్షణ చర్యలను జూతీ తిదీతీ బృందం పరిశీలించింది. అలాగే దిళిదీతి స్కిల్ హబ్ ప్రాంగణం వద్ద పలువురు స్థానికులు, అక్కడ శిక్షణ పొందుతున్న విద్యార్థులతో బృందంలోని సభ్యులు మాట్లాడారు. అమరావతిలో పనులు జరుగుతున్న సైట్లలో దిళిదీతి అధికారులు, పర్యావరణ, సామాజిక రక్షణ విభాగం(నిళీలీగ్), కార్మికుల ఆరోగ్య భద్రత(వీబీళీ) విభాగం సిబ్బంది.. పర్యావరణ, సామాజిక రక్షణకు, కార్మికుల ఆరోగ్య భద్రతకు అనుసరిస్తున్న ప్రమాణాలను వివరించారు.

## 20 లక్షల ఉద్యోగాలు

>> చేయడం జరుగుతుందన్నారు. అయితే ఈ ప్రక్రియపై ప్రధాన ప్రతిపక్షానికి ఎటువంటి అవగాహన లేకుండా ఇప్కో, హెచ్.ఎఫ్.సి.ఎల్., ఎలీప్, వారాహి ఆక్వా ఫార్మ్ మరియు జై కుమార్ సంస్థలకు అడ్డగోలుగా భూములు ఇవ్వడం జరిగిందనే తప్పుడు కథనంతో విషం జిమ్మడం జరిగిందన్నారు. ఇప్కో, హెచ్.ఎఫ్.సి.ఎల్., ఎలీప్ సంస్థలకు గతంలోని ఒప్పందాల మేరకే భూములను కేటాయించడం జరిగిందని, వారాహి ఆక్వా ఫార్మ్ మరియు జై కుమార్ సంస్థలు వారి సొంత స్థలాల్లో ప్రైవేట్ పార్కుల అభివృద్ధికి అనుమతించడం జరిగిందన్నారు.

ఈ భూములతో ఏపిఐఐసికి ఏమాత్రం సంబందం లేదన్నారు. ప్రధానప్రతిపక్షం అనేది నిర్మాణాత్మకమైన పాత్రను పోషిస్తూ రాష్ట్రాభివృద్ధికి సహకరించాలే కానీ, ఇటువంటి తప్పుడు కథనాలతో రాష్ట్ర పురోభివృద్ధిని అడ్డుకోవడం సరికాదన్నారు. ప్రధాన ప్రతిపక్షం తమ ప్రవర్తనను మార్చుకోకుండా ఇదే పందాలో ప్రవర్తిస్తే వచ్చే ఎన్నికల్లో మరింత ఘోర పరాభవానికి గురి కాక తప్పదనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

### నేపాల్ తాత్కాలిక ప్రధానిగా

## కుల్మన్ ఘీసింగ్!

>> సంగతి తెలిసిందే. ప్రభుత్వ నేతల అవినీతిపై నేపాల్‌లో చెలరేగిన హింస కాస్త సద్దుమణిగింది. తీవ్ర హింసాత్మక ఘటనలు జరగడంతో మంగళవారమే ప్రధాని కెపి శర్మ ఓలి సహా, పలువురు మంత్రులు రాజీనామా చేయడంతో ఆందోళనకారులు శాంతించారు. దేశంలో శాంతిభద్రతల బాధ్యతలను మంగవారం రాత్రి నుంచే చేపట్టిన సైన్యం.. కర్ఫ్యూ విధించి కాఠ్మాండూ వీధుల్లో కవాతు నిర్వహించిన సంగతి తెలిసిందే.

## వారం - వర్జ్యం

12-09-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
పంచమి ఉ.10.00
భరణి మ.12.00
వర్జ్యం : రా.11.06-12.35
దు.ఉ.8.23-9.12, మ.12.29-1.18
శుభసమయం : ఉ.6.30-7.30, సా.6.30-7.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** మీ పేరును, పలుకుబడిని హోదాను ఉపయోగించి కీలకమైన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు.

**వృషభం:** భవిష్యత్తును బంగారుబాటగా మలచుకొనే ప్రణాళికలను రూపొందించుకుంటారు.

**మిథునం:** బాధ్యతలు సక్రమంగా నిర్వహించి పలువురి ప్రశంసలు పొందుతారు.

**కర్కాటకం :** అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**సింహం:** మీ ప్రతిభా పాటవాలు వెలుగు చూస్తాయి. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**కన్య :** ఇళ్లు, వాహనాలు కొనుగోలు యత్నాలు సాగిస్తారు. నూతన విద్యావకాశాలు లభిస్తాయి.

**తుల :** నూతన పెట్టుబడులకు తగిన లాభం పొందుతారు. ఇంటా బయటా అనుకూలం.

**వృశ్చికం:** సన్మానాలు, సత్కారాలతో హడావిడిగా కాలం గడుపుతారు. వాహనయోగం.

**ధనుస్సు:** ఆర్థిక విషయ వ్యవహారాలు, వృత్తి ఉద్యోగ వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి.

**మకరం:** మాతృ వర్గీయులు మీ సహాయ సహకారాలు అందుకుంటారు. శుభవార్తలు.

**కుంభం:** ఎంత సాధించినా ఇంకా సాధించాలనే తృప్తిలేని ధోరణి మానసిక ప్రశాంతతను దూరం చేస్తుంది.

**మీనం :** దూరప్రాంత ప్రయాణాలలో వస్తు భద్రత పట్ల జాగ్రత్తలు పాటించండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అంచనాలు అందుకోండి

>> తొలి సారి సిఎంగా ఉన్నప్పుడు చాలా ధృడంగా, కఠినంగా ఉండేవాడిని. ఫైల్స్ క్లియరెన్స్ వంటి కార్యక్రమాలతో అధికారులను పరుగులు పెట్టించే వాడిని. పని విషయంలో ఎక్కడా రాజీ ఉండేది కాదు. ఆ పనితీరు అధికారులకు, ఉద్యోగులకు కొంత కష్టంగా అనిపించినా ప్రగతిలో మార్పు కనిపించింది. అభివృద్ధి వేగవంతం అయ్యింది. అదొక్కటే కాదు... ఎప్పుడు విపత్తు ఉన్నా అధికారులకంటే ముందు నేను వెళ్లే వాడిని... తుఫాన్లు, వరదలు, విపత్తులు వచ్చినప్పుడు ముందు నేనే వెళ్లే వాడిని. విశాఖలో హుద్ హుద్ సమయంలో ఫ్లైట్ కూడా వెళ్లని పరిస్థితుల్లో ముందుగా వెళ్లి 10 రోజులు అక్కడే ఉన్నాను. ఇలాంటి చర్యల వల్ల ప్రజలకు ఆందోళన పోతుంది. ప్రభుత్వం సాయం చేస్తుంది అనే నమ్మకం కలుగుతుంది. స్పందించే ప్రభుత్వంగా అంతా గుర్తిస్తారు. అధికారంలో రిస్క్ ఉంటుంది. లీడర్స్ అనే వాళ్లు రిస్క్ తీసుకోవాలి అప్పుడే ఫలితాలు వస్తాయి. ఫ్యాక్షన్, నక్సలిజం, మత ఘర్షణల విషయంలో సమర్థులైన అధికారులకు స్వేచ్ఛనిచ్చి పనిచేయించాను. దీంతో ఫలితాలు వచ్చాయి. అధికారుల సహకారం, సమన్వయం, మంచి టీంతోనే నేను ఫలితాలు సాధించాను" అని చంద్రబాబు నాయుడు అన్నారు

**మీరే నాం టీమ్**

కలెక్టర్‌గా పనిచేయడం అంటే మీకు మంచి గుర్తింపు వస్తుంది. ప్రజల జీవితాల్లో మార్పులు తేవడానికి మంచి అవకాశం కలెక్టర్ ఉద్యోగం. మీరు క్షేత్ర స్థాయిలో పనిచేస్తే ప్రతిదానిలో మార్పు చూపించవచ్చు. సాంఘీక సంక్షేమ హాస్టల్ కు వెళ్లి వసతులు చూడండి. ప్రభుత్వ ఆస్తులు రక్షించడంలో మీరే కీలకం. నాడు హైదరాబాద్ లో ఒక అధికారి ఉండే వారు... ఆయనకు పూర్తి అధికారాలు ఇచ్చాను. దీంతో ల్యాండ్ మాఫియాకు చెక్ పెట్టారు. కబ్జాదారులపై ఉక్కుపాదం మోపారు. ఒక తాహసీల్దారు బదిలీ అయితే కొత్తగా వచ్చే వాళ్లు.... ల్యాండ్ రికార్డులు అప్పగించడమే కాదు....క్షేత్ర స్థాయికి వెళ్లి ప్రభుత్వ ఆస్తులు చూపించి వాటి రక్షణ అంశాలు వివరించి బాధ్యతలు అప్పగించే వారు. ఆ స్థాయిలో పనిచేశాం కాబట్టే నాడు ఫలితాలు చూపించాం. కలెక్టర్లుగా మీరు బాధ్యతగా, పారదర్శకంగా ఉంటే... మీ కింది అధికారులు కూడా వాటిని పాటిస్తారు. మీరు వారిలో స్ఫూర్తి నింపాలి. జిల్లా కలెక్టర్ల ఎంపికలో నాకున్న అవకాశాల్లో మీరే బెస్ట్ ఆప్షన్స్ అని సెలక్ట్ చేశాను, మీరు బెస్ట్ ఫెర్మామెన్స్ చూపాలి. నాలుగో సారి ముఖ్యమంత్రిగా ఉన్న నా టీం మీరే. పనిచేస్తే ప్రోత్సహిస్తా.....ఆశించిన ఫలితాలు రాకపోతే మాత్రం క్యారీ చెయ్యను. ఇదే సమయంలో నేను పొలిటికల్ గవర్నెన్స్ అని చెపుతున్నా. ఎమ్మెల్యేలు, మంత్రులు చెప్పిన దాంట్లో మంచి చెడు చూడండి...ప్రజలకు ఉపయోగపడేది అయితే మానవీయ కోణంలో పనిచేయండి. నేను తప్పు చేయమని చెప్పను. పొలిటికల్ గవర్నెన్స్ అంటే తప్పు చేయమని కాదు. కలిసి పనిచేయమని. ప్రజా ప్రతినిధులకు ఇచ్చే గౌరవం వారికి ఇవ్వండి. పొలిటికల్ గవర్నెన్స్ చేసిన సమయంలో నేను ఓడిపోలేదు... ఎక్కువ బ్యూరో క్రటిక్ గవర్నెన్స్ చేసినప్పుడే రాజకీయంగా నష్టపోయాను" అని ముఖ్యమంత్రి అన్నారు.

**ఇతర జిల్లాలతో పోటీ పడండి**

మీ నిర్ణయాలు క్రియేటివ్ గా, ఇన్నోవేటివ్ గా ఉండాలి... కేంద్ర ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలి... ప్రతి దానికీ డబ్బులు లేవు అని కూర్చుంటే పని అవ్వదు. నేను అన్ని రాష్ట్రాల కంటే ఏపీ నెంబర్ 1 గా ఉండాలి అని అందరితో పోటీ పడుతుంటా.... మీరు కూడా అన్ని జిల్లాల కంటే ముందు ఉండాలని ఇతర జిల్లాలతో పోటీ పడాలి. ముందుండాలి అనే కసి, పట్టుదల మీకు కనిపించాలి. అసత్యాలు ప్రచారం చేసే మీడియా, సోషల్ మీడియా విషయంలో అప్రమత్తంగా ఉండాలి. ఫస్ట్ అవర్ లోనే మీరు రెస్పాండ్ అవ్వాలి. మనం చేసేది ప్రజల్లోకి వెళ్లాలి.... లేకపోతే అసత్యాలే నిజం అని ప్రజలు నమ్మే అవకాశం ఉంది. కలెక్టర్ అనేది అధికారం కాదు. అహంకారం, ఈగోలు వద్దు.... కామన్ మ్యాన్ గా ఉండాలి" అని సిఎం అన్నారు.

**ఏపీలో 12 జిల్లాలకు నూతన కలెక్టర్స్**

ఏపీలో సుదీర్ఘ కసరత్తు తరువాత సీఎం చంద్రబాబు 12 జిల్లాలకు కొత్త కలెక్టర్లుగా నియమించారు. ఈ క్రమంలో సమాచార శాఖ సంచాలకులు హిమాన్షుశుక్లా, ఇంటర్ స్థాయి విద్యాశాఖ ఉన్నతాధికారి కృతికా శుక్లాను కలెక్టర్లుగా బదిలీ చేసారు. పార్వతీపురం మన్యం జిల్లాకు ప్రభాకర్ రెడ్డి విజయనగరం జిల్లాకు రామసుందర్ రెడ్డి తూర్పుగోదావరి జిల్లాకు కీర్తి చేకూరు గుంటూరు జిల్లాకు తమీమ్ అన్సారియా పల్నాడుకు కృతిక శుక్లా.. బాపట్ల వినోద్ కుమార్ ప్రకాశం రాజబాబు ..నెల్లూరు హిమాన్షు శుక్లా.. అన్నమయ్య నిషాంత్ కుమార్ కర్నూలు జిల్లాకు ఎ. సిరి అనంతపురం ఆనంద్ సత్యసాయి జిల్లాకు శ్యామ్ ప్రసాద్. నెల్లూరు జిల్లాకు హిమాన్షు శుక్లాలను కలెక్టర్లుగా నియమించారు.

# విషజ్వరాలతో విలవిల

>> ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. చికిత్స తీసుకొని ఆరోగ్యం మెరుగుపడటంతో ఇప్పటి వరకు 22 మంది డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు. ప్రత్యేక వైద్యాధికారులతో ఆర్‌ఆర్ పేటలో 24గంటల పాటు సేవలు అందించే విధంగా వైద్య శిబిరంను ఏర్పాటు చేశామని తెలిపారు. ముందు జాగ్రత్తగా కుళాయి నీటి సరఫరా ఆపేసి 15 ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. డయేరియా కేసులపై కలెక్టర్ కార్యాలయంలో 91549 70454తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ప్రకటించారు. పరిస్థితి చక్కదిద్దేందుకు, సమన్వయానికి రెవెన్యూ, వివిధ శాఖల జిల్లా అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక బృందాలు ఆర్‌ఆర్ పేటలో ప్రతి ఇంటినీ పర్యవేక్షిస్తున్నాయన్నారు. బాధితుల ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. తాగునీరు, ఆహార నమూనాలను పరీక్షలకు పంపామని, ముందు జాగ్రత్తగా న్యూ రాజరాజేశ్వరి పేటలో కుళాయి నీటి సరఫరాను ఆపేసి ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. మహిళ మృతికి, అతిసార ఘటనకూ ఎటువంటి సంబంధంలేదన్నారు. అలాగే నందిగామ పట్టణంలో విష జ్వరంతో సముద్రాల మహి (22) అనే మహిళ మృతిచెందారు. రెండు రోజుల క్రితం మంగళగిరి ఎయిమ్స్‌లో చేరిన ఆమె అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందారు.

# 11 మంది ఐఎఫ్‌ఎస్‌ల బదిలీ

**విజయవాడ,సెప్టెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో 11 మంది ఐఎఫ్‌ఎస్‌లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు సీఎస్ విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. పర్యావరణ అభివృద్ధి కార్పొరేషన్ ఎండీగా రాజేంద్రప్రసాద్‌ను అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఎండిగా ఎస్ఎస్ శ్రీధర్ ఏపీ కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శిగా ఎస్ శ్రీ శర్వాణన్‌ను, అటవీ అభివృద్ధి కార్పొరేషన్ రీజినల్ మేనేజర్‌గా ఎస్. శ్రీకాంతనాథ్‌రెడ్డి, శ్రీశైలం ప్రాజెక్ట్ టైగర్ సర్కిల్ ఫీల్డ్ డైరెక్టర్‌గా బి. విజయ్‌కుమార్, కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ కర్నూలు సర్కిల్‌గా బివిఎ కృష్ణమూర్తిని రాష్ట్ర సిల్వికల్చరిస్ట్ బయోటెక్నాలజీ రీసెర్చ్ సెంటర్ అధికారిణిగా ఎం. బబితను, డిప్యూటీ కన్సర్వేటర్‌గా ఎఫ్ ఫారెస్ట్ జిజి నరేంద్రన్‌ను,. తిరుపతి డీఎఫ్‌ఓగా వి. సాయిబాబాను. ఆత్మకూరు అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా జి. విఘ్నేశ్ అప్పారావును, నెల్లూరు అటవీ అభివృద్ధి కార్పొరేషన్ రీజినల్ మేనేజర్‌గా పి. వివేక్‌ను నియమించారు.



మొదటి మహిళల సెయిలింగ్ సముద్ర ప్రదక్షిణను గురువారం ముంబయిలో వర్చువల్‌గా ప్రారంభించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



ఢిల్లీలో సిఎం చంద్రబాబును మర్యాద పూర్వకంగా కలుసుకున్న గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు

## మళ్లీ ఢిల్లీకి సిఎం

**విజయవాడ,సెప్టెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు గురువారం సాయంత్రం ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. దేశ రాజధాని ఆయన అక్కడి నివాశ గృహంలో బసచేసారు. శుక్రవారం ( ఈనెల 12)న జరిగే ఉప రాష్ట్రపతి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. గన్నవరం విమానాశ్రయం నుంచి సాయంత్రం 6.30 గంటలకు ఢిల్లీ వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఎ భాగస్వామ్య పక్షంగా ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరు కానున్నారు. కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతికి తిరుగు ప్రయాణం అవుతారు. ఇక ఢిల్లీలో గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు సీఎం చంద్రబాబును మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.

### నర్రెడ్డి సునీల్ రెడ్డి కంపెనీల్లో

## 'సిట్' సోదాలు

>> సిస్టమ్స్, శేఖర్ ఫౌండేషన్, గ్రీన్ టెల్ ఎంటర్ ప్రైజెస్, గ్రీన్ కార్ట్ మీడియా, వయొలేటా ఫర్నిచర్స్, గ్రీన్ స్మార్ట్, జెన్సీస్ పెట్రో కెమికల్స్ అండ్ లాజిస్టిక్స్, గ్రీన్ ఫ్యూయల్స్ గ్లోబల్ ట్రెడింగ్ కంపెనీలు నిర్వహిస్తున్నారు సునీల్ రెడ్డి. ప్రైవేట్ లిమిటెడ్, లిలిశి, ఫౌండేషన్ హోదాల్లో సునీల్ రెడ్డి కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. సునీల్ రెడ్డి కంపెనీల్లో సిట్ అధికారులు సోదాలు చేస్తుండటంతో కీలక ఆధారాలు లభ్యమయ్యే అవకాశాలు ఉన్నాయి.

# నేపాల్‌లోని ఎపి వాసుల తరలింపు వేగిరం

>> చేరుకున్న ఏపీ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రత్యేక విమానంఖాట్మండూ నుంచి ఏపీ వాసులతో మధ్యాహ్నం 3 గం.లకు విశాఖ, అనంతరం తిరుపతి విమానాశ్రయానికి చేరుకోనున్న ప్రత్యేక విమానంఅందుబాటులో ఉన్న కూటమి ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఆయా విమానాశ్రయాలకు వెళ్లి రాష్ట్ర వాసులను స్వాగతించాలని ఆదేశించిన మంత్రి లోకేష్‌విశాఖ, తిరుపతి విమానాశ్రయాలకు చేరుకున్న ఏపీ వాసులను తిరిగి వారి స్వస్థలాలకు చేర్చే బాధ్యతను కూటమి ఎమ్మెల్యేలకు అప్పగించిన మంత్రి లోకేష్‌అందుకు తగ్గ వాహనాలు, ఇతర సదుపాయాలు సమకూర్చాలని ఆదేశించిన మంత్రి లోకేష్ ఆయన సూచనలు ఆదేశాలకనుగుణంగా అధికారులు చేపట్టిన కార్యచరణతో ఇప్పటికే నేపాల్ లో చిక్కుకున్న పలువురు ఏపీ వాసులు సురక్షితంగా భారతదేశానికి చేరుకున్నారు. మరికొందరు భారత సరిహద్దుల వద్దకు చేరుకున్నారు. మొదటగా హేటౌడా నుంచి బస్సులో బయలుదేరిన 22 మంది బీహార్ సరిహద్దు ద్వారా భారత్‌లోకి ప్రవేశించారు. అదేవిధంగా సిమికోట్ నుంచి ప్రత్యేక విమానం ద్వారా 12 మందిని ఉదయం 9 గంటలకు భారత సరిహద్దులోని నేపాల్ గంజ్ కు తరలించారు. అక్కడి నుంచి వీరిని వాహనాల ద్వారా లక్నోకు తరలించనున్నారు. లక్నో నుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక విమానంలో పంపే ఏర్పాట్లను అధికారులు పూర్తిచేశారు. నేపాల్ లోని పోఖ్రా కు ప్రత్యేక విమానం ఈ ఉదయం 9.30కి చేరుకుంది. ఏపీ వాసులతో 10 గంటలకు ఖాట్మాండు వైపు బయలుదేరింది. ఖాట్మాండు విమానాశ్రయానికి ఇప్పటివరకు 133 మంది ఏపీ వాసులు చేరుకున్నారు. మరో 43 మంది మార్గమధ్యలో ఉన్నారు. ఏపీ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రత్యేక విమానం ఈ ఉదయం 9.30 గం.లకు ఢిల్లీ నుంచి బయలుదేరింది. నేపాల్ లోని పరిస్థితులను ఎప్పటికప్పుడు ఆర్టీజీఎస్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా మంత్రి నారా లోకేష్ సమీక్షిస్తున్నారు. ఏపీ వాసులకు అవసరమైన ఆహారం, నీరు, ఇతర సౌకర్యాల కల్పనకు అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీచేయడం జరిగింది. ఢిల్లీలోని ఏపీ భవన్ ఏర్పాటుచేసిన అత్యవసర హెల్ప్ లైన్ ద్వారా పరిస్థితిని ఎప్పటికప్పుడు అధికారులు గమనిస్తున్నారు. ప్రత్యేక విమానాల కోసం పౌర విమానాయాన మంత్రిత్వ శాఖతో నిరంతరం సంప్రదింపులు చేస్తున్నారు. వివిధ గ్రూపులుగా నేపాల్ లోని 12 ప్రాంతాల్లో 217 మంది ఏపీ వాసులు చిక్కుకున్నారు. వీరంతా ఖాట్మాండు, హేటౌడా, పోఖ్రా, సిమికోట్ తదితర ప్రాంతాల్లో తలదాచుకున్నారు. వీరందరినీ ప్రత్యేక విమానాలు, రోడ్డు మార్గం ద్వారా సురక్షితంగా రాష్ట్రానికి తీసుకువచ్చి.. వారిని స్వస్థలాలకు చేర్చేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను కూటమి ప్రభుత్వం పూర్తిచేసింది.

**పోఖరా నుంచి ఖాట్మండూ బయలుదేరిన తెలుగు పౌరులు**

మంత్రి లోకేష్ చొరవతో నేపాల్ లోని పోఖరా నుండి 10మంది తెలుగుపౌరులు మధ్యాహ్నం 12:40 గంటలకు ప్రత్యేక విమానంలో ఖాట్మండూ బయలుదేరారు. వారంతా 1:15 గంటలకు ఖాట్మండూ చేరుకుంటారు. ఈ మధ్యాహ్నం ఖాట్మండూ నుంచి విశాఖ బయలుదేరే ఇండిగో విమానంలోనే వారిని కూడా రాష్ట్రానికి తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఖాట్మండూ నుంచి ఏపీ పౌరులను రాష్ట్రానికి రప్పించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఆర్ టి జి ఎస్ వార్ రూమ్ నుంచి మంత్రి లోకేష్ నిర్వహించిన సమీక్షలో ఢిల్లీ లోని ఏపీ భవన్ ప్రత్యేకాధికారి అర్జా శ్రీకాంత్, మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, కొండపల్లి శ్రీనివాస్, కందుల దుర్గేష్, జనసేన నాయకులు చిల్లపల్లి శ్రీనివాసరావు, బండిరెడ్డి రాము, సీనియర్ ఐఎఎస్ అధికారులు ముఖేష్ కుమార్ మీనా, కోన శశిధర్, కాటంనేని భాస్కర్, కృతిక శుక్లా, అజయ్ జైన్, నారాయణ భరత్ గుప్తా, ప్రఖర్ జైన్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలాఉండగా నేపాల్ నుండి రాష్ట్రానికి రాబోతున్న వారికి స్వాగతం పలికేందుకు కూటమి ప్రజా ప్రతినిధులు ఆయా ఎయిర్ పోర్టులకు చేరుకుంటున్నారు. ఇక ఇప్పటికే నేపాల్ లో చిక్కుకున్న పలువురు ఏపీ వాసులు సురక్షితంగా భారతదేశానికి చేరుకున్నారు. మరికొందరు భారత సరిహద్దుల వద్దకు చేరుకున్నారు. మొదటగా హేటౌడా నుంచి బస్సులో బయలుదేరిన 22 మంది బీహార్ సరిహద్దు ద్వారా భారత్‌లోకి ప్రవేశించారు. అదేవిధంగా సిమికోట్ నుంచి ప్రత్యేక విమానం ద్వారా 12 మందిని ఉదయం 9 గంటలకు భారత సరిహద్దులోని నేపాల్ గంజ్ కు తరలించారు. అక్కడి నుంచి వీరిని వాహనాల ద్వారా లక్నోకు తరలించనున్నారు. లక్నో నుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక విమానంలో పంపే ఏర్పాట్లను అధికారులు పూర్తిచేశారు. నేపాల్ లోని పోఖ్రా కు ప్రత్యేక విమానం ఈ ఉదయం 9.30కి చేరుకుంది. ఏపీ వాసులతో 10 గంటలకు ఖాట్మాండు వైపు బయలుదేరింది. ఖాట్మాండు విమానాశ్రయానికి ఇప్పటివరకు 133 మంది ఏపీ వాసులు చేరుకున్నారు. మరో 43 మంది మార్గమధ్యలో ఉన్నారు. ఏపీ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రత్యేక విమానం ఈ ఉదయం 9.30 గం.లకు ఢిల్లీ నుంచి బయలుదేరింది. నేపాల్ లోని పరిస్థితులను ఎప్పటికప్పుడు ఆర్టీజీఎస్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా మంత్రి నారా లోకేష్ సమీక్షిస్తున్నారు. ఏపీ వాసులకు అవసరమైన ఆహారం, నీరు, ఇతర సౌకర్యాల కల్పనకు అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీచేయడం జరిగింది. ఢిల్లీలోని ఏపీ భవన్ ఏర్పాటుచేసిన అత్యవసర హెల్ప్ లైన్ ద్వారా పరిస్థితిని ఎప్పటికప్పుడు అధికారులు గమనిస్తున్నారు. ప్రత్యేక విమానాల కోసం పౌర విమానాయాన మంత్రిత్వ శాఖతో నిరంతరం సంప్రదింపులు చేస్తున్నారు. వివిధ గ్రూపులుగా నేపాల్ లోని 12 ప్రాంతాల్లో 217 మంది ఏపీ వాసులు చిక్కుకున్నారు. వీరంతా ఖాట్మాండు, హేటౌడా, పోఖ్రా, సిమికోట్ తదితర ప్రాంతాల్లో తలదాచుకున్నారు. వీరందరినీ ప్రత్యేక విమానాలు, రోడ్డు మార్గం ద్వారా సురక్షితంగా రాష్ట్రానికి తీసుకువచ్చి.. వారిని స్వస్థలాలకు చేర్చేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను కూటమి ప్రభుత్వం పూర్తిచేసింది.

12-09Pg3exHMNWJQECR.qxd:12-09Pg3exHMNWJQECR.qxd 1/1/02 6:17 AM Page 1



# పాలనపై 'పట్టు' దిశగా అడుగులు!



## పరిపాలన భవనంలో ఇఒ సింఘాల్ తనిఖీలు

**తిరుమల,సెప్టెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో పరిపాలనపై మరింత పట్టుకలిగించుకునే దిశగా నూతన ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ అడుగులు వేస్తున్నారు. గతంలో ఈయన ఇఒగా మూడు సంవత్సరాలు నాలుగునెలల కాలం బాధ్యతలు కొనసాగించిన అనుభవం ఉన్నప్పటికీ అప్పటి పరిస్థితులు ఇప్పటి పరిస్థితుల్లో ఉద్యోగుల్లో సేవాభావం,వేగవంతమైన పనితీరును ఆశించే రీతిలో కదులుతున్నారు. ఇందులో భాగంగా రెండవసారి ఇఒగా బాధ్యతలు చేపట్టిన సింఘాల్ గురువారం ఉదయం తొలిసారిగా తిరుపతిలోని టిటిడి పరిపాలనభవనం చేరుకున్నారు. అక్కడ అన్ని విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులను స్వయంగా ఇఒనే వెళ్ళి కలసి పలకరించారు. కార్యాలయం పనివేళల్లో ఉద్యోగుల హాజరు, చేస్తున్న పని తదితర అంశాలను నిశితంగా గమనించారు. అంతేగాక ఆయా విభాగాలకు సంబంధించి రోజువారీగా రికార్డులను తనిఖీ చేశారు. సేవాసంస్థలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని సూచించారు. అంకితభావంతో విధులు నిర్వహించడం...నూతన సాంకేతికతను మరింతగా అందిపుచ్చుకుని భక్తులకు అవసరమైన మేరకు సేవలందించాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా గతంలో ఇఒగా పనిచేసిన సమయంలోనే టిటిడి పరిపాలన భవనాన్ని ఆధునీకరించడం, అన్ని హంగులతో తీర్చిదిద్దే ప్రణాళికలు సింఘాల్ మదిలో తోచిన ఆలోచనే. మళ్ళీ ఇఒగా రావడంతో ప్రధానంగా ఆయన తన తొలిరోజునే అకౌంట్స్, అన్నదానం ,బోర్డ్‌సెల్, ఐటి,సోషల్‌మీడియా, ఇంజనీరింగ్, విద్య, ప్రజాసంబంధాల కార్యాలయం,ఎస్టేట్ కార్యాలయాలను సందర్శించారు. ఆయా విభాగాల్లో అధికారులు, సిబ్బందితో ఆప్యాయంగా పలకరించారు. అందరూ కలసికట్టుగా పని చేసి టిటిడికి మరింతగా మంచిపేరు తీసుకువద్దామని సూచించారు. రాష్ట్రప్రభుత్వం తరహాలో టిటిడిలో మినీసచివాలయం పాలన ఉందని, ఉద్యోగులు, సిబ్బంది,అధికారులు సేవాభావంతోనే పనిచేయాలన్నారు. ఉద్యోగుల సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే సానుకూలంగా పరిష్కరిస్తానని సింఘాల్ తెలిపారు. అంతకుముందు పరిపాలన భవనంలోని ఆయన ఛాంబర్‌లో ఇఒగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్‌సింఘాల్‌ను తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయం అర్చకులు, స్థానిక ఆలయాల అర్చకులు , పండితులు వేదాశీర్వచనం చేశారు. అధికారులు, ఉద్యోగులు ఇఒను కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎసిఎఒ బాలాజీ, అదనపు ఎఫ్ఎసిఎఒ రవిప్రసాద్, సిఇ టివి సత్యనారాయణ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఉద్యోగ సంఘాల నాయకులు చీర్లకిరణ్, రవికుమార్, శివ,పవన్, తేజేశ్వర్, మాధవ్, ఈశ్వర్‌నాయక్, ఉమ, భరత్,అంకయ్య తదితరులు ఉన్నారు.

# మైనింగ్ లీజుల అనుమతుల కోసం.. కో ఆర్డినేషన్ కమిటీలు

**విజయవాడ,సెప్టెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** మైనింగ్ లీజులకు అవసరమైన అన్ని అనుమతులు దక్కేలా చూసేందుకు రాష్ట్ర,జిల్లా స్థాయిల్లో వివిధ శాఖల అధికారులతో కో-ఆర్డినేషన్ కమిటీలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. లీజుదారులకు ఇబ్బందులు లేకుండా,మైనింగ్ రంగానికి ఊతమిచ్చేలా ప్రభుత్వం మైనర్ మినరల్ పాలసీ-2025ను తీసుకొచ్చింది. అయితే పర్యావరణ అటవీ అనుమతులు,రెవిన్యూ శాఖ నుంచి నిరభ్యంతర ధృవపత్రాలు...లభించకపోవడంతో 1500 వరకు చిన్న తరహా ఖనిజాల లీజులు,150 వరకు ప్రధాన ఖనిజాల లీజుల్లో ఎటువంటి కార్యకలాపాలూ మొదలుకాలేదు. దీంతో ఈ అనుమతులన్నీ వచ్చేలా చూసేందుకు రాష్ట్ర జిల్లా స్థాయిల్లో కమిటీలు ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. రాష్ట్రస్థాయి కమిటీల్లో గనుల శాఖ,పర్యావరణ,అటవీ శాఖ,పరిశ్రమలు, రెవిన్యూ శాఖల కార్యదర్శులు,ఏపీ కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ,రాష్ట్ర పర్యావరణ మదింపు సంస్థ మెంబర్ కార్యదర్శి అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్,గనుల శాఖ డైరెక్టర్ ఉంటారు. ఇందులో న్యాయ నిపుణులు..ఆయా మైనింగ్ అసోసియేషన్లకు చెందినవారు ఆహ్వానితులుగా ఉంటారు.జిల్లా స్థాయి కమిటీల్లో చైర్మన్‌గా ఉంటారు. జిల్లా గనుల శాఖ అధికారి మెంబర్ కన్వీనర్‌గాను,డివిజనల్ గనులశాఖ అధికారి,జిల్లా అటవీ అధికారి,జోనల్ పర్యావరణ ఇంజనీర్,తహసీల్దార్లు సభ్యులుగాను, న్యాయనిపుణులుగాను,మైనింగ్ లీజుదారుల సంఘాల ప్రతినిధులు ఆహ్వానితులుగా ఉంటారు.ఈ కమిటీ జిల్లా స్థాయిలో అన్ని అనుమతులు సకాలంలో దక్కేలా చూడనుంది.

# తిరుమల సమాచారం

## తిరుమలేశుని మేల్‌ఛాట్ వస్త్రాలకు వారణాశి మఠాధిపతి విరాళం



**తిరుమల,సెప్టెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఏడాదిపాటు వినియోగించే 55 మేల్‌ఛాట్‌వస్త్రాలను విరాళంగా అందించేందుకు వారణాశి కాశీమఠం మఠాధిపతి సమ్యమేంద్రతీర్థస్వామి విరాళాల డిడిని పంపారు. ఆ డిడిని ఆ మఠం ప్రతినిధి కె.నారాయణ షెనోయి ద్వారా 55 మేల్‌ఛాట్‌వస్త్రాలకు 43.45లక్షల రూపాయలు డిడిని పంపారు. ఆయన ఆలయంలో రంగనాయకుల మండపంలో టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, జ్యోతులనెహ్రూ సమక్షంలో అందజేశారు.

## టిటిడి బోర్డులో తాజాగా మరో సభ్యుడు నియామకం

### -పారిశ్రామికవేత్త సుదర్శన్‌వేణుకు అవకాశం



**తిరుమల,సెప్టెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానాల పాలనవ్యవహారాలు పర్యవేక్షణకు నియామకమైన ధర్మకర్తలమండలిలో ప్రభుత్వం తాజాగా ఓ సభ్యుడి నియామకం చేపట్టింది. గత ఏడాది నవంబర్‌లో బిఆర్‌నాయుడు అధ్యక్షతన ఏర్పాటైన ధర్మకర్తలమండలిలో 29మంది సభ్యులను ప్రభుత్వం ఖరారుచేసింది. అయితే అలా సభ్యత్వం దక్కించుకున్న కర్నాటకకు చెందిన మాజీ సిజెఐ దత్తుకు చంద్రబాబు అవకాశం ఇచ్చినా ఆయన ఆ పదవికి దూరంగా ఉన్నారు. ఇప్పుడు పదినెలల తరువాత ఆయన స్థానంలో తాజాగా సుదర్శన్‌వేణుకు అవకాశం లభించింది. గతంలోనూ ఈయన 2023లో అప్పటి వైసిపి ప్రభుత్వంలోని టిటిడి బోర్డులో సభ్యుడుగా కొనసాగాడు. ఇప్పుడు మరోసారి ఆయనకు కూటమి ప్రభుత్వం టిటిడి బోర్డు సభ్యుడుగా అవకాశం కల్పించింది. ఆయన మరో రెండురోజుల్లో తిరుమలకు చేరుకుని ప్రమాణస్వీకారం చేసే సమాచారం ఉంది. అయితే తాజాగా కొనసాగుతున్న బోర్డుకు ఉన్న పదవీకాలానికే వేణు సభ్యుడుగా కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# రూ.200 కోట్ల పెట్టుబడితో రానున్న యాంబర్‌ఎంటర్‌ప్రైజెస్

**విజయవాడ, సెప్టెంబరు 11, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న అమరావతి క్వాంటమ్ వ్యాలీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక కీలక పెట్టుబడిని ప్రకటించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జరిగిన సమావేశంలో అంబర్ ఎంటర్‌ప్రైజెస్ ఇండియా లిమిటెడ్ చైర్మన్, జస్‌బీర్ సింగ్ అమరావతిలో భారతదేశపు మొదటి క్వాంటమ్ క్రయోజెనిక్ కంపోనెంట్స్ సౌకర్యం ఏర్పాటుకు దశలవారీగా ..200 కోట్లు పెట్టుబడి పెట్టడానికి కంపెనీ నిబద్ధత వ్యక్తం చేశారు.ఆధునాతన క్రయోజెనిక్ పరిష్కారాల అభివృద్ధిని సులభతరం చేయడం ద్వారా భారతదేశపు దేశీయ క్వాంటమ్ హార్డువేర్ వ్యవస్థను బలపరచడంలో ఈ ప్రతిపాదిత ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇది సూపర్ కండక్టింగ్ క్వాంటమ్ కంప్యూటర్‌లకు అవసరమైన సాంకేతికత మరియు భారత ప్రభుత్వ జాతీయ క్వాంటమ్ మిషన్‌లో కీలక ప్రాధాన్యతగా ఉంది. ఈ వ్యూహాత్మక కార్యక్రమం అమరావతిని సాంకేతిక ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా మార్చాలన్న లక్ష్యానికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ అడుగులు వేస్తుంది. ఈ సందర్భంగా జస్‌బీర్ సింగ్ మాట్లాడుతూ "ఈ ప్రాజెక్ట్ క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యవస్థను నిర్మించే భారతదేశ ప్రయాణంలో పెద్ద ముందడుగుగా నిలుస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఈ లక్ష్యంలో భాగస్వామ్యం అవ్వడం గర్వం మరియు మరింత ఉత్సాహాన్ని ఇస్తుంది. తరువాతి తరం సాంకేతిక పరిజ్ఞానాలలో భారతదేశ నాయకత్వానికి మా వంతు సహకారం అందించడానికి ఎదురు చూస్తున్నాం.' అంబర్ ఎంటర్‌ప్రైజెస్ పెట్టుబడిని స్వాగతిస్తూ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ఈ మైలురాయి భవిష్యత్ పరిశ్రమలకు ఆంధ్రప్రదేశ్ ప్రాధాన్య గమ్య స్థానంగా మారడాన్ని మరింత బలపరుస్తుందని పేర్కొన్నారు. ।తీలీ మరియు గిదిళీ క్వాంటమ్ కంప్యూటర్‌లతో కలిసి జాతీయ క్వాంటమ్ మిషన్ యొక్క బలమైన మద్దతుతో అమరావతి క్వాంటమ్ వ్యాలీ కార్యక్రమం క్వాంటమ్ కంప్యూటింగ్ మరియు అధునాతన ఎలక్ట్రానిక్స్ వంటి అత్యాధునిక రంగాలలో పరిశోధన, ఆవిష్కరణలు మరియు కీలక భాగాల తయారీకి దృఢమైన పునాది వేస్తుందన్నారు. జాతీయ క్వాంటమ్ మిషన్ మిషన్ డైరెక్టర్ డాక్టర్ జె.బి.వి. రెడ్డి కూడా ఈ సమావేశంలో పాల్గొని క్వాంటమ్ సాంకేతిక పరిజ్ఞానాలకు బలమైన దేశీయ సరఫరా గొలుసు నిర్మాణంలో ఈ ముఖ్యమైన అడుగుకు మద్దతు ప్రకటించారు.

ఈ ప్రకటనతో యాంబర్ ఎంటర్‌ప్రైజెస్ ఆంధ్రప్రదేశ్ క్వాంటమ్ వ్యాలీ లక్ష్యాలకు మద్దతు ఇస్తున్న ప్రముఖ భాగస్వాముల జాబితాలో చేరింది.

ప్రపంచ వేదికపై క్వాంటమ్ రంగంలో భారతదేశ ప్రాధాన్యతను పెంచడం మరియు క్వాంటమ్ సాంకేతిక విప్లవంలో రాష్ట్రాన్ని ముందు వరుసలో నిలిపింది.

## మద్యం కేసులో నిందితుడు పైలా దిలీప్‌కు హైకోర్టు నోటీసులు

**విజయవాడ,సెప్టెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో నిందితుడు రాజ్ కెసిరెడ్డి ప్రధాన అనుచరుడు పైలా దిలీప్‌కు(ఏ-30) బెయిలు మంజూరు చేస్తూ విజయవాడ ఎసిబి కోర్టు గత నెల 28న ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ సిఐడి దాఖలు చేసిన పిటీషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. దిలీప్‌కు నోటీసులు జారీ చేసింది. విచారణను ఈ నెల 15కు వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. అంతకుముందు సీఐడీ తరపున ప్రత్యేక పీపీ,సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు వాదనలు వినిపించారు. మద్యం కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడు కెసిరెడ్డితో కలిసి దిలీప్ కీలక పాత్ర పోషించారన్నారు.



## శివయ్య సేవలో జార్ఖండ్ మాజీ సిఎం

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 11 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరుని సేవలో గురువారం మాజీ జార్ఖండ్ ముఖ్యమంత్రి సరయురాయ్ తన సన్నిహితులతో కలసి శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద ప్రోటోకాల్ ఎఇఒ విద్యాసాగర్, మోహన్, ఎపిఆర్ఒ శ్రీనివాస్ రవిలు వేదపండితులతో స్వాగతం పలికారు.స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్న వారికి ఆలయ ప్రధాన్యత గురించి విద్యాసాగర్‌రెడ్డి వివరించారు. రాహుకేతుదోష నివారణ పూజలకు సంబంధించి తెలిపారు.

## కాకినాడ ఎంపి సంస్థకి సైబర్ షాక్!

### వాట్సాప్ డిపితో రూ.92 లక్షలు కొట్టేసిన కేటుగాళ్లు

### రూ.7 లక్షలు మాత్రమే ఫ్రీజ్ చేసిన పోలీసులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 11 ప్రభాతవార్త** జనసేన పార్టీ కాకినాడ ఎంపీ, టీటైమ్స్ సంస్థ అధినేత ఉదయ్ శ్రీనివాస్ పేరును అడ్డం పెట్టుకుని సైబర్ నేరగాళ్ల భారీ మోసానికి తెరలేపారు. ఎంపీ ఫొటోను వాట్సాప్ ప్రొఫైల్ చిత్రంగా పెట్టి, ఆయన సంస్థకే చెందిన ఫైనాన్స్ మేనేజర్‌ను నమ్మించి ఏకంగా రూ.92 లక్షలు కాజేశారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించిన విషయాలను పరిశీలిస్తే టీటైమ్ సంస్థలో చీఫ్ ఫైనాన్స్ మేనేజర్‌గా పనిచేస్తున్న గంగిశెట్టి శ్రీనివాసరావుకు గత నెల 22న ఓ అపరిచిత నంబర్ నుంచి వాట్సాప్ సందేశం వచ్చింది. ఆ నంబర్ ప్రొఫైల్ ఫోటోగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ చిత్రం ఉండటంతో అది ఆయనేనని శ్రీనివాసరావు భావించారు. తాను కొత్త నంబర్ వాడుతున్నానని, అత్యవసరంగా కొంత డబ్బు పంపాలని సైబర్ నేరగాళ్లు సందేశాలు పంపారు.తన యజమానే అడుగుతున్నారని పూర్తిగా విశ్వసించిన మేనేజర్, ఎటువంటి క్రాస్ చెక్ చేసుకోకుండా నేరగాళ్లు సూచించిన వేర్వేరు బ్యాంకు ఖాతాలకు మొత్తం 11 విడతల్లో రూ.92 లక్షలు బదిలీ చేశారు.ఈ నెల 8న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తన కంపెనీ బ్యాంకు ఖాతాలను తనిఖీ చేస్తుండగా కొన్ని అనుమానాస్పద లావాదేవీలను గుర్తించారు. వెంటనే ఫైనాన్స్ మేనేజర్‌ను ఆరా తీయగా అసలు విషయం బయటపడింది. తాను డబ్బుల కోసం ఎలాంటి సందేశాలు పంపలేదని, తన ఫోన్ నంబర్ కూడా మారలేదని ఎంపీ స్పష్టం చేయడంతో మేనేజర్ నివ్వెరపోయారు.తాము మోసపోయామని గ్రహించిన వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే, నగదు బదిలీ జరిగిన రెండు వారాల తర్వాత ఫిర్యాదు అందడంతో అప్పటికే నేరగాళ్లు ఎక్కువ మొత్తాన్ని డ్రా చేసుకున్నారు. పోలీసులు తక్షణమే స్పందించి కేవలం రూ.7 లక్షల మొత్తాన్ని మాత్రమే ఫ్రీజ్ చేయగలిగారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నేటి నుండి రాలయసీమ రంగస్థలి నృత్యకళోత్సవాలు

**తిరుపతి,సెప్టెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం తిరుపతిలో రాయలసీమ రంగస్థలి స్వర్ణోత్సవ నృత్యకళోత్సవాలు నేటి నుండి (శుక్రవారం) మూడురోజులపాటు జరగనున్నాయి. ఈ నృత్యకళోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను గురువారం ఉదయం బిజెపి నాయకుడు పి.నవీన్‌కుమార్‌రెడ్డి, రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాధరెడ్డి ,కళాకారులు కెఎన్ రాజ, విజయభాస్కర్‌రెడ్డి, సురేష్‌స్వామి, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, నాగేశ్వరరావు తదితరులు ఆవిష్కరించారు. తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో శ్రీకృష్ణదేవరాయ కళాదర్బార్ వేదికపై నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఏడాది క్రమం తప్పకుండా వివిధ రాష్ట్రాల నుండి కళాకారులను ఆహ్వానించి ఏకతాటిపైకి తీసుకువచ్చి వారికి వసతి, భోజనం సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. వారివారి ప్రతిభ ప్రదర్శనలకు పురస్కారాలు అంద జేయడం జరుగుతుందని గోపీనాధరెడ్డి తెలిపారు.

## గోవిందుని దర్శనానికి పలువురు విఐపిలు

### శ్రీవారి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి



**తిరుమల,సెప్టెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలకు శుభాలు కలగాలని, సుఖసంతోషాలతోఉండాలని దేవుని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. గురువారం ఉదయంనైవేద్యాల విరామ సమయంలో ఆర్టీసి చైర్మన్ నారాయణరావు, ఎంఎల్ఎ రమేశ్‌బాబు, గుమ్మనూరు జయరాం, ప్రభుత్వ చీఫ్‌విప్ బొలిశెట్టి శ్రీనివాస్, ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్, కిల్లికృపారాణి, ప్రభుత్వ విప్ గణబాబు,టిడ్కో చైర్మన్‌వేములపాటి అజయ్‌కుమార్ వేర్వేరుగా ఉదయం ఆలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## భక్తులకు అసౌకర్యం కలగకుండా విస్తృత సేవలు

### - బ్రహ్మోత్సవాల్లో పారిశుధ్యానికి ప్రాధాన్యత



**తిరుమల,సెప్టెంబర్ 11ప్రభాత వార్త ప్రతినిధి:** బ్రహ్మోత్స వాల్లో భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు విస్తృతంగా కల్పించాలని, ఎప్పటికప్పుడు అవసరమైన సేవలు అందించాలని టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ అధికారులకు నిర్ధేశం చేశారు. బ్రహ్మోత్సవాల సమయంలో మాఢవీధుల్లో పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నామని, ఇందుకు అవసరమైన సిబ్బందిని అదనంగా డిప్యూటేషన్‌పై నియమించుకోవాలని సూచించారు. సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, అధికారుల సేవలపై గురువారం రాత్రి తిరుమల అన్నమయ్యభవనంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ మురళీకృష్ణ, సిఇ సత్యనారాయణ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, డిఎఫ్ఒ ఫణికుమార్‌నాయుడు, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఇఒ సింఘాల్ సమీక్షనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు జరిగే సమయంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన మేరకు తిరుమలలో పార్కింగ్ సౌకర్యం కల్పించాలన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా తిరుపతిలోనూ పార్కింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. గ్యాలరీల్లోని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నప్రసాదాలు పంపిణీ చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ఉండాలన్నారు. 24వతేదీ నుండి అక్టోబర్ 2వరకు జరిగే బ్రహ్మోత్సవాల్లో తొలిరోజు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తిరుమలకు వస్తున్నారని, ఏర్పాట్లు మరింత పటిష్టంగా చేపట్టాలని అధికారులకుసూచించారు.

## హోమి బాబా కేన్సర్ సెంటర్‌లో 3 సూపర్ స్పెషాలిటీ కోర్సులు

**విజయవాడ,సెప్టెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** దేశవ్యాప్తంగా క్యాన్సర్ వ్యాధి ప్రబలుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో 3 క్యాన్సర్ సూపర్ స్పెషాలిటీ కోర్సులను ప్రారంభించటానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతించింది. ఏపీ వైద్య ఆరోగ్యశాఖాధికారుల సమాచారాన్ని అనుసరించి విశాఖపట్నంలోని ప్రఖ్యాత హోమి బాబా క్యాన్సర్ హాస్పిటల్,పరిశోధనా కేంద్రంలో 3 ఎంసిహెచ్ కోర్సులను ప్రారంభించడానికి వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపారు. ఈ మేరకు ఎంసిహెచ్ సర్జికల్ ఆంకాలజిలో ప్రతి ఏడాది 2 సీట్లకు, ఎంసిహెచ్ గైనకలాజికల్ ఆంకాలజీ లో 4 సీట్లకు, డిఎమ్ మెడికల్ ఆంకాలజిలో 4 సీట్లకు ప్రవేశాలు జరుగుతాయి. ఈ 3 విభాగాల్లో రాష్ట్రంలో ప్రస్తుతం 13 ఎంసిహెచ్ సీట్లు మాత్రమే ఉన్నాయి. 120 పడకల తో కూడిన హోమి బాబా క్యాన్సర్ హాస్పిటల్ మరియు పరిశోధనా కేంద్రం భారత ప్రభుత్వం వారి పూర్తి గ్రాంటుతో అణుశక్తి విభాగం పర్యవేక్షణలో నడుస్తున్న సంస్థ.

## శానిటరీ టెండర్లతో 'భోళాశంకరునికి శఠగోపం'

### గడువుకు ముందే మళ్లీ టెండర్లు ఎవరి కోసం?

### శ్రీకాళహస్తి ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షుడు తారక శ్రీనివాసులు



**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 11 ప్రభాతవార్త** రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల్లో శానిటరీ నిర్వహణ,మనుషుల్ని సరఫరా,స్వీపింగ్‌కు సంబంధించి దేవాదాయశాఖ తీసుకున్న నిర్ణయంతో ఒక్కొక్క దేవాలయంలో భక్తులు సమర్పించిన కానుకలు హారతి కర్పూరంలా కరిగిపోతాయని ప్రతిపక్షాలు శివమెత్తాయి. గురువారం శ్రీకాళహస్తీశ్వరాలయం ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులు ప్రభుత్వంలో జరుగుతున్న లోసుగులపై శివమెత్తారు. ఒక్క శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ ఒప్పంద కాలం ఇంకా ఏడాది ఉండగా రద్దు చేసి కొత్తగా అస్మదీయులకు కట్టబెట్టుటకు నిర్ణయం తీసుకోవటం దారుణమని శ్రీనివాసులు వివరించారు. దేవాదాయశాఖ తీసుకున్న నిర్ణయంతో ఒక్క శ్రీకాళహస్తీశ్వరునికే సుమారు రూ.10కోట్లు శఠగోపం పడుతుందని మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. ప్రస్తుతం శ్రీకాళహస్తీశ్వరాలయంలో యశ్వంత్ ఎంటర్ ప్రైజస్‌కు చెందిన కాంట్రాక్టర్ ఒక నెలకు రూ.36.99లక్షలకు టెండర్లు దక్కించుకొని నిర్వహిస్తున్నట్లు వివరించారు. గతంలో తాము అధికారంలో ఉన్నపుడు ఇది రూ.30లక్షలకే నిర్వహించేవారమని వివరించారు. ప్రస్తుతం టెండర్ దారునికి వచ్చే ఏడాది ఆగస్టు వరకు ఉందని తెలిపారు.అయితే ఆలయ ఇఓ ఆఘమేఘాల మీద టెండర్‌ను రద్దు చేసి కొత్తగా టెండర్లు నిర్వహించి శానిటరీ పనులను 'పద్మావతి ఎంటర్ ప్రైజెస్‌కు రూ.76.66లక్షలకు అప్పగించారని ఆరోపించారు.పాత టెండర్ దారునికి ఏడాది ఉన్న రద్దు చేసి కొత్త టటెండర్ దారునికి నెలకురూ.40లక్షలు అదనంగా చెల్లించుటకు అంతేకాక టెండర్ మొత్తంతో పాటు 18శాతం జిఎస్‌టి చెల్లించుటకు నిర్ణయం తీసుకోవటం గమనిస్తే అధికారులు ఏం చేస్తున్నారనేది ప్రశ్నార్థకంగా మారిందని ధ్వజమెత్తారు. అంతే రూ.సుమారు 37లక్షలకు పనులు చేస్తున్న చోట రూ.94.51లక్షలు చెల్లించుటకు నిర్ణయం తీసుకోవటం గమనిస్తే శివయ్య కు భక్తులు సమర్పిస్తున్న హుండీ కానుకలకు ఎసరు పెట్టారని విమర్శించారు.ంరెండేళ్ళలో సుమారు రూ.10కోట్లు ఒక్క శివయ్య సొత్తులనే ధారాదత్తం చేయటానికి సాహసించటం గమనిస్తే అధికారుల దేవుని సొత్తులు కూడా దొడ్డిదారిన ధారాదత్తం చేయటానికి సాహసించటం దారుణమన్నారు.

## టిటిడి ఆస్పత్రుల్లో వైద్యులు సేవలకు సిద్ధంకావాలి

### - వైద్యులతో అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,సెప్టెంబర్ 11ప్రభాత వార్త ప్రతినిధి:** శ్రీవారిసేవ తరహాలో టిటిడి ఆస్పత్రుల్లో రోగులకు నిపుణులైన వైద్యులతో వైద్యసేవలు అందించేందుకు టిటిడి సిద్ధమైందని, ఇందుకు స్వచ్ఛందంగా సేవాభావంతో పనిచేసే వైద్యులకు ఆహ్వానం పలకాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో ఆస్పత్రుల్లో ఈసేవకుల సేవలను త్వరలోనే ప్రారంభించాలని ఆదేశించారు. గురువారం రాత్రి అన్నమయ్యభవనంలో స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వి కుమార్, బర్డ్ డైరెక్టర్ డాక్టర్ జి,జగదీష్, పద్మావతిచిన్నపిల్లల హృదయాలయం డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, టిటిడి సిఎంఒ డాక్టర్ నర్మద, ఎస్వీఆయుర్వేద ఆస్పత్రి చీఫ్ డాక్టర్ రేణుదీక్షిత్,ఐటి జిఎం ఫణికుమార్‌నాయుతో కలసి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి సమీక్షించారు. టిటిడి ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యసేవలకు వైద్యసేవారంగంలో అనుభవజ్ఞులైన వైద్యులను శ్రీవారిసేవకు ఆహ్వానించాలని సూచించారు.

## విద్య, ఉపాధి, వ్యాపారరంగంలో ట్రాన్స్‌జెండర్స్‌కి సహాయం అందించాలి : మంత్రి డోలా బాల వీరాంజనేయులు



**విజయవాడ,సెప్టెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** విద్య, ఉపాధి, వ్యాపారరంగంలో ట్రాన్స్‌జెండర్స్ కి సహాయం అందించాలిఏపీ సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కోరారు.వారికి సామాజికంగా తగిన గుర్తింపు ఇవ్వాలన్నారు.వారి ప్రతిభ,సమర్థతకు ప్రభుత్వం పూర్తి అండగా నిలవాలన్నారు. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి డా.వీరేంద్ర కుమార్ అధ్యక్షతన వికసిత్ భారత్ 2027 వీడియో కాన్ఫరెన్స్ గురువారం జరిగింది.వెలగపూడి సచివాలయం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రి స్వామి పాల్గొన్నారు.ఈ సమావేశంలో పలు అంశాలు మంత్రి స్వామి ప్రస్తావించారు. ఎస్సీ, ఎస్టీ దివ్యాంగుల చట్టాలపై దేశంలోని అన్ని విద్యాసంస్థల్లో అవగాహన కల్పించాలని కోరారు.ఆరోగ్య బీమా పథకాలలో వయస్సు పరిమితి తొలగించాలన్నారు.వయో వందన హెల్త్ ఇన్సూరెన్స్ అర్హత వయస్సును తగ్గించాలన్నారు.మహిళా వృద్ధులకు ప్రత్యేక రాయితీలు కల్పించి సులభ వడ్డీతో రుణాలు ఇవ్వాలన్నారు.డ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై పాఠశాలలు, కళాశాలల స్థాయిల్లో విద్యార్థులకు పాఠ్యాంశం ప్రవేశపెట్టాలన్నారు.డీఅడిక్షన్ సెంటర్ల సిబ్బందికి వేతనాలు నేషనల్ హెల్త్ మిషన్ సిబ్బందితో సమానంగా పెంచాలి పాఠశాలలు, కళాశాలల్లో జెండర్ సెన్సిటైజేషన్ మాడ్యూల్స్ ప్రవేశపెట్టాలని కోరారు.

వార్త

సమయస్ఫూర్తి, వివేకము, చాకచక్యము, కార్యశూరత ఉన్నవాడికి సర్వత్రా విజయం లభిస్తుంది.

-స్వామి వివేకానంద

# మాటలతో ధరలు తగ్గవు!


సన్నాయి నొక్కులే తప్ప సంగీతం లేదన్నట్లుగా ఉంది ధరల విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. అదుపు అజ్ఞాలేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రిస్తాం, నల్లబజారుదారులపై ఉక్కుపాదం మోపుతామని పాలకులు పదేపదే మాటలు చెప్తున్నారు తప్ప ఆచరణలో ఏమాత్రం చేయలేకపోతున్నారు. అధికారంలోకి ఎవరు వచ్చినా ఇదే పరిస్థితి. స్వరం మారుతున్నదే తప్ప పాట మాత్రం పాతదే అన్నట్లుగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆవేదన, ఆందోళన వ్యక్తం చేసి, రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన పెద్దలే అధికారంలోకి రాగానే మారిపోతున్నారు. ముఖ్యంగా ఇటీవల అదుపు లేకుండా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్యులు విలవిల్లాడిపోతున్నారు. అన్నింటికంటే ప్రధానంగా పండుగల సీజన్‌లో ప్రజల అవసరాలను ముందుగానే పసిగట్టి కృత్రిమ ధర సృష్టించి ధరలు పెంచుకుంటున్నారు. ఒక రోజు ఉన్న ధర మరుసటి రోజు ఉండడం లేదు. ఒక పట్టణంలో ఉన్న ధర మరో నగరంలో ఉండడం లేదు. ఇలా ధరలు కొండెక్కడానికి కారకులెవరు? కారణాలు ఏమిటో? ఎవరికి చెప్పుకోవాలో? చర్యలు ఎవరు తీసుకుంటారో? దిక్కుతోచక సన్నజనంతోపాటు మధ్యతరగతి కూడా కొట్టుమిట్టాడుతున్నారు. పోని ఉత్పత్తి చేస్తున్న రైతుకు ధర వస్తున్నదంటే అదీ లేదు. అక్కడ పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. ఎరువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా తెలంగాణలో యూరియా కొరత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నది. సమయం మించిపోతుండడంతో నల్లబజారులో యూరియా కొనడానికి కూడా రైతన్నలు వెనుకాడడం లేదు. గత పదేళ్లలో కాంప్లెక్స్ ఎరువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. దీంతో ఉత్పత్తి చేస్తున్న రైతులకు ధరలు ఏమాత్రం గిట్టుబాటు కావడం లేదు. రైతుల వద్ద పంటలు ఉన్నప్పుడు వాటి ధరలు పాతాళలోకానికి పడిపోతుంటే వారి వద్ద నుంచి ప్రైవేట్ గోదాముల్లోకి చేరుకోగానే అందుకోలేనంతగా ఆకాశానికి ఎక్కి కూర్చుంటున్నాయి. ఇది ఇప్పటికిప్పుడు కొత్తగా వచ్చిందని చెప్పడం లేదు. ఈ విషయం పాలకులకు తెలియంది కాదు. సమీక్షలు చేస్తున్నారు. ధరల నియంత్రణ విషయంలో ఆదేశాలు ఇస్తున్నారు. కానీ అవి అమలు కావడం లేదు. కొందరు దళారులు కమిషన్ల రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. చట్టప్రకారం లైసెన్సు పొందినా కొందరు నిబంధనలను అతిక్రమించి అటు రైతులను, ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఈ దోపిడీకి గురికాకుండా వినియోగదారులను కాపాడి అటు రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించడంలో కీలకపాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు రైతుల భక్షక కంపెనీలుగా రూపాంతరం చెందాయి. దళారులను అదుపు చేయలేకపోగా కొన్నిప్రాంతాల్లో వారితోనేకుమ్మక్కై పోతున్నారు. రైతుల సమస్య పరిష్కారం వైపుప్రయత్నాలు చేయడంలేదు. ఇందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ వేదికలెక్కి ఉప న్యాసాలు ఇచ్చే పెద్దలే మార్కెట్ కమిటీల విషయంలో అదేప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేస్తున్నారు. నామినేషన్ పద్ధతి ఎవరు, ఎప్పుడు కనుగొన్నారో కానీ రైతుల పాలిట శాపాలుగా పరిణమిస్తున్నాయి. ప్రజాస్వామ్యపద్ధతిలో ఎన్నికకావాల్సిన రైతుల ప్రతినిధులకు బదులు నేతలు తమ అనుచరులను, సన్నిహితులను, కార్యకర్తలను ఈ కమిటీల్లో నియమించుకుంటున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఈ మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాసాలుగా రూపాంతరం చెందాయి. ఇందులో ప్రజలచే తిరస్కరించబడిన వారు, ఎన్నికల్లో పోటీచేసే సత్తాలేనివారు, ప్రజాసేవఅంటే ఏమిటో తెలియనివారిని ఈ కమిటీల్లో చొప్పిస్తున్నారు. పాలకుల దయాదాక్షిణ్యాలమీద ఎంపికైన పాలకమండళ్లు కొన్ని ప్రాంతాల్లో నామ మాత్రంగా మిగిలిపోతున్నాయి. మరికొన్నిచోట్ల దళారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాయి. రైతులనుంచి వచ్చే సరుకుల ధరలను నియంత్రిస్తున్నారు. ఒక రింగ్‌గా ఏర్పడి కొనుగోళ్ల ధరలనుదళారులే నిర్ణయించే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. అవసరం అనుకుంటే పోటీగా ఇతరప్రాంతాల నుంచి సరుకులను తెప్పించి స్థానిక రైతులఉత్పత్తులనుదెబ్బతీస్తున్నారు. దేశవ్యాప్తంగా అధికశాతం మార్కెట్ యార్డుల్లో ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. అందుకే ధరలు ఎప్పుడు పెరుగుతాయో, ఎప్పుడు తగ్గుతాయో, ఎందుకు జరుగుతున్నదో చెప్పలేని పరిస్థితి. గత మూడు, నాలుగేళ్లుగా వరి సాగు పెరగడమేకాక ఇబ్బడిముబ్బడిగా దిగుమతులు వస్తున్నాయి. అయినా బియ్యంధర ఏమాత్రం తగ్గడంలేదు. తెలంగాణ ప్రభుత్వం చౌకదుకాణాల ద్వారా దొడ్డుబియ్యానికి బదులు సన్నబియ్యం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతో కొంతమేరకు పెరుగుదల ఆగిందని చెప్పొచ్చు. సమృద్ధిగా పంటల దిగుబడి లభించిన భారతావనిలో ఇతర సరుకులతోపాటు బియ్యం ధరలు కూడా ఆకాశాన్ని అంటడం సామాన్యులకు అంతుపట్టడం లేదు. నిబంధనలకు విరుద్ధంగా కొందరు వ్యాపారులు వేలాది టన్నులు నిత్యావసర వస్తువులను అక్రమంగా నిల్వ చేసుకుంటున్నారు. ఇది ప్రభుత్వానికి తెలియందికాదు. ధరల విషయంలో పరిస్థితులు విషమిస్తున్నప్పుడు సామాన్యులు ఇక్కట్లకు గురవుతున్నప్పుడు ప్రభుత్వమే చర్యలకు నాంది పలకాలి. కానీ ఆ పరిస్థితులు కన్పించడం లేదు. ఏది ఏమైనా పెరిగిపోతున్న ఈ ధరలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. బడుగు, పేద, బలహీనవర్గాలే కాదు మధ్యతరగతి ప్రజలు కూడా అల్లాడిపోతున్నారు. ఈ సమస్యలను ఇలాగే నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్‌లో పాలకులు భారీ మూల్యం చెల్లించక తప్పదు.

విద్య లేకపోయినప్పటికీ గర్వించేవాడు, దరిద్రుడైనప్పటికీ పెద్ద ఎత్తులు వేసేవాడు, పనులు చేయనప్పటికీ ధనాన్ని ఆశించేవాడు మూర్ఖుడు.



డబ్ల్యు ఎమర్సన్

డబ్బు ఉన్నప్పుడు ఎడాపెడా ఖర్చు చేయడం, లేనప్పుడు ఇతరుల దగ్గర చేతులు చాచడం వల్ల మన వ్యక్తిత్వం దెబ్బతింటుంది.



మహాత్మా గాంధీ

# ప్రజావాక్కు



## రాహుల్ జర జాగ్రత్త

మోడీ, అమిత్‌షాలపై అనుచితవాఖ్యలు చేశారని ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఇంకా మరికొన్ని కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొని న్యాయస్థానాల చేత మందలింపులకి గురైన రాహుల్ గాంధీ చైనా, భారత్ భూభాగంలో కొంత ఆక్రమించుకుంటున్నదని వ్యాఖ్యపై ఈ మధ్య సుప్రీం కోర్టుచే మందలింపబడ్డారు. ఒక జాతీయ పార్టీకి చెందిన ఎమ్.పి లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు భవిష్యత్ ప్రధానిగా ప్రచారం పొందుతున్న రాహుల్ గాంధీ సంయమనం లేకుండా ఇష్టమొచ్చినట్టుగా మాట్లాడుతున్నారు. తరచు అగ్రహావేశాలను ప్రదర్శిస్తున్నారు. రాజకీయ ప్రత్యర్థులను తీవ్ర పదజాలంతో దూషిస్తున్నారు. సరిహద్దుల్లో ఏం జరుగుతుందో మన దేశానికి చెందిన సైనికులు ఏంచేస్తున్నారో తెలియకుండా మిడిమిడి జ్ఞానంతో వ్యాఖ్యలు చేస్తూ నవ్వులపాలవుతున్నారు.

- మిథునం, హైదరాబాద్

## కుటుంబ నిర్వహణ ఒక కళ

కుటుంబ నిర్వహణ ఒక కళ. అది అందరికీ లేకపోవడం వల్ల కుటుంబ వ్యవస్థ అతలాకుతలం కావడానికి కారణమౌతుంది. సాటి మానవ ప్రవర్తనపై కనీస అవగాహన లేనిదుస్థితివచ్చింది. మొరటుప్రవర్తన, సుఖలాల సత్వం, సుఖాలకు అడ్డుపడే రక్తసంబంధీకులనైనా చంపడానికి వెనుకాడకపోవడం. చివరకు నేను నా భార్య/భర్త అనే సిద్ధాంతం పోయి'నేనే నేను' 'నేను నేనే' పాలసీ వచ్చింది. అంత్య నిష్ఠూరంకంటే ఆది నిష్ఠూరమే మంచిదని పిల్లలకు పెళ్లి కాగానే ఇంట్లో ఉంచుకోవాలంటే భయపడుతూ వేరుపడేయటం ఆచారమైనది. కుటుంబ విలువలు, కట్టుబాట్లు లేకుండా ఎవ్వరిష్టం వారిదయింది.

- డా. దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

## అక్షర జ్ఞానం అవసరం

దేశంలో ఆర్థికఅసమానతలు తొలగాలంటేప్రజలకు కనీస అక్షరజ్ఞానం అవసరం. అందుకే పిల్లలకు కనీస అక్షర జ్ఞానం కల్పించాలి. లేదంటే బాలలు బాల కార్మికులుగా మారే అవకాశం ఉంది. అలాగే కనీస విద్యాభ్యాసం వల్ల సమాజంలో స్వతహాగా జీవించగలరు. ప్రభుత్వం కూడా దేశంలోఅక్షరాస్యతా శాతం పెంచేందుకు చర్యలు తీసుకోవాలి. ప్రతి వ్యక్తి అక్షర జ్ఞానం సంపాదించాలి.

- డి. చాంద్ బాషా, కర్నూలు

## అనుకున్నట్లుగానే జరిగింది..

అందరూ అనుకున్నట్లుగానే ఉపరాష్ట్రపతిగా ఎన్.డి.ఎ. నిలబెట్టిన అభ్యర్థి సి.పి. రాధాకష్ణన్ గారు 152 ఓట్ల మెజారిటీతో తన ప్రత్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిగారి మీద విజయం సాధించారు. ఈ ఎన్నికలో క్రాస్ ఓటింగ్ జరిగిందనేది నిర్వివాదాంశం. రెడ్డిగారి ఓటమి ఆశ్చర్యం కానే కాదు. తమ అస్తిత్వం నిలబెట్టుకోవడం కోసం ప్రతిపక్షం ఈ పోటీకి సమర్థుడైన వ్యక్తినే బరిలోకి దింపింది. భారతదేశ రెండవ ఉపరాష్ట్రపతిగా ఘనత వహించినడా. సర్వేపల్లి రాధాకృష్ణన్(తరువాత ఆయన రాష్ట్రపతి అయ్యారు) మాదిరిగా పెద్దల సభలో హుందాగా సభా గౌరవాన్ని పాటిస్తారని ఆశిద్దాం. ఈ విషయంలో బి.జె.పి. నాయకుడు అయిన వెంకయ్యనాయుడు గారు ఉపరాష్ట్రపతిగా ఆ పదవికి ఎంతో వెన్నె తీసుకువచ్చారు. ఇప్పుడు ఎన్నికయిన రాధాకృష్ణన్ గారు ఆ తరహాలో వ్యవహారించగలరని ఆశిద్దాం.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## మహిళలను భాగస్వాములను చేయాలి

ఉపాధిలో ఎక్కువ మంది అంటే దాదాపు సగం మంది కూలీలు మహిళలు ఉండడం గొప్ప సందర్భం తమిళనాడు, కేరళ, పంజాబ్, తెలంగాణలో ఉపాధి హామీ కూలీలు సగం మంది ఉండడం గొప్ప విషయం. ఉదాహరణకు చిన్న లేదా కొత్త గ్రామ పంచాయితీలలో దాదాపు గత నాలుగు అయిదు ఏండ్లుగా దాదాపు 50 నుండి 60 శాతం మధ్యలో మహిళా కూలీలు ఉంటున్నారు. ఆయితే ఉపాధి హామీకి నిధుల కేటాయింపు తగ్గడం అంటే మహిళల ఆర్థిక స్థిరత్వం దెబ్బతీసినట్లు. ఇక పోతే ఉపాధి హామీకి మహిళ సంఘాలకు ఒక సమన్వయం ఫామ్ చేయడం గొప్ప విషయం. ప్రభుత్వం ప్రవేశపెట్టే వన మహోత్సవం కార్యక్రమంద్వారా చెట్లకు రక్షకులుగా మహిళలను భాగాస్వాములను చేయొచ్చు.

- భారత అవినాష్, జనగామ

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం

రైతులు తమపశువులకు సోకేసీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి. వర్షాకాలంలో పశువులకు లంపి స్కిన్ మిగతా వ్యాధులు మేకలు గొర్రెలకు కూడా రోగాలు వస్తాయి. ముద్దపు చర్మవ్యాధి సోకితే పాడిరైతుకు ఆర్థికంగా తీవ్రనష్టం వాటిల్లుతుంది. పాల దిగుబడి గణనీయంగా తగ్గి రైతుకు ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తగులుతుంది. పశు సంవర్ధక శాఖ గ్రామాల వారీగా పశువులకు ముందస్తు టీకాలు వేయాలి.

-కె. సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# సమస్యల పరిష్కారానికి చర్చలే ఏకైక మార్గం

**ఐక్యరాజ్యసమితి వివిధ మానవ హక్కుల సంస్థలతో సహా అంతర్జాతీయ సమాజంలో పెరుగుతున్న హింస పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల హై కమీషనర్ వోల్కర్ టర్క్ మాట్లాడుతూ నేపాల్ ప్రజల ఆందోళనలను పరిష్కరించడానికి 'చర్చలు ఉత్తమమైన ఏకైక మార్గం' అని పేర్కొన్నారు. అంతర్జాతీయ సమాజం నేపాల్‌లో నేరుగా జోక్యం చేసుకునే అవకాశం లేనప్పటికీ, అన్ని పార్టీలు సంయమనం పాటించాలని, మానవ హక్కులను గౌరవించాలని, శాంతియుత పరిష్కారాన్ని కనుగొనాలని ప్రోత్సహించడంలో అంతర్జాతీయ ఒత్తిడి, దౌత్యం కీలకపాత్ర పోషిస్తాయి. భవి ష్యత్తులో ఇలాంటి సంక్షోభాలు జరగకుండా నిరోధించడానికి, పారదర్శకమైన, జవాబుదారీగా ఉండే పాలనను నిర్మించడానికి అంతర్జాతీయ సంస్థలు సహాయం చేయగలవు. నేపాల్‌లో జరుగుతున్న హింస ప్రజల, ముఖ్యంగా యువత ఆవేదనను పరిష్కరించకుండా రాజకీయ స్థిరత్వం సాధ్యం కాదని గుర్తుచేస్తుంది. ముఖ్యంగా యువతలో ఈ టెక్నాలజీ ఉంది. వారికి తమ ఆందోళనలను తెలియజేయడానికి సోషల్ మీడియా ఒక సాధనంగా మారింది.**

డి. జయరాం

నేపాల్‌లో ఇటీవల చోటు చేసుకున్న రాజకీయ అల్లర్లు, హింస దేశాన్ని కకావికలం చేశాయి. ఈ హింసకు వ్యతిరేకంగా చెలరేగిన నిరసనల తర్వాత ప్రధానమంత్రి కె.పి. శర్మ ఓలి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఈ సంక్షోభానికి తక్షణ కారణాలు ఉన్నప్పటికీ, కొన్ని దశాబ్దాలుగా పేరుకుపోయిన సమస్యలు కూడా దీనికి ప్రధాన కారణం. ప్రస్తుత హింసకు సోషల్ మీడియా నిషేధం ఒక నిప్పు రవ్వ లాంటిది. కానీ ఈ అశాంతికి మూల కారణం నేపాల్ ప్రజలలో, ముఖ్యంగా యువతలో పేరుకుపోయిన తీవ్రమైన అసంతృప్తి. ఇటీవలి హింసకు ప్రధాన కారణం, ప్రభుత్వం 26 సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను నిషేధించడం. వీటిలో ఫేస్‌బుక్, యూట్యూబ్, ఎక్స్ వంటివి ఉన్నాయి. కొత్త నిబంధనలకు ఈ ప్లాట్‌ఫారమ్‌లు కట్టుబడి ఉండలేదని ప్రభుత్వం పేర్కొంది. అయితే యువత సారథ్యంలోని "జెన్ జడ్' ఉద్యమం, ఈ నిషేధాన్ని భావప్రకటన స్వేచ్ఛపై ప్రభుత్వం చేసిన ప్రత్యక్ష దాడిగా, ప్రజల గొంతు నొక్కే ప్రయత్నంగా భావించింది. చాలా మంది యువతకు, చిన్న వ్యాపారాలకు ఈ ప్లాట్‌ఫారమ్‌లు సమాచారం, వార్తలు, ఆర్థిక కార్యకలాపాలకు అత్యంత ముఖ్యమైనవి. దశాబ్దాలుగా ఉన్న అవినీతి, రాజకీయ స్తబ్దతతో విసిగిపోయిన యువతకు ఈ నిషేధం చివరి అస్త్రంలా మారింది. మొదట శాంతియుతంగా ప్రారంభమైన నిరసనలు, పోలీసులతో జరిగిన హింసాత్మక ఘర్షణలకు దారితీశాయి. ఈ ఘర్షణల్లో కనీసం 19 మంది ప్రాణాలు కోల్పోగా, సుమారు నాలుగు వందల మంది గాయపడ్డారు. ముఖ్యంగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం ప్రజల్లో ఆగ్రహాన్ని మరింత పెంచి ప్రభుత్వం వ్యతిరేక ఉద్యమాన్ని తీవ్రతరం చేసింది. సోషల్ మీడియా నిషేధం ఒక ఉత్ప్రేరకం మాత్రమే, కానీ ఈ నిరసనలకు ప్రధాన కారణాలు చాలా కాలంగా పేరుకుపోయిన వ్యవస్థాగత సమస్యలు. నేపాల్ ప్రజలు, ముఖ్యంగా యువత, విస్తృతమైన అవినీతి, బంధుప్రీతి రాజకీయ నాయకుల విలాసవంతమైన జీవితాలను చూసి విసిగిపోయారు. అయితే, ప్రజలు మాత్రం కష్టాలు పడుతున్నారు. తమ దేశ ప్రజలు విదేశాలకు వెళ్లి పంపే డబ్బుతో నేపాల్ ఆర్థిక వ్యవస్థ కొంత మెరుగైనప్పటికీ, స్వదేశంలో ఉపాధి అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. యువతలో నిరుద్యోగ రేటు 20శాతం ఉండటం వల్ల చాలామంది యువత తమ స్వదేశంలో భవిష్యత్తు లేదని భావిస్తున్నారు. రాజకీయ వ్యవస్థ కూడా తీవ్ర అసంతృప్తికి కారణం. 2008లో రాచరికం నుండి ఫెడరల్ డెమొక్రటిక్ రిపబ్లిక్‌గా మారిన తర్వాత, నేపాల్ రాజకీయాలు నిలకడగా లేవు. బలహీ



నమైన సంకీర్ణ ప్రభుత్వాలు, నాయకులు తరచుగా మార్పులు దేశ దీర్ఘకాల అభివృద్ధిని అడ్డుకున్నాయి. దీంతో ప్రజల్లో రాజకీయ గందరగోళం, వైఫల్యం అనే భావన బలంగా నాటుకుపోయింది. ప్రస్తుత నిరసనలకు ప్రధానంగా 'జెన్ జడ్' ఉద్యమం నాయకత్వం వహిస్తోంది. దీనికి ఒకే ఒక నాయకుడు లేరు. ఈ యువత తమ సందేశాన్ని చేరవేయడానికి, నిరసనలు నిర్వహించడానికి సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నారు. అవినీతికి ముగింపు పలకాలని, హింసకు కారణమైన పోలీసులు జవాబుదారీగా ఉండాలని, వ్యవస్థాగత సంస్కరణలు తీసుకురావాలని ఈ ఉద్యమం డిమాండ్ చేస్తోంది. రాజీనామా చేసిన ప్రధాని కె.పి. శర్మ ఓలి ప్రభుత్వం అనేక తీవ్రమైన పొరపాట్లు చేసింది. మొదటగా, సోషల్ మీడియా నిషేధం ఒక పెద్ద తప్పిదం. ఇది ప్రజల పౌర స్వేచ్ఛను గౌరవించకపోవడాన్ని, ప్రజల జీవితాల్లో ఈ ప్లాట్‌ఫారమ్‌ల ప్రాముఖ్యతను గుర్తించకపోవడాన్ని స్పష్టం చేసింది. రెండవది, నిరసనకారులపై కాల్పులు, టియర్ గ్యాస్ ప్రయోగించడం ద్వారా పోలీసులు హింసకు పాల్పడటం పరిస్థితిని మరింత దిగజార్చింది. ఇది ప్రభుత్వానికి ప్రజల పట్ల ఉన్న బాధ్యతారాహిత్యాన్ని చూపింది. ఈ క్రూరమైన చర్య ఆగ్రహాన్ని మరింత పెంచింది. చివరగా, అవినీతిపై చర్యలు తీసుకోకపోవడం, దేశ ప్రాథమిక ఆర్థిక సమస్యలను పరిష్కరించలేకపోవడం ఈ తిరుగుబాటుకు కారణం అయ్యాయి. పరిస్థితిని అదుపులోకి తేవడానికి తక్షణ పరిష్కారం చర్చలు, జవాబుదారీతనం. నేపాల్ ఆర్మీ, అధ్యక్షుడు ఇద్దరూ నిరసనకారులను శాంతియుత చర్చలకు ఆహ్వానించారు. పరిష్కారాలు కేవలం నాయకుడిని మార్చడంతోనే ఆగకూడదు. ఈ అశాంతికి దారితీసిన లోతైన సమస్యలను పరిష్కరించాలి. కొత్త, అందరినీ కలుపుకునే ప్రభుత్వం, స్థిరమైన రాజకీయ వ్యవస్థ కోసం ఎన్నికల సంస్కరణలు, అవినీతిని అరికట్టడానికి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి సరైన చర్యలు తీసుకోవాలి. ఐక్యరాజ్యసమితి వివిధ మానవ హక్కుల సంస్థలతో సహా అంతర్జాతీయ సమాజంలో పెరుగుతున్న హింస పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల హై కమీషనర్ వోల్కర్ టర్క్ మాట్లాడుతూ నేపాల్ ప్రజల ఆందోళనలను పరిష్కరించడానికి 'చర్చలు ఉత్తమమైన ఏకైక మార్గం' అని పేర్కొన్నారు. అంతర్జాతీయ సమాజం నేపాల్‌లో నేరుగా జోక్యం చేసుకునే అవకాశం లేనప్పటికీ, అన్ని పార్టీలు సంయమనం పాటించాలని, మానవ హక్కులను గౌరవించాలని, శాంతియుత పరిష్కారాన్ని కనుగొనాలని ప్రోత్సహించడంలో అంతర్జాతీయ ఒత్తిడి, దౌత్యం కీలకపాత్ర పోషిస్తాయి. భవిష్యత్తులో ఇలాంటి సంక్షోభాలు జరగకుండా నిరోధించడానికి, పారదర్శకమైన, జవాబుదారీగా ఉండే పాలనను నిర్మించడానికి అంతర్జాతీయ సంస్థలు సహాయం చేయగలవు. నేపాల్‌లో జరుగుతున్న హింస ప్రజల, ముఖ్యంగా యువత ఆవేదనను పరిష్కరించకుండా రాజకీయ స్థిరత్వం సాధ్యం కాదని గుర్తుచేస్తుంది. ముఖ్యంగా యువతలో ఈ టెక్నాలజీ ఉంది. వారికి తమ ఆందోళనలను తెలియజేయడానికి సోషల్ మీడియా ఒక సాధనంగా మారింది. ●

# ప్రోత్సాహమే మనోధైర్యానికి మూలాధారం

రామ కిష్టయ్య సంగన భట్ల

సెప్టెంబర్ 12న జాతీయ ప్రోత్సాహక దినోత్సవం జరుపుకోవడం వెనుక ఒక లోతైన మానవీయ భావజాలం దాగి ఉంది. మనిషి జీవనంలో విజయాలు, పరాజయాలు, ఆనందం, దుఃఖం, ఆశలు, నిరాశలు పరంపరగా ఎదురవుతుంటాయి. కానీ ఈ విభిన్న అనుభవాల మధ్య నిలబెట్టేది మనోధైర్యం. ఆ మనోధైర్యాన్ని నిలబెట్టే శక్తి ప్రోత్సాహమే. ఒక మనిషి మాట మరొక మనిషికి ప్రాణాధారమవుతుందని చెప్పడానికి ఇది అత్యుత్తమ ఉదాహరణ. జాతీయ ప్రోత్సాహక దినోత్సవం మొదట అమెరికాలో 2007లో ఆవిర్భవించింది. ప్రతి మనిషి సామర్థ్యం అపారమైందే కాని దాన్ని వెలికితీయడానికి ప్రేరణ కావాలి' అన్న ఆలోచనతో ఈ రోజు ఏర్పాటైంది. ఆలోచన ఒక దేశానికి పరిమితంకాకుండా ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించింది. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 12న ఈ దినాన్ని గుర్తుచేసుకుంటూ సానుకూల ఆలోచనలు పంచుకుంటున్నారు. ప్రోత్సాహం ఎందుకు అవసరమంటే, అది కేవలం ఒక శబ్దం కాదు, ఒక శక్తి. ఒక చిన్నపిల్ల తొలిసారి నడక మొదలు పెట్టినప్పుడు తల్లి చెప్పే 'నీకు వస్తుంది' అన్న మాటే బలాన్నిస్తుంది. విద్యార్థి పరీక్షల భారం ఎదుర్కొన్నప్పుడు గురువు చెప్పే "నువ్వు చేయగలవు' అన్న మాటే ధైర్యాన్నిస్తుంది. క్రీడాకారుడు ఓటమి తర్వాత నిరుత్సాహానికి లోనైనప్పుడు స్నేహితుడు చెప్పే తర్వాతి సారి నీ విజయం ఖాయం" అన్న మాటే అతనిని తిరిగి లేస్తుంది. ఈ మాటల్లో దాగి ఉన్న ప్రేరణతోనే మనిషి అసాధ్యాన్ని సాధ్యం చేస్తాడు. సమాజంలో ప్రోత్సాహం ఒక బంధాన్ని పెంచుతుంది. మనం ఇతరులను అభినందించినప్పుడు, ప్రోత్సహించినప్పుడు వారితో ఉన్న బంధం మరింత దృఢమవుతుంది. ఉద్యోగ స్థలంలో సహోద్యోగికి ఒక ప్రశంస, కుటుంబంలో బిడ్డకు ఒక అభినందన, స్నేహితునికి ఒక ధైర్య వాక్యం – ఇవన్నీ కలిసి ఒక సానుకూల వాతావరణాన్ని సృష్టిస్తాయి. పరిశో



ధనల ప్రకారం ఉద్యోగ ప్రదేశాల్లో ప్రోత్సాహక వాతావరణం ఉంటే ఉత్పాదకత 30 శాతం పెరుగుతుందని, విద్యార్థులు 40 శాతం ఎక్కువగా ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళ్తారని నిర్ధారించబడింది. ఇది గణాంకాల రూపంలో ప్రోత్సాహం శక్తిని స్పష్టంగా చూపిస్తుంది. ఈ రోజు పాటించాల్సిన విధానం చాలా సులభం. కుటుంబ సభ్యులను ప్రోత్సహించాలి, సహోద్యోగులకు ధైర్యం చెప్పాలి, వెనుకబడిన వారికి సానుకూల మద్దతు అందించాలి. ఒక చిన్న సహాయం కూడా ఒక పెద్ద ప్రోత్సాహమవుతుంది. ఉదాహరణకు, చదువులో ఇబ్బంది పడుతున్న విద్యార్థికి సహాయం చేయడం, బిజీగా ఉన్న స్నేహితుని పనిలో తోడ్పడడం, ఒక వృద్ధునికి ధైర్యం చెప్పడం వంటి చిన్న చర్యలు గొప్ప ఫలితాలు ఇస్తాయి. మన భారతీయ సంస్కృతిలో ప్రోత్సాహం ప్రత్యేక స్థానం కలిగి ఉంది. వేదాల్లో మంచి మాట 'వంద యజ్ఞాల కంటే శ్రేష్ఠం' అని చెప్పబడింది. కవి గురజాడ అప్పారావు 'దేశమంటే మట్టి కాదు, మనుషుల సమూహం' అన్నప్పుడు కూడా పరస్పర ప్రోత్సాహమే ఒక సమాజాన్ని నిర్మిస్తుందని సూచించారు. తాళ్ళపాక అన్నమయ్య, త్యాగరాజు కీర్తనల్లోనూ భక్తిని ప్రేరేపించే ఉత్సాహ వాక్యాలే ప్రధానంగా కనిపిస్తాయి. ప్రోత్సాహం ఇవ్వడం మనకర్తవ్యం మాత్రమే కాదు, మన సంస్కృతి కూడా. ఈ రోజు మనకు గుర్తుచేస్తున్నది – ప్రోత్సాహం ఒక వ్యక్తి మాత్రమే కాదు, ఒక సమాజాన్నీ మార్చగలదు. ఒక చిన్న వాక్యం, ఒక ఆశాజనకమైన దృష్టి, ఒక మధురమైన అభినందన – ఇవన్నీ కలిసి నిస్సహాయుడిని స్ఫూర్తివంతుడిగా మార్చగలవు. జాతీయ ప్రోత్సాహక దినోత్సవాన్ని కేవలం ఒక రోజుకు పరిమితం చేయకుండా ప్రతీ రోజూ మనం ఆచరించాలి. మన కుటుంబం, మన స్నేహితులు, మన సహచరులు మాత్రమే కాదు, మన పరిచయం లేని వ్యక్తికైనా ఒక చిరునవ్వు, ఒక సానుకూల మాట ఇవ్వగలిగితే అదే నిజమైన ప్రోత్సాహం అవుతుంది. ప్రోత్సాహం ఇస్తే ప్రేరణ కలుగుతుంది, ప్రేరణతో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది, ఆత్మవిశ్వాసం విజయానికి దారితీస్తుంది. ఈ శాశ్వత సత్యాన్నే ఈ ప్రోత్సాహక దినోత్సవం మనకు గుర్తుచేస్తుంది. ●

# మరపురాని మన 'కీర్తిచక్ర' ధారి



బండారు రామ్మోహన రావు

ఇంట్లో ఈగల మోత బయట పల్లకి మోత అన్నట్లు మన తరం వీరుడు మనరాజమహేంద్రవరానికి చెందిన తెలుగువాడు పందిళ్ళపల్లి శ్రీనివాస్‌గురించి మన తెలుగు రాష్ట్రాలలో ఎవరిని అడిగినా చాలామంది ప్రజలకు తెలియదు. కానీ అడవి దొంగ వీరప్పన్ గురించి అడగగానే టక్కునఆయన గురించి చెప్పేస్తారు. కానీ వీరప్పన్ నే గడగడలాడించిన పందిళ్ళపల్లి శ్రీనివాస్ గురించి కర్ణాటకలోని సత్యమంగళం అడవుల్లో మనుషులనే కాదు చెట్లు, పుట్టలు, రాళ్లు, రప్పలు, నదులు, కాలువలు పక్షులు, పశువులు ముఖ్యంగా ఏనుగులతో పాటు వేటిని అడిగినా మమ్మల్ని కాపాడిన దేవుడు పందిళ్ళపల్లి శ్రీనివాస్ అని సగర్వంగా చెబుతాయి. అడవి దొంగ వీరప్పన్‌ను ముప్పు తిప్పలు పెట్టి సంకెళ్లతో బంధించిన ధీరోదాత్తుడు కీర్తి చక్ర పందిళ్ళపల్లి శ్రీనివాస్. ఆ తర్వాత వీరప్పన్ పారిపోవడం మళ్లీ ఆయనను పట్టుకునే పోరాటంలో వీరప్పన్ మోసపూరిత లొంగుబాటు ప్రతిపాదనను నమ్మిఆయుధాలు లేకుండా ఆయన వద్దకు వెళ్లిన పందిళ్ళపల్లి శ్రీనివాస్ చివరికి వీర మరణం పొందారు. రాముడు రావణుని చంపెను అని హీరోను పొగిడే కాలం నుండి ఈ రోజుల్లో విలనీ హీరోయిజం పెరుగుతున్న ఈ రోజుల్లో వీరప్పన్‌చే చంపబడ్డ శ్రీనివాస్ అని రాస్తున్నాము. అదే పెద్ద విషాదం. వీర మరణం పొందిన హీరో పందిళ్ళపల్లి శ్రీనివాస్ కంటే వెనకనుంచి దాడి చేసి కిరాతకంగా శ్రీనివాస్‌ని చంపిన విలన్ అడవి దొంగ వీరప్పన్ అంటే అందరికీ తెలుసు. మన తెలుగువాడైన శ్రీనివాస్ తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలంలోని కామరాజుపేటలో 1954 సెప్టెంబర్ 12న పందిళ్ళపల్లి అనంతరావు, జయలక్ష్మి దంపతులకు జన్మించారు. రాజమహేంద్రవరం ఫిషర్స్ కాలనీ పాఠశాలలో ప్రాథమిక విద్య పూర్తి చేశారు. 1975 నుంచి 1977 వరకు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎంఎస్సీ చదివి బంగారు పథకాన్ని పొందారు. 1978లో యుపిఎస్సి పరీక్షలు రాసి ఉత్తీర్ణుడై 1979లో ఇండియన్ ఫారెస్ట్ సర్వీసెస్‌కు ఎంపికయ్యారు. 1981 నాటికి శిక్షణ పూర్తి చేసుకున్నాడు. 1981లో ఇండియన్ ఫారెస్ట్ సర్వీసులో కర్ణాటక క్యాడర్ అధికారిగా ఉద్యోగ జీవితం ప్రారంభించాడు. కర్ణాటకలోని చామరాజనగర్‌లో అసిస్టెంట్ కన్జర్వేటివ్ ఫారెస్ట్‌గా తొలి ఉద్యోగ బాధ్యతలు స్వీకరించాడు. అదే ఏడాది చిక్ మగులూరు కేంద్రంగా అడవిలోని కలపతో పాటు ఏనుగు దంతాల స్మగ్లింగ్ నిరోధక బాధ్యతలతో డిప్యూటీ కన్జర్వేటివ్ ఫారెస్ట్‌గా పదోన్నతి పొందాడు. అదనపు బాధ్యత అయిన అక్రమరవాణా నిరోధాన్ని శ్రీనివాస్ చాలాశ్రద్ధతో నిర్వ హించాడు. ఆ క్రమంలో అదే అడవుల్లో ఏనుగులను చంపి ఏనుగు దంతాలను అక్రమ రవాణా చేస్తున్నవీరప్పన్ ను ఎదుర్కొన్నాడు. నిజాయితీగల ఒక పోలీసు అధికారిగా ఫారెస్ట్ హెడ్ క్వార్టర్ చామరాజనగర్‌లో ఉండకుండా అడవి దొంగ వీరప్పన్ స్వగ్రామమైన గోపీనాథం గ్రామంలోనే ఒక చిన్న పెంకుటింటిలో సాదాసీదాగా జీవించారు. అక్కడి ప్రజలతో మమేకమై పోలీస్ డ్రెస్ కంటే మామూలు దుస్తులతో ఆహార్యంతో తిరుగుతూ ఆ గ్రామ ప్రజలతో మమేకమైపోయారు. గోపీనాథం గ్రామంతోపాటు చుట్టు పక్కల అటవీ గ్రామాల్లోని ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. అప్పటికే ఎంతో మంది ఫారెస్ట్ అధికారులను కిరాతకంగా చంపి బహిరంగంగా శరీరం నుండి వారి తలలను నరికి వేరుచేసి



నేడు పి. శ్రీనివాస్ జయంతి

గోపీనాథం గ్రామంలో ప్రదర్శించి గ్రామస్తులను భయభ్రాంతులను చేసిన వీరప్పన్ ను 1985లో సజీవంగా బంధించి మైసూరు జిల్లా బూడిద పాడు అటవీ శాఖ అతిథి గృహంలో బంధించాడు. అయితే వీరప్పన్ చాకచక్యంగా నిర్బంధం నుంచి తప్పించుకొని పారి పోయాడు. అప్పటికే అవినీతిపరులైన చాలామంది ఫారెస్ట్ అధికారులు వీరప్పన్‌కి తమ వ్యూహాలు ముందస్తుగానే వెల్లడిస్తూ తమపై అధికారుల ఆనుపాసులు అందిస్తూ వారి ద్వారా అవినీతి సొమ్మును ఆర్జించేవారు. ఇప్పుడు శ్రీనివాస్ వీరప్పన్‌తో పాటు తనతో పని చేస్తూ ఉన్న చుట్టుపక్కల ఉండే ఫారెస్ట్ అవినీతి అధికారులుతో కూడా పోరాటం చేయాల్సి వచ్చింది. ఎంతైనా ఇంటి దొంగ ప్రాణహాని కదా చివరికి అదే జరిగింది. వీరప్పన్ తప్పించుకోవడంతో ఆ నేరం పందిళ్ళపల్లి శ్రీనివాస్ పై పడింది. అప్పటికే కలప దొంగతనంలో ఏనుగు దంతాల అక్రమ రవాణాలో ఇటు అధికారులు అటు రాజకీయ నాయకులు కలిసి పనిచేయడం వల్ల వీరప్పన్ ఆట కట్టించడానికి వచ్చిన పందిళ్ళపల్లి శ్రీనివాస్‌పై కక్ష పెంచుకొని శ్రీనివాస్‌ను అక్కడి నుండి ట్రైనింగ్ పేరు మీద విదేశాలకు పంపించారు. 1985లో నిర్బంధం నుంచి తప్పించుకున్న వీరప్పన్ తన అక్రమ రవాణా కార్యకలాపాలు మరింత జాగ్రత్తగా సాగించాడు. శ్రీనివాస్ తన ఉద్యోగ బాధ్యతలు కొనసాగిస్తూ 1989లో అమెరికాకు పరిశోధన కోసం పర్యటించాడు. అడవుల్లో కార్చిచ్చులు వస్తే ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవాలి అనే అంశంతో పాటు కాలిపోతున్న అడవులను పరిరక్షించే చర్యలు వంటి అంశాలపై పరిశోధించి నేర్చుకోవడానికి శ్రీనివాస్ అమెరికా పర్యటన చేశాడు. శ్రీనివాస్ నేతృత్వంలోని అప్పటిదాకా పనిచేసిన బృందం శ్రీనివాస్ అధికారికంగా అమెరికా పర్యటనకు వెళ్లడం వల్ల నిర్వీర్యమైంది. అవినీతి అధికారులు వీరప్పన్‌తో కుమ్మక్కై మరొక వంద మంది ఫారెస్ట్ అధికారుల వీరప్పన్ అనుచరుల దాడులవల్ల ప్రాణాలు కోల్పోయారు. వీరప్పన్ ఆగడాలకు అంతులేకపోవడంతో కర్ణాటక అటవీశాఖ అభ్యర్థనమేరకు పందిళ్ళ పల్లి శ్రీనివాస్ 1990లో భారతదేశానికి హుటాహుటిన తిరిగి వచ్చాడు. అతను అమెరికా నుంచి భారతదేశానికి తిరిగి వస్తూనే సొంతూరైన రాజమండ్రికికూడా వెళ్లకుండా నేరుగా కర్ణాటకలోని సత్యమంగళం అడవుల్లో ఉన్న గోపీనాథం గ్రామానికి వెళ్లి అడవి బాధ్యతలుస్వీకరించాడు. వీరప్పన్‌కి ఆయువు పట్టు ప్రజల్లో పలుకుబడి సహా పలు అంశాలపై శ్రీనివాస్ వ్యూహాత్మకంగా దెబ్బ కొట్టడంతో వీరప్పన్‌కి ఎటు పాలు పోలేదు. వీరప్పన్‌కు నమ్మకమైన అనుచరుడు అర్జున్‌ను కూడా శ్రీనివాస్ మార్చారు. అదే అర్జున్‌తో శ్రీనివాస్ ఒంటరిగా వస్తే లొంగిపోతానని వీరప్పన్ శ్రీనివాస్‌కి కబురుపంపాడు. శ్రీనివాస్ 1991 నవంబర్ 10వ తేదీ తెల్లవారుజామున గోపీనాథం సమీపంలోని నెమళ్లకొండ వద్దకు శ్రీనివాస్ వెళ్ళాడు. శ్రీనివాసును చూడగానే వీరప్పన్ ఇచ్చిన సూచనలు అందుకొని అతని అనుచరుడు పలాండి శ్రీనివాసుని తుపాకీతో వెనక నుండి దొంగదెబ్బతో కాల్చిచంపాడు. అతని వెన్నంటి వచ్చిన మరో ముగ్గురు అటవీశాఖ ఉద్యోగులను కూడా దారుణంగా చంపేశారు. శ్రీనివాస్ తలను మొండెం నుంచి వేరుచేసి వీరప్పన్ అడవుల్లోకి తీసుకెళ్లారు. శ్రీనివాస్ హత్యతో వీరప్పన్ మరింత పెట్రేగి పోయి మరిన్ని హత్యలు కిడ్నాప్ లు చేయడం మొదలుపెట్టారు. దీంతో కర్ణాటక తమిళనాడు ఉమ్మడి గా 1991లో 'ఆపరేషన్ కుకూన్' అనే పేరు మీద ఒక ప్రణాళిక రచించింది. సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ విజయ్ కుమార్ నాయకత్వంలో టాస్క్ ఫోర్స్ ఆపరేషన్ ప్రారంభించిన 14 ఏళ్ల తర్వాత 2004 అక్టోబర్ 18న వీరప్పన్‌తో పాటు అతని అనుచరులను మట్టు పెట్టారు. అంతటితో ఆ కథ ముగిసింది. ●

12-9Pg5.qxd:12-9Pg5.qxd 1/1/02 5:49 AM Page 1



# భారత్ మారిషస్ మధ్య దృఢమైన ద్వైపాక్షిక బంధం



**వారణాసి, సెప్టెంబరు 11:** భారత్, మారిషస్ రెండు దేశాలే కానీ వాటి దృక్పథాలు ఒకటేనని ప్రధాని నరేంద్ర మోడీఅన్నారు. ఇరు దేశాలు కేవలం భాగస్వామ్యులు మాత్రమే కాదని ఒక కుటుంబమని పేర్కొన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో మారిషస్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాంతో భేటీ అయిన ప్రధాని ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సమావేశంలో పలు కీలక రంగాల్లో ఇరుదేశాల మధ్య ఒప్పందాలు జరిగాయి. భేటీ తర్వాత మాట్లాడిన ప్రధాని మోడీ, మారిషస్ ప్రత్యేక ఆర్థిక మండలి భద్రత, సముద్ర సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి భారత్ కట్టుబడి ఉందని తెలిపారు. స్థానిక కరెన్సీలో వాణిజ్యం చేసేందుకు ఇరుదేశాలు నిర్ణయించాయని చెప్పారు. స్వేచ్ఛాయుత, బహిరంగ, సురక్షితమైన, స్థిరమైన, సంపన్నమైన హిందూ మహాసముద్రం భారత్, మారిషస్ రెండింటికీ ఉమ్మడి ప్రాధాన్యమని మోడీపేర్కొన్నారు. భారత్ ఎల్లప్పుడూ హిందూ మహా సముద్ర ప్రాంతంలో మొదటి ప్రతిస్పందన దారుగా నిలుస్తుందనిచెప్పారు. చాగోస్ ఒప్పందం ముగిసినందుకు మారిషస్ ప్రజలను

## ప్రధానిమోడీకి మారిషస్ అత్యున్నత పురస్కారం

ప్రధాని మోడీ అభినందించారు. అది సార్వభౌమాధికారానికి చారిత్రక విజయంగా అభివర్ణించారు. భారత్ ఎల్లప్పుడూ వలసరాజ్యాల నిర్మూలనకు, మారిషస్ సార్వభౌమత్వాన్ని పూర్తిగా గుర్తించడానికి మద్దతు ఇచ్చిందని తెలిపారు. అత్యున్నత పురస్కారం అందుకున్న మోడీ రామ్‌గులాం ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్నారు.

సెప్టెంబరు 9వ తేదీన విచ్చేసిన ఆయన, 16 వరకు మన దేశంలో ఉండనున్నారు. తన పదవీ కాలంలో భారత్‌కు ఆయనరావడం ఇదే తొలి సారి. త్వరలో ప్రముఖ పుణ్యక్షేత్రాలు అయోధ్య, తిరుపతిని సందర్శించనున్నారు. అయితే మోడీ, మార్చిలో మారిషస్‌ను సందర్శించారు. ఆ సమయంలో మారిషస్ అత్యున్నత పురస్కారం అందుకున్నారు. తమ దేశ అత్యున్నత పురస్కారం ది గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ అండ్ కీ ఆఫ్ ది ఇండియన్ ఓషన్‌ను మోడీకి రామ్‌గులాం ప్రకటించారు. ఆ గౌరవాన్ని దక్కించుకున్న తొలి భారత ప్రధానిగా మోడీ ఘనత సాధించారు. అయితేమరిషస్‌లో ఎక్కువ మంది భారత సంతతి వ్యక్తులే ఉంటారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తారు. ఆ దేశానికి కష్టమొస్తే మొదట స్పందించేది మన దేశమే. పలు విపత్తుల్లో ఆపన్నహస్తం అందించింది. కొవిడ్ సమయంలో ఆ దేశానికి 13 టన్నుల ఔషధాలు, 10 టన్నుల ఆయుర్వేద మందులు పింపిణీ చేసింది. ఇండియన్ ర్యాపిడ్ రెస్పాన్స్ మెడికల్ టీమ్‌ను అక్కడికి పంపించింది. అంతేకాదు, లక్షల వ్యాక్సిన్లను ఉచితంగా పంపించింది. మారిషస్ కూడా భారత్‌కు 200 ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్స్‌ను విరాళంగా ఇచ్చింది. 2016లో మారిషస్‌కు భారత్ స్పెషల్ ఎకనామిక్ ప్యాకేజ్ ప్రకటించింది. అక్కడ మెట్రో ఎక్స్‌ప్రెస్ ప్రాజెక్ట్, సుప్రీంకోర్టు భవనం, ఇఎన్‌టి ఆస్పత్రి, సోషల్ హౌసింగ్ ప్రాజెక్ట్, విద్యార్థుల కోసం డిజిటల్ టేబుల్స్ కోసం రూ. 3వేల కోట్లు ప్రకటించింది. పలు ప్రాజెక్టుల కోసం మరో రూ.4వేల కోట్లు అప్పు రూపంలో ఇచ్చేందుకు ముందుకొచ్చింది. ఇవేకాకుండా ఉపాధ్యాయ్ ట్రెనింగ్ సెంటర్, జవహర్‌లాల్ నెహ్రూ ఆస్పత్రి, సుబ్రమణ్య భారతి కంటి ఆస్పత్రి, నేషనల్ లైబ్రరీ, పోలీస్ అకాడమీ, రాజీవ్ గాంధీ సైన్స్ సెంటర్, స్వామి వివేకానంద ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్ ప్రాజెక్టులకు భారత్ ఆర్థిక సాయం చేస్తోంది.



## పారిపోతున్న ఖైదీలపై సైనికుల కాల్పులు

### నేపాల్‌లో మళ్లీ ఉద్రిక్తతలు

**కఠ్మాండూ, సెప్టెంబరు 11:** నేపాల్ జెన్-జెడ్ ఉద్యమకారులు చేపట్టిన ఆందోళనలను ఆసరాగా తీసుకొని జైళ్ల నుంచి ఖైదీలు పరారవుతున్నట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రామెచాప్ జైలు నుంచి పారిపోతున్న కొందరు ఖైదీలపై ఆర్మీ బలగాలు కాల్పులు జరిపాయి. దీంతో దేశంలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గురువారం జైలు గేటు తాళాలను విరగ్గొట్టి ఖైదీలు పారిపోయేందుకు ప్రయత్నించారని చీఫ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ శ్యామ్‌కృష్ణ థామా పేర్కొన్నారు. వారిని అడ్డగించేందుకు ఆర్మీ బలగాలు కాల్పులు జరిపాయన్నారు. ఈకాల్పుల్లో డజను మందికిపైగా ఖైదీలు గాయపడ్డారని వెల్లడించారు. అయితే, కాఠ్మాండూ, ఫోఖరా, లలిత్‌పుర్‌లోని జైళ్ల నుంచి ఇప్పటికే వందలాది మంది ఖైదీలు తప్పించుకున్నట్లు స్థానిక మీడియాపేర్కొంది. మొత్తం 7,000 మంది ఖైదీలు తప్పించుకున్నట్లు తెలుస్తోంది. ఇక, జైలు నుంచి పారిపోయి వస్తున్న నేపాలీ ఖైదీలను భారత సాయుధ పోలీసు దళం పట్టుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని సిద్ధార్థనగర్ సమీపంలోని 22 మంది నేపాలీ ఖైదీలను అడ్డుకున్నట్లు ఎస్‌ఎస్‌బి అధికారులుతెలిపారు. నేపాల్‌లో ఆందోళనల నేపథ్యంలో సరిహద్దుల్లో ఎస్‌ఎస్‌బినే భద్రతను పర్యవేక్షిస్తుంది. దేశంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయని కాఠ్మాండూ మేయర్ బాలెన్ షా విజ్ఞప్తి చేశారు. గురువారం నిరసనకారులను ఉద్దేశిస్తూ ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'దయచేసి ఓపికపట్టండి. దేశంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటవుతుంది. ఆ తర్వాత కొత్తగా ఎన్నికలు కూడా జరుగుతాయి' అని రాసుకొచ్చారు. సామాజిక మాధ్యమాలపై నిషేధంతో ప్రారంభమైన జెన్-జడ్ ఉద్యమం.. అవినీతి వ్యతిరేక ఉద్యమంగా మారి హింసాత్మక ఘటనలకు దారితీసింది. కాఠ్మాండూతో సహా పలు నగరాల్లో పెద్ద ఎత్తున ఘర్షణలు జరగడంతో ఆర్మీ కర్ఫ్యూ విధించింది. ఈ ఆందోళనల్లో ఇప్పటివరకు 25 మంది ప్రాణాలు కోల్పోగా.. 600 మందికిపైగా గాయపడ్డారు.




## మహారాష్ట్ర గవర్నర్‌గా వైదొలిగిన రాధాకృష్ణన్

**ముంబయి, సెప్టెంబరు 11:** మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి సిపి రాధాకృష్ణన్ వైదొలిగారు. ఇటీవలే జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఆయన గెలుపొందిన విషయం తెలిసిందే. రేపు ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో మహా గవర్నర్ పదవి నుంచి వైదొలిగారు. గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవ వ్రత్‌కు మహారాష్ట్ర గవర్నర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ అధికారికంగా ప్రకటించింది. భారత 15వ ఉప రాష్ట్రపతిగా ఎన్డీఎఅభ్యర్థి సిపి రాధాకృష్ణన్ ఎన్నికయ్యారు. ఈ నేపథ్యల శుక్రవారం రాష్ట్ర పతి భవన్‌లో రాధాకృష్ణన్ చేత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు.

## అదంతా నాపై జరుగుతున్న పెయిడ్ క్యాంపెయిన్!

### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలపడం (ఇ20)పై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తీవ్రంగా స్పందించారు. అదంతా తనను రాజకీయంగా లక్ష్యంగా చేసుకుని, డబ్బులిచ్చి నడిపిస్తున్న ప్రచారం అని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. సొసైటీ ఆఫ్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ వార్షిక సదస్సులో పాల్గొన్న ఆయన, ఇథనాల్ మిశ్రమంపై వస్తున్న ఆందోళనలపై అడిగిన ప్రశ్నలకు ఈ విధంగా బదులిచ్చారు. మీ ఆటోమొబైల్ పరిశ్రమ ఎలా పనిచేస్తుందో, రాజకీయాలు కూడా అలాగే ఉంటాయి. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారానికి డబ్బులు ముట్టాయి. అది రాజకీయంగా నన్ను దెబ్బతీయడానికే. అందులో ఎలాంటి నిజం లేదు. ప్రతి విషయం స్పష్టంగా ఉందని గడ్కరీ అన్నారు. ఇథనాల్ మిశ్రమం అనేది విదేశీ ఇంధన దిగుమతులకు ప్రత్యామ్నాయమని, ఖర్చు తక్కువని, కాలుష్య రహితమని, పూర్తిగా స్వదేశీ అని ఆయన పునరుద్ఘాటించారు. భారత్ ఏటా శిలా ఇంధనాల దిగుమతి కోసం భారీ మొత్తంలో ఖర్చు చేస్తోందని గడ్కరీ గుర్తుచేశారు. ఆ దిగుమతులను తగ్గించి, ఆ డబ్బును దేశ ఆర్థిక వ్యవస్థలో భాగం చేయడం మంచిది కాదా అని ఆయన ప్రశ్నించారు. మనం మొక్కజొన్న నుంచి ఇథనాల్‌ను ఉత్పత్తి చేస్తున్నాం.

ఈ విధానం వల్ల రైతులకు రూ. 45,000 కోట్లు లాభం చేకూరిందని ఆయన వివరించారు. కాలుష్యం కోణంలోనూ ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత కాలుష్య స్థాయిలు ఇలాగే కొనసాగితే ఢిల్లీ వాసుల ఆయుష్షు పదేళ్లు తగ్గిపోతుందని ఓ నివేదిక చెబుతోంది. ప్రపంచమంతా కాలుష్యాన్ని తగ్గించాలని అంగీకరిస్తోందని తెలిపారు. ఇ20 పెట్రోల్ వల్ల వాహనాల మైలేజీ తగ్గుతోందని, ఇంజిన్ భాగాల జీవితకాలం తగ్గిపోతోందని కొందరు వాహనదారులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ వాదనలు అవాస్తవమని ప్రభుత్వం కొట్టిపారేసింది. వాహన మైలేజీ అనేది కేవలం ఇంధనంపైనే కాకుండా, నడిపే విధానం, టైర్లలో గాలి, ఎసి వాడకం, సరైన నిర్వహణ వంటి అనేక అంశాలపై ఆధారపడి ఉంటుందని స్పష్టం చేసింది. పైగా, ఇ20 పెట్రోల్ వల్ల మెరుగైన యాక్సిలరేషన్, రైడ్ క్వాలిటీతో పాటు కర్బన ఉద్గారాలు గణనీయంగా తగ్గుతాయని ప్రభుత్వం వాదిస్తోంది. ఈ విధానాన్ని వెనక్కి తీసుకుంటే కాలుష్య నియంత్రణలో సాధించిన ప్రగతిని కోల్పోవాల్సి వస్తుందని పేర్కొంది.



## అమెరికాలో ఉధృతంగా 'కిస్సింగ్ బగ్'!

### మూడు లక్షలమందికి ఈబగ్‌తో వచ్చిన చాగస్ వ్యాధి

**వాషింగ్టన్, సెప్టెంబరు 11:** అమెరికాలోని 32 రాష్ట్రాల్లో ఇపుడు కిస్సింగ్ బగ్ అంటే రక్తంపీల్చే పరాన్నజీవిద్వారా చాగా వైరస్ వ్యాపిస్తోంది. దేశంలోని వ్యాధినియంత్రణ, నివారణ సంస్థ సిడిసి ప్రజలకు తీవ్రస్థాయి ఆరోగ్య హెచ్చరికలు జారీచేసింది. కేవలం లాటిన్ అమెరికా సమస్యగానే ఉన్న ఈవ్యాధి ఇపుడు 32 రాష్ట్రాల్లో వేలాదిమందిలో ఉందని సిడిసి హెచ్చరించింది. ట్రియాటోమైన్ బగ్స్ లేదా కిస్సింగ్ బగ్స్ అని పిలిచే కొన్ని రక్తాన్ని పీల్చే కీటకాలనుంచి వ్యాపిస్తున్న ట్రిపనోసోమా క్రూజీ అనే పరాన్నజీవివల్ల చాగస్‌వ్యాధి సోకుతున్నట్లు పరిశోధకులు గుర్తించారు. ఈ ప్రాణాంతక కీటకాలు ప్రజలు నిద్రిస్తున్న సమయంలో నోరు, కళ్ల చుట్టూ కొరుకుతుందని అందుకే వాటికి ఆపేరు వచ్చిందని చెపుతున్నారు. ఈసంస్థ అధ్యయనం ప్రకారం అమెరికాలో మూడు లక్షలకంటే ఎక్కువమంది ఇప్పటికే చాగస్ వ్యాధిబారిన పడి ఉండవచ్చని అంచనా వేసింది. కానీ 2 శాతం కంటే తక్కువమందికి సోకిన చాగస్ కిస్సింగ్ బగ్‌నుంచే వచ్చిందని తేల్చింది. అయితే ఈ చాగస్‌వ్యాధి సంవత్సరాలపాటు దాగి ఉంటుందని, నష్టంజరిగేవరకూ కూడా కొన్ని కేసుల్లో వ్యాధి లక్షణాలు కనిపించవని చెపుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికలప్రకారం ప్రతిఏటా సుమారు పది వేలమంది ఈచాగస్ వ్యాధితో మరణిస్తున్నారు.

## ట్రంప్ విధేయుడు చార్లీ కిర్క్‌ను కాల్చిహత్యచేసిన దుండగుడు



**వాషింగ్టన్,సెప్టెంబరు 11:** అమెరికాలోని యూటా రాష్ట్రంలో ఓ స్నైపర్ కోసం పోలీసులు, ఫెడరల్ ఏజెంట్లు ముమ్మరంగా గాలిస్తున్నారు. ప్రముఖ కన్జర్వేటివ్ యాక్టివిస్ట్, దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సన్నిహితుడు చార్లీ కిర్క్‌ను అత్యంత పకడ్బందీగా, ఓ భవనం పైకప్పునుంచి ఓ స్నైపర్ సింగిల్ బుల్లెట్‌తో చంపిన ఘటన తీవ్ర కలకలం రేపింది. హంతకుడిని పట్టుకునేందుకు అధికారులు పెద్ద ఎత్తున ఆపరేషన్ చేపట్టారు. యూటా వ్యాలీ యూనివర్సిటీలో జరిగిన 'ది అమెరికన్ కమ్‌బ్యాక్' అనే కార్యక్రమంలో ఈ దారుణం చోటుచేసుకుంది. సుమారు 3000 మంది పాల్గొన్న ఈ సభలో చార్లీ కిర్క్ ప్రసంగిస్తూ, తుపాకీ హింసపై అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తున్నారు. ఓ వ్యక్తి ట్రాన్స్‌జెండర్ మాస్ షూటర్ల గురించి అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తుండగా, ఒక్కసారిగా ఆయన గొంతులోంచి రక్తంచిమ్మింది. ఏం జరిగిందో తెలుసుకునేలోపే ఆయన వేదికపైనే కుప్పకూలిపోయారు. వెంటనే ఆసుపత్రికి తరలించినా ఫలితం లేక పోయింది. ఈ ఘటనలో కిర్క్ మాత్రమే గాయపడ్డారని, మిగతా వారంతా సురక్షితంగా ఉన్నారని అధికారులు తెలిపారు.ఈ దాడిని అత్యంత తీవ్రంగా పరిగణించిన పోలీసులు, క్యాంపస్‌లోని ఓ భవనం పైకప్పు నుంచి స్నైపర్ కాల్పులు జరిపిఉంటాడని బలంగా అనుమానిస్తున్నారు. సెక్యూరిటీ కెమెరా ఫుటేజ్‌లో నల్లటి దుస్తులు ధరించిన ఓ వ్యక్తి కనిపించాడని, అతడి కోసమే గాలిస్తున్నామని తెలిపారు. పోలీసులు కిర్క్‌పై కాల్పులు జరిపిన ప్రదేశం, అనుమానితుడు ప్రయాణించిన మార్గాలను యాక్టివ్ క్రైమ్ సీన్స్‌గా గుర్తించి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసు విచారణలో స్థానిక పోలీసులకు ఫెడరల్ ఏజెంట్లు కూడా సహకరిస్తున్నారు. ఈ హత్య నేపథ్యంలో దాదాపు 47,000 మంది విద్యార్థులున్న యూటా వ్యాలీ యూనివర్సిటీలో అధికారులు సెక్యూర్ ఇన్ ప్లేస్ ఆదేశాలు జారీ చేసి, క్యాంపస్‌ను గంటలపాటు మూసివేశారు. ఘటన తర్వాత ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించినప్పటికీ, వారికి ఈహత్యతో సంబంధం లేదని తేలడంతో విడుదల చేశారు. అయితే, పోలీసుల విచారణకు ఆటంకం కలిగించాడనే ఆరోపణలపై ఓ రాజకీయ కార్యకర్తపై కేసు నమోదు చేసినట్లు యూనివర్సిటీ పోలీసులు తెలిపారు. ప్రస్తుతం స్నైపర్‌ను పట్టుకోవడానికి పెద్ద ఎత్తున వేట కొనసాగుతోంది. ఈ హత్య వెనుక ఉన్న ఉద్దేశం ఏంటనేది ఇంకా తెలియరాలేదు. ఈ ఘటన అమెరికాలో రాజకీయ హింస, తుపాకీ సంస్కృతిపై మరోసారి తీవ్ర చర్చకు దారితీసింది.

## ఎన్నికల వేళ పాట్నాలో ఆర్జేడి నేత దారుణ హత్య

**పాట్నా, సెప్టెంబరు 11:** బీహార్‌లో రానున్న అసెంబ్లీ ఎన్నికల వేళ కాల్పులు కలకలం రేపుతున్నాయి. రాష్ట్రీయ జనతా దళ్ నేత, వ్యాపారి రాజ్‌కుమార్ రాయ్ (52) పాట్నాలోని రాజేంద్ర నగర్ సమీపంలో దారుణంగా హత్య చేయబడ్డారు. రాజేంద్ర నగర్ టెర్మినల్ సమీపంలోని గల్లీ నెంబర్ 17 వద్ద ఈ దాడి జరిగింది. ఇద్దరు గుర్తు తెలియని దుండగులు రాజ్‌కుమార్ రాయ్‌ను వెంబడించి, ఆరు బుల్లెట్లతో కాల్చి చంపారు. రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఈ హత్య జరగడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.రాయ్ దాడి నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించినప్పటికీ, దగ్గరి నుంచి కాల్పులు జరపడంతో కుప్పకూలిపోయారని సాక్షులు చెబుతున్నారు. సమాచారం తెలుసుకున్న తన అనుచరులు వెంటనే అతన్ని సమీప ఆసుపత్రికి తరలించగా, అక్కడ వైద్యులు ఆయన మృతి చెందినట్లు ధ్రువీకరించారు. పోలీసులు ఘటనా స్థలం నుంచి ఆరు బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. సమీపంలోని సిసిటివి ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. దీంతోపాటు స్థానికులను విచారిస్తున్నారు. ఫోరెన్సిక్ నిపుణులు కూడా ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

## సంక్షిప్తంగా..

### 30 మంది నేపాల్ ఖైదీలను పట్టుకున్న ఎస్ఎస్‌బి



**డెహ్రాడూన్, సెప్టెంబరు 11:** నేపాల్‌లో నెలకొన్న అశాంతిని ఆసరాగా చేసుకుని అక్కడి జైళ్లనుంచి తప్పించుకున్న ఖైదీలు భారత్‌లోకి ప్రవేశించేందుకు చేసిన యత్నాలను సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బి) బలగాలు భగ్నం చేశాయి. దేశంలోకి చొరబడేందుకు ప్రయత్నించిన 30మంది నేపాలీ ఖైదీలను ఉత్తర ప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల సరిహద్దుల్లో అదుపులోకి తీసుకున్నారు. ఈ పరిణామంతో కేంద్ర భద్రతా ఏజెన్సీలు భారత్‌నేపాల్ సరిహద్దులో హై అలర్ట్ ప్రకటించాయి. నేపాల్‌లో జరుగుతున్న హింసాత్మక నిరసనల మధ్య పలువురు ఖైదీలు జైళ్ల నుంచి పారిపోయారు. వీరిలో కొందరు భారత్‌లోకి ప్రవేశించేందుకు ప్రయత్నించారు. అప్రమత్తమైన ఎస్ఎస్‌బి జవాన్లు సరిహద్దుల్లో గస్తీని ముమ్మరం చేసి చొరబాట్లను అడ్డుకున్నారు. అరెస్టయిన వారిలో 17 మందిని ఉత్తరప్రదేశ్‌లో, మిగిలిన 13 మందిని బీహార్, పశ్చిమ బెంగాల్ సరిహద్దు ప్రాంతాల్లో పట్టుకున్నట్లు అధికారులు వెల్లడించారు. బుధవారం సాయంత్రం ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు.

### ఎబివిపి కార్యక్రమంలో కాంగ్రెస్ మంత్రి!

**బెంగళూరు, సెప్టెంబరు 11:** అనుబంధ విద్యార్థి సంస్థ అయిన ఎబివిపి నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొనడం వివాదానికి దారితీసింది. ఇది రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో తీవ్ర చర్చకు కారణమైంది. తుమకూరు జిల్లా తిప్టూరులో ఎబివిపి స్థానిక శాఖ 'రాణి అబ్బక్క రథయాత్ర', 'పంజిన పరేడ్' అంటే కాగడాల ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహించింది. భారతీయ జనతా పార్టీ మద్దతుతో జరిగిన ఈ కార్యక్రమాన్ని హోంమంత్రి పరమేశ్వర స్వయంగా ప్రారంభించారు. సాధారణంగా బిజెపి, దాని సైద్ధాంతిక మాతృక అయిన ఆర్ఎస్ఎస్‌పై, వాటి అనుబంధ సంస్థలపై కాంగ్రెస్ నేతలు తీవ్ర విమర్శలు చేస్తుంటారు. మతతత్వ విభజనను ప్రోత్సహిస్తున్నాయని ఆరోపిస్తుంటారు. అలాంటిది, స్వయంగా హోంమంత్రే ఎబివిపి వేదికపై కనిపించడం రాజకీయ వర్గాల్లో కలకలం రేపింది. పరమేశ్వర చర్య తన పార్టీ సిద్ధాంతాలకు, ప్రకటించిన విధానాలకు పూర్తిగా విరుద్ధంగా ఉందని, ఇది ఎబివిపికి పరోక్షంగా మద్దతు తెలపడమేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

### విమానంలో ఎసి పనిచేయక ప్రయాణీకులకు ఇక్కట్లు

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 11:** ఎయిర్ ఇండియా విమానాల్లో తరచూ తలెత్తుతున్న సాంకేతిక సమస్యలు ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. సింగపూర్ వెళ్లాల్సిన విమానంలో ఎసి పనిచేయకపోవడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు. దాదాపు రెండు గంటలపాటు వేచిచూసినా ఆ సమస్య పరిష్కారం కాకపోవడంతో ప్యాసింజర్స్‌ను దించేశారు. 200 మందికిపైగా ప్రయాణికులతో ఎయిర్ ఇండియా చెందిన బోయింగ్ 7879 డ్రీమ్‌లైనర్ ఎయిర్‌క్రాఫ్ట్ బుధవారం రాత్రి 11గంటల సమయంలో సింగపూర్‌కు బయల్దేరాలి. సాంకేతిక సమస్య తలెత్తిందని అనౌన్స్‌మెంట్ చేశారు. రెండు గంటలు గడిచినా మరమ్మత్తులు పూర్తి కాలేదు. కారణం ఏంటనే తెలుపకుండానే ప్రయాణికులను విమానంలో నుంచి కిందకు దించేసి ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ బిల్డింగ్‌కు తరలించారు. అయితే ఈ ఘటనపై టాటాల ఆధ్వర్యంలోని ఎయిరిండియా ఇప్పటిదాకా ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. అయితే ఎసి పనిచేయక పోవడం వల్లే సమస్య తలెత్తినట్లు తెలుస్తున్నది.

### పిఎంకెనుంచి కుమారుడిని తొలగించిన సీనియర్ నేత అన్బుమణి

**చెన్నై, సెప్టెంబరు 11:** పత్తలి మక్కల్ కచ్చి(పిఎంకె) వ్యవస్థాపకుడు ఎస్ రామదాస్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి ఆయన కుమారుడు అన్బుమణి రాందాస్‌ను తొలగించినట్లు ప్రకటించారు. అన్ని పోస్టుల నుంచి అన్బుమణిని తొలగిస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తండ్రి ఆరోపించారు. కుమారుడిని కలుపు మొక్కతో పోల్చారు. కుటుంబంలో చెలరేగిన చిచ్చును చల్లార్చేందుకు అన్బుమణి పలుమార్గాల్లో ప్రయత్నాలు చేశారు. కానీ ఆయన ప్రయత్నాలు ఫలించలేదు. అన్బుమణిపై ఉన్న 16 ఆరోపణలకు సమాధానం ఇవ్వడం విఫలమైనట్లు ఆరోపించారు. తైలపురంలో ఉన్న ఫార్మ్‌హౌజ్‌లో జరిగిన భేటీ తర్వాత సీనియర్ రాందాస్ ఈ ప్రకటన చేశారు. పీఎంకే వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మాత్రమే కాదు, అతన్ని పార్టీ నుంచి పూర్తిగా వెలి వేస్తున్నట్లు సీనియర్ రాందాస్ తెలిపారు. అన్బుమణి అనే కలుపు మొక్కను పార్టీ నుంచి తొలగిస్తున్నట్లు ఆయన చెప్పారు.16 అభియోగాలపై వివరణ ఇవ్వాలని అన్బుమణికి షోకాజు నోటీసులు ఇచ్చుమన్నారు. కానీ ఆయన వ్యక్తిగతంగా కానీ, లిఖితపూర్వకంగా కానీ సమాధానం ఇవ్వలేదన్నారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికలో క్రాస్ ఓటింగ్?

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 11:** ఉపరాష్ట్రపతి ఎన్నికల ఫలితాలు విపక్ష ఇండియా కూటమిలో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఎన్డీఏ అభ్యర్థికి ఊహించిన దానికంటే 14 ఓట్లు అదనంగా లభించడంతో కూటమి ఐక్యతపై మరోసారి సందేహాలు మొదలయ్యాయి. ఇటీవలజరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా, ఇండియా కూటమి తరఫున బరిలో నిలిచిన జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు మాత్రమే లభించాయి. వాస్తవానికి ఎన్డీఏకు ఉన్న సంఖ్యాబలం కంటే 14 ఓట్లు ఎక్కువగా పోలవ్వడంతో విపక్షాల శిబిరంలో క్రాస్ ఓటింగ్ జరిగిందని స్పష్టమైంది. ఈ ఫలితాలు ఇండియా కూటమిలోని పార్టీల మధ్య తీవ్ర అపనమ్మకాన్ని సృష్టించాయి. ఈ పరిణామాలపై ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి స్పందించారు. క్రాస్ ఓటింగ్ గురించి తాను ప్రత్యేకంగా మాట్లాడబోనని, జరిగిందంతా దేశ ప్రజలు గమనించారని ఆయన వ్యాఖ్యానించారు. పదవుల కోసం పార్టీల్లో చేరాల్సిన అవసరం తనకు లేదని ఆయన స్పష్టం చేశారు. పోలింగ్‌లో కొన్ని ఓట్లు చెల్లుబాటు కాకపోవడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని ఆయన అన్నారు. మరోవైపు ఈ క్రాస్ ఓటింగ్ వ్యవహారం ఇండియా కూటమిలో అంతర్గత ఆరోపణలకు దారి తీసింది. ముఖ్యంగా తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ ఒకరిపై ఒకరు అనుమానాలు వ్యక్తం చేసుకుంటున్నాయి. ఆర్జేడీ, జేఎంఎం, శివసేన (యూబీటీ) పార్టీలకు చెందిన కొందరు ఎంపీలు కూడా క్రాస్ ఓటింగ్‌కు పాల్పడి ఉండవచ్చని జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి.

## గుజరాత్‌లో 307 సింహాలు మృతి

**అహ్మదాబాద్, సెప్టెంబరు 11:** గుజరాత్‌లోని గత రెండేళ్లలో ఏకంగా 307 సింహాలు మృత్యువాత పడ్డాయి. ఆగస్టు 1, 2023 నుంచి జూలై 31, 2025 మధ్య 307 సింహాలు మరణించినట్టు గణాంకాలు వెల్లడయ్యాయి. అయితే వాటిల్లో కేవలం 16 శాతం మాత్రమే వృద్ధాప్యం వంటి సహజకారణాలతో మరణించాయి. మిగతా 70 శాతం సింహాలు అనారోగ్యం, తోటి జంతువులతో పోరాటాల కారణంగా చనిపోయాయి. ఈ మేరకు బుధవారం గుజరాత్ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం డేటాను ప్రవేశపెట్టింది. చనిపోయిన సింహాల్లో 50 సింహాలు సహజ కారణాల వల్ల, 141 అనారోగ్యంతో, 74 అంతర్గత పోరువల్ల మరణించినట్టు సదరు డేటా వెల్లడించింది.

## అమెరికా చేసిందే మేమూ చేశాం

### ఖతార్‌లో దాడులను సమర్థించుకున్న నెతన్యాహు



**టెల్అవీవ్, సెప్టెంబరు 11:** హమాస్ కీలక నేతలే లక్ష్యంగా ఖతార్ రాజధాని దోహాపై ఇజ్రాయెల్ దాడులు చేసిన సంగతి తెలిసిందే. దీన్ని పలు దేశాలు ఖండించాయి. అయితే, ఈ దాడులను ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సమర్థించుకున్నారు. అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడులను.. అమెరికాలో జరిగిన 9/11 దాడులతో పోల్చారు. గురువారం ఆయన ఓ విడియోలో మాట్లాడారు. హమాస్‌తో యుద్ధానికి దారితీసిన అక్టోబరు 7 నాటి దాడులను ఆయన ప్రస్తావించారు. వీటిని అమెరికాలో జరిగిన 9/11 దాడులతో పోల్చుతూ.. నాడు యుఎస్ ఎలా స్పందించిందో ప్రస్తుతం తాము అలాగే చేశామన్నారు. '9/11 దాడుల తర్వాత వాటికి కారణమైన ఉగ్రవాదులు ఏ దేశంలో ఉన్నా వెంటాడి హతమారుస్తామని నాడు అమెరికా చెప్పింది. దీనిపై ఐక్యరాజ్య సమితిలో తీర్మానం కూడా చేసింది. ఇప్పుడు మేము అది చేశాం' అని నెతన్యాహు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అఫ్ఘానిస్థాన్‌లో అల్-ఖైదా ఉగ్రవాదులను వెంటాడి, తర్వాత పాకిస్థాన్‌లో ఉన్న కరుడు గట్టిన ఉగ్రవాది, అల్‌ఖైదా నేత ఒసామా బిన్ లాడెన్‌ను అమెరికా బలగాలు చంపేసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.

తమ చర్యలను ఖండిస్తున్న పలు దేశాలను నెతన్యాహు తప్పుబట్టారు. ఆత్మరక్షణ కోసం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఇందుకు తమను ప్రశంసించాల్సింది పోయి.. తప్పుబడుతున్నారంటూ అసహనం వ్యక్తం చేశారు. మరోవైపు.. ఖతార్‌పై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. హమాస్‌కు ఆ దేశం సురక్షితమైన స్వర్గధామంగా మారిందన్నారు. ఉగ్రవాదులకు నిధులు సమకూరుస్తోందన్నారు. ఖతార్‌సహా ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలను ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. అలాంటి వారిని బహిష్కరించాలని, లేదంటే చట్టం ముందు నిలబెట్టాలన్నారు. అలా చేయకపోతే.. ఇజ్రాయెల్ చర్యలకు దిగుతుందన్నారు. కాల్పుల విరమణకు సంబంధించి యుఎస్ ప్రతిపాదించిన మేరకు దోహాలో ఖతార్ అధికారులు, హమాస్ నేతలు భేటీ అయ్యారు. వీరి మధ్య చర్చలు జరుగుతుండగానే ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో వారెవరూ ప్రాణాలు కోల్పోలేదు. అయితే, ఈ దాడులను ఖతార్‌తీవ్రంగా పరిగణించింది. భారత్‌తో సహా పలుదేశాలు ఈదాడులను ఖండించాయి.

# కన్న కొడుకును చంపిన కసాయి తండ్రి

## - ఇనుపరాడ్‌తో భార్యపై దాడి.. పరిస్థితి విషమం

## - నిందితుడిని అప్పగించాలని రహదారిపై రాస్తారోకో



**దేవనకొండ, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** కంటికి రెప్పలా కాపాడాల్సిన ఓ తండ్రి 8 నెలల కన్న కొడుకును నీటి డ్రమ్ములో ముంచి హత్య చేసి తోడునీడ ఉండాల్సిన భార్యపై విచక్షణారహితంగా దాడి చేసిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కర్నూలు జిల్లా మండలకేంద్రమైన దేవనకొండ గ్రామానికి చెందిన వాకలి నరేష్ వెలుమకుంట రెవెన్యూ పరిధిలోని సొంత పొలంలో ఉన్న గదిలో అవ్వ, తాతతో గత 10 రోజుల నుండి భార్య శ్రావణి, కుమారుడు సాగర్‌తో కలిసి ఉంటున్నాడు. అయితే గురువారం ఉదయం 10 గంటల సమయంలో భార్య శ్రావణిపై ఇనుపరాడుతో విచక్షణారహితంగా దాడి చేయడంతో రక్తపు మడుగులో పడింది. 8 నెలల కుమారుడు సాగర్‌ను నీటి డ్రమ్ములో ముంచి చంపేశాడు. ఈ సంఘటనను చూసిన నిందితుని అవ్వ, తాత పోలీసులకు సమాచారం తెలపడంతో రక్తపు మడుగులో పడిన శ్రావణిని అంబులెన్సులో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న శ్రావణి పుట్టినిల్లు గొనెగండ్ల మండలం కులుమాల గ్రామం నుండి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో వచ్చి పత్తికొండ-దేవనకొండ రహదారిపై బాలుడి మృతదేహంతో బైఠాయించారు. దీంతో 2 గంటలసేపు ట్రాఫిక్ స్తంభించింది. నిందితుడు నరేష్, తల్లిదండ్రులను, మేనత్తను అప్పగించాలని డిమాండ్ చేశారు. బాలుడు మృతదేహం వద్ద కుటుంబ సభ్యుల రోదనలు చూపరులను కలిచివేసింది. అయితే గత మూడేళ్ల క్రితం మొదటి భార్యను కూడా నిందితుడు నరేష్ హత్య చేశాడని, తమకు న్యాయం జరగాలంటే పోలీస్‌స్టేషన్ ఎదుటే పెట్రోల్ పోసుకుని నిప్పు పెట్టుకుంటామని శ్రావణి కుటుంబ సభ్యులు పోలీసులను హెచ్చరించారు. బాధిత కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తామని సీఐ వంశీనాథ్ హామీ ఇవ్వడంతో సాగర్ మృతదేహాన్ని పత్తికొండ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించాడు. నరేష్ భార్య శ్రావణి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.


# గిరిజన ఉద్యమనేత చదల జానకి రామయ్య మృతి



**విజయవాడ,సెప్టెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** స్వాతంత్ర్య సమరయోధుడు,మైదాన ప్రాంత గిరిజన ఉద్యమనేత చదల జానకీ రామయ్య గురువారం మృతి చెందారు,శతాధిక వృద్ధుడైన చదల జానకీ రామయ్య ఉమ్మడి కృష్ణా జిల్లా నందిగామ తాలుకా కేంద్రంగా మైదాన ప్రాంత గిరిజనుల హక్కుల కోసం మొక్కవోని ధైర్యంతో పోరాడారు.అప్పట్లోనే 10వ తరగతి వరకు చదివిన చదల మైదాన ప్రాంత గిరిజనుల సంచార జీవనానికి అడ్డంకి వున్న చట్టాలకు వ్యతిరేకంగా పోరాడారు.జైళ్ళు పాలయ్యారు. థక్కరు బాబా అనుచరునిగా, అయ్యదేవర కాళేశ్వరరావు శిష్యునిగా ఆయన స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు.జాతీయ స్దాయిలో గిరిజన సంఘం అధ్యక్షునిగా పనిచేసారు. ప్రజా నాట్యమండలి కళాకారునిగాను ఆయన మంచి గుర్తింపు పొందారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన సందర్భంలో ఆయన టీడీపీ వ్యవస్దాపకులు ఎన్టీఆర్ రామారావు పిలుపు మేరకు ఆ పార్టీలో చేరారు.మరణించే వరకు అదే పార్టీలో పనిచేసారు.నందిగామ ఉపసర్పంచిగా ,రాష్ట్ర స్దాయిలో పలు నామినేటేడ్ పదవులు నిర్వహించారు. నంది గామలో ఆయన పేరిట ఓ పెద్ద కాలనీ ప్రభుత్వం అది కారికంగా ఏర్పాటు చేసింది. ఎందరో అనా థలను ఆయన చదివించారు. నంది గామలో తన కుమారుడు ఇంట్లో జానకీ రామయ్య నేటి ఉదయం మర ణించారు. గిరిజన సమస్యలపై పలు రచనలు ఆయన చేసారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ప్రశంసలతో పాటు పలు సంస్దలు ఆయనకు అవార్డులు ఇచ్చి సత్కరించారు.ఆయన మృతి పట్ల సీఎం చంద్రబాబు నాయుడు,మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు,నెట్టెం రఘురామ్,మాజీ ఎంఎల్‌సీ టీడీ జనార్ధన్, వసంత నాగేశ్వరరావు,స్దానిక ఎంఎల్‌ఏ ,ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ,ఎస్‌సీ అధ్యక్షులు డాక్టర్ జార్జిముల్లర్,రాష్ట్ర సామాజిక సాధికార సంస్ద చైర్మన్,సీనియర్ జర్నలిస్టు పోతుల బాలకోటయ్య సంతాపం వ్యక్తం చేసారు.

# పట్టు రంగంలో దేశంలోనే ఎపి మొదటి స్థానం

## ఎమ్మెల్యే రాజు, ఎంపిలు పార్థసారథి, సెంట్రల్ సిల్క్ బోర్డు మెంబర్ అంబిక, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



ఉత్తమ పట్టు రైతులకు బహుమతులను అందజేస్తున్న ఎంపీ లు పార్థసారథి, అంబిక లక్ష్మీనారాయణ

**మడకశిర టౌన్ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త.** పట్టు పరిశ్రమ రంగంలో దేశంలోనే మన ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉన్నామని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, ఎంపీలు పార్థసారధి,అంబికా లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో రాష్ట్రస్థాయి నా పట్టు నా అభిమానం కార్యక్రమన్ని నిర్వహించారు. రాష్ట్రస్థాయి నా పట్టు నా అభిమానం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఎంపీలు పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీలు పార్థసారథి,అంబికా లక్ష్మీనారాయణ లు మాట్లాడుతూ :కేంద్ర పట్టు పరిశ్రమ శాఖ,రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి రైతులు, శాస్త్రవేత్తలు విచ్చేశారు. జపాన్, చైనా, దక్షిణ కొరియా నుండి అధికంగా సిల్క్ ను దిగుమతి చేసుకునేవారమని ప్రస్తుతం దేశంలో పట్టు పెంపకం అధికం కావడంతో 50 శాతం దిగుమతిని తగ్గించామన్నారు. బై వోల్టిన్ రకం పట్టు పెంపకంలో ముందు ఉన్నామన్నారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ: శాస్త్రవేత్తలు పరిశోధనల్లో కనుగొన్నవి రైతు పొలాల్లో కనిపించాలన్నారు. గత ప్రభుత్వం పట్టు పరిశ్రమ శాఖను నిర్లక్ష్యం చేసిందన్నారు. పట్టు పరిశ్రమ శాఖపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో పట్టు పరిశ్రమ రైతులను కలిపి సమస్యలను తెలియజేశామన్నారు. తాను సైతం అసెంబ్లీలో పట్టు పరిశ్రమ సమస్యలపై మాట్లాడానన్నారు. ఇప్పుడు వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో కూడా పట్టు రైతుల సమస్యలపై మాట్లాడుతానని అన్నారు. రాష్ట్రంలో ఆర్థికంగా ఇబ్బంది ఉన్న పట్టు రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ : పట్టు పరిశ్రమ మడకశిర కు పుట్టినిల్లు అని పేర్కొన్నారు.

## సమర్థ జలనిర్వహణతోనే సాగు, మంచినీటి భద్రత: సిఎం చంద్రబాబు

**విజయవాడ సెప్టెంబర్ 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ఏ ప్రాంతంలోనూ నీటి ఎద్దడి అనేది తలెత్తకూడదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.అన్ని కాలాల్లోనూ జల వనరులు సమృద్ధిగా లభించేలా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు.ఈ మేరకు జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. ఒక ఏడాది వర్షాలు సరిగ్గా లేకపోయినా, ఎగువ రాష్ట్రాల నుంచి వరద జలాలు రాకున్నా ఎలాంటి ఇబ్బంది రాకుండా నీటి నిర్వహణ చేపట్టాలని స్పష్టం చేశారు. గతేడాది ఇదే సమయంతో పోల్చుకుంటే ఈ ఏడాది వర్షపాతం తక్కువుగా నమోదైందన్నారు., అయినప్పటికీ ఎక్కడా నీటి సమ్యస్య ఉత్పన్నం కానివ్వలేదని సీఎం అన్నారు. ఇది కేవలం సమర్థ నీటి నిర్వహణతోనే సాధ్యమైందని చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుత జలాశయాల నిల్వలు, నీటి నిర్వహణ, ప్రాజెక్టుల పురోగతి, భూగర్భజలాలు...తదితర అంశాలపై గురువారం ముఖ్యమంత్రి తన క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం 1,031 టీఎంసీల నీటి నిల్వలు రాష్ట్రంలో మేజర్, మీడియం, మైనర్ ప్రాజెక్టుల్లో మొత్తం 1,313 టీఎంసీల నీటిని నిల్వ చేసేందుకు వీలుండగా ఇప్పటివరకు 1,031 టీఎంసీల నీటిని నిల్వ చేయగలిగామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రాష్ట్రంలోని భారీ, మధ్య, చిన్న తరహా ప్రాజెక్టుల్లో 79 శాతం నీరు నిల్వ ఉందని అన్నారు. సెప్టెంబర్ మొదటివారానికే ఈ స్థాయికి నిండాయని వివరించారు. ఇందులో శ్రీశైలం సహా మేజర్ ప్రాజెక్టుల్లో 89 శాతం మేర, మీడియం జలాశయాలు 57 శాతం, మైనర్ ప్రాజెక్టుల్లో 39 శాతం మేర నీటి నిల్వలు ఉన్నాయని వెల్లడించారు.

# ప్రతి కార్యకర్త నాయకుడిగా ఎదగాలి, మోడీ నేతృత్వంలో దేశాభివృద్ధి :బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్

**అనకాపల్లి, సెప్టెంబర్ 11, ప్రభాత వార్త :** కార్యకర్త స్థాయి నుంచి నాయకుడిగా ఎదిగే పార్టీ భారతీయ జనతా పార్టీ ఒక్కటే అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ స్పష్టం చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన మాధవ్ తొలిసారిగా అనకాపల్లికి విచ్చేసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నాలుగు రోడ్ల సమీపంలో చాయ్ పే కార్యక్రమంలో పాల్గొని ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం చాయ్ పే లాంటి కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రధాని మోదీ ముఖ్యమంత్రి ప్రధానిగా ఉన్న చాయ్ పే కార్యక్రమ ప్రాధాన్యతను విడవలేదన్నారు. అనంతరం అనకాపల్లిలో బిజెపి పార్టీ, ప్రజా పోరాటాల్లో విస్తృతంగా పాల్గొన్న బొడ్డేడ అచ్చం నాయుడు కు నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు.



సీపీఐ జాతీయ నేత సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ,వేదికపై టీడీపీ నేత తొండపు దశరథ్,వైఎస్ఆర్‌సిపి నేత బొత్స సత్యనారాయణ,కాంగ్రెస్ నేత కెవి రామచంద్రరావు,సీపీఎం మధు తదితరులు

# సమాజం కోసం శ్రమించే నాయకులను చరిత్ర ఎన్నటికీ మరువదు

-ప్రజల గుండెల్లో ఉదయించే సూరీడుగా భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకుడు సురవరం సుధాకరరెడ్డి

- విజయవాడలో సిపిఐ జాతీయ నేత సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభలో టిడిపి, వైసిపి, కాంగ్రెస్, వామపక్షనేతలు

**విజయవాడ,సెప్టెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఉన్నతమైన ఆలోచనా విధానాలు,నిరంతరం సమాజం కోసం పరితపించే సైద్ధాంతిక విలువలున్న నాయకులకు చరిత్ర ఎన్నటికీ మరువదని ఏపీలోని వివిధ అధికార,విపక్షనేతలు వ్యాఖ్యానించారు.కడవరకు ప్రజల కోసం పోరాడిన సురవరం ప్రజాసైన్యానికి తరతరాలకు ఆదర్శనీయుడన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేసి, ప్రజల గుండెల్లో ఉదయించే సూరీడుగా భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకుడు సురవరం సుధాకరరెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయా రాజకీయ పార్టీల నేతలు కొనియాడారు. అనారోగ్య కారణంగా ఇటీవల మరణించిన సీపీఐ జాతీయ నేత సురవరం సుధాకర్‌రెడ్డిని స్మరించుకుంటూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో సంస్మరణ సభ విజయవాడలోని దాసరిభవన్‌లో ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అధ్యక్షత వహించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన రాజ్యసభ మాజీ సభ్యులు కేవీపీ రామచంద్రరావు, వైసీపీ శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు టీడీ జనార్ధన్, సీపీఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి వి. మధు తదితర నాయకులు సురవరం సుధాకరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తొలుత ప్రజా నాట్యమండలి కళాకారులు ఆలపించిన తెలుగు నేలపై...వెలచిన సురవరమా...మరణమైన జననం గల మానవత సురవరమా అనే పాట వింటున్న వీక్షకుల గుండెలు బరువెక్కాయి. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యలపై పోరాడి అజాతశత్రువుగా సురవరం సుధాకర్‌రెడ్డి నిలిచిపోయారని స్పష్టం చేశారు. తెలంగాణాలో జన్మించిన ఇరు రాష్ట్రాల ప్రజలతో చెరగని అను బంధాన్ని కలిగి యున్న ఏకైక నాయకుడన్నారు. కమ్యూనిజం సిద్ధాంతాల ఆశయ సాధన కోసం పనిచేసిన కుటుంబ నేపథ్యం నుండి వచ్చిన సురవరం విద్యార్థి దశ నుంచే ప్రజా ఉద్యమాలలో చురుకుగా పాల్గొ ని తనదైన ముద్ర వేసుకున్నారని అన్నారు. పార్టీ కోసం పని చేస్తున్న నాయకులు మరింత ఉన్నతంగా ఎదగాలని ఆ దిశగా కృషి చేసేవారని తెలిపారు. నిబద్ధతతో, వ్యక్తిత్వంతో రాజకీయాలు చేయడంతో పార్టీలకు అతీతంగా అన్ని పార్టీలకు చెందిన నాయకులు, చివరికి బీజేపీకి చెందిన నాయకులు కూడా హైదరాబాద్‌లో జరిగిన సంస్మరణ సభలో పాల్గొని ఆయన సేవలను కొనియాడారని గుర్తు చేశారు. అంతేకాకుండా ప్రజలు పక్షంగా పోరాడిన సురవరం సుధాకర్‌రెడ్డికి తెలంగాణ ప్రభుత్వం అర్హుడైన గౌరవం ఇచ్చి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిపించిందన్నారు. కార్మిక సేవలు ఉన్నంత వరకు స్థిరస్థాయిగా ప్రజల్లో ఎల్లప్పుడు గుర్తుంటారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ మాజీ సభ్యులు కేవీపీ రామచంద్రరావు మాట్లాడుతూ 60సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో నిబద్ధతతో అదే సిద్ధాంతాన్ని నమ్ముకుని చివరి వరకు కొనసాగిన నాయకుడు సురవరం అన్నారు. పార్టీ , నాయకుల పరంగా ఎన్నో అవమానాలు, కష్టాలు వచ్చిన చెరగని చిరునవ్వుతో ముందుగు సాగేవారని తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మంచి సత్సంబంధాలు ఉన్నాయని, బషీర్‌బాగ్ విద్యుత్ ఉద్యమంలో ప్రాణాలు సహితం లెక్కచేయకుండా ఉద్యమించారని గుర్తు చేశారు. ఆ ఉద్యమంలో పోలీసు కాల్పుల్లో కార్యకర్తలు మరణానికి కారణం సురవరమని అప్పటి ప్రభుత్వం కేసు నమోదు చేసిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అసెంబ్లీలో తీర్మానం చేసి రాజశేఖర్‌రెడ్డి రద్దు చేయించారని తెలిపారు. సమస్యలపై ఎవరైనా వినతిపత్రాలు తీసుకువస్తే పరిశీలించి నిర్ణయం తీసుకునేవారని, సురవరం తీసుకువచ్చిన వినతిపత్రాలను పరిశీలించకుండా సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకునేవారని తెలిపారు. ఆయన లేవనెత్తే సమస్యలు ప్రజల మేలు కోరేవని వాటిని పరిశీలించవలసిన అవసరం లేదని రాజశేఖర్‌రెడ్డి అనేవారని గుర్తు చేశారు. యుపీఏ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నప్పుడు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా వ్యవహరిస్తూ కార్మిక, కర్షకులకు చెందిన అంశాలపై దృష్టి సారించి హక్కులు సాధనకు కారణమయ్యారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనను వ్యతిరేకిస్తూ సీపీఐ విశాలాంధ్ర కోసం గట్టిగా నిలబడిందన్నారు. దీంతో సురవరం పోరాడారని తెలిపారు. విభజన అనంతరం యూపీఏ మహాసభ గుంటూరులో ఏర్పాటు చేసినప్పుడు సమైక్యాంధ్ర కోసం ప్రజలు ఆకట్టుకునేలా వివరంగా అద్భుతంగా ప్రసంగించారని తెలిపారు. ఒక ఉద్యమ ధీరుడు ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వైసీపీ శాసనమండలి పక్షనేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ సీపీఐ నాయకత్వంతో తనకు అనుబంధం ఉందని, నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు పోరాడిన సురవరం గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయన ఆశయాలు సమాజానికి ఎంతో అవసరం అన్నారు. చిన్న చిన్న భిన్నప్రాయాలు ఉన్న ఉభయ కమ్యూనిస్టు పార్టీల సిద్ధాంతాలు నేటి సమాజానికి అందించాలని పిలుపునిచ్చారు.

# సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి ఉంటే చప్పట్లు కొట్టాలని చంద్రబాబు ఎందుకు పలుసార్లు అడుక్కున్నారు?

## స్పెషల్ ఫ్లైట్లో పవన్ కళ్యాణ్ అనంతపురం సభకు ఎందుకు వచ్చినట్లు..

## చంద్రబాబును పొగిడేందుకే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ఇక్కడికి వచ్చారా?



### వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి

**అనంతపురం, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త బ్యూరో)** అనంతపురంలో కూటమి పార్టీలు కలిసి ఆర్భాటంగా సూపర్ సిక్స్ - సూపర్ హిట్ పేరుతో అనంతపురంలో సభ నిర్వహించారని ,ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ సహా 143 హామీలు ఇచ్చారని,15 నెలల్లో సూపర్ సిక్స్ హామీలు అమలు చేశామని నిన్న సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదం అని అనంతపురం వైసీపీ జిల్లా అధ్యక్షులు, సీనియర్ నేత అనంత వెంకట్రామిరెడ్డి ధ్వజమెత్తారు. నిజంగా కూటమి ప్రభుత్వం పథకాలన్నీ అమలు చేసి ఉంటే తప్పట్లు కొట్టండి అంటూ అనంతపురం సభలో సీఎం పలుసార్లు అడుక్కోవడం ఎందుకు? అన్ని సీఎం చెబుతాడని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అనంతపురం సభలో చెప్పాడని అంతమాత్రానికి స్పెషల్ ఫ్లైట్లో ఇక్కడికి ఎందుకు వచ్చాడని ? అనంతపురం సభలో సీఎంకు బయలు చేయడానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ వచ్చారని అనంత వెంకట్రామిరెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అనంతపురం వైసీపీ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభలో కూటమి నేతల ప్రసంగాలు, వైఎస్ జగన్ పై, ఆ పార్టీపై చేసిన ఆరోపణలపై తనదైన రీతిలో అనంత వెంకటరామిరెడ్డి ఈ విధంగా స్పందించారు.అరకొరగా మూడు హామీలు అమలు చేసి అన్ని హామీలు అమలు చేసినట్లు.. ప్రజలంతా సంతోషంగా ఉన్నట్లు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు.నిజంగా హామీలు అమలు చేశామో లేదో చంద్రబాబు ,టిడిపి నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాలి అని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతపురం సూపర్ సిక్స్ సభలో పథకాల పేరు చెప్పి చేతులెత్తండి.. సూపర్ హిట్ అని చెప్పండి అంటూ సీఎం చంద్రబాబు ప్రాథేయపడ్డారు అని వెల్లడించారు. సూపర్ సిక్స్‌లో ఉన్న 20 లక్షల ఉద్యోగాల కల్పన, రూ.3 వేల నిరుద్యోగ భృతి ఎంత మందికి ఇచ్చారు? నిరుద్యోగ భృతి ఎంత మందికి వచ్చిందో చేతులెత్తండి అని చంద్రబాబు సభలో ఎందుకు అడగలేదు? ఆడబిడ్డ నిధి కింద ప్రతి నెలా రూ.1500 ఎంత మందికి వచ్చిందో చేతులెత్తండి అని ఎందుకు అడగలేదు? ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు 50 ఏళ్లకే పింఛన్ ఎంత మందికి వస్తోందో చేతులెత్తండి అని ఎందుకు అడగలేదు? అనంత వెంకట్రామిరెడ్డి నిలదీశారు. వైఎస్ జగన్ హయాంలో 66 లక్షల మందికి పింఛన్లు ఇచ్చారు. కూటమి అధికారంలోకి వచ్చాక 15 నెలల్లో 4 లక్షల పింఛన్లకు కోత పెట్టారు. సభలో చంద్రబాబు నిస్సిగ్గుగా.. నిర్భయంగా అపద్ధాలు చెప్పారు. 47 ఏళ్ల రాజకీయ జీవితంలో చంద్రబాబువి అన్ని అపద్ధాలే.వైఎస్ జగన్‌ది దృతరాష్ట్ర కౌగిలి కాదు..! చంద్రబాబుదే దృతరాష్ట్ర కౌగిలి. ఆయన దృతరాష్ట్ర కౌగిలిలో ఎన్టీఆర్ ఎలా బలి అయ్యారో అందరికీ తెలుసు. పిల్లనిచ్చి రాజకీయ బిక్ష పెట్టి ఆయనే బలైపోయారు. ఎన్టీఆర్ మాత్రమే కాదు రాష్ట్ర ప్రజలు కూడా చంద్రబాబు దృతరాష్ట్ర కౌగిలిలో బలయ్యారు అయ్యారని ఆయన ఆరోపించారు. 14 ఏళ్లు సీఎంగా ఉన్న సమయంలో చంద్రబాబు ఒక్క ప్రాజెక్ట్ రూపొందించి పూర్తి చేసింది ఉందా?

# రాష్ట్రంలో ఆటో డ్రైవర్లకు వాహనమిత్ర కింద రూ.15000 చొప్పున సాయం!

**విజయవాడ,సెప్టెంబరు 11,ప్రభాత వార్తప్రతి నిధి:**ఆటో డ్రైవర్లకు వాహనమిత్ర కింద రూ.15000 చొప్పున సాయం రాష్ట్రంలో 2.90 లక్షల మంది ఆ వాహన చోదకులకు ఆర్థికసాయం అందుతుంది.స్త్రీశక్తి- ఉచిత మహిళా బస్సు ప్రయాణ పథకం అమలులోకి వచ్చిన నేపథ్యంలో ఆటో డ్రైవరులను ఆదుకుంటామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు గతంలో వెల్లడించారు.తాజాగా ఆటో డ్రైవర్లకు ప్రతి ఏడాది రూ.15వేలు ఇస్తున్నట్లు సీఎం ప్రకటించారు.ఈ నిర్ణయంతో మొత్తంగా వారు రూ.435 కోట్ల మేర లబ్ధి పొందనున్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే స్త్రీశక్తి పథకాన్ని అమలు చేయగా, అది ఆరంభించే సమయంలోనే ఆటో డ్రైవర్లకు ఆర్థికసాయం ఇచ్చి ఆదుకుంటామని సీఎం ప్రకటించారు. ఆటో డ్రైవర్లు అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు. ఆ మాట ప్రకారం ఈ దసరాకు వాహనమిత్ర పథకం కింద డ్రైవర్లకు ఆర్థిక సాయం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వంలో వాహనమిత్ర కింద రూ.10 వేల చొప్పున మాత్రమే ఇచ్చారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వారికి రూ.15000 ఇవ్వనుంది. 2.90 లక్షల మందికి సాయం: సొంత వాహనం ఉండి దాన్ని నడిపే డ్రైవర్లకు ఈ పథకం వర్తిస్తుంది. 2023 24లో ఈ పథకం కింద 2.75 లక్షల మంది అర్హులున్నారు. ఇందులో ఆటో డ్రైవర్లు 2.5 లక్షల మంది, ట్యాక్సీ, మ్యాక్సీక్యాబ్‌ల డ్రైవర్లు 25 వేల మంది ఉన్నారు.అయితే ఇప్పటి పరిస్థితుల్లో వీరి సంఖ్య మరో 15 వేల వరకు పెరిగి ఉంటుందని రవాణా శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

# ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియాపథకం అమలులో ఆంధ్రప్రదేశ్ మొదటిస్థానం

**విజయవాడ,సెప్టెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలను ఆధునికీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా(పీఎంశ్రీ) పథకాన్ని ఉపయోగించుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందంజన నిలిచింది. ఏపీ విద్యాశాఖాధికారులు అందించిన సమాచారాన్ని అనుసరించి,దక్షిణాది రాష్ట్రాల్లో అత్యధిక పాఠశాలలు ఎంపికైన మొదటి రాష్ట్రంగా ఏపీ నిలవగా జాతీయ స్థాయిలో ఉత్తర్‌ప్రదేశ్ తర్వాత మన రాష్ట్రం 2వ స్థానంలో నిలిచింది.ఇందులో భాగంగా ఎంపికైన ప్రభుత్వ పాఠశాలలకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది. దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 14,500 పాఠశాలలను కేంద్రం ఎంపిక చేయగా రాష్ట్రం నుంచి 982 పాఠశాలలు ఉన్నాయి. కేంద్రీయ, నవోదయ విద్యాలయాలను మినహాయిస్తే మన రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు 935 ఈ పథకానికి ఎంపికయ్యాయి. ఉత్తర్‌ప్రదేశ్ 1,725 పాఠశాలలతో అత్యధికంగా ప్రయోజనం పొందిన రాష్ట్రంగా 1వ స్థానంలో ఉంది. ఈ ఏడాది 80 పాఠశాలలను కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. గ్రీన్ స్కూల్స్‌గా అభివృద్ధి చేయడం, సౌర విద్యుత్తు ఉత్పత్తి, నీటి సంరక్షణ, వ్యర్థాల నిర్వహణ వంటి పర్యావరణ అనుకూల చర్యలను ప్రోత్సహిస్తున్నారు. పీఎంశ్రీ, ఆటిజం కేంద్రాలు, నో బ్యాగ్ డే, స్కౌట్స్, పర్సనలైజ్ అడాప్టివ్ లెర్నింగ్ లాంటి వాటితో ఏపీ విద్యా వ్యవస్థకు ప్రభుత్వం కొత్త నిర్దేశం చేస్తోందని ఎస్ఎస్ఏ ఎస్పీడీ బీ.శ్రీనివాసరావు చెప్పారు. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ దిశగా రాష్ట్రం పయనిస్తోందని విద్యార్థుల సంపూర్ణ విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. మొబైల్ యాప్ ద్వారా నిధుల వినియోగం, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. ప్రతి పాఠశాలకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా రూ.50 వేల నుంచి రూ.1.50 లక్షల వరకు ఏటా పాఠశాల నిర్వహణ నిధులు అందిస్తున్నారు. పీఎంశ్రీ కింద ఈ ఏడాది రూ.494 కోట్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. తాజాగా ఇచ్చిన 80 పాఠశాలలకు అదనంగా మరో రూ.87 కోట్లు విడుదల చేసింది. ఈ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

# అధికారంలోకి వచ్చిన 16 మాసాల వ్యవధిలోనే హామీలన్నింటిని అమలు చేస్తున్నాం: మంత్రి కొలను పార్థసారథి

**విజయవాడ.సెప్టెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అన్నింటినీ అధికారంలోకి వచ్చిన 16 మాసాల కాల వ్యవధిలోనే సూపర్ హిట్ గా కూటమి ప్రభుత్వం అమలు చేయడం జరిగిందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి పేర్కొన్నారు. బుధవారం అనంతపురంలో నిర్వహించిన సూపర్ సిక్స్ - సూపర్ హిట్" సభ విజయవంతం అవ్వడమే కాకుండా సభా ప్రాంగణాన్ని దాటిపోయి దాదాపు 12 కి.మి. వరకు ప్రజలు బారులు తీరి నిల్చుండిపోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. అత్యల్ప కావలవ్యవధిలోనే తమ కూటమి ప్రభుత్వం మోగించే విజయదుందుభిని తట్టుకోలేక ప్రధాన ప్రతిపక్ష నాయకులు అక్కస్సుతో చేసే విమర్శలలో ఏమాత్రం నిజం లేదని ఆయన తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఉన్న వయస్సును, అనుభవాన్ని గౌరవించకపోగా, వారిపై శాపనార్థాలు పెట్టే విధంగా ప్రధాన ప్రతిపక్ష నాయకులు మాట్లాడటం వారి దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. ఇచ్చిన ఏ ఒక్క హామీని గత ప్రభుత్వం పూర్తి స్థాయిలో అమలు పర్చకపోగా, అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేయడమే కాకుండా రాష్ట్రం అప్పుల ఊబిలో దింపడం జరిగిందన్నారు. అయితే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దడంలోనే నాలుగైదు మాసాలు గడిచిపోయాయని, మిగిలిన ఏడాది కాలంలోనే తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అన్నింటినీ విజయవంతంగా అమలు చేయడం జరిగిందన్నారు.



# రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు అక్టోబర్ 31దాకా అవకాశం

- మంత్రి నాదెండ్ల మనోహార్

**విజయవాడ, సెప్టెంబర్ 11:** విజయవాడ,రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నెలా 29,796 రేషన్ షాపుల ద్వారా తెల్లరేషన్ కార్డులదారులకు పారదర్శకంగా బియ్యం, తదితర సరుకుల పంపిణీ చేయడం జరుగుతుందని వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్ తెలిపారు. కానూరులోని సివిల్ సప్లైస్ భవన్ లో గురువారం పాత్రికేయుల సమావేశంలో వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్ మాట్లాడుతూ నూతన సాంకేతికతతో క్యూర్ కోడ్ కలిగిన స్మార్ట్ రైస్ కార్డులను కొన్ని చోట్ల 85 శాతం, మరికొన్ని చోట్ల 95 శాతం షెడ్యూల్ లో పేర్కొన్న ఆయా జిల్లాల్లో రేషన్ షాపులు వద్ద, గ్రామ, వార్డు సచివాలయాల్లో అందించడం జరిగిందన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా వృద్ధులకు ఇళ్లకు వెళ్లి ఇస్తున్నామన్నారు. నాలుగు దశల్లో 1 కోటీ 45 లక్షల స్మార్ట్ కార్డుల పంపిణీ ఆయా రేషన్ కార్డుల దుకాణాల వద్ద, గ్రామ, వార్డు సచివాలయాల వద్ద పంపిణీ చేస్తున్నామన్నారు. రెండు విడతలుగా ప్రజలకు ఈకెవైసీ ఆధారంగా ఈ కార్డులు అందిస్తున్నామన్నారు. దేశంలోనే 96.5 శాతం ఈకైవైసి చేసిన ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉందన్నారు. ఈనెల 15 నుంచి అన్ని జిల్లాల్లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ జరుగుతుందన్నారుస్మార్ట్ కార్డుల్లో కొన్ని చోట్ల తప్పులు ఉన్నట్లు మా దృష్టికి వచ్చాయని, అయితే ఈకెవైసీ, ఆధార్ ఆధారంగా మేము కార్డులను ముద్రించామని, పేర్ల మార్పు, చిరునామాల మార్పులు చేసుకోకపోవడం వల్లే ఈ తప్పులు జరిగినట్లు సమాచారం ఉందన్నారు. పోర్టబులిటీ ఉన్నందున సరుకులు ఏ రేషన్ షాపు నుంచైనా తీసుకునే అవకాశం ఉందన్నారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఇప్పుడు కార్డులు ప్రజలకు అందిస్తున్నారన్నారు.

# వరసిద్ధునికి వైభవంగా అష్టోత్తర శత కలశ క్షీరాభిషేకం



**కాణిపాకం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం జరిగిన కల్పవృక్షవాహనసేవ సందర్భంగా ఉభయదారులచే స్వామివారికి అష్టోత్తర శత కలశ క్షీరాభిషేకంను ఘనంగా నిర్వహించారు. ఈమేరకు ఉభయదారులైన దేవస్థానం కార్యనిర్వహణాధికారి, అర్చకులు మరియు ఆలయ సిబ్బంది స్వామివారికి అష్టోత్తర శత కలశ క్షీరాబిషేకంను నిర్వహించారు.ఈమేరకు ఆలయ ఈఓ పెంచల కిషోర్,ఆలయ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు వందలాది మంది మంగళవాయిద్యాలు, కేరళవాయిద్యాలు,నవదుర్గ వేషధారణలు,విచిత్ర వేషాలు, తత్ప్రెట గుళ్ళు వంటి ప్రత్యేక వైవిధ్యభరితమైన సాంస్కతిక ప్రదర్శనల నడుమ మణికంఠేశ్వరాలయం నుండి అష్టోత్తర శత కలశాలను గ్రామపురవీధుల గుండా ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం ఆలయంలో అర్చకులు స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి అష్టోత్తర శత కలశాలలోని పాలతో ఘనంగా అభిషేకించారు. అలాగే పలు రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకించి చతుర్వేద పారాయణం గావించారు. అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అలంకరించి ప్రత్యేక పూజలు చేసి ధూపదీపనైవేద్యాలను సమర్పించారు. అనంతరం వేదపండితులు మంత్రపుష్పం గావించారు. ఈకార్యక్రమంలో ఈఓ పెంచల కిషోర్, డిప్యూటీ ఈఓ సాగర్‌బాబు,ఏఈఓ రవీంద్రబాబు,సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు, చిట్టిబాబులతో పాటు ఆలయ, ఉత్సవ ఉభయదారులు, భక్తులు పాల్గొన్నారు.

12- 9pg 9 Cheli.qxd:12- 9pg 9 Cheli.qxd 1/1/02 5:55 AM Page 1



# మహిళల అభ్యున్నతి కోసం..



పరస్పర పొదుపు, పరపతి సంఘం... ఒక్క మాటలో చెప్పాలంటే ఇదో బ్యాంకు. మహిళలే సభ్యులూ, నిర్వాహకులూ, దీన్లో రుణాలు ఇచ్చేదీ, తీసుకునేదీ వాళ్లే. ఈ ఆర్థిక మార్పులో మొత్తం 8,500 మంది సభ్యులుగా చేరి, రూ.8 కోట్ల టర్నోవర్ సాధించడం విశేషం. ఉమ్మడి అనంతపురం జిల్లా అభివృద్ధిలో దశాబ్దాలుగా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ)ది కీలక పాత్ర మహిళల అభ్యున్నతి కోసం కొన్నేళ్ల కిందట పొదుపు సంఘాలను ఏర్పాటు చేసింది. 20 వేల మందికి పైనే సభ్యులుగా, ఆ పొదుపు మొత్తం బ్యాంకుల్లో రూ.45 కోట్లకు చేరింది. వడ్డీ తక్కువగా వస్తుంది.... బ్యాంకు కంటే ఎక్కువ లాభాలు వచ్చేలా చేయాలనుకున్నారు ఆర్డీటీ మహిళా విభాగం అధ్యక్షురాలు విశాలా ఫెర్రర్. పరీక్ష అధ్యయనం తిరుపతి, కర్నూలు జిల్లా ఓర్వకల్లులో వారు పొదుపు సంఘాల ప్రతినిధులను కలిశారు. సభ్యులే ఆర్థిక లావాదేవీలను నిర్వహిస్తూ, లాభాలను వాళ్లే పంచుకోవడం గమనించారు. ఆ స్ఫూర్తితో 2023లో అనంతపురం జిల్లా కూడేరులో ఖ్రీవిశాలా ఫెర్రర్ మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు, పరపతి సంఘంఖిను రూపొందించారు. తర్వాత కళ్యాణదుర్గం, కంబదూరు, నార్పల, శెట్టూరు, వజ్రకరూరు, రాప్తాడు, శ్రీసత్యసాయి జిల్లాలో బత్తలపల్లి, నల్లమాడ మండలాల్లో సంఘాలను ప్రారంభించారు.

**ఎలా నిర్వహిస్తారంటే..** సంఘాన్ని 'మ్యాక్స్' సొసైటీ 1915 చట్టం కింద నమోదు చేసుకున్నారు. సభ్యుల్లో ఐదుగుడ బ్యారర్లు(అధ్యక్షురాలు, ఉపాధ్యక్షురాలు, కార్యదర్శి, ఉపకార్యదర్శి, కోశాధికారి)గా, 15 మంది బోఆఫ్ డైరెక్టర్లు(బీఓడీ)గా ఉంటారు. ఒక్కో సభ్యురాలు రూ.50/100తో సభ్యత్వం తీసుకుంటా. దానితోపాటు ఒక షేర్ విలువ రూ.500 చొప్పున కొనుగోలు చేస్తారు. ఎవరైనా గరిష్ఠంగా - షేర్ల వరకు కొనొచ్చు. షేర్లు, పొదుపు రూపంలో సభ్యులు పెట్టిన మొత్తంపై ఎలాంటి సెక్యూరిటీ లేకుండా మూడింతల రుణం అందజేస్తారు. రూ.100కి రూ.1.50 వడ్డీగా తీసుకుంటారు. పొదుపు మీద రూ.100కి 50పైసల వడ్డీ ఇస్తారు.

రుణాలు తీసుకున్న మహి చిరు వ్యాపారాలతో ఆర్థికంగా నిలదొక్కు కుంటున్నారు. రుణాలను సక్రమంగా చెల్లిస్తూ సంఘ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. నెలకోసారి సభ్యులంతా సమావేశమ వుతారు. ఏడాదికోసా ఖర్చులు, లాభాలను లెక్కిస్తారు. లాభంలో 20 శాతం డివిడెండ్‌ను సభ్యులు పంచుకుం టారు. మొత్తం తొమ్మిది సంఘాల్లో 8,500 మంది సభ్యులు ఉన్నారు. జూన్ వరకు రూ.8 కోట్ల టర్నోవర్ ఉండగా.. రూ.45 లక్షల లాభాలు వచ్చాయి. ఈ సంఘాల నిర్వహణ గురించి తెలంగాణ, మహారాష్ట్ర నుంచి వచ్చి అభినందిస్తున్నారు.

**రుణం తీసుకుంటే బీమా ..** ఈ సంస్థల్లో సభ్యులు రుణం తీసుకుంటే బీమా వర్తిస్తుంది. రూ.25 వేలకు రూ.500 కట్టాలి ఈ డబ్బును సభ్యుల సేవింగ్స్ ఖాతాలో నిల్వ చేస్తారు. ప్రమాదవశాత్తూ సభ్యురాలు మృతిచెందితే ఇతరులు నష్టపోకుండా ఇన్సూరెన్స్ డబ్బుతో ఆ రుణం చెల్లిస్తారు.

# వేల మంది చిన్నారులు గ్రీన్ వారియర్స్‌గా..



పంటలు ఎలా పండుతాయి?, కాయగూరల్ని ఎలా సాగు చేస్తారు?, ఏ కాయగూరలో ఏ పోషకాలుంటాయి? అవి ఆరోగ్యానికి ఎలా ఉపయోగకరం?, వ్యర్థాల్ని ఎలా రీసైక్లింగ్ చేయాలి? ఇవన్నీ పుస్తకాల్లో చదువుకున్నా.. నిజ జీవితంలో చాలామంది ఆచరించారు. ఇక చిన్నారులైతే వీటి గురించి తెలుసుకోవాలన్న ఆసక్తి చూపించారు. అయితే బాల్యం నుంచే ఇలాంటి మంచి విషయాలను పిల్లలకు నేర్పిస్తే వాళ్లు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యాన్ని గ్రహించగలుగుతారు.

ఎకోలవర్ అయిన ఆమె.. పిల్లల్లో పర్యావరణ స్పృహ, ఆరోగ్యం పట్ల శ్రద్ధను పెంచాలని కంకణం కట్టుకుంది. తన కెరీర్‌ని సైతం వదులుకొని ఓ సంస్థను ప్రారంభించింది. ప్రస్తుతం ఈ వేదికగా ఢిల్లీ వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో పర్యావరణహిత కార్యక్రమాలను నిర్వహిస్తూ, వేలాది మంది చిన్నారులను గ్రీన్ వారియర్స్ గా మారుస్తోన్న.. ప్రగతి స్ఫూర్తిదాయక ప్రయాణమిది!

చక్కటి ఉద్యోగాలను సైతం వదిలేసి.. సమాజంలో మార్పు దిశగా అడుగులు వేస్తున్న వారు ఎంతోమంది ఉన్నారు. ప్రగతి కూడా ఇదే కోవకు చెందుతుంది. సుమారు దశాబ్ద కాలం పాటు అడ్వర్టైజింగ్ కెరీర్‌లో రాణించిన ఆమె.. పలు ప్రముఖ ఏజెన్సీలకు వినూత్నంగా క్యాంపెయిన్స్ రూపొందించారు. తన క్రియేటివిటీతో ఈ రంగంలో మంచి పేరు సంపాదించుకుంది. అయితే తన బిజీ లైఫ్ స్టైల్ కారణంగా వ్యక్తిగత జీవితాన్ని చాలా మిస్సయ్యేదామె. ఈ ఉద్దేశ్యంతోనే తన కోసం కాస్త సమయం కేటాయించుకోవడానికి, తన కొడుకుతో సంతోషంగా గడపడానికి కొన్నేళ్ల పాటు కెరీర్‌కు విరామమివ్వాలనుకుంది ప్రగతి. ఈ ఆలోచనతోనే 2013లో తన ఉద్యోగానికి రాజీనామా చేసింది. జీవితం భోజనం చేసేటప్పుడు ఉల్లిపాయ వచ్చినా, కరివేపాకు తగిలినా పక్కన పెట్టేస్తుంటారు. చాలామంది. ఇక పిల్లలైతే మరీనూ! నచ్చదంటూ కొన్ని కాయగూరల్ని పూర్తిగా పక్కన పెట్టేస్తుంటారు. కాయగూరలు ఎలా పండుతాయి? వాటిని తినడం వల్ల ఆరోగ్యానికి చేకూరే ప్రయోజ నాలేంటి? ఈ విషయాలన్నీ ప్రయోగాత్మకంగా పిల్లలకు వివరించాలనుకున్నా. ఈ విధంగానే డాబాపై దాదా 35 రకాల పండ్లు, కాయగూరలు, ఆకుకూరలు.. స్థిరాస్తి సేంద్రియ పేరుతో శిక్షణలో సాగు చేయడం ప్రారంభించింది ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఎన్నో అవగాహన కార్యక్రమాలు చేపడుతోంది.

**మూడేళ్ల ప్రోగ్రామ్ !** అంతేకాదు.. చిన్నారులు మాటల కంటే చేతల ద్వారా ఎన్నో విషయాలు గుర్తుపెట్టుకుంటారని చెబుతున్న ప్రగతి.. ఆయా అంశాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా ఓ పాఠ్య ప్రణాళిక రూపొందించారు. మూడు సూత్రాలతో డిజైన్ చేసిన పూర్తి ప్రణాళిక ఇది. 'ఆలోచన, ప్రవర్తన, అవగాహన.. ఈ మూడు ప్రధాన సూత్రాలతో ఓ పాఠ్య ప్రణాళికను డిజైన్ చేశాను. మూడేళ్ల పాటు సాగే ఈ పాఠ్యాంశాల్లో భాగంగా.. తొలి ఏడాదంతా పర్యావరణం గురించి పిల్లలు లోతుగా ఆలోచించేలా, తెలుసుకునేలా చేస్తాం. వృక్షాలు, వాటి సీజనల్ దశలు, కీటకాలు, పర్యావరణ వ్యవస్థను సమన్వయం చేయడంలో వాటి పాత్రలు, సీజనల్‌గా పెరిగే మొక్కలు, నేల సారాన్ని పెంచడంలో వానపాములు.. వంటి విషయాలన్నీ చిన్నారులకు ప్రయోగాత్మకంగా బోధిస్తాం. ఇక రెండో ఏడాది వాళ్లే మొక్కలు నాటేలా, వాటిని సంరక్షి ంచేలా, చీడపీడల నుంచి రక్షి ంచేలా.. ఇలాంటివన్నీ వాళ్లే స్వయంగా చేసేలా శిక్షణ ఇస్తాం. అలాగే వ్యర్థాల కంపోస్ట్, డ్రిప్ ఇరిగేషన్. వంటి నేర్పును నేర్పిస్తాం. ఆపై మూడో దశలో పిల్లలే ఎడ్యుకేటర్‌గా మారతారు. మొదటి రెండు దశల్లో వారు నేర్చుకున్న సమాజంలో, తోటి పిల్లల్లో అవగాహన పెంచడమే మూడో దశ పాఠ్య ప్రణాళిక ముఖ్యోద్దేశం. ఇందులో భాగంగా స్కూళ్లు, కాలేజీలు, ఇతర వేదికలపై వర్క్‌షాప్‌లు, క్యాంపెయిన్స్, ప్రజెంటేషన్‌లు వంటి వాటిని ఏర్పాటుచేసి వాళ్లను ఈ దిశగా ప్రోత్సహిస్తాం. ఇలా చిన్నారులు మట్టి, నీళ్లు, పర్యావరణ ప్రాముఖ్యం.. మొదలైన అంశాల గురించి లోతుగా తెలుసుకోవడం వల్ల పెద్దయ్యాక వాళ్లే ఈ భూమిని రక్షి ంచే బాధ్యత తీసుకోగలుగుతారు.. అంటూ తమ పాఠ్య ప్రణాళిక గురించి చెబుతారు.

**72 వేల మంది చిన్నారుల్లో.. !**
అయితే ఈ మూడేళ్ల పాఠ్య ప్రణాళికను 3-5 తరగతుల చిన్నారులకు మాత్రమే రూపొందించిన ప్రగతి.. ప్రకృతితో మమేకమయ్యేలా తాము నిర్వహించే ఇతర వర్క్‌షాప్‌లు, క్యాంపెయిన్స్‌లో అన్ని వయసుల చిన్నారులు పాల్గొనే అవకాశం కల్పిస్తోంది. ప్రస్తుతం ఢిల్లీలో సుమారు 22 స్కూళ్లతో కలిసి పనిచేస్తున్న ఆమె.. తన వేదికగా దాదాపు 72 వేల మంది చిన్నారుల్లో పర్యావరణ స్పృహ పెరిగింది.

# సిస్టమ్ వెలుతురు కళ్లపై ..

ప్రతి గంటకోసారి కుర్చీలోంచి లేచి అలా నాలుగు అడుగులు వేయాలన్నది తెలిసిందే కదా! కానీ చాలామంది ఉద్యోగినులు రోజు మొత్తంలో మరీ అవసరమైతే తప్ప



సీటులోంచి లేవడానికి ఇష్టపడటం లేదట. తదేకంగా సిస్టమ్‌ని చూసీచూసీ సాయంత్రానికి కళ్ల లాగడం, మంటలు వగైరా! మీదీ అదే ఇబ్బందా? అయితే 20-20-20 సూత్రాన్ని పాటించేయండి. అసలు కళ్లార్పుతున్నారా.. గమనించుకోండి. పని హడావుడిలో ఇవేం పట్టించుకుంటాం అంటారా? సిస్టమ్ చూసేప్పుడు సాధారణంగానే కళ్ల ఆర్పడం మార్చిపోతుంటాం. దీంతో అవి పొడిబారి నొప్పులు, మండటం లాంటివి కనిపిస్తాయి. ప్రతి 20 నిమిషాలకు ఓసారి పని పక్కన పెట్టండి. కనీసం 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును 20 సెకన్లపాటు కళ్లార్పకుండా చూడండి. ఇలా చేస్తూ ఉంటే కళ్లకూ వ్యాయామం, విశ్రాంతీ దొరుకుతుంది. సమయం గుర్తుండదు అనిపిస్తే అలారం పెట్టుకున్నా సరే!. తరచూ తలనొప్పి, పనిపై దృష్టి పెట్టలేకపోవడం, మెడనొప్పి.. వగైరా వచ్చినప్పుడు తెగ ఇబ్బంది పడతాం కదా! నిజానికి కళ్లు మూసుకోండి. తర్వాత నెమ్మదిగా తెరిచి, అర నిమిషంపాటు ఆపకుండా కళ్లార్చాలి. అప్పుడు తేమ అంది ఉపశమనం కలుగుతుంది. . ప్రతి అరగంటకు ఓసారి సిస్టమ్ నుంచి కళ్లు మరల్చి, వేరే పనిమీద దృష్టిపెట్టండి. వీలుంటే గంటకోసారి అలా పక్కకు వెళ్లినా మంచిదే. కళ్లతోపాటు శరీరానికీ మేలు కలుగుతుంది. సమయం వృథా అనుకుంటాం కానీ, ఇలా చేయడం వల్ల మెదడూ శాంతపడుతుంది. కనీసం అయిదు నిమిషాలైనా అలా నడుస్తూ ఉండండి మరి. సిస్టమ్ నుంచి వచ్చే వెలుతురు, సన్నని అక్షరాలు కూడా కళ్లపై ప్రభావం చూపేవే ! కాబట్టి, వెలుతురు మరీ ఎక్కువ కాకుండా చూసుకోండి. అలాగే అక్షరాల సైజును పెంచుకోండి. చాలా వరకూ వాటిపై భారం తగ్గుతుంది.

# షాంపూ మారుస్తున్నారా ?

ప్రకటన చూసో.. ఫ్రెండ్స్ చెప్పారనో మార్చే ఉత్పత్తుల్లో షాంపూ కూడా ఒకటి. మీరూ తరచూ అలాగే చేస్తుంటారా? మరి ఈ తీరు మంచిదేనా?

ల కొంతమంది చూడండి.. ఒక్కసారి వేరే షాంపూతో తలస్నానం చేస్తే చాలు.. జుట్టంతా ఊడిపోతోంది అంటారు. ఒకేదాన్ని తలకు అలవాటు చేయడం వల్ల వచ్చే సమస్యే ఇది.



అందుకే వేరేవీ అలవాటు చేయాలి. అలాగని తరచూ మారుస్తున్నా సమస్యే! తల పొడిబారడం, దద్దుర్లూ వగైరా ఇబ్బంది పెడతాయి.

- ఈ షాంపూ పడట్లేదు. రెండు మూడుసార్లు వాడగానే ఈ నిర్ణయానికి వచ్చేస్తారు చాలామంది. కొత్తదానికి అలవాటు పడటానికి మాడుకీ కాస్త సమయం పడుతుంది. కాబట్టి, వాడినరోజే ఫలితం కనిపించాలన్న తొందరొద్దు. కొద్దిరోజులు వాడాక కానీ ఏ నిర్ణయానికీ రావొద్దు.
- మాటిమాటికీ షాంపూలు మారిస్తే, మాడుపై చర్మంలో పిహెచ్ స్థాయులు పడిపోతాయి. సహజనూనె ఉత్పత్తిలో ఇబ్బంది ఏర్పడుతుంది. ఫలితమే తలలో యాక్నే, చుండ్రు, దురద వంటి సమస్యలు. అంతేకాదు కురులూ నిర్జీవంగా తయారవుతాయి. కాబట్టి, కొనే ముందే అవసరాలను ఓసారి గమనించుకోండి. ఒక్కోసారి కాలాన్ని బట్టి, చుండ్రు, కురులకు వేసిన రంగు పోకుండా ఉండటం వంటి ప్రత్యేక కారణాల రీత్యా అవసరాలు మారుతుంటాయి. అలాంటప్పుడు మార్చొచ్చు. అయితే ఎంచుకున్నదేదైనా కృత్రిమ పరిమళాలు, సల్ఫేట్లు, పారాబెన్స్ లేని రకాలకే ప్రాధాన్యమిస్తే మంచిది.

# అభిరుచులు కలిస్తేనే పెళ్లి !


ఒకప్పుడు పెళ్లంటే అటు ఏడు తరాలు... ఇటు ఏడు తరాలు చూసేవారట. రానురానూ అంతస్తులు, అభిరుచులు, అలవాట్లు... ఇలా ఎన్నో చేరుతూ వచ్చాయి. తాజాగా అమ్మాయిలు కోరుకుంటున్నారో తెలుసా? తినే ఆహారమూ కలవాలి అనుకుంటున్నారు. దానిలో కొత్త, చర్యం ఏముంది అనుకుంటున్నారేమో! వాళ్లేమీ శాకాహారం, మాంసాహారం, వీగన్... ఇలా విస్తేనే చాలనుకోవట్లేదు. ఇప్పుడు వాళ్ళు మాంసాహారులనుకోండి... సోమవారం తినరనుకోండి. రోజు చేసుకోబోయే వ్యక్తీ తినకూడదు. కొన్నిరకాల కూరలు తినరనుకోండి... వాళ్లూ తినొద్దు. నచ్చినవే పక్కన పెట్టాలి. అప్పుడు నన్ను నేను 'తాను కదా' అని

క్షుణ్ణంగా చూస్తున్నారట. ఎందుకిలా అంటే.. ఖినాకు నచ్చిందొకటి, భర్తకోసం మరొకటి మాలి. ఇంకా అతని అమ్మానాన్నలూ ఉంటే వాళ్లకోసమూ చేయాలి. అన్నీ చేయలేను అనిపిస్తే ఇష్టాలను కాదనలేం కదా! అందుకోసం నాకు



సమాధానం ఇస్తున్నారు. అంతేకాదు, భోజన సమయమంటే కుటుంబమంతా ఒక్కచోట చేరే ప్రదేశం. అందరూ ఆస్వాదించినప్పుడే ఆనందం. నిజానికి దీన్ని అనుబంధాలను పెంచుకునే సమయంగానూ చెబుతారు. అలాంటప్పుడు నచ్చని వాసనలు పక్కనుంచి వస్తోంటే ప్రేమగా మాటలు ఎం చెప్పగలం? అంటే తెలియకుండానే దూరం పెరుగుతున్నట్లేగా అంటున్నారు. అదే అంతా చక్కగా కలిసి వండుకోవచ్చు. కొత్త రుచులు వెతకొచ్చు, ఊసులూ కలబోసుకోవచ్చు. వీరి మధ్య అనుబంధమూ పెరుగుతుంది. లేదంటే గొడవలే కదా! చిన్న అంశమే అని మనం తోసిపుచ్చేది ఎన్ని సమస్యలకు కారణమవుతుందో! అలాంటప్పుడు దాన్ని పట్టించుకోకుండా ఉండగలం అంటున్నారు నేటి యువతులు. నిజమే అనిపించట్లేదూ?

# సిజేరియన్ తర్వాత జాగ్రత్తలు!



ఈ రోజుల్లో సిజేరియన్ డెలివరీలు సర్వసాధారణమైపోయాయి. నార్మల్ డెలివరీలో నొప్పుల్ని భరించలేకో, ఇతర అనారోగ్యాల వల్లో.. ఇలా కారణమేదైనా సి-సెక్షన్ డెలివరీల వైపే మొగ్గు చూపుతున్నారు కొందరు మహిళలు. అయితే సిజేరియన్ తర్వాత కోలుకోవడానికి చాలా సమయం పడుతుందని, ఆ తర్వాత కూడా దీర్ఘకాలంలో పలు అనారోగ్యాలు తలెత్తే అవకాశాలు ఉంటాయని కొంతమంది భావిస్తుంటారు. కానీ డెలివరీ తర్వాత కొన్ని జాగ్రత్తలు పాటిస్తే సిజేరియన్ నొప్పుల నుంచి త్వరగా కోలుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

**విశ్రాంతిని మించింది లేదు...** సిజేరియన్ తర్వాత తల్లులు ఎంత విశ్రాంతి తీసుకుంటే అంత త్వరగా కోలుకోవచ్చని చెబుతున్నారు నిపుణులు. కుట్లపై ఒత్తిడి పడకుండా అవి త్వరగా మానిపోవడానికి ఇది దోహదం చేస్తుందట! అయితే కొత్తగా తల్లైన వారికి రోజులో చాలా సమయం పాపాయితోనే సరిపోతుంది. వారికి పాల్విడం, డైపర్లు/దుస్తులు మార్చడం, వారిని నిద్రపుచ్చడం, ఇలా వారు నిద్రపోయినప్పుడు ఇంటిపని ఏదైనా ఉంటే చేసుకోవడం.. ఇలా ఈ పనులతోనే రోజంతా బిజీబిజీగా గడిచిపోతుంది. ఇక నిద్రపోవడానికి సమయమెక్కడిది? అని చాలామంది తల్లులు ఆందోళన చెందుతుంటారు. దీంతో వారిలో మానసిక ఒత్తిడి పెరుగుతుంది. ఇది ఇటు బాలింతలకు, అటు శిశువుకు.. ఇద్దరికీ మంచిది కాదు. కాబట్టి తల్లైన తొలినాళ్లలో నిద్రలేమిని, ఒత్తిడిని జయించాలంటే ఇతర పనులు పక్కన పెట్టి పాపాయి నిద్రపోయినప్పుడే తల్లులూ నిద్రకు ఉపక్రమించాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. ఇలా ఈ సమయంలో ఎక్కువ సమయం విశ్రాంతి తీసుకోవడం వల్ల దీర్ఘకాలంలో నడుం నొప్పి సమస్య కూడా రాకుండా జాగ్రత్తపడచ్చట!

**పాలిస్తే కోలుకుంటారు...** పాలిచ్చే ప్రక్రియ కొత్తగా తల్లైన మహిళలకు ఎంతో ప్రయోజనకరం అంటున్నారునిపుణులు. ప్రసవానంతరం పెరిగిన బరువు తగ్గడం దగ్గర్నుంచి కుట్లు త్వరగా మానిపోవడానికి, తిరిగి సౌందర్యాన్ని పెంపొందించుకోవడానికి, వెంటనే మళ్లీ గర్భం ధరించకుండా ఉండడానికి.. ఇలా ఎలా చూసినా బ్రెస్ట్ ఫీడింగ్ బాలింతలకు ఎంతో మేలు చేస్తుంది. అయితే పిల్లలకు పాలిచ్చే క్రమంలో తల్లులు కూర్చునే పొజిషన్ కూడా ఇక్కడ కీలకమే అంటున్నారు నిపుణులు. ఇందులో భాగంగా ముందుకి, వెనక్కి వంగిపోకుండా నిటారుగా కూర్చొని చిన్నారికి పాలివ్వాల్సి ఉంటుంది. ఇలా చేయడం వల్ల సిజేరియన్ కారణంగా దీర్ఘకాలంలో నడుంనొప్పి రాకుండా జాగ్రత్తపడచ్చట! ఇక ఈ క్రమంలో మీకు, మీ చిన్నారికి సౌకర్యవంతంగా ఉండడం కోసం నిపుణుల సలహా మేరకు ఫీడింగ్ పిల్లోను కూడా వాడచ్చట!



**పోషకాహారం కావాల్సిందే...** సిజేరియన్ తర్వాత ఇది తినకూడదు. అది తాగకూడదు. అన్న నియమనిబంధనలు ఇప్పటికీ చాలా ఇళ్లలో ఉండడం మనం చూస్తూనే ఉంటాం. అయితే పాలిచ్చే తల్లులకు ఎలాంటి పథ్యాలు అవసరం లేదని డాక్టర్లు చెబుతున్నారు. గర్భిణిగా ఉన్న సమయంలో సంపూర్ణ పోషకాలు లభించే పదార్థాలన్నీ ఎలాగైతే తీసుకుంటారో ప్రసవానంతరం కూడా అవే ఆహార నియమాలు పాటించాలని, తద్వారా సిజేరియన్ నొప్పుల నుంచి త్వరగా కోలుకోవచ్చని సలహా ఇస్తున్నారు. అలాగే పాలు ఎక్కువగా ఉత్పత్తి కావడం కోసం ఆకుకూరలు, వెల్లుల్లి, కోడిగుడ్లు, పాలు, పాల పదార్థాలు, మాంసం, ఓట్‌మీల్, సోంపు.. వంటివన్నీ రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం ముఖ్యం. ఇక సిజేరియన్ కారణంగా శరీరం కోల్పోయిన నీటి స్థాయుల్ని తిరిగి భర్తీ చేసుకోవడానికి పాల ఉత్పత్తికి బాలింతలు రోజుకు ౦డు నుంచి మూడు లీటర్ల నీరు తాగడం మంచిదట!

# కొన్ని పూలు పూజకు అనర్హం

మొగలి, బంతి, కేతకి పుష్పాలు పూజకు పనికిరావు. వీటికి శాపం ఉందనేది పురాణ కథను యజమాని అనుమతి తీసుకోకుండా వారి ఇళ్ల లేదా తోటల నుంచి కోసిన, కింద పడిన, చూసిన, కడిగిన, ఎడమచేత్తో కోసిన, రేకలు విడదీసిన, వాడిపోయిన, పాడైపోయిన, పొర ఒకసారి ధరించిన కుసుమలను పూజకు ఉపయోగించకూడదని పౌరాణిక గ్రంథాలు పేరొందిన కుసుమలను పూజించకూడదని పౌరాణిక గ్రంథాలు పూజించకుండా నేల రాలిన తర్వాత చెట్టు నుంచి కొయ్యకు నేల రాలిన తర్వాత పూజించాలి. పారిజాత చెట్టును శ్రీకృష్ణుడు స్వర్గం నుంచి తీసుకొచ్చాడని, ఈ దేవతా వృక్షాలు కోయకూడదని పెద్దలు చెబుతారు. ఆకర్షణీయంగా అందంగా కనిపించని పూలను పూజకు వినియోగించకూడదు. ఇలాంటి పూలతో పూజించినా ఆ పూజ ఫలితాన్నివ్వదు. తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాల తర్వాత పుష్పయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పాదాల నుంచి హృదయం వరకూ వివిధ రకాల పూలను శాస్త్రోక్తంగా సమ పూజించే ప్రక్రియనే పుష్పయాగం అంటారు. ఆ ఏడు కొండల స్వామికి ప్రతి గురు వారం పూజానంతరం ఆపాద మస్తకం పూల దండలతో వెంకరించి పూలంగి సేవ చేస్తారు. మంత్రాలనే అంశాలను స్తుతించడమే మంత్రపుష్పం. చేతినిండా కుసుమాలతో వేద మంత్ర పఠనం చేస్తారు. కాబట్టి దీనికి మంత్రపుష్పం అనే పేరు స్థిరపడింది. తర్వాత మనసులోని కోరికలను వ్యక్తీకరిస్తూ పుష్పాలను భగవంతుడికి సమర్పిస్తారు. దైవం మనకు ప్రసాదించిన అనేక సంపదలు, ఆశీస్సులకు ప్రతిగా కృతజనక్షతలు తెలపడమే మంత్రి పుష్ప పఠన ఉద్దేశం. కేరళ వాసుల ఓనం పండుగలో వివిధ ప్రాంతాల నుంచి అనేక రంగుల పువ్వులను సేకరించి తివాచీలా అమర్చడం ఆనవాయితీ. బతుకమ్మ పండుగలో పూల అమరిక, అలంకరణలదే ప్రధాన పాత్ర. సంక్రాంతి పండుగలోనూ ఇళ్లూ వాకిళ్లూ, ద్వారబంధాలు, ముంగిళ్లు, అరుగులు.. ఎటు చూసినా పుష్పాలు శోభిస్తూ భక్తిని ప్రేరేపి స్తాయి. అయ్యప్ప పడిపూజ, గౌరమ్మ సంబరాలు, వీరభద్రుని వేడుకలు.. ఏ ఆధ్యాత్మిక సందర్భమైనా పూలకే పెద్దపీట. దైవానికి పువ్వులు సమరినపంచడం అంటే.. హృదయాన్ని నివేదించ డమే. భగవంతుడికి ఏమిచ్చినా తక్కువే నన్న అపారభక్తితో దైవికమైన పూలను అర్పించి కృతజ్ఞతను చాటుకుంటాం.

ఆధ్యాత్మికం

# బజ్జీ బోండా పౌడర్ ఇలా !



మిర్చి బజ్జీ, అరటికాయ బజ్జీ లాంటివి పిల్లలూ పెద్దలూ అందరికీ నచ్చేస్తాయి. అందుకోసం పిండి సిద్ధంగా ఉందనుకోండి. పని మరింత సులువవుతుంది. ఈ మిక్స్ కోసం శనగపిండి కప్పు, బియ్యప్పిండి అర కప్పు, సోంపూ పొడి చెంచా, కశ్మీరీ రెడ్ పౌడర్ 2 చెంచాలు, పసుపు, డ్రై జింజర్ పౌడర్, బేకింగ్ సోడా అర చెంచా చొప్పున, ఇంగువ పావు చెంచా, రుచికి తగినంత ఉప్పు తీసుకోవాలి. మిక్సింగ్ బౌల్‌లో శనగ పిండి, బియ్యప్పిండి, కారం, ఉప్పు, సోంపు పొడి, పసుపు, డ్రై జింజర్ పౌడర్, బేకింగ్ సోడా, ఇంగువ వేసి మిస్క్ సాయంతో బాగా కలపాలి. ఈ పౌడర్‌ను తడిలేని సీసాలో భద్రం చేసుకోవాలి. ఈ కొలతల ప్రకారం ఎక్కువ మోతాదులోనూ కలపవచ్చు. రెండు మూడు వారాలు నిలవుంటుంది. ఇంకా ఎక్కువ కాలం కావాలనుకుంటే ఫ్రిజ్‌లో ఉంచాలి. తగినన్ని నీళ్లతో మరీ గట్టిగా, మరీ జారుగా లేకుండా పిండి కలపాలి. ఇక బంగాళదుంప, వామాకు, తమలపాకు, అరటికాయ.. ఇలా వేటితోనైనా బజ్జీలు వేసుకోవచ్చు.

# ఆట

## ఉమన్స్ ఛాంపియన్స్ లీగ్‌లో తూర్పు బెంగాల్ డ్రా



**న్యూఢిల్లీ:** ఎఎఫ్‌సి ఉమన్స్ ఛాంపియన్స్ లీగ్ 2025-26లో గ్రూప్ బి లో తూర్పు బెంగాల్ డ్రా అయింది. గురువారం జరిగిన ఈ డ్రాలో నాలుగు గ్రూపులుగా విభజించబడిన 12 క్లబ్‌లు పాల్గొన్నాయి. వుహాన్ జియాంగ్డా ఉమెన్స్ ఎఫ్‌సి (చైనా), హో చి మిన్ సిటీ ఉమెన్స్ ఎఫ్‌సి (వియత్నాం), మరియు ఐఎస్‌పిఇ డబ్ల్యుఎఫ్‌సి (మయన్మార్) గ్రూప్ దశకు ఆతిథ్య జట్లుగా నిర్ధారించబడ్డాయి. తూర్పు బెంగాల్ గ్రూప్ మ్యాచ్‌లను వుహాన్‌లో ఆడుతుంది. గత నెలలో కంబోడియాలోని నమ్ పెన్‌లో జరిగిన ప్రాథమిక దశలో కోల్‌కతా జట్టు గ్రూప్ ఇ లో అగ్రస్థానంలో నిలిచి అర్హత సాధించింది. ఉగాండా ఫార్వర్డ్ ఫాజిలా ఇక్వాపుట్ చేసిన స్ట్రైక్ తో ఫ్నోమ్ పెన్ క్రౌన్ ఎఫ్‌సి పై 1-0 తేడాతో విజయం సాధించి తమ ప్రచారాన్ని ప్రారంభించిన రెడ్ అండ్ గోల్డ్ బ్రిగేడ్, హాంకాంగ్ చైనాకు చెందిన కిచీ ఎస్సిని 1-1 తో డ్రాగా ముగించింది. ఆ మ్యాచ్ తొమ్మిదవ నిమిషంలోనే సంగీత బాస్ఫోర్ గోల్ చేసి, తూర్పు బెంగాల్ వారికి అవసరమైన పాయింట్‌ను సాధించింది. గత సీజన్‌లో తొలిసారిగా ఆడిన ఎఎఫ్‌సి ఉమెన్స్ ఛాంపియన్స్ లీగ్‌లో ఇది కేవలం రెండవ ఎడిషన్ మాత్రమే. ఒడిశా ఎఫ్‌సి ప్రారంభ ఎడిషన్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించినా, గ్రూప్ దశకు చేరుకుని నిష్క్రమించింది. ఆసియాలోనే అతిపెద్ద మహిళా ఫుట్‌బాల్ వేదికపై భారత క్లబ్‌లు వరుసగా రెండుసార్లు ఆడటం తూర్పు బెంగాల్‌కు గుర్తింపు తెచ్చింది.



## వరల్డ్ బాక్సింగ్‌లో.. సెమీస్‌కు పూజా

**న్యూఢిల్లీ:** ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్-2025లో భారత్ బాక్సర్ పూజా రాణి సెమీస్‌కు చేరి పతకం ఖాయం చేసుకుంది. ఇదే సమయంలో క్వార్టర్ ఫైనల్స్‌లో అభినాష్ జామ్వాల్, జార్జియాకు చెందిన ఒలింపిక్ కాంస్య పతక విజేత లాషాపై ఓడిపోవడంతో భారత్ పురుష బాక్సర్ల ప్రచారం ముగిసింది. మహిళల 80 కిలోల విభాగంలో పోలాండ్‌కు చెందిన ఎమిలియా కోటర్స్కాపై ఘన విజయం సాధించి పూజా సెమీ ఫైనల్‌కు చేరుకుంది. మొదటి రౌండ్‌లో బై పొందిన 34 ఏళ్ల పూజా క్వార్టర్ ఫైనల్స్‌లో టీనేజర్ కోటర్స్కాను 3-2 తేడాతో ఓడించడానికి తన అపారమైన అనుభవాన్ని ఉపయోగించింది. ఈ విజయంతో, రెండుసార్లు ఆసియా ఛాంపియన్ అయిన పూజా, జైస్మిన్ లంబోరియా (57 కిలోలు), నూపూర్ షెయోరాన్ (80+కిలోలు)లతో కలిసి ఈ టోర్నమెంట్‌లో భారతదేశానికి పతకాలు ఖాయం చేసింది.



## భారత్‌పై టి20ల్లో అత్యల్ప స్కోరుకు ఆలౌట్

### యుఎఇతో పాటు, న్యూజిలాండ్, ఐర్లాండ్..

### మూడు జట్లు డబుల్ డిజిట్‌కే ఔట్

**న్యూఢిల్లీ:** ఆసియా కప్-2025, దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో యునైటెడ్ ఆరబిక్ ఎమిరేట్స్ (యుఎఇ) బ్యాటింగ్‌పై బౌలర్ల ఆధిపత్యం చెలాయించడంతో టీమ్ ఇండియా తమ ఆసియా కప్ 2025 ప్రయాణాన్ని బలమైన ప్రదర్శనతో ప్రారంభించింది. టీమిండియా బౌలర్ల దెబ్బతో కేవలం 13.1 ఓవర్లలో 57 పరుగులకు యుఎఇ ఆలౌట్ అయింది. పురుషుల టి20ల్లో భారత్‌పై చేసిన అత్యల్ప స్కోరుగా ఇది రికార్డయింది. యుఎఇ 26/0 నుండి 57 పరుగులకే ఆలౌట్ కావడంతో, భారత్ కేవలం 31 పరుగులు మాత్రమే ఇచ్చి అన్ని 10 వికెట్లను తీసింది. కుల్దీప్ యాదవ్, శివం దుబే కలిసి ఏడు వికెట్లు పడగొట్టగా, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్, జస్ప్రీత్ బుమ్రా కూడా తలో వికెట్ పడగొట్టారు. భారత్ 58 పరుగుల లక్ష్యాన్ని చేరుకునే సమయానికి ఇంకా 93 బంతులు మిగిలి ఉన్నాయి. అయితే భారత్‌పై టీ20ల్లో అత్యల్ప స్కోరుకు ఆలౌటైన జట్లు మరికొన్ని ఉన్నాయి. ఇవి కూడా కేవలం డబుల్ డిజిట్‌కే పరిమితమయ్యాయి. యుఎఇ తో పాటు, ఇలా టీ20ల్లో భారత్‌పై ఇప్పటి వరకూ మూడు జట్లు న్యూజిలాండ్, ఐర్లాండ్ కూడా స్వల్ప స్కోరుకే పరిమితమయ్యాయి. దీనికి ముందు భారత్‌పై జరిగిన అత్యల్ప టీ 20 స్కోరు 2023 ఫిబ్రవరిలో అహ్మదాబాద్‌లో న్యూజిలాండ్ చేసిన 66 పరుగులకే పరిమితమైంది. ఆ మ్యాచ్‌లో ప్రస్తుత వైస్ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ అజేయంగా 126 పరుగులు చేశాడు. హార్దిక్ పాండ్యా నాలుగు వికెట్లు తీసి కివీస్‌ను కేవలం 66 పరుగులకే ఆలౌట్ చేయడంలో సహాయపడ్డాడు. అలాగే భారత్, ఐర్లాండ్ మధ్య జరిగిన సిరీస్‌లో మూడో అత్యల్ప స్కోరు నమోదైంది. మొదటి టీ20 టీమిండియా, ఐర్లాండ్ మధ్య స్పష్టమైన తేడాను చూపించింది, కానీ రెండవ మ్యాచ్ ఆ తేడా ఎంత పెద్దదో చూపించింది. పూర్తి మలాహైడ్ స్టేడియంలో 9,000 మంది అభిమానుల ముందు, ఐర్లాండ్ భారత బౌలర్ల చేతిలో కుప్పకూలిపోయింది. దీంతో ఐర్లండ్ మూడవ అత్యల్ప టీ20 స్కోరుకు ఆలౌట్ అయింది.

## మహిళల హాకీ ఆసియా కప్‌లో భారత్ తొలి ఓటమి



**న్యూఢిల్లీ:** మహిళల హాకీ ఆసియా కప్-2025, సూపర్ 4లో భారత్ అజేయ ప్రస్థానానికి చైనా ముగింపు పలికింది. మహిళల ఆసియా కప్‌లో భాగంగా హాంగ్జౌలో గురువారం జరిగిన రెండో సూపర్ 4 పూల్ మ్యాచ్‌లో భారత మహిళల హాకీ జట్టు 1-4 తేడాతో ఆతిథ్య చైనాతో ఓడిపోయింది. భారత్ తరపున ముంతాజ్ ఖాన్ (38వ నిముషం) ఏకైక గోల్స్ సాధించగా, చైనా తరపున జూ మీరోంగ్ (4,56), చెన్ యాంగ్ (31), టాన్ జిన్జువాంగ్ (47) గోల్స్ చేశారు. ఉత్కంఠభరితంగా సాగిన మొదటి క్వార్టర్ 4వ నిమిషం ప్రారంభంలోనే జూ మీరోంగ్ (4) భారత్ సేవ్ తర్వాత రీబౌండ్‌ను సాధించడంతో చైనా తొలి గోల్‌ను సాధించింది. భారత్ సమం చేయడానికి ప్రయత్నించి విఫలమైంది. మొదటి పెనాల్టీ కార్నర్ 10వ నిమిషంలో వచ్చినా చైనీస్ రషర్లు దాన్ని విఫలం చేశారు. రెండవ క్వార్టర్‌లో ఎండ్ టు ఎండ్ యాక్షన్‌లో ఇరు జట్లు గోల్ చేయలేకపోయాయి. 27వ నిమిషంలో మరో పెనాల్టీ కార్నర్ గెలిచినప్పటికీ, భారత్ బ్రేక్‌లోకి ఒక గోల్ వెనుకబడి వెళ్ళింది. మూడవ క్వార్టర్ మొదటి నిమిషంలో చైనా గోల్‌తో ఆధిక్యాన్ని పెంచుకుంది. బంతిని చెన్ యాంగ్ (31) కు భారత్ సులభంగా అందించింది. ముంతాజ్ ఖాన్ (38) భారత్ తరపున అద్భుతమైన ఫీల్డ్ గోల్ చేసి లోటును తగ్గించింది. చివరి క్వార్టర్‌ను చైనా డిఫెండర్ స్టిక్ నుండి డిఫ్లెక్షన్ ద్వారా టాన్ జిన్జువాంగ్ (47) ద్వారా పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మార్చింది. 56వ నిమిషంలో జూ మెయిరోంగ్ (56) మరో ఫీల్డ్ గోల్ చేసి మ్యాచ్‌ను ముగించి, మహిళల ఆసియా కప్ ఫైనల్‌కు చేరుకుంది.

# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ



**ముంబయి, సెప్టెంబరు 11:** దేశీయ బెంచ్ మార్క్ సూచీలు గురువారం లాభాల్లో ముగిశాయి. ఆగస్టు 21 తర్వాత తొలిసారిగా నిఫ్టీ 25వేల పాయింట్ల ఎగువన ముగిసింది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,217.30 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఆ తర్వాత కోలుకుంది. ఈ క్రమంలో ఇంట్రాడేలో 81,216.91 పాయింట్ల కనిష్టానికి చేరుకున్న సెన్సెక్స్.. 81,642.22 పాయింట్ల గరిష్టానికి చేరుకుంది. చివరకు 123.58 పాయింట్ల లాభంతో 81,548.73 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 32.40 పాయింట్లు లాభపడి.. 25,005.50 వద్ద ముగిసింది. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఫ్లాట్ నోట్‌లో ముగిశాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎన్‌టీపీసీ, యాక్సిస్ బ్యాంక్, పవర్ గ్రిడ్ నిఫ్టీలో ప్రధాన లాభాలను ఆర్జించగా, బజాజ్ ఆటో, ఇన్ఫోసిస్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, విప్రో, టైటాన్ కంపెనీ నష్టాలను చవిచూశాయి. ఇంధనం, పీఎస్‌యూ బ్యాంక్, ఫార్మా, చమురుగ్యాస్, మీడియా 0.5శాతం నుంచి ఒకశాతం వరకు పెరిగాయి. ఐటీ ఇండెక్స్ 0.5శాతం పతనం కాగా ఆటో ఇండెక్స్ 0.3శాతం దిగజారింది. రంజిత్‌నగర్ ప్లాంట్‌లో గ్యాస్ లీక్ సంఘటన కారణంగా గుజరాత్ ఫ్లోరోకెమికల్స్ షేర్లు 3శాతం తగ్గాయి. కల్పతరు ప్రాజెక్ట్స్ షేర్లు 2.4శాతం లాభపడ్డాయి. రూ.2,720 కోట్ల విలువైన ఆర్డర్లు వచ్చాయి. ఇన్ఫోసిస్ షేర్లు 1.4శాతం పడిపోయాయి. బైబ్యాక్ కోసం బోర్డు సమావేశం జరగడానికి ముందే ఎంపీపీఎంసీఎల్ నుంచి అనుమతులు అందుకున్నప్పటికీ అదానీ పవర్ షేర్లు 1.5శాతం తగ్గాయి.

## ఆల్‌టైమ్ కనిష్టానికి డాలర్ వర్సెస్ రూపాయి



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** డాలరుతో రూపాయి మారకం విలువలు ఇప్పటికీ ఆల్‌టైమ్ కనిష్టంలోనే కొనసాగుతునాననయి. గురువారం రూపాయి మారకం విలువలు 0.39శాతం క్షీణించి 88.4425 వద్ద నడిచాయి. అంతకుముందురోజు డీల్‌లో 88.10గా నడిచిన రూపాయి గత శుక్రవారం అత్యంత కనిష్టంగా 88.36 రూపాయలుగా చెలామణి అయితే గురువారం మాత్రం 88.44 రూపాయలుగా నడిచింది. భారత ఉత్పత్తులపై అమెరికా సుంకాలు ఇందుకు ప్రభావం చూపించాయి. దీనికితోడు ఇన్వెస్టర్లలో నమ్మకం క్షీణించడం కూడా తోడయింది. ఆసియా కరెన్సీలతో పోలిస్తే భారత్‌రూపాయి గణనీయంగా క్షీణించింది. విదేశీ ఇన్వెస్టర్లు 11.7 బిలియన్ డాలర్లు భారత్ డెట్, ఈక్విటీ మార్కెట్లనుంచి విత్‌డ్రాచేయడం కూడా రూపాయి క్షీణతపై ప్రభావంచూపించింది. భారత్ వాణిజ్య ఔట్‌లుక్‌పై ట్యారిఫ్ ఎఫెక్ట్ తీవ్రంగా ఉంటుందన్నది అంచనా. వీటినుంచి అధిగమించేందుకు పిఎం మోడీ వినియోగరంగ పన్నులను తగ్గించారు. జిఎస్టీని హేతుబద్ధీకరించారు. భారత ఎగుమతిదారులు తమ ఫ్యూచ్‌ఆర్డర్లపైనే ఎక్కువ కలవరం వ్యక్తంచేస్తున్నారు. రూపాయి క్షీణతను కట్టడిచేసేందుకు ఆర్బీఐ రంగంలోకి దిగింది. డాలర్ల విక్రయానికి ప్రత్యేక కౌంటర్ తెరిచింది.

## 66.7% క్షీణించిన పతంజలి ఫుడ్స్



**చెన్నై, సెప్టెంబరు 11:** పతంజలి ఫుడ్స్ షేర్లు 66.7శాతం క్షీణించాయి. కంపెనీ 2ః1 బోనస్ ప్రకటన ప్రభావం షేర్లపై చూపించింది. అయితే ఇది కేవలం సాంకేతిక సర్దుబాటువల్లనే జరిగిందని, బోనస్ జారీకి సంబంధించి కూడా కొంత తోడయినట్లు మార్కెట్‌నిపుణులు చెపుతున్నారు. ఈ క్షీణత కంపెనీ విలువపైనా, మార్కెట్ విలువలపైనా చూపించదని ధీమా. వాటాదారులకు ప్రనతి ఒక్కషేరుకు మూడు షేర్లు లభిస్తాయి. దీనితో షేర్‌కౌంట్‌లో ఈ ప్రభావంచూపించిందని, అందువల్లనే తొలుతకొంత క్షీణతనమోదుచేసిందని అంచనావేస్తున్నారు. అయితే పతంజలి ఫుడ్స్ మార్కెట్ విలువలపై ఎలాంటి ప్రభావం లేదని, యధాతథంగా కొనసాగుతున్నట్లు కంపెనీ వివరించింది. రిటైల్ ఇన్వెస్టర్లు ఎక్కువమంది చేరడం, స్టాక్ లభ్యతను పెంచడంకోసమే ఇలా షేర్లను విభజించినట్లు తెలుస్తోంది. కంపెనీ పరంగా ఇన్వెస్టర్లను గణనీయంగా పెంచుకోవాలని, ప్రత్యేకించి రిటైల్ ఇన్వెస్టర్లను ప్రోత్సహించాలనిచూస్తోంది. అయితే మార్కెట్ విశ్లేషకులు మాత్రం కార్పొరేట్‌ప్రణాళికల్లో సర్వసాధారణమని, ఇన్వెస్టర్లలోఆసక్తిని పెంచేందుకు కంపెనీలు ఈ విధానం అనుసరిస్తాయని చెపుతున్నారు. ఇలా భారీ ఎత్తున దీర్ఘకాలిక ప్రణాళికల్లో స్వల్పకాలిక అనిశ్చితి అంచనా ట్రేడింగ్ తప్పదని చెపుతున్నారు. పతంజలి ఫుడ్స్‌దీర్ఘకాలిక పరిస్థితులను పరిశీలించాలని, మార్కెట్ వ్యూహాలు కూడా ఇందుకు ముఖనయంగా చెపుతున్నారు.

## 4.61 ఎకరాలు రూ.3472 కోట్లు

### విస్తరణకోసం కొనుగోలుచేసిన ఆర్బీఐ

**ముంబయి, సెప్టెంబరు 11:** దేశ ఆర్థిక రాజధానిలో ఆర్బీఐ తన స్థిర ఆస్తుల వ్యూహాన్ని మరింతగా విస్తరించుకుంది. ముంబై మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఎంఆర్‌సిఎల్) నుండి దక్షిణ ముంబై నారిమన్ పాయింట్ వద్ద ఉన్న 4.61 ఎకరాల భూమిని రూ.3,472 కోట్ల భారీ



మొత్తం చెల్లించి కొనుగోలు చేసినట్లు ప్రకటించింది. ఈ ఏడాది దేశంలో జరిగిన అతిపెద్ద భూ ఒప్పందాలలో ఇది ఒకటిగా చెప్పుకోవచ్చు. ఈ భూమి ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వ సచివాలయం, బాంబే హైకోర్టు, అనేక ప్రముఖ కార్పొరేట్ కార్యాలయాలకు సమీపంలో వ్యూహాత్మక పాయింట్ గా ఉంది. దీని దీర్ఘకాలిక సంస్థాగత విలువ అధికంగా ఉండటమే ఈ ఒప్పందాన్ని విశేషంగా మార్చిందని చెప్పుకోవచ్చు. 1970ల ప్రారంభం నుండి వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న నారిమన్ పాయింట్‌లో ఈ భూమిని మొదటిసారిగా బ్లాక్‌లో వేలం వేయడం గతంలో అరుదైన విషయం. గత సంవత్సరం ఈ భూమిని గ్లోబల్ టెండర్ ద్వారా విక్రయించాలని మెట్రోరైల్ నిర్ణయించింది. అయితే 2023 జనవరిలో కేంద్ర బ్యాంకు తన ప్రధాన కార్యాలయ విస్తరణకు ఈ ప్లాట్‌ను కొనుగోలు చేయాలనే ఆసక్తిని వ్యక్తం చేయడంతో మెట్రోరైల్ ఆ టెండర్ ప్రక్రియను రద్దు చేసింది. దీనిపై అధికారిక ప్రక్రియలు త్వరితంగా పూర్తయ్యాయి. ఆర్బీఐ మ్యాట్రిక్స్ ద్వారా అందిన పత్రాలు ప్రకారం.. ఈ లావాదేవీకి రూ.208 కోట్లకు పైగా స్టాంప్ డ్యూటీ కూడా చెల్లించడం జరిగింది. ఇప్పటికే ముంబైలో మింట్ రోడ్ ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉండటమే కాక, నూతనంగా పొందిన నారిమన్ పాయింట్ ప్లాట్‌ను సంస్థాగత అవసరాల కోసం అభివృద్ధి చేయాలని ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ ప్రాజెక్టు పూర్తి అయిన తర్వాత ఆర్బీఐ దేశ ఆర్థిక కేంద్రంలోని ప్రాముఖ్యతను మరింత బలోపేతం చేయనున్నది.ఎంఎఆర్‌సిఎల్ ఈ ఒప్పందంతో తన వ్యూహాన్ని అమలు చేస్తూ, ముంబైలోని ముఖ్యమైన భూభాగాలను వాణిజ్య ఆస్తులుగా మార్చి ఆదాయాన్ని సాధించేందుకు ముందుకొచ్చింది. హైదరాబాద్ నుంచి అమరావతికి హై స్పీడ్ రైలు, మూడు నగరాలకు బుల్లెట్ రైలు కారిడార్లకు కేంద్రం సుముఖత రైల్వే విస్తరణ ప్రాజెక్టులను ప్రణాళికాబద్ధంగా అమలు చేయడంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ఎంఎంఆర్‌సిఎల్, నారిమన్ పాయింట్ వంటి ప్రీమియం స్థలాలను ఖాళీగా ఉంచకుండా వాటి వినియోగాన్ని ఆప్టిమైజ్ చేయడానికి చర్యలు చేపట్టింది. ప్రస్తుతానికి ఈ ఆర్బీఐ ఒప్పందం భారత్‌లోని అత్యంత ఖరీదైన కమర్షియల్ రియల్ ఎస్టేట్ మార్కెట్లలో ఒకటిగా పరిగణించబడుతోంది. బాంద్రాకుర్లా కాంప్లెక్స్, లోయర్ పార్లే వంటి కొత్త వ్యాపార జిల్లాలు అభివృద్ధి చెందుతున్నప్పటికీ, నారిమన్ పాయింట్ ప్రీమియం తన స్థానాన్ని దృఢంగా నిలబెట్టుకుంటోంది.







Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శుక్రవారం 12, సెప్టెంబర్ 2025







## సీఎం సహాయని చెక్కులు లబ్ధిదారులకు అందజేసిన స్పీకర్

విశాఖపట్నం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గురువారం ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. నియోజకవర్గంలోని మూడు మండలాలకు చెందిన 8 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.4.83 లక్షల చెక్కులు అందజేసినట్లు తెలిపారు. ఇందులో గొలుగొండ మండలానికి 2, నాతవరం మండలానికి 3, నర్సీపట్నం మున్సిపాలిటీకి 3 చెక్కులు ఇచ్చారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ "ప్రజలకు సహాయం చేయడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి పేద కుటుంబాలకు కష్టకాలంలో 10వ పేజీలో

# బ్రాండిక్స్ ఇండియాకు అండగా ఎపి ప్రభుత్వం..

## సిఎం చంద్రబాబు భరోసా -సిఎం చంద్రబాబుతో భేటీ అయిన బ్రాండిక్స్ ఇండియా ప్రతినిధులు



విశాఖపట్నం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ విధించిన అదనపు టారిఫ్‌ల నేపథ్యంలో టెక్స్టైల్ రంగంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బ్రాండిక్స్ ఇండియా సంస్థకు భరోసాగా నిలుస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బ్రాండిక్స్ ఇండియా చైర్మన్ ఒమర్ అష్రాఫ్, మేనేజింగ్ డైరెక్టర్ ఆసిత్ ప్రేమరత్నె, డైరెక్టర్ భారతీయ భాగస్వామి పి.సి. దొరస్వామి సీఎం చంద్రబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు అపెరల్ రంగంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, బ్రాండిక్స్ ఇండియా ఎదుర్కొంటున్న క్లిష్టమైన పరిస్థితిని వివరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఈ అంశాలపై సానుకూలంగా 10వ పేజీలో

## నేపాల్ నుంచి విశాఖ చేరుకున్న

# ఏపీ వాసులు





(ప్రభాతవార్త-విశాఖపట్నం)

రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చొరవతో నేపాల్‌లో చిక్కుకున్న ఏపీ వాసులు గురువారం విశాఖకు చేరుకున్నారు. నేపాల్‌లో చోటుచేసుకున్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో.. ఏపీ వాసులను ఇక్కడికి రప్పించేందుకు నారా లోకేష్ ప్రత్యేక చొరవ కనబరిచారు. తెలుగువారిని సురక్షితంగా 10వ పేజీలో

ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు, ఎంపీ, అధికారులు

# జీవీఎంసీలో లోపించిన పారదర్శకత!

## అధికారుల అలసత్వమే కారణమనే వాదన -రెండు నెలల క్రితం వరకూ విభాగాలపై పర్యవేక్షణ లేకపోవడమే! -ఆ ఆరు నెలలు కాలం కూడా ఫైళ్ళకు బూజే -అక్రమ మార్గంలో బిల్లులు చెల్లింపు.. వివరాలు అప్‌లోడ్ కాకుండా అవినీతి వ్యూహం




(ప్రభాతవార్త%-%విశాఖపట్నం)

'గ్రేటర్'లో పారదర్శకత లోపించింది. గతం వరకూ పారదర్శకతగా వ్యవహరించిన అధికారులు.. ఇప్పుడంతా రహస్యాన్ని తెరపైకి తెచ్చారు. రోజూ జరిగే కార్యక్రమాలతో పాటు బిల్లులు చెల్లింపులు తదితర వాటిని ఎప్పటికప్పుడు ఫేష్‌బుక్‌లోనూ... .జీవీఎంసీ వెబ్‌పేజీలోనూ అప్డేట్ చేస్తూ వుండేవారు. అయితే.. గత ఎనిమిది నెలలుగా ఈ సంప్రదాయానికి తూట్లు పొడిచేశారు. కింద స్థాయి అధికారులు ఆలసత్వమా? నిర్లక్ష్య వైఖరా? తెలియదు కానీ పారదర్శకతకు పాతరేసేశారు. ఈ ఆలసత్వం కూడా ఈ ఏడాది జనవరి నుంచి ప్రారంభం కావడం విశేషం. జనవరిలో ఇక్కడున్న కమిషనర్ సంపత్‌కుమార్ సీడీఎంఏకి బదిలీకావడంతో.. ఆయన స్థానంలో ఇన్‌చార్జ్ కమిషనర్‌గా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌ను ప్రభుత్వం నియామకం చేసింది. కలెక్టర్‌గా హరేంధిర ప్రసాద్ బీజీబీజీ కావడంతో.. ఆయన ఇన్‌చార్జ్ కమిషనర్‌గా కొనసాగిన దాదాపు ఆరు నెలలు ప్రధానంగా జీవీఎంసీపై దృష్టిలేకుండా పోయింది. దీంతో కింద స్థాయి అధికారులు, ఇంజనీర్లకు కూడా ఆడిరదే ఆట.. పాడిరదే పాటగా మారిపోయింది. దీంతో.. పాలకవర్గంపరంగా నూతన మేయర్, నూతన డిప్యూటీ మేయర్ రావడంతో.. కొన్ని విభాగాలపై 10వ పేజీలో



## ఏపీఈపీడీసీఎల్ సీవీవోగా రామకృష్ణ ప్రసాద్ బాధ్యతల స్వీకరణ

విశాఖపట్నం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ (సీవీవో)గా నియమితులైన రిటైర్డ్ ఎస్పీ కె.వి. రామకృష్ణ ప్రసాద్ గురువారం సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ఏపీఈపీడీసీఎల్ సీఎండి ఇమ్మడి పృథ్వీతేజ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం విజిలెన్స్ విభాగంలో సీవీవోగా అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. గతంలో 2024 ఆగస్టు నుంచి 2025 జూలై 31 వరకు సీవీవోగా విధులు నిర్వహించిన కింజరాపు వెంకట రామకృష్ణ ప్రసాద్ ను, రాష్ట్ర ప్రభుత్వం తిరిగి ఏడాది పాటు కాంట్రాక్టు పద్ధతిలో సేవలందించేందుకు ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# 'గ్రేటర్'లో పైలట్ ప్రాజెక్టుగా 'ప్రాజెక్ట్ సారథి'

## ట్రాఫిక్ పోలీసుల సమన్వయంతో అమలుకు చర్యలు -విశాఖ నగరంలో ఏఐ ఆధారిత ట్రాఫిక్ మేనేజ్ మెంట్ వ్యవస్థ ద్వారా ప్రత్యేక కార్యాచరణ



విశాఖపట్నం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:

జీవీఎంసలో పైలట్ ప్రాజెక్టుగా ప్రాజెక్ట్ సారథి' (సిస్టమాటిక్ ఆగ్మెంటెడ్ రేడియేల్ ట్రాఫిక్ అండ్ హెూప్ ఇండక్షన్) అనే ప్రత్యేక కార్యక్రమం ద్వారా కృత్రిమ మేధ (ఎఐ) ఆధారిత సమగ్ర ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థ (ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ మేనేజ్ మెంట్ సిస్టం)ను నగరంలో ఇప్పటికే ప్రవేశపెట్టినట్లు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ వెల్లడించారు. బుధ వారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ చాంబర్ 'ప్రాజెక్ట్ సారథి' అమలుపై విశాఖపట్నం పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, ఇతర పోలీస్ అధికారులు, జీవీఎంసీ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమీక్షలో జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ 10వ పేజీలో

# పీడిత జాతి విముక్తి ఆలోచనలో ఏచూరి అగ్రగణ్యులు

## విశాఖ జిల్లా సిపిఎం నూతన కార్యాలయం 'ఏచూరి భవన్' ప్రారంభిస్తూ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ



విశాఖపట్నం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

దేశంలో నేడు ఆర్‌ఎస్‌ఎస్ నయా ఫాసిస్టు స్వభావంతో పోరాటాలను అణచాలని చూస్తుందని అలాంటి ఆలోచనలున్న గూండాల గుంపును పోగేసుకుని కర్కశంగా, నేరపూరితంగా వ్యవహరించాలని చూస్తుందని దీనికి విరుగుడుగా వామపక్ష శక్తులన్నిటినీ కలుపుకుని వామపక్ష భావజాలాన్ని నిలబెట్టడమే ఏచూరికి నిజమైన నివాళి అని ఎంఏ బేబీ ఉద్ఘాటించారు. విశాఖ నగరంలోని మద్దిలపాలెం పిఠాపురం కాలనీలో నూతనంగా నిర్మితమైన సిపిఎం విశాఖపట్నం జిల్లా కార్యాలయం (సీతారాం ఏచూరి భవన్)ను ప్రారంభించేందుకు గురువారం విచ్చేసిన అనంతరం జరిగిన సభలో ప్రసంగించారు. సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం జగ్గునాయుడు అధ్యక్షత వహించిన ఈ సభలో బేబీ మాట్లాడుతూ ఏచూరితో 45ఏళ్ల అనుబంధం, అనుభవాలను చెబుతూ 'ఏచూరి చనిపోయి ఏడాదవుతుందంటే వినడానికి కష్టంగా బాధగా ఉందన్నారు. 1979 పాట్నాలో జరిగిన ఎస్‌ఎఫ్ఐ మహాసభలు జరిగినప్పుడు ఆలిండియా బాధ్యతల్లోకి ఇద్దరం వచ్చామని గుర్తుచేసుకున్నారు. 45 సంవత్సరాలు కలసి పనిచేశాం. విస్తృతంగా దేశ, విదేశాల్లో పర్యటనలు చేశాం. 2017 అక్టోబర్ విప్లవం శత విజయోత్సవం సందర్భంగా మాస్కో వెళ్లాం. లెనిన్ పార్థివ దేహాన్ని సందర్శించాం. మేం పర్యటనలు చేసేటప్పుడు పలుమార్లు రైళ్లలో 10వ పేజీలో

## సీఎం సహాయని చెక్కులు లబ్ధిదారులకు అందజేసిన స్పీకర్

9వ పేజీ తరువాయి ..

తోడ్పడుతోంది చెప్పారు. నర్సీపట్నం నియోజకవర్గంలోని 78 మందికి పైగా లబ్ధిదారులకు సుమారు రూ.75,83,602 రూపాయలు అందేలా చర్యలు చేపట్టాం" అని అన్నారు. ఆరోగ్య సమస్యలు గాని, ఆర్థిక ఇబ్బందులు గాని ఎదుర్కొంటున్న వారికి ఇది ఎంతో ఉపయుక్తంగా నిలిచిందని తెలిపారు. ఇకపై కూడా ప్రతి అర్హుడికి ఈ సహాయం చేరేలా నేను కృషి చేస్తాను" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నేపాల్ నుంచి విశాఖ చేరుకున్న..

9వ పేజీ తరువాయి ..




రాష్ట్రానికి తీసుకురావడంపై రెండు రోజులుగా ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మంత్రి లోకేశ్ పర్యవేక్షించారు. ఏప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ... అధికారులను అప్రమత్తం చేశారు. మధ్యాహ్నం 2 గంటలకు నవీకరణ 154 మంది తెలుగువారు ఖాట్మండులో బోర్డింగ్‌కు అనుమతి పొందారు (పోఖారా నుంచి వచ్చే 10 మంది ప్రయాణికులు సహా) 10 మంది ప్రయాణికులు ఖాట్మండులోని చార్టర్ విమానంలో పోఖారా నుంచి సురక్షితంగా దిగారు. విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నవారిలో ఉత్తరాంధ్రకు చెందిన వారు 105 మంది వరకు వున్నారు. మిగిలిన వారు ఉమ్మడి చిత్తూరు, కడప తదితర జిల్లాల వాసులు కావడంతో.. వారిని విశాఖ నుంచి ప్రత్యేక విమానంలో రేణిగుంట బయల్దేరి వెళ్లారు. మరికొంతమంది ప్రత్యేక బస్సులు, కార్లలో గమ్యస్థానాలకు చేర్చనున్నారు.

### ఏపీ వాసులకు స్వాగతం పలికిన ప్రజాప్రతినిధులు

విశాఖ విమానాశ్రయంలో ఏపీ వాసులకు గురువారం సాయంత్రం ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు ఘన స్వాగతం పలికారు. వీరిలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ భరత్, వెలగపూడి రామకృష్ణబాబు, అతిథి గజపతిరావు, వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు, కోళ్ల లలిత కుమారి, కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తదితరులున్నారు. కాగా.. నారా లోకేశ్ నేతృత్వంలో మంత్రులు అనిత, దుర్గేష్‌లతో కూడిన బృందం ఆర్టీజీఎస్ కేంద్రంగా ఏపీ భవన్‌ను సమన్వయం చేస్తూ చేసిన కృషిని సీఎం నారా చంద్రబాబునాయుడు అభినందించారు. మన ప్రజలు సురక్షితంగా తిరిగి వచ్చేలా చూడటంలో వారి అవిశ్రాంత ప్రయత్నాలు, సత్వర స్పందన ప్రశంసనీయమని కొనియాడారు.

## కామన్ వెల్త్ యూత్ జూనియర్, సీనియర్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ లో జుహిత గుణకు గోల్డ్ మెడల్

విశాఖపట్నం సెప్టెంబర్ 11 ప్రభాతవార్త




కామన్ వెల్త్ యూత్ జూనియర్, సీనియర్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ లో సిహెచ్ జుహిత గుణకు గోల్డ్ మెడల్ వచ్చింది. ఆగస్టు 24 నుంచి 30 వరకు కామన్ వెల్త్ యూత్ జూనియర్, సీనియర్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ అహ్మదాబాద్లో ఇంటర్నేషనల్ వైట్ లిఫ్టింగ్ ఫాడరేషన్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా ఏయూ వ్యాయామ విద్యా విభాగంలో గురువారం ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ ఆచార్య ఎన్ విజయమోహన్, వ్యాయామ విద్యా విభాగం హెడ్ ఆచార్య ఎ. పల్లవి గోల్డ్ మెడలిస్ట్ గుణను అభినందించారు. ఈ సందర్భంగా క్రీడాకారిణి తల్లి పార్వతి వరలక్ష్మి. కోచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.


బ్యాంక్ ఆఫ్ బరోడా
Bank of Baroda
ఎం.వి.పి.కాలనీ బ్రాంచ్, విశాఖపట్నం-530017

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం)

ఋణగ్రహీత'లు: 1. శ్రీ సూరిశెట్టి శ్రీనివాస్ (ఋణగ్రహీత), తండ్రి: శ్రీ సూరిశెట్టి జగదీశ్వరరావు, ఫ్లాట్ నెం.304, డి.నెం.28-11-20, రాజ్ కాంప్లెక్స్, సూర్యాబాగ్, అల్లిపురం, వార్డు నెం.13, విశాఖపట్నం - 530020. 2. శ్రీమతి సూరిశెట్టి విమలాదేవి (ఋణగ్రహీత), భర్త: శ్రీ సూరిశెట్టి శ్రీనివాస్, ఫ్లాట్ నెం.304, డి.నెం.28-11-20, రాజ్ కాంప్లెక్స్, సూర్యాబాగ్, అల్లిపురం, వార్డు నెం.13, విశాఖపట్నం - 530020.

విషయము: బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎమ్‌విపి కాలనీ బ్రాంచి, మీకు మంజూరు చేసిన ఋణం - ఓవర్ డ్రాఫ్ట్ లోన్ ఖాతా నెం. 26170400014938 యొక్క అసలు మరియు వడ్డీ మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా తేది.11-08-2025న మీకు తిరుగురసీదులతో కూడిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. కానీ సదరు నోటీసు మీరు సదరు చిరునామాలో లేనందున / తీసుకోనందున ఈ పత్రికాప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది : మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ తేది.05-07-2025 నుండి నిరర్థక ఆస్తిగా (ఎన్‌పిఎ) పరిగణింపబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు విడిగా లేదా ఉమ్మడిగా బకాయి మొత్తం తేది.31.07.2025 నాటికి రూ.3,30,816.91 పై (అక్షరాల మూడు లక్షల ముప్పై వేల ఎనిమిది వందల పదహారు రూపాయల తొంభై ఒక్క పైసలు మాత్రమే) + అన్‌సర్వీస్డ్ వడ్డీ రూ.30,858/- (అక్షరాల ముప్పై వేల ఎనిమిది వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + వర్తించని వడ్డీ రూ.3,978.34 పై (అక్షరాల మూడు వేల తొమ్మిది వందల డెబ్బై ఎనిమిది రూపాయల ముప్పై నాలుగు పైసలు మాత్రమే) + కాంపౌండింగ్ వడ్డీ రూ.159/- (అక్షరాల నూట యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తేది.01-08-2025 నుండి వర్తించని వడ్డీ మరియు లీగల్ ఛార్జీలు, ఇతర ఛార్జీలు మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ ఆఫ్ బరోడా వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేయబడినది.

స్థిరాస్తి వివరములు:

షెడ్యూలు-ఎ: విశాఖపట్నం డిస్ట్రిక్ట్, విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విశాఖపట్నం జాయింట్ ఎస్ఆర్ఓ, అల్లిపురం వార్డు, సూర్యబాగ్ ఏరియా, బ్లాక్ నెం.47, వార్డు నెం.13, టి.ఎస్.నెం.1687 లోని 231.37 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 15 చ॥గ॥లు లేదా 12.541 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా భూమితో గల రాజ్ కాంప్లెక్స్ మూడవ అంతస్తు నందు 485 చ॥అ॥ల ఆర్‌సిసి రూఫ్ మరియు 477 చ॥అ॥ల ఎసిసి షీట్ రూఫ్‌తో, సమీప డి.నెం.28-11-20తో విశాఖపట్నం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, అల్లిపురం వార్డు, సూర్యబాగ్ ఏరియా వద్ద గల ఫ్లాట్ నెం.304 శ్రీ సూరిశెట్టి శ్రీనివాస్ మరియు శ్రీమతి సూరిశెట్టి విమల దేవి గార్ల పేరున ఉమ్మడిగా కలదు. మొత్తం ఆస్తికి హద్దులు : తూర్పు: శ్రీ బి. నరసింగరావు గారికి చెందిన ఆస్తి, దక్షిణం : శ్రీ తలుపులు గారి ఫ్లాట్ నెం.65 లోని పెంకుటిల్లు గోడ, పడమర : 40 అ॥ల వెడల్పు గల మున్సిపల్ రోడ్డు, ఉత్తరం : 3'-3" ఉమ్మడి దారి ఆ తరువాత, శ్రీ అరుణ్ కేడియా గారి ఇల్లు. మొత్తం స్థలమునకు కొలతలు: తూర్పు వైపు: 22'-63' లేదా 6.89 మీ॥లు, దక్షిణం వైపు : 92'-00" లేదా 28.04 మీ॥లు పడమర వైపు : 22'-63" లేదా 6.89 మీ॥లు, ఉత్తరం వైపు : 92'-00" లేదా 28.04 మీ॥లు., మూడవ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.304కు హద్దులు: తూర్పు: ఉమ్మడి మెట్లు, ఆ తరువాత శ్రీ వెంకట రావు గారికి చెందిన 3వ అంతస్తు భాగం, దక్షిణం : శ్రీ గంటా లోవరాజు గారికి చెందిన ఇల్లు, పడమర : 40 అ॥ల వెడల్పు రోడ్డు,, ఉత్తరం : 5'-0" ఉమ్మడి దారి లేన్ (క్రింది అంతస్తు మాత్రమే) మరియు ఆ తరువాత శ్రీ అరుణం కేడియా గారికి చెందిన ఇల్లు.

సేల్ డీడ్ నెం.1409/2003, తేది.17.04.2003 ప్రకారం శ్రీ సూరిశెట్టి శ్రీనివాస్ మరియు శ్రీమతి సూరిశెట్టి విమల దేవి గార్ల పేరున కలదు.

తేది : 11-08-2025 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా


## 'గ్రేటర్'లో పైలట్ ప్రాజెక్టుగా 'ప్రాజెక్ట్ సారథి'

9వ పేజీ తరువాయి ..

జీవీఎంసీ ప్రాజెక్ట్ సారథి ట్రాఫిక్ పోలీసుల సమన్వయంతో విశాఖ నగరంలో అమలు జరుగునని, ప్రాజెక్టు సారథి అమలుకు సంబంధించిన దశలను కమిషనర్ వివరించారు. ప్రాజెక్టు సారధిలో మొదటి దశగా ఆవిష్కరణ (కాన్సెప్షన్) పూర్తయిందని, రెండవ దశగా ఫీల్డ్ పైలట్ (ఫీల్డ్ పైలట్) 6 సంస్థల ద్వారా విజయవంతంగా నిర్వహించారని, మూడవ దశగా డీపీఆర్ సిద్ధం చేయడం జరుగుతోందన్నారు. విశాఖ నగరంలో ట్రాఫిక్ నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ కోసం పార్లమెంటు సభ్యులు ఎం. శ్రీ భరత్ సూచనల మేరకు ఐటీఎంఎస్ పైలట్ ప్రాజెక్ట్ కింద 5 ప్రాంతాల్లో 5 సంస్థల ద్వారా అమలు చేయనున్నట్లు వివరించారు. బ్రిహస్పతి టెక్నాలజీస్, హైదరాబాద్- సంపత్ వినాయక గుడి జంక్షన్ మెటా ఫ్యూషన్ టెక్నాలజీ, నోయిడా- ఉర్వశి జంక్షన్, ద్వారకానగర్ ఆర్టీసీ కాంప్లెక్స్, డాటా కార్స్, బెంగళూరు- ఆర్ అండ్ బి జంక్షన్, పాస్‌పోర్ట్ ఆఫీస్, ఎన్.ఇ.సి, నోయిడా- గోపాలపట్నం పెట్రోల్ బంక్ జంక్షన్, సింహాచలం ఆర్టీసీ కాంప్లెక్స్, సీఎంఎస్ కంప్యూటర్స్ లిమిటెడ్, ముంబై- ఎండాడ జంక్షన్, విమ్స్ హాస్పిటల్, ఓల్డ్ డైరీ ఫార్మ్ ఈ ప్రాంతాల్లో ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్‌తో పాటు ఏఎన్‌పీఆర్- ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్, రెడ్ లైట్ వైలేషన్ డిటెక్షన్ వ్యవస్థలను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. పూర్తిస్థాయిలో ఐటీఎంఎస్ అమలు చేస్తే నగరానికి గణనీయమైన సత్ఫలితాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. తదనంతరం కంపెనీల ప్రతి నిధులు ప్రాజెక్ట్ సారథి ద్వారా నమోదైన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో నివేదికను అధికారులకు వివరించగా... సదరు కంపెనీలు పొందుపరిచిన డీపిఆర్ ను క్షుణ్ణంగా పరిశీలించి ఐటిఎంఎస్ ద్వారా మరింత కచ్చితంగా శాంతిభద్రతలను కాపాడుటకు ఉపయోగపడే కొన్ని అదనపు ఎలిమెంట్ విషయమై సూచిస్తూ.. రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ టెండర్ ను పిలిచేందుకు చర్యలు చేపట్టవలసిందిగా అధికారులకు, పోలీస్ కమిషనర్, జీవీఎంసీ కమిషనర్ సూచించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో శాంతిభద్రతలు కాపాడేందుకు, వాహనాల పర్యవేక్షణకు ప్రాజెక్ట్ సారథి ఎంతో దోహదపడుతుందని అన్నారు. ప్రస్తుతం 5 ప్రాంతాల్లో 5 సంస్థలతో ప్రారంభించిన ఈ ప్రాజెక్ట్ విజయవంతమైతే దాన్ని నగరం అంతా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. వచ్చే ఒక నెలపాటు వాహనాల నెంబర్ ప్లేట్ల గుర్తింపు, రెడ్ లైట్ ఉల్లంఘనలు తదితర వివరాలను సమీక్షించి, వచ్చిన ఫలితాల ఆధారంగా నగరం మొత్తం అమలు చేయడానికి ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ పి.వి. సత్యనారాయణ రాజు, చీఫ్ సిటీ ప్లానర్ ఏ. ప్రభాకర్ రావు, ట్రాఫిక్ అదనపు కమిషనర్ ఆఫ్ పోలీస్, ఇతర పోలీసులు, కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మర్రిపాలెం అన్న క్యాంటీన్ సందర్శించిన 50వ టీడీపీ అధ్యక్షులు సనపల వరప్రసాద్

### విశాఖ జిల్లా పార్లమెంట్ జనరల్ సెక్రటరీ పాలమరశెట్టి శ్రీనివాస్, జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాము

మాధవధార, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త




పేదల ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్లను సీఎం చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసారని 50వ వార్డు టీడీపీ అధ్యక్షులు, విశాఖ జిల్లా టీడీపీ పార్లమెంట్ అధికార ప్రతినిధి సనపల వరప్రసాద్ అన్నారు. గురువారం మర్రిపాలెంలో గల అన్న క్యాంటీన్‌ను జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాము, విశాఖ జిల్లా పార్లమెంట్ జనరల్ సెక్రటరీ పాలమరశెట్టి శ్రీనివాస్‌తో కలిసి సందర్శించారు. ఇందులో భాగంగా వరప్రసాద్ జోనల్ కమీషనర్ తో కలిసి అల్పహారం రుచి చూసారు. అనంతరం అక్కడ నెలకొన్న పరిస్థితులను గమనించారు. ముఖ్యంగా ఆహారం శుచిగా ఉందా లేదా అన్న విషయమై ఆహారం స్వీకరిస్తున్న వారిని అడిగి తెలుసుకున్నారు. అయితే సుచిగా, వేడిగా, రుచికరమైన ఆహారం లభిస్తుందని వారు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి రోజు అధిక సంఖ్యలో ప్రజలు అన్న కాంటీన్‌కు వస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. పేదల ఆకలి తీర్చేందుకు చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్లు పెడితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దుర్మార్గపు చర్యతో పేద ప్రజల కడుపు కొట్టే ప్రయత్నం చేసి అన్న క్యాంటీన్లను తొలగించిందని దుయ్యబెట్టారు. మరలా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత పేద ప్రజలు కడుపు నింపేందుకు అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించారని, ప్రతి ఒక్కరూ అన్న క్యాంటీన్లను వినియోగించుకోవాలని సూచించారు. టీడీపీ నాయకులు చక్రి, తాజ్ ఉన్నారు.

## పలు సమస్యలపై ఉపాధ్యాయులు పద్మనాభంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన

పద్మనాభం, సెప్టెంబరు 11, ప్రభాతవార్త




రాష్ట్ర ఎపిటిఎఫ్ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 11 నుండి 19 వరకు పలు సమస్య లపై చేపట్టనున్న నిరసన కార్యక్ర మంలో బాగంగా గురువారం రాష్ట్ర ఎపిటిఎఫ్ కౌన్సిలర్ బోని సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జిలు దరించి నిరసన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా దీనికి సంబంధించి పోస్టర్లును విడుదల చేసారు. అనంతరం మండల ఎపిటిఎఫ్ అధ్యక్షుడు ఆర్ మహేష్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డిఎలను విడుదల చేయాలని, సిపిఎస్ ను రద్దుచేయాలని, పి ఆర్ సిను ప్రకటించాలని, ఉద్యోగుల ఆరోగ్య పథకం పరిమితిని 25 లక్షలకు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం 19 వరకు కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదాన కార్యదర్శి కె.గౌరినాయుడు పాల్గొన్నారు.

## వైకాపా చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వానపల్లి ఈశ్వరరావు

ఆరిలోవ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



వైయస్సార్సీపి చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వానపల్లి ఈశ్వరరావును నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఇంతటి అవకాశం కల్పించిన వైస్సార్సీపీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో జిల్లా బీసీ సెల్ కార్యదర్శిగా, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు అవకాశం కల్పించి, ఇప్పుడు రాష్ట్ర స్థాయి పార్టీ పదవి ఇచ్చినందుకు వైస్సార్సీపీ రాష్ట్ర పార్టీకి నిబద్ధతో పనిచేస్తానని,అన్ని వేళల పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలకు నావంతు కృషి ఉంటుందని, నాకు ఇంతటి అవకాశం కల్పించేందుకు కృషి చేసిన శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యన్నారాయణ, రీజనల్ కోర్డినేటర్ కూరసాల కన్నబాబు, విశాఖ జిల్లా అధ్యక్షులు కేకే రాజు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన చొక్కర శేఖర్

ఆరిలోవ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తన నివాసం వద్ద రాష్ట్ర బిసి విభాగం కార్యదర్శిగా నియమించబడిన చొక్కర శేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. మీరు నాపై ఉంచిన ఈ నమ్మకాన్ని ఎక్కడ వమ్ముచేయకుండా, అందరినీ కలుపుకుని పనిచేసి పార్టీ అభివృద్ధికి దోహదపడేలా కృషి చేస్తానని తెలియజేసినట్లు తెలిపారు.

## 13 నుండి లయన్స్ క్యాన్సర్ ఆసుపత్రిలో క్యాన్సర్ నియంత్రణ వాక్సినేషన్ శిబిరం

విశాఖపట్నం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

ఆడపిల్లలకు గర్భకోశ ముఖద్వార క్యాన్సర్ రాకుండా ఉండేందుకు ఈనెల 13 నుండి 16వ తేదీ వరకు సీతమ్మధారలోని లయన్స్ క్యాన్సర్ ఆస్పత్రిలో ఉచిత వ్యాక్సినేషన్ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు, లయన్స్ క్లబ్ అఫ్ వైజాగ్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్పర్సన్ డాక్టర్ షిరీన్ రహమాన్ చెప్పారు. లయన్స్ క్లబ్ అఫ్ వైజాగ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 9 నుండి 14 ఏళ్ల లోపు ఆడపిల్లలకు ఉదయం 10.30 నుండి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు క్యాన్సర్ నియంత్రణ వ్యాక్సిన్ ఉచితంగా వేస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే 600 మంది ఆడపిల్లలు తమ పేర్లను రిజిస్టర్ చేసుకున్నారని వారంతా నాలుగు రోజులు పాటు నిర్వహిస్తున్న వాక్సినేషన్ శిబిరాన్ని సందర్శించి వ్యాక్సిన్ వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్యాన్సర్ ఆసుపత్రి మేనేజింగ్ ట్రస్టీ ఆచార్య వెలగపూడి ఉమామహేశ్వరరావు హాజరవుతారని చెప్పారు ఇదివరకు మొదటి డోస్ వేసుకొని ఆరు నెలల సమయం గడిచిన వారికి రెండవ డోసు వేసుకొనే అవకాశం కల్పిస్తున్నామని డాక్టర్ షిరీన్ రహమాన్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఆడపిల్లలు వినియోగించు కోవాలని కోరారు.

## పీడిత జాతి విముక్తి ఆలోచనలో ఏచూరి అగ్రగణ్యులు

9వ పేజీ తరువాయి ..

రిజర్వేషన్లు లేనప్పుడు పేపర్లు కిందన వేసుకుని వెళ్లేవాళ్లం... అంటూ సభా వేదికపై ఉద్వేగానికి బేబి గురయ్యారు. దేశంలో సామాజిక, ఆర్థిక పోరాటాలు ఈ దేశం, దేశంలోని పీడిత ప్రజలు, ఆదివాసీలు, వ్యవసాయ కార్మికుల విషయంలో వామపక్ష దృక్పథం గురించి మాట్లాడాల్సి వస్తే ఈ ఆలోచనా దృక్పథంలో ఏచూరి అగ్రగణ్యులని కొనియాడారు. ఎక్కడ కార్మికులుంటే అక్కడ, ఎక్కడ కులవివక్షత ఉంటే అక్కడ ఎర్రజెండా ఉండాలని బేబీ అన్నారు. వర్గపోరాటాలు, కార్మిక పోరాటాలను వామపక్ష శక్తులు నిర్వహించాలని సుందరయ్య, బిటిఆర్, బసవపున్నయ్య, రామ్మూర్తి, జ్యోతిబసు, సూర్జిత్ వంటి నేతలంతా చెప్పారని... ఈ ఆలోచనలను పుణికిపుచ్చుకున్న వారిలో సీతారాంఏచూరి ఒకరన్నారు. ఆయన్ను ని గుర్తుచేసుకోవడం అంటే పోరాటాలను గుర్తుచేసుకోవడమే అన్నారు. ఆయన పేరుమీద జిల్లా కార్యాలయం ఇంత ఆధునికంగా నిర్మించడాన్ని పార్టీ శ్రేణులకు అభినందనలు తెలియజేసారు. విశాఖలో అల్లూరి విజ్ఞాన కేంద్రంగా కూడా నిర్మించి సాంస్కృతిక, సైద్ధాంతిక రంగంలో సోషలిస్టు భావజాలాన్ని విస్తృతపరచడంతో పార్టీ ఆఫీస్‌లు ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించడాన్ని ప్రశంసించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ 'ఇది కొత్త సమాజం కోసం నిర్మించుకున్న పోరాట కేంద్రం'..పీడిత ప్రజలు తమ కష్టాలు చెప్పుకుంటే తగిన పోరాడే శక్తిని పొందే నిలయమన్నారు. ఏచూరి స్ఫూర్తితో ఏర్పాటైన ఈ భవన్ (చిహ్నం) విశాఖ జిల్లా సిపిఎం పార్టీకి ఉద్యమాల కేంద్రంగా విలసిల్లాలని అన్నారు. '2024 అక్టోబర్ 7న ఈ భవనానికి శంఖుస్థాపన స్థానిక నాయకత్వం చేసిందని, ఏచూరి ప్రథమ వర్ధంతి లోపే పూర్తిచేస్తామని చెప్పి అలా పూర్తిచేసి కమ్యూనిస్టు స్ఫూర్తిని ప్రదర్శించారని సిపిఎం విశాఖ జిల్లా కమిటీ నాయకులను అభినందిస్తూ నాయకుల సోషలిస్టు స్ఫూర్తికి నిలువుటద్దమని కొనియాడారు. ఈ సభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.పుణ్యవతి, కె.లోకనాధం, పార్టీ సీనియర్ నాయకులు సి. హెచ్.నరసింగరావులు విశాఖ ఉద్యమాల్లో వారికుండే అనుభవాలను తెలిపారు. సీతారాం ఏచూరి వ్రాసిన వ్యాసాలతో కూడిన పుస్తకం పరిచయం చేస్తూ మాజీ ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్.శర్మ మాట్లాడారు. వామపక్ష పార్టీల నాయకులు చంద్రశేఖర్, ఎం.వెంకటేశ్వర్లు, దేవా, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, బి.జగన్, బి.పద్మ, పి.మణి, విజయనగరం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ, అనకాపల్లి జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, పాడేరు జిల్లా కార్యదర్శి అప్పలనర్స, సరేంద్ర తదితరులు పాల్గొని ప్రసంగించారు. ప్రారంభానికి ముందు పార్టీ సీనియర్ నాయకులు సి. హెచ్ నరసింగరావు జెండావిష్కరణ చేపట్టారు. అనంతరం ఎం.ఏ.బేబి ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళర్పించారు. శంకుస్థాపన శిలాపలకాన్ని ఎంఏ బేబి ప్రారంభించి కార్యాలయంలోకి అడుగుపెట్టారు. మీటింగ్ హాల్, గ్రంధాలయం, జిల్లా కార్యాలయం, కుట్టుమిషన్ కేంద్రం, ఆరోగ్యం కేంద్రం రూము, కాన్ఫరెన్స్ హాల్‌ను పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కేంద్రకమిటీ సభ్యులు ఎస్.పుణ్యవతి, కె.లోకనాధం, నర్సింగరావు, శర్మ, అజయ్‌శర్మ, భాగ్యలక్ష్మి, ఎన్.రామారావు, ఎస్.సుధాకర్, జివిఎన్ చలపతి, పి.వెంకటరెడ్డి, ఎస్.జ్యోతీశ్వరరావు, సూర్యచంద్రరావు, త్రినాధ్ ప్రారంభించారు.

## జీవీఎంసీలో లోపించిన పారదర్శకత!

9వ పేజీ తరువాయి ..

పర్యవేక్షణలేకుండా పోయింది. దీంతో.. ఆ నిర్లక్ష్య వైఖరి నుంచి పలువురు బయటకు రాలేకపోతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొత్త కమిషనర్‌గా కేతన్‌గార్గ్ నియామకం కావడంతో... పాలనను గాడిలో పెట్టే అంశంపై ఆయన ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించినట్టు తెలుస్తోంది. ఆయన కమిషనర్‌గా వచ్చి దాదాపు రెండు నెలలే అయింది. కేతన్‌గార్గ్ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించడంతో పాటు.. పాలనను పరుగులు పెట్టేంచే యత్నంలో వున్నట్టు తెలుస్తోంది.

### లోపించిన పారదర్శకత

వివిధ సమాచారాన్ని ప్రజలకు తెలియజేస్తుండడంలో అధికారుల అలసత్వంతో పాటు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపుల్లోన్కె.. పారదర్శకత లోపించినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బిల్లులు మంజూరు చేసిన తక్షణం ఆ బిల్లుల వివరాలను జీవీఎంసీ అధికారిక వెబ్‌పేజీలో అప్‌లోడ్ చేయడం గత ఏడాది డిసెంబర్ వరకూ కొనసాగింది. అయితే.. గత ఎనిమిది నెలలుగా ఆ సంప్రదాయం కొనసాగడం లేదు. దీనికి కారణం... కింద స్థాయి అధికారులు కక్కుర్తే కారణం అనే వాదన వినిపిస్తోంది. అక్రమ మార్గంలో బిల్లులను చెల్లించడంలో వీలుకాకపోవడంతో... బిల్లుల వివరాలను వెబ్‌పేజీలో అప్‌లోడ్ చేయడం లేదనే వాదన వినిపిస్తోంది. కమిషనర్‌గా కేతన్‌గార్గె కొత్తగా ఇక్కడికి రావడంతో.. కింద స్థాయి అధికారలుఉ ఆయన దృష్టికి చాలా అంశాలను తీసుకొనివెళ్లడం లేదనే వాదన బలంగా వినిపిస్తోంది. ఇప్పటికైనా అక్రమ మార్గానికి బ్రేక్ వేసి... సక్రమ మార్గంపై దృష్టిసారించాలని పలువురు జీవీఎంసీ కమిషనర్‌ను కోరుతున్నారు.

## బ్రాండిక్స్ ఇండియాకు అండగా ఎపి ప్రభుత్వం..

9వ పేజీ తరువాయి ..

స్పందించారు. దేశ ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో మాట్లాడి ఎగుమతుల విషయంలో క్లిష్టమైన పరిస్థితులను అధిగమించి, డొమెస్టిక్ మార్కెట్ అవకాశాలు పెంచేందుకు కృషి చేస్తామని చెప్పారు. 25శాతం నుంచి 50శాతం వరకు పెరిగిన ట్రంప్ టారిఫ్‌ల నేపథ్యంలో అపెరల్ రంగం చాలా ఇబ్బం దులకు గురవుతున్న విషయం, పరిష్కార మార్గాలపై తీవ్రంగా దృష్టి పెట్టినట్లు చెప్పారు. వేలాదిమంది గ్రామీణ మహిళలు, యువతకు ఉపాధి కల్పిస్తున్న బ్రాండిక్స్ ఇండియా లాంటి సంస్థలకు సంపూర్ణ సహకారాన్ని అందిస్తూ, మరింత మందికి ఉపాధిని కల్పించే విధంగా ప్రభుత్వ విధానాలను సరళీకృతం చేస్తామని చెప్పారు.


పంజాబ్ నేషనల్ బ్యాంక్
... విశ్వాసానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
అస్సెట్ రికవరీ మోనిటరింగ్ బ్రాంచ్ : వైజాగ్, డి.నెం. 30-15-169, 1వ అంతస్తు, కెఎన్ టవర్, సరస్వతి పార్క్ దగ్గర, దాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530020.

ఉద్దేశించిన అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) ప్రకారం

వీరికి :
శ్రీమతి అరసాడ నాగజ్యోతి, భర్త : ఎ. ఆదిశేఖర్, ఫ్లాట్ నెం.202, ఎస్పీ సౌధ, రైతు బజార్ దగ్గర, నరసింహ నగర్, అల్లిపురం, విశాఖపట్నం - 530001. వేరొక చిరునామా: శ్రీమతి అరసాడ నాగజ్యోతి, భర్త : ఎ. ఆదిశేఖర్, ఫ్లాట్ నెం.156, రింగ్ రోడ్డు, కృష్ణరాజుపురం, విజయనగరం - 535002. శ్రీ అరసాడ ఆదిశేఖర్, ఫ్లాట్ నెం.202, ఎస్పీ సౌధ, రైతు బజార్ దగ్గర, నరసింహ నగర్, అల్లిపురం, విశాఖపట్నం - 530001. వేరొక చిరునామా : శ్రీ అరసాడ ఆదిశేఖర్, ఫ్లాట్ నెం.156, రింగ్ రోడ్డు, కృష్ణరాజుపురం, విజయనగరం - 535002.
డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)తో చదువబడే SARFAESI చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(4) & 13(8) ప్రకారం సెక్యూర్డు ఆస్తుల అమ్మకం
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం పంజాబ్ నేషనల్ బ్యాంక్, సర్కిల్ ఆఫీస్ - విశాఖపట్నం వారు జారీ చేసిన 03.02.2023 నాటి నోటీసు మరియు తేది.12.05.2023న దిగువ తెలిపిన ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు దిగువ సంతకందారు జారీ చేసిన తేది.12.05.2023 నాటి స్వాధీనత నోటీసును కూడా చూడుము. సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు/ తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

సెక్యూరిటీల వివరములు

విశాఖపట్నం, జివిఎమ్‌సి పరిధి, జోన్-5, రైతు బజార్, అల్లిపురం, నరసింహ నగర్, వార్డు నెం.34, ప్లాట్ నెం.11, ఎస్.నెం.538/6&7, "ఎస్పీ సౌధ" నివాస ఫ్లాట్ మొదటి అంతస్తు నందు డోర్ నెం.45-57-12/4తో గల ఫ్లాట్ నెం.202. ఆస్తి హద్దులు (స్థలం / భూమి) : తూర్పు : ప్లాట్ నెం.10లోని ఆస్తి (శ్రీ సాయి నరసింహ టవర్స్), దక్షిణం : రోడ్డు, పడమర : రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.12ఎలోని ఆస్తి. ఆస్తి హద్దులు (ఫ్లాట్) : తూర్పు : ఖాళీ స్థలం, దక్షిణం : కారిడార్, లిఫ్ట్ & ఫ్లాట్ నెం.201 తదుపరి మెట్లు, పడమర : ఖాళీ స్థలం, ఉత్తరం : ఖాళీ స్థలం.

దీనికి సంబంధించి, పైన పేర్కొన్న నోటీసులలో తెలిపిన విధంగా చెల్లించవలసిన రూ.37,71,061/- (అక్షరాల ముప్పై ఏడు లక్షల డెబ్బై ఒక్క వేల అరవై ఒక్క రూపాయలు మాత్రమే) బకాయిలను తాజా వడ్డీ మరియు ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు మరియు ఆ తర్వాత వాటిని సంరక్షించడానికి దిగువ సంతకందారు చేసిన ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు చెల్లించి, దిగువ సంతకందారు నుండి పైన పేర్కొన్న ఆస్తులను విడిపించుకోమని ఇందుమూలముగా మిమ్మల్ని కోరుతున్నాము. ఒక వేళ మీరు పైన పేర్కొన్న మొత్తాలను నిర్ణీత సమయంలోపు చెల్లించకపోతే, బకాయిలను వసూలు చేయడానికి పైన పేర్కొన్న ఆస్తులను విక్రయించడానికి మరియు పైన పేర్కొన్న చట్టం మరియు నియమ నిబంధనల ప్రకారం తగినట్టుగా భావించే ఇతర చర్యలు తీసుకోవడానికి దిగువ సంతకందారు హక్కు కలిగి ఉన్నారు.

తేది : 30-08-2025 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం: విశాఖపట్నం పంజాబ్ నేషనల్ బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank
Syndicate
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీస్, డి.నెం.54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మీ అవెన్యూ, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 8331011695, ఇ-మెయిల్ : armvij@canarabank.com

ఋణగ్రహీత / హామీదారు / తనఖాదారులకు సెక్షన్ 13 (8) క్రింద
REDEMPTION NOTICE

టు :
ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారు పేరు & చిరునామా: మెస్సర్స్ శ్రీ శివ స్టోన్ ఎక్స్‌పోర్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ : శ్రీ మేదరమెట్ల శివ నారాయణ, కొండూరు జంక్షన్ మరియు హెచ్‌పి పెట్రోల్ పంప్ దగ్గర, కొండూరు గ్రామం, అనకాపల్లి మండలం, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్. శ్రీమతి మేదరమెట్ల పుష్పవతి, భర్త: వెంకటేశ్వర్లు, 37-1-413/52, రామ్ నగర్ 7వ లైన్, భాష్యం స్కూల్ ప్రక్కన, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523001. సింగవరపు పద్మావతి, భర్త : ఆంజనేయులు, 37-1-413(40), రామ్ నగర్ 7వ లైన్, భాష్యం స్కూల్ ప్రక్కన, ఒంగోలు - 523001. చుండూరి అరుణ, భర్త: హనుమంతరావు, 37-1-413/41, రామ్ నగర్ 7వ లైన్, భాష్యం స్కూల్ ప్రక్కన, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523001. శ్రీమతి కరుశాల సుశీల, భర్త: రామాంజనేయులు, ఎస్.నెం.13-126, రావినూతల గ్రామం, కొరిశపాడు మండలం, పూర్ణ చంద్ర కళా నిలయం దగ్గర, రావినూతల, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523213. శ్రీమతి మేదరమెట్ల వెంకట ప్రసాద్, తండ్రి : వెంకటేశ్వర్లు, 37-1-413/52, రామ్ నగర్ 7వ లైన్, భాష్యం స్కూల్ ప్రక్కన, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523001. శ్రీ మేదరమెట్ల వెంకటరావు, తండ్రి : వెంకటేశ్వర్లు, 37-1-413/ఆర్1, రామ్ నగర్ 7వ లైన్, భాష్యం స్కూల్ ప్రక్కన, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523001. శ్రీమతి మేదరమెట్ల సుజాత, భర్త: సత్యం, 37-1-408(4ఎ), భాగ్య నగర్, 2వ లైన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523001. శ్రీ మేదరమెట్ల శివ నారాయణ, డి.నెం. 37-1-406(4ఎ), భాగ్య నగర్ 2వ లైన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్. శ్రీమతి మణికొండ సుధీర, భర్త: మణికొండ సుధాకరరావు, 11-5-413, రెడ్ హిల్స్, ఖైరతాబాద్, హైదరాబాద్ - 500004.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని రూల్ 8 (6) తో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం" గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, ఎఆర్‌ఎమ్ బ్రాంచ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్"గా రిఫర్ చేయబడును), సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "ది యాక్ట్" గా రిఫర్ చేయబడును) లోని రూల్ 8 (6) తో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/ సంస్థ, తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) వారిని బకాయి రూ.8,64,52,288/- (అక్షరాల ఎనిమిది కోట్ల అరవై నాలుగు లక్షల యాభై రెండు వేల రెండు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + వడ్డీతో కలిపి మెస్సర్స్ శ్రీ శివ స్టోన్ ఎక్స్‌పోర్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ యొక్క లోను ఖాతా బకాయి నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ (పూర్వపు సిండికేట్) ఎస్ఎమ్ఇ బ్రాంచ్, ఒంగోలు యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13 (2) క్రింద 29.12.2018 తేదీన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీతలు/ సంస్థ, తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున కెనరా బ్యాంక్, స్ట్రెస్డ్ అస్సెట్స్ బ్రాంచ్, హైదరాబాద్ యొక్క అధీకృత అధికారి తేది.25.10.2018న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక / భౌతికంగా స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు లాంఛనాత్మక స్వాధీనత నోటీసును రెండు స్థానిక వార్తా పత్రికలలో తేది.27.10.2019న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది.25.08.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.22,22,79,446/- (అక్షరాల ఇరవై రెండు కోట్ల ఇరవై రెండు లక్షల డెబ్బై తొమ్మిది వేల నాలుగు వందల నలభై ఆరు రూపాయలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారి నుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారి నుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజల నుండి టెండరు ఆహ్వానించుట లేదా (సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు

ఆస్తి-1: ఐటమ్ నెం.1: రిజిస్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.4167/1983 ప్రకారం: ప్రకాశం జిల్లా, అద్దంకి ఎస్ఆర్ఓ, గుండ్లపల్లి గ్రామ పంచాయితీ, గుండ్లపల్లి గ్రామ ఎస్.నెం.77/1ఎ, రీ సబ్ డివిజన్ ఎస్.నెం. 77/1ఎ1బి2 లోని ఎ.0.84 సెంట్లు, ఎస్.నెం.77/1ఎ2ఎ2 లోని ఎ.0.80 సెంట్లు, మొత్తం విస్తీర్ణం ఎ.1.64 సెంట్లు. ఐటమ్ నెం.2: రిజిస్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2696/1983 ప్రకారం: ప్రకాశం జిల్లా, అద్దంకి ఎస్ఆర్ఓ, గుండ్లపల్లి గ్రామ పంచాయితీ, గుండ్లపల్లి గ్రామ ఎస్.నెం.77/1బి, రీ సబ్ డివిజన్ ఎస్.నెం.77/2బి2ఎ లోని ఎ.0.13 సెంట్లు. ఐటమ్ నెం.3: రిజిస్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1696/1983 ప్రకారం: ప్రకాశం జిల్లా, అద్దంకి ఎస్ఆర్ఓ, గుండ్లపల్లి గ్రామ పంచాయితీ, గుండ్లపల్లి గ్రామ ఎస్.నెం.77/2ఎ, రీ సబ్ డివిజన్ ఎస్.నెం.77/2ఎ2 లోని ఎ.1.18 సెంట్లు, ఎస్.నెం.78/1ఎ, రీ సబ్ డివిజన్ ఎస్.నెం.78/1ఎ1 లోని విస్తీర్ణం ఎ.0.10 సెంట్లు, మొత్తం విస్తీర్ణం ఎ.1.28 సెంట్లు. హద్దులు: డీడ్ ప్రకారం.

గమనిక: పైన తెలిపిన ఐటమ్స్ 1 నుండి 3 మొత్తం విస్తీర్ణం ఎ.3.27 సెంట్లు. కానీ కన్వర్షన్ సమయంలో రెవెన్యూ అధికారులు ఎ.3.05 సెంట్లు భూమిని (రహదారి ప్రభావిత ప్రాంతాన్ని తీసివేసిన తరువాత) వ్యవసాయం నుండి వ్యవసాయేతర ప్రయోజనంగా మార్చారు, మరియు ఆ సర్వే నెంబర్లు సబ్-డివైడెడ్ చేసి రీ- నెంబర్లు ఇచ్చారు, కన్వర్షన్ సర్టిఫికేట్ ప్రకారం తనఖాదారుల ఆస్తి ఎస్.నెం.77/1ఎ1బి2 లోని విస్తీర్ణం ఎ.0.84 సెంట్లు, ఎస్.నెం.77/1ఎ2ఎ2 లోని విస్తీర్ణం ఎ.0.80 సెంట్లు, ఎస్.నెం.77/2ఎ2 లోని విస్తీర్ణం ఎ.1.18 సెంట్లు, ఎస్.నెం.7712బి2ఎ లోని విస్తీర్ణం ఎ.0.13 సెంట్లు మరియు ఎస్.నెం.78/1ఎ1 లోని విస్తీర్ణం ఎ.0.10 సెంట్లు, మొత్తం విస్తీర్ణం ఎ.3.05 సెంట్లుగా కలదు.

పైన తెలిపిన డాక్యుమెంట్ నెం.4167/1983 మరియు 1696/1983 ప్రకారం ఉన్న ఆస్తిలో, శ్రీమతి మేదరమెట్ల సుజాత గారు గుండ్లపల్లి గ్రామ ఎస్.నెం.77/1ఎ, 77/2ఎ మరియు 78/1ఎ లోని 308 చ॥గ॥లు లేదా 0-06.36 సెంట్లు భూమిని రిజిస్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.9110/2011 ప్రకారం బాలినేని వెంకట్రావు గారికి విక్రయించినారు. కావున, శ్రీమతి మేదరమెట్ల సుజాత గారు ఎ.2-98.64 సెంట్లు విస్తీర్ణం గల భూమిని మాత్రమే కలిగి ఉన్నారు. హద్దులు: డీడ్ ప్రకారం.

టైటిల్ హోల్డర్ : శ్రీమతి మేదరమెట్ల సుజాత

2. ఆస్తి-2: ఐటమ్ నెం.1: రిజిస్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.4469/1984 ప్రకారం: ప్రకాశం జిల్లా, అద్దంకి ఎస్ఆర్ఓ, గుండ్లపల్లి గ్రామ పంచాయితీ, గుండ్లపల్లి గ్రామ ఎస్.నెం.68/2ఎ లోని ఎ.0-19.1/2 సెంట్లు విస్తీర్ణం గల ఆస్తి. ఐటమ్ నెం.2: రిజిస్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.3976/1983 ప్రకారం: ప్రకాశం జిల్లా, అద్దంకి ఎస్ఆర్ఓ, గుండ్లపల్లి, గుండ్లపల్లి గ్రామ ఎస్.నెం.68/2ఎ2 లోని ఎ.1-29 సెంట్లు విస్తీర్ణం గల ఆస్తి. ఐటమ్ నెం.3: రిజిస్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.5677/1982 ప్రకారం: ప్రకాశం జిల్లా, అద్దంకి ఎస్ఆర్ఓ, గుండ్లపల్లి గ్రామ పంచాయితీ, గుండ్లపల్లి గ్రామ ఎస్.నెం.68/2బి లోని ఎ.0-75 సెంట్లు విస్తీర్ణం గల ఆస్తి. హద్దులు: డీడ్ ప్రకారం.

టైటిల్ హోల్డర్: మేదరమెట్ల సుజాత, శ్రీ మేదరమెట్ల శివ నారాయణ, శ్రీమతి మణికొండ సుధీర.

తేది : 26-08-2025, స్థలం : విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

Main tab page 6_Main tab page 6.qxd 9/11/2025 10:32 PM Page 1






# గిరిజన హోం స్టేలు ఏర్పాటుకు సత్వర చర్యలు

- మేడ్ ఇన్ అరకు ఉత్పత్తుల విక్రయాలు
- జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్

**పాడేరు, సెప్టెంబరు 11, ప్రభాతవార్త**

ప్రస్తుత పర్యాటక సీజన్లో గిరిజన హోం స్టేలు ఏర్పాటు చేయడానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు. పర్యాటక ప్రాంతాలలో మేడ్ ఇన్ అరకు ఉత్పత్తులు విక్రయించడానికి ఏర్పాట్లు చేయాలని చెప్పారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి ఎంపిడి ఓలు, తాహశీల్దారులు పర్యాటక శాఖ అధికారులతో హోం స్టేలు ఏర్పాటు పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటకులు గిరిజన గ్రామాల్లో రాత్రి మకాం చేయడానికి అనువుగా ఉండే విధంగా హోం స్టేలను అభివృద్ధి చేయాలన్నారు. అరకువ్యాలీ, లంబసింగి, మారేడు మిల్లి పర్యాటక ప్రాంతాలలో హోం స్టేలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎంపిడి ఓలు గుర్తించిన గ్రామాలను సందర్శించి లబ్దిదారులకు పర్యాటక ఆతిథ్యంపై శిక్షణ అందిస్తామన్నారు. అరకు వ్యాలీ మండలంలో 91 హోం స్టేలు, చింతపల్లి మండలంలో 30 హోం స్టేలు గుర్తించారని చెప్పారు. హోం స్టేలు పర్యాటకులను ఆకర్షించే విధంగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టాలని అన్నారు. జాతీయ రహదారిలో రంపచోడవరం నుండి ఉత్పత్తులు విక్రయించడానికి భూమిని గుర్తించాలని అధికారులకు సూచించారు. టూరిజం కమిటి మీటింగ్ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. పర్యాటక రంగం పై అవగాహన కల్పించడానికి సైన్ బోర్డు లు ఏర్పాటు చేయడానికి అనంతగిరి వరకు గిరిజన ప్రతిపాదనలు తయారు చేయాలని చెప్పారు. చలి ఉత్సవాలకు ముందుగానే అరకుఆర్ట్ ఫారం లు తయారు చేయాలన్నారు సమావేశంలో జేసి డా. ఎం.జె. అభిషేక్ గౌడ, పాడేరు ఐటిడి ఏ పి ఓ తిరుమణి శ్రీ పూజ, క్యూరేటర్ డా.శంకరరాలవు, 22 మండలాల ఎంపిడిఓలు, తాహశీల్దారులు పాల్గొన్నారు.



## సెయింట్ జోసెఫ్ ఆధ్వర్యంలో లక్ష విత్తనపు బంతులు తయారీ

**అరకులోయ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**



అడవుల పునః నిర్మాణం కొరకు మండలంలోని ఎండపల్లి వలస గ్రామంలో ఉన్న సెయింట్ జోసెఫ్ పాఠశాల, కళాశాల నిర్వాహకులు లక్ష విత్తనపు బంతులను విద్యార్థులతో తయారు చేయించారు. పక్షులకు, జంతువులకు నివాస యోగ్యం గాను, వనరుల సంపదకు నిలయంగా ఉన్న అడవులు జీవించ కాలంలో అంతరించిపోతున్న నేపథ్యంలో వాటిని తిరిగి పునః నిర్మించాలన్న ఉద్దేశం, అలాగే పర్యావరణ పరిరక్షణ కై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు సెయింట్ జోసెఫ్ నిర్వాహకులు లక్ష విత్తనపు బంతులను తయారు చేసే కార్యక్రమం చేపట్టారు. తయారుచేసిన లక్ష విత్తనపు బంతులను అడవుల్లో జల్లుతామని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలియజేశారు. కాగా అడవుల అభివృద్ధికి లక్ష విత్తనపు బంతులు ను తయారుచేసిన సెయింట్ జోసెఫ్ నిర్వాహకులను స్థానికులు అభినందించారు.

## అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రిలో అరుదైన థైరాయిడ్ శస్త్ర చికిత్స

**అరకులోయ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**



అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రి లో గురువారం థైరాయిడ్ కు సంబంధించిన అరుదైన శస్త్ర చికిత్స ఆసుపత్రి ఇన్చార్జి డాక్టర్ రాము ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రాము విలేకరులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో అల్లూరి జిల్లా సుంకరమెట్ట గ్రామానికి చెందిన గేమిలి శ్రావణి ( 31 ) అనే మహిళకు థైరాయిడ్ సర్జరీ విజయవంతంగా జరిపినట్లు తెలిపారు. శ్రావణి గత కొన్నేళ్లుగా థైరాయిడ్ అనే వ్యాధితో బాధపడుతున్నారని, గత వారం ఏరియా ఆసుపత్రికి వచ్చి చూపించుకోవడం తో థైరాయిడ్ నిర్ధారణ అయిందని తెలిపారు. ఈ మేరకు గెమ్మెలి శ్రావణి కి థైరాయిడ్ సర్జరీ చేసినట్లు డాక్టర్ రాము తెలిపారు. థైరాయిడ్ సర్జరీ అరుదైన శస్త్ర చికిత్స ని, అటువంటి సర్జరీ అరకు ఏరియా ఆసుపత్రిలో జరగడం ఆనందంగా ఉందని డాక్టర్ రాము చెప్పారు .



## పవర్ టిల్లర్లు.. ఆయిల్ ఇంజన్లకు ధరకాస్తు చేసుకోండి..

### న- ఏ.పి.యం రామాంజనేయులు

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త**

ఉద్యానవన శాఖ 50 శాతం రాయితీపై అందించే పవర్ టిల్లర్లు, ఆయిల్ ఇంజన్లు, కటింగ్ కత్తర్లు కోసం ధరకాస్తులను మండల వెలుగు కార్యాలయానికి అందించాలని ఏ.పి.యం రామాంజనేయులు తెలియజేస్తున్నారు. రైతు పట్టా జిరాక్స్, బ్యాంకు ఖాతా, కులధ్రువపత్రం జిరాక్స్ కాపీలతో ధరకాస్తులో జతపర్చాలన్నారు.ఐదు పవర్ టిల్లర్లు, 8 ఆయిల్ ఇంజన్లు, 70 కత్తె రలను మండలానికి కేటాయింపు జరిగిందని అన్నారు. ఒక్కో పవర్ టిల్లర్ రూ. 2 లక్షల 29 వేల 500 లు, ఆయిల్ ఇంజన్ రూ. 24 వేలు, కత్తెరలు మూడు రకాలు రూ. 1400లు, రూ. 800లు, రూ.420 అని వెల్లడించారు. ఈ ధరల్లో సగం సొమ్ములు ముందుగా మండల సమాఖ్య ఖాతాకు జమచేయాలన్నారు మరిన్ని వివరాలకు కార్యాలయం పని చేసే వేళల్లో సంప్రదించాలన్నారు.

## 20 మెట్రిక్ టన్నుల యూరియా సిద్ధం.. ఏఓ చక్రధర్

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త**



మండలంలో రాజవొమ్మంగి, జడ్డంగి రైతు సేవా కేంద్రాలకు 20 టన్నులు యూరియా గురువారం సాయంత్రం వచ్చినట్లు మండల వ్యవసాయాధికారి చక్రధర్ తెలిపారు. ఒక్కో ప్రాంతంలో 10 మెట్రిక్ టన్నుల వంతున యూరియా ఉంటుందన్నారు. యూరియా రూ 45 కిలోలు రూ. 267లు ధర అని అన్నారు. అధిక మోతాదుల్లో రసాయన ఎరువులు వాడటం వల్ల భూసారం తగ్గిపోతుందని రైతులకు ఏ. ఓ సూచిస్తున్నారు.. మండలంలో 45 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని ఏ. ఓ చక్రధర్ తెలిపారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో అదరగొట్టిన జీకే వీధి ఏకలవ్య విద్యార్థులు

**జీకే వీధి సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**



గుంటూరు నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగిన 4వ రాష్ట్రస్థాయి పోటీలలో జీకే విధి ఏకలవ్య విద్యార్థులు సత్తా చాటారు. ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ మరియు ఈఎంఆర్ సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో రాష్ట్రంలో గల 28 ఏకలవ్య పాఠశాలలు పాల్గొన్నాయి. అయితే ఈ పోటీల్లో జికే వీధి ఏకలవ్య పాఠశాల విద్యార్థులు ప్రతిభను చూపించారు. టేబుల్ టెన్నిస్ విభాగంలో బంగారు పతకాన్ని, బాస్కెట్బాల్ ,వాలీబాల్ పోటీల్లో రజిత పథకాన్ని, అథ్లెటిక్స్ విభాగంలో మంచి ప్రతిభను కనబరుస్తూ, వ్యక్తిగత పోటీల్లో బ్యాడ్మింటన్ లో యామిని ప్రియా బంగారు పథకాన్ని, టేబుల్ టెన్నిస్ లో భూమిక, మాధురి అండర్ 19 లో బంగారు పథకాలను సాధించారు. 400 మీటర్ల పరుగుల పోటీల్లో హర్షవర్ధన్ బంగారు పథకాన్ని, షాట్ పుట్ లో రజితం, జస్వంత్ స్విమ్మింగ్ లో బంగారు పథకాన్ని, ప్రకాష్ టైక్వాండో లో బంగారు పథకాన్ని ,సాయికిరణ్ కుస్తీ పోటీల్లో బంగారు పతకాన్ని సాధించారు. మొత్తం 60 మంది విద్యార్థులు పోటీలలో పాల్గొనగా 26 మంది విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.వి. రమణారావు తెలిపారు. ప్రిన్సిపల్ ఎంవి రమణ రావు మాట్లాడుతూ విద్యార్థులు జికే వీధి పాఠశాల గౌరవాన్ని పెంచి మండలానికి మంచి గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు.

## బంగారు పతకం సాధించిన గిరిజన విద్యార్థి

### - అథ్లెటిక్స్‌లో సత్తా చాటిన బంగురు సంజయ్

**పాడేరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా డుంబ్రిగుడ మండలం మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ( ఏకలవ్య) పాఠశాలలో చదువుకుంటున్న బంగురు సంజయ్ శ్రవణ్ ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థి ఈనెల 3వ తేదీ నుండి 9వ తేదీ వరకు గుంటూరు నాగార్జున యూనివర్సిటీ లో జరిగిన స్టేట్ లెవెల్ అథ్లెటిక్స్ పోటీల్లో గిరి విద్యార్థి సత్తా చాటాడు. 100,200 మీటర్లు పరుగు పందెంలో ప్రథమ స్థానం లో నిలిచి బంగారు పతకం సాధించాడు.హైజంప్, లాంగ్ జంప్ లో రెండు సిల్వర్ పథకాలు



సాధించి సత్తా చాటాడు.బంగారు పతకం సాధించి సత్తా చాటిన విద్యార్థి కి ఆ పాఠశాల ప్రిన్సిపాల్ సుమన్ కుమార్ సింగ్, ఫిజికల్ డైరెక్టర్, తోపాటు ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## ఉపాధి హామీ పథకంపై రైతులకు అవగాహన

**పాడేరు,సెప్టెంబర్11, ప్రభాతవార్త**



అమృత వెల్ఫేర్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో ఎం పి డి ఓ ఆఫీసు లో గురువారం మండల ఇంటర్ఫేస్ మీటింగ్ ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమంలో ఉపాధి నుండి ఎపీఓ వెంకట రమణ ఉపాధి హామీ పథకం కోసం రైతులకు వివరించడం జరిగింది, అలానే సమావేశం లో పాల్గొన్న రైతులు ఉపాధి హామీ జాబ్ కార్డ్ లో ఉన్న సమస్యల కోసం ఎ పీ ఓ తో అడిగి మాట్లాడటం జరిగింది. అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ నుండి ఎ డీ ప్రభాకర్ ప్రకృతి వ్యవసాయం కోసం రైతులకు తెలియజేశారు, ఎ ఇ ఓ సూర్య నారాయణ గారు మరియు ఎ ఓ అన్నదాత సుఖీభవ కోసం రైతులకు వివరించారు, రైతులు వారి సమస్యలను అధికారులతో నేరుగా చర్చించారు. ఎఓ కాఫీ లో వచ్చిన బెర్రీ బోరేర్ కోసం వాటికి తీసుకోవలసిన జాగ్రత్తల కోసం రైతులకు వివరించారు.అర్ఓఎఫ్అర్ పట్టా సంబంధించిన సందేహాలను చర్చించడం జరిగింది, అమృత సంస్థ డైరెక్ట్ మాట్లాడుతూ రైతులకు గ్రామములో ఉన్న సమస్యల మీద మరియు పథకాలు రానివారి కోసం ఈ సమావేశం ఏర్పాటు చేశాము అందరూ వారియొక్క గ్రామాల్లో ఉన్న సమస్యలను అధికారులతో నేరుగా చర్చించండన్నారు. ఎంపీటీసీ రామకృష్ణ గారు పాల్గొని గ్రామాలలో రైతులు అందరూ ఎటువంటి పథకాల మీద సమస్య ఉన్న నేరుగా ముందుకు వచ్చి తెలియజేయాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో లో 4 పంచాయతీల నుండి 56 మంది రైతులు, అమృత సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నమట్టపల్లి గ్రామలో 982 స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**వి.ఆర్.పురం,సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**



మండల పరిధిలోని చిన్నమట్టపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల గుండుగూడెం, చిన్నమట్టపల్లి చౌకదుకాణాల పరిధిలోని 982 లబ్ధిదారులకు గురువారం స్మార్ట్ రేషన్ కార్డులను స్థానిక సర్పంచ్ పిట్టా.రామారావు, ఎంపిటిసి పూనెం.ప్రతీఫ్ కుమార్ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామారావు, ఎంపిటిసి ప్రతీఫ్ కుమార్ లు మాట్లాడారు. స్మార్ట్ రేషన్ కార్డులు ప్రజలకు ఎంతో ప్రయోజనాత్మకంగా ఉన్నాయన్నారు. లబ్ది దారులు వీటిని ఎక్కడికైనా భద్రంగా తీసుకొని వెళ్లవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్.ఒ వినోద్, గ్రామ పంచాయతీ కార్యాదర్శి టి.రమణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోట్ల.బాలయ్య, వైసిపి నాయకులు గూటాల.ముత్యాలు, ఉయికా.రవి తదితరులు పాల్గొన్నారు.

## జీ.కేవిధి హౌసింగ్ ఏఈగా పసుపులేటి లక్ష్మీ విమల

**గూడెం కొత్త వీధి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**



గూడెం కొత్త వీధి మండలంలోని దామనాపల్లి సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న పసుపులేటి లక్ష్మి విమల కు జీ.కే వీధి గృహ నిర్మాణ శాఖ ఏ ఈ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం ఆమె గూడెం కొత్త వీధి గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో బాధ్యతలు తీసుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న విమలకు ఇన్చార్జి ఏఈ సేగ్గే సూరిబాబు, సిబ్బంది, తదితరులు అభినందనలు తెలిపారు.

## ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలదేవ్

**అరకు రూరల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**



అఖిల భారత సిపిఎం మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి స్ఫూర్తితో ఆదివాసి హక్కులు చట్టాలు అమలుకై, హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేకంగా, కాఫీ రైతులకు అండగా పోరాటాలు ఉధృతం చేయాలని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ పిలుపు నిచ్చారు. గురువారం అరకులోయ మండలం దొరవలస గ్రామంలో గిరిజన సంఘం నాయకులు ముసిరి మల్లన్న అధ్యక్షతన జరిగిన ప్రథమ వర్ధంతి సభలో పాల్గొన్న పొద్దు బాలదేవ్ మాట్లాడారు . కామ్రేడ్ సీతారాం ఏచూరి భారతదేశం లో గొప్ప రాజకీయ నాయకుడిని, సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శిగా,రాజ్యసభ సభ్యుడిగా,ఉత్తమ పార్లమెంటరీయన్ భారతదేశంలో జరిగిన అనేక పోరాటాలకు నాయకత్వం వహించారన్నారు. విద్యార్థి దశ నుండే ప్రజాసేవకు తన జీవితం అంకితం చేశారని, తుదిశ్వాస వరకు విద్యార్థి,కార్మిక,కర్షక,దళిత,మహిళ, ఆదివాసీల పోరాటాలకు దారి చూపిన నాయకుడని చెప్పారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి స్ఫూర్తితో ఆదివాసి ప్రాంతంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసుల హక్కులు చట్టాలు నిర్వీర్యం చేస్తున్నారని , అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి, అరకువేలి, హుకుంపేట మండలాల పరిధిలో 14 పంచాయితీలు 150 గ్రామాలు 50వేల మంది ఆదివాసులకు జల సమాధి చేసే హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం జీవో నెంబర్ 51 విడుదల చేశారని, హైడ్రోఫోర్ ప్రాజెక్ట్ ఒప్పందాలు రద్దు చేయాలని , జీవో నెంబర్ 51 రద్దు చేయాలని ఆదివాసి పోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయని, హైడ్రో పవర్ ప్రాజెక్ట్ రద్దు చేసే వరకు పోరాటాలు కొనసాగిస్తామన్నారు . ప్రపంచ ప్రాఖ్యాతిగాంచిన అరకు కాఫీ బెర్రీ బోరర్ కీటకం సోకి ఆదివాసి కాఫీ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆదివాసి కాఫీ రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నివారణ చర్యతో పాటు నష్టపరిహారం చెల్లించాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు బుజ్జిబాబు, సోమన్న,రాజు, సింహాద్రి, రాములు, అప్పన్న, రమేష్, రాములమ్మ, రాధ, ముత్యాలమ్మ పాల్గొన్నారు,

## అపోలో మెడికల్ షాప్ ప్రారంభం..

**ఎటపాక, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**



మండల పరిధిలోని నెల్లిపాక గ్రామంలో అపోలో మెడికల్ షాప్ ను స్థానిక సర్పంచ్ కోర్స భద్రమ్మ టిడిపి మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నెల్లిపాక పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటు లో మెడికల్ షాప్ లు లేక ప్రజలు కొంత ఇబ్బందికి గురయ్యే వారు ఇపుడు మన గ్రామం లో మెడికల్ షాప్ పెట్టడం వలన అందరికీ ఉపయోగం కలుగుతుంది అని మందులు అందుబాటు ఉంటాయి అని అన్నారు.ఏదైనా అత్యవసర సమయం లో మందులు కావాలి అంటే భద్రాచలం వెళ్ళవలసి వచ్చేది ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా మనకు ఇప్పుడు మన గ్రామంలో మెడికల్ షాప్ ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు . ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కిలారి వెంకటేశ్వరరావు ఎంపీటీసీ కృష్ణకుమారి, గణేష్ వార్డ్ సబ్యులు మాలిక వీరస్వామి రత్నం ఇంటి శ్రీధర్ యనమల రామారావు డాక్టర్ మధు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యు.టి.ఎఫ్ రణ భేరి పోస్టర్లు ఆవిష్కరణ కార్యక్రమం

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త**



ండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో గురువారం యు.టీ.ఏఫ్ రణభేరి పోస్టర్ ను యుటిఏఫ్ మండల నాయకత్వం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల యు. టి. ఎఫ్ ప్రధాన కార్యదర్శి కానెం శ్రీను మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ... యుటిఎఫ్ రాష్ట్ర, జిల్లా కమిటీ ఆదేశాల ప్రకారం ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పరిధిలో ఈనెల 15 తేదీ నుండి 19 వరకూ ఐదు రోజులపాటు రణభేరి కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సెప్టెంబర్ 16న బైక్ జాతాను రాజవొమ్మంగి మండలం నుండి దేవీపట్నం వరకూ నిర్వహిస్తున్నామని కానెం శ్రీను పేర్కొన్నారు. రోజురోజుకూ పాఠశాలలో బోధనేతర పనులు విపరీతంగా పెరిగిపోతున్నాయని అన్నారు. పాఠశాలల్లో ఒత్తిడి లేకుండా పనిచేసే వాతావరణ కల్పించాలని. ఉమ్మడి సర్వీస్ రూల్స్ ద్వారా ప్రమోషన్ కల్పించాలని వెల్లడిం చారు జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ 12వ పిఆర్సి కమిషన్ వెంటనే నియమించాలని. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కానెం శ్రీను, సహధ్యక్షులు గొలగాని శ్రీను, మహిళా సహధ్యక్షురాలు కోడూరి లోవరాజు, మహిళా కార్యదర్శి లక్ష్మీ ప్రసన్న, జిల్లా కౌన్సిలర్ పొట్టబోయిన రమణ, పత్రికా కార్యదర్శి టీవీ ఎల్ ఎన్ మూర్తి, జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, జిల్లా పత్రికా కార్యదర్శి టి బొజ్జయ్య,, జిల్లా కార్యవర్గ సభ్యులు బి. వెంకటలక్ష్మి, కార్యదర్శి పులి రామకృష్ణ, నీలాద్రి రాజబాబు, యుటిఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ శ్రామికుల సంక్షేమమే మొదటి ప్రాధాన్యం ఏపీడి శ్రీనివాస విశ్వనాథ్

**పాడేరు,సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**



సిబ్బంది సహకారంతో ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో ప్రభుత్వ లక్ష్యం మేరకు ఉపాధిహామీ శ్రామికుల సంక్షేమమే మొదటి ప్రాధాన్యంగా విధులు నిర్వహిస్తానని రంపచోడవరం డివిజన్ డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. గురువారం పాడేరులో కలెక్టర్ దినేష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన డ్వామా ఏపీడీగా తూతిక శ్రీనివాస విశ్వనాథ్ భాద్యతలు స్వీకరించారు. గత సంవత్సర కాలంగా మారేడుమిల్లి ఎంపీడీఓగా సేవలందిస్తూ మండలాన్ని రాష్ట్రస్థాయిలో ప్రగతి పథంలో నిలిపిన శ్రీనివాస విశ్వనాథ్ 2007 గ్రూప్1లో ఎంపీడీఓగా ఉద్యోగానికి ఎంపికై ఉమ్మడి తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలో ఎంపీడీఓగా వివిధ మండలాలలో సేవలో అందించి ప్రజా మన్ననలు పొందారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు జిల్లాలలో డీపీఓగా, ప్రకాశం, బాపట్ల జిల్లాలలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా విశేష సేవలు అందించి ప్రభుత్వం నుంచి పురస్కారం అందుకున్నారు. ప్రభుత్వం లక్షలాది మంది నిరుపేదలకు ఇస్తున్న ఎన్టీఆర్ భరోసా పేరును 2014లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి సూచించి ప్రశంసలు అందుకున్న శ్రీనివాస విశ్వనాథ్ డిప్యూటీ డైరెక్టర్ హోదాలో పదోన్నతిపై డిడిఓ క్యాడరులో డ్వామా ఏపీడిగా రంపచోడవరం డివిజన్ కి ప్రభుత్వం నియమించింది.

## నేడు పాడేరులో ఆరోగ్య పరీక్ష శిబిరం ప్రారంభం

**పాడేరు,సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

పాడేరు ఐటీడిఏ కార్యాలయంలో రేపు అనగా సెప్టెంబర్ 12వ తేదీ శుక్రవారం ఆరోగ్య పరీక్ష శిబిరం ప్రారంభం కానుంది. ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ ఆధ్వర్యంలో జరిగే ఈ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ ప్రారంభించనున్నారు. సెప్టెంబర్ 12వ తేదీ ఉదయం 09.30 గం.ల నుంచి మధ్యాహ్నం 3.30 గంల వరకు ఆరోగ్య పరీక్ష శిబిరం నిర్వహించనున్నామని,కావున ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులుతెలిపారు.

## కాఫీ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

**అరకు రూరల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**



బెర్రి బోరార్ పురుగు సోకడం తో నష్టపోయిన గిరిజన కాఫీ రైతులను కాఫీ రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అరకు శాసనసభ్యులు రేగం మత్యలింగం డిమాండ్ చేసారు. గురువారం అరకులోయ నియోజకవర్గ పరిధిలోని డుంబ్రిగూడ మండలం కొర్రయి పంచాయితీ గత్తెరజిల్లెడ, అరకువేలి మండలం పెదలబుడు పంచాయితీ గరడగూడ గ్రామాల్లో పాడేరు మాజీ శాసనసభ్యులు కె భాగ్యలక్ష్మి, వైసిపి రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు రేగం చాణిక్య, అరకులోయ మండల జడ్పిటిసి శెట్టి రోషిని, వైకాపా నాయకుడు కమిడి అశోక్ లతో కలసి సందర్శించి, బెర్రీ బోరర్ సోకిన కాఫీ తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు ఎంత నష్టపోయారో స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ గిరిజన కాఫీ రైతులకు ప్రతి ఏడాది ఎకరానికి సుమారు లక్ష రూపాయలు కు పైబడి ఆదాయం వస్తుందని, అయితే ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం రేటు ప్రకారం కేజీ 50 రూపాయలు, ఎకరాకు రూ 20 వేల రూపాయలు సరిపోదని తెలియజేశారు. కనీసం మద్దతు ధర కేజీ కి 100 రూపాయలు చొప్పున, ఎకరాకి 1లక్ష రూపాయలు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పించి కాఫీ రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డుంబ్రిగూడ మండల పార్టీ అధ్యక్షులు పాంగి పరశురామ్ , అరకులోయ మండల పార్టీ అధ్యక్షులు స్వాబి రామ్ మూర్తి , సర్పంచ్లు కిముడు హరి, గుమ్మ నాగేశ్వరరావు, రామ్మూర్తి , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పంచడి నరేష్, కిల్లో రాజారమేష్, చట్టారి కృష్ణారావు, పాంగి నరసింగరావు, బాకా సింహాచలం, కమ్మిడి విజయదశమి, మట్టం శంకర్ , దామోదర్, రామ్మూర్తి, నర్సింగ్, డాక్టర్ వై యస్ ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయము ప్రొఫెసర్స్, పీజీ విద్యార్థులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గెడ్డలో గిరిజనుడు గల్లంతు..

**అనంతగిరి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త**

మండలంలోని గుమ్మ పంచాయితీ వంజలవలస గ్రామానికి చెందిన బిడ్డ దేముడు చిట్టంవలస గెడ్డ వద్ద గురువారం సాయంత్రం గల్లంతయ్యాడు.. స్థానికులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి.. వంజరివలస గ్రామానికి చెందిన బిడ్డ దేముడు, సమరెడ్డిపాలెం గ్రామానికి చెందిన విఆర్ఏ జోగి భైరాగి ఇద్దరు గిరిజనులు వంజరివలస నుంచి సమరెడ్డిపాలెం వెళ్తుండగా మార్గమధ్యలోగల చిట్టంవలస గెడ్డను దాటుతుండగా వరద ప్రవాహానికి ఇద్దరు కొట్టుకునిపోతుండగా అదృష్టవశాత్తు జోగి భైరాగి పైపులైను పట్టుకొని ప్రమాదం నుంచి బయటపడగా.. బిడ్డ దేముడు గల్లంతయ్యాడు.. దీనిపై కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 9/11/2025 10:32 PM Page 1






# మెడికల్ కళాశాలపై పిపిపి విధానం వెంటనే రద్దు చేయాలి

**మాకవరపాలెం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

మాకవరపాలెం మెడికల్ కళాశాల ప్రవేట్ పరం చేసి పేదలకు ప్రభుత్వం అన్యాయం చేసుతుందని అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షులు మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ మేరకు గురువారం మాకవరపాలెంలోని నిర్మాణ దశలో ఆగిపోయిన మెడికల్ కళాశాలను మాజీమంత్రి బూడి ముత్యాలనాయుడు, నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తో కలిసి సందర్శించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణ దశలో ఆగిపోయిన మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పబ్లిక్ పార్ట్నర్ షిప్ పద్ధతిలో(పిపిపి) అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. దీనిపై మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు జిల్లా వైసీపీ నాయకులు కళాశాల సందర్శించి ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడారు. బడుగు బలహీన వర్గాలకు అందుబాటులో కార్పొరేట్ వైద్యం అందించాలని గత ప్రభుత్వం మెడికల్ కళాశాల మంజూరు చేసి నిర్మాణం చేసిందన్నారు. దీనిపై ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు ఉచిత వైద్యం చేస్తూ, పేద విద్యార్థుల పొట్ట కొట్టేందుకు పిపిపి పద్ధతులు తీసుకొచ్చిందని తీవ్రస్థాయిలో విమర్శించారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వెలగబెట్టిన చంద్రబాబునాయుడు ఒక్క మెడికల్ కళాశాల కట్టాలని ఎందుకు అనుకోలేదని ప్రశ్నించారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదలకు అందుబాటులో ఉచిత వైద్యం, ఉచిత విద్యా అందుబాటులో తేవాలని ఎన్నో సంస్కారాలు తీసుకొచ్చిన విషయం ఈసందర్భంగా గుర్తు చేశారు. 500 కోట్ల రూపాయల ఖర్చుతో మాకవరపాలెంలో అత్యాధుక వసతులతో ఆసుపత్రి మెడికల్ కళాశాల నిర్మించతలపడితే,చేతకాని ప్రభుత్వం కొనసాగించలేక ప్రైవేటు వ్యక్తులకు దాదా దత్తం చేయాలని నిర్ణయించారని అమర్నాథ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పిపిపి విధానంలో మెడికల్ కళాశాలలో నిర్మించాలని ప్రభుత్వం తీసుకుని నిర్ణయానికి వ్యతిరేకంగా వైసిపి పూర్తిస్థాయిలో ఉద్యమం చేపడుతుందన్నారు. దీనిపై పూర్తి కార్యాచరణ సిద్ధం చేసి దశలవారీగా



పోరాటం చేస్తామని, ప్రభుత్వం దిగివచ్చి పి పి పి విధానం రద్దు చేయాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి బూడి ముత్యాలనాయుడు, మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్, చింతలపూడి వెంకటరామయ్య, వైసీపీ నాయకులు చింతకాయల సన్యాసిపాత్రుడు, మాకవరపాలెం ఎంపీపీ రుత్తల సర్వేశ్వరరావు, వైసీపీ సీనియర్ నాయకులు బిటికెల వెంకటరమణ, రుత్తల యర్రపాత్రుడు, పెట్ల భద్రాచలం రుత్తల వాసు, రుత్తల సత్యనారాయణ, బొడ్డు గోవిందరావు, అధిక సంఖ్యలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, హాజరయ్యారు.

## కృష్ణాదేవిపేటరేంజ్ కార్యాలయంలో అటవీ శాఖ అమరవీరుల దినోత్సవం

**గొలుగొండ, ఆగస్టు 11, ప్రభాతవార్త**



అటవీ శాఖ అమరవీరుల దినోత్సవం కృష్ణాదేవి పేట రేంజ్ కార్యాలయంలో రేంజ్ అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. విధి నిర్వహణలో అమరులైన అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా నివాళులర్పిం చారు. అటవీ సంపద సంరక్షణలో సిబ్బంది ప్రాణాలు పోగొట్టుకొని ఉద్యోగ ధర్మాన్ని పాటించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, సెక్షన్ అధికారి వెంకటరమణ సహాయ సిబ్బంది పాల్గొని సంస్మరణ దినోత్సవంలో నివాళులర్పించారు.

## ద్వారకా నగర్ కాలనీలో క్యాన్సర్ పై అవగాహన 104 సేవలు

**చోడవరం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**



చోడవరం ద్వారకా నగర్ కాలనీలో శాసనసభ్యులు కేఎస్ఎన్ఎస్ రాజు ఆదేశాల మేరకు క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం 104 సేవలు నిర్వహించారు. ఎవరైతే అనారోగ్యంతో బాధపడుతున్న వాళ్ళు ఉన్నారో వారందరికీ ఆరోగ్య పరీక్షలు, బిపి షుగర్ థైరాయిడ్ వంటి వాటికి తనిఖీలు నిర్వహించారు. అందరికీ మందులు అందజేశారు. అలాగే క్యాన్సర్ బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు కూడా పరిసర ప్రాంతాలన్నీ కూడా శుభ్రపరుచుకొని ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి నూకాలమ్మ , డాక్టర్ మేఘన ఎంపీహెచ్ఇఓ రవికుమార్ ఎం ఎల్ హెచ్ పి సుదీప్తి ఏ ఎన్ ఎం దేవి ఆశా కార్యకర్తలు ద్వారపు రెడ్డి అరుణ, కే సాయి, ఎస్ లక్ష్మీ 104 సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**అగనంపూడి ప్రభాతవార్త**

జీవీఎంసీ 85 వార్డు అగనంపూడి లో ఐదు కోట్లతో అభివృద్ధి పనులకు నేడు గాజువాక ఎమ్మెల్యే రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు శంకుస్థాపన చేయనున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధిలో భాగంగా అభివృద్ధికి స్థానిక కార్పొరేటర్, ఎమ్మెల్యే సహకారంతో ప్రారంభం అవుతున్నాయని వార్డ్ ఇంచార్జ్ ఇల్లపు ప్రసాదు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటమి నాయకులందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

## విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి..

### - సరియైన భద్రత లేకపోవడంతోటే మృతి

**ఎలమంచిలి, సెప్టెంబర్ 11 ,ప్రభాతవార్త**



పట్టణంలోని గురువారం ఉదయం ఒక ఇంటిలో మోటారు పనిచేయడం లేదంటూ ఎలక్ట్రిషన్ మోటారు మరమ్మతు చేయడానికి వెళ్లగా విద్యుత్ ఘాతంతో మృతి చెందినట్లు పట్టణ ఎస్సై సావిత్రి తెలిపారు. పట్టణ ఎస్సై సావిత్రి తెలిపిన వివరాలు ప్రకారం మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపాలెం గ్రామానికి చెందిన ఎలక్ట్రిషన్ బీసెట్టి వెంకటరమణ (45) గురువారం పట్టణంలోని ప్రముఖ వ్యక్తి ఇంటిలో విద్యుత్ మోటారు మరమ్మతు చేయడానికి వెళ్లగా విద్యుత్ ఘాతం తగిలి అపస్మారక స్థితిలో పడిపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చగా చికిత్స పొందుతూ వెంకటరమణ మృతి చెందాడని తెలిపారు. మృతునికి భార్యతో పాటు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి శివపంచినామా కి తరలించమని అతని ఎస్ఐ సావిత్రి తెలియజేశారు. ఇంతే పెద్ద అకాల మరణంతో కుటుంబ సభ్యులు బంధువులు కన్నీరు మున్నీరై వినిపిస్తున్నారు. ఏది ఏమైనా విద్యుత్తు పనులు చేసేవారు చేయించుకునేవారు కూడా పనులుచేసే వారికి భద్రత దృశ్య తగినచర్యలు తీసుకుంటే మంచిదన్నది పలువురు సూచిస్తున్నారు.

## నల్ల బ్యాడ్జిలతో ఏపీటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నిరసన.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



గత ఏడాదిన్నర కాలంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుండి రావలసిన డిఏ,పిఆర్సి బకాయిల వెంటనే చెల్లించాలని, పి ఆర్ సి లేదా ఐ ఆర్ అయిన వెంటనే ప్రకటించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నక్కపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం నల్ల బ్యాడ్జిలతో నిరసన చేపట్టారు. రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు వారం రోజుల పాటు వివిధ రకాలుగా తమ నిరసనను తెలియచేస్తామని, శుక్ర, శని వారాల్లో మండల కేంద్రాల్లో నిరసన, ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు అందించే కార్యక్రమం చేస్తున్నట్లు నక్కపల్లి మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ,అప్పలరాజు, గౌరవ అధ్యక్షులు ఫాల్గుణ రావు, రాష్ట్ర కౌన్సిలర్ కొండలరావు చెప్పారు.ఈ నిరసన కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఉపాధ్యాయులు పిలుపునివ్వడంతోపాటు చేపట్టిన నిరసన కార్యక్రమం భోజన విరామ సమయంలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని చిన్నదొడ్డిగళ్ళు ఉన్నత పాఠశాల విద్యార్థులు 22 మందికి పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు వై.వి.రమణ సొంత నిధులతో స్టడీ మెటీరియల్ ను అందజేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ చేతుల మీదుగా విద్యార్థులకు మెటీరియల్ ని గురువారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్షలు డిసెంబర్ 7 న జరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు బాగా చదివి మన పాఠశాలలో నడుపుతున్న ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకుని స్కాలర్షిప్ సాధించాలని కోరారు. .ప్రత్యేక తరగతులు బోధిస్తున్న అదనపు ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరావుని, గణిత ఉపాధ్యాయులు సాంబను అభినందించారు.

## వామపక్షాల ఐక్యత కోసం పరితపించిన వ్యక్తి "సురవరం "

**అనకాపల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**



వామపక్షాల ఐక్యత కోసం కామ్రేడ్ దివంగత సురవరం సుధాకర్ రెడ్డి పరి తపించే వారిని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, విశాఖ కోఆప రేటివ్ బ్యాంక్ చైర్మన్ జె.వి. సత్యనారాయణ మూర్తి అన్నారు. జిల్లా కేంద్రంలో గల రోటరీ కళ్యాణమండ పంలో సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు, దివంగత నేత సురవరం సుధాకరరెడ్డి సంస్కరణ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ శ్రామిక, కార్మిక వర్గాల హక్కుల సాధన కోసం నిరంతరం సురవరం సుధాకర్ రెడ్డి పోరాటం చేశారని గుర్తు చేశారు. విద్యార్థుల సమస్యలపై జాతీయ స్థాయిలో పోరాటాలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. విశాఖలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కోసం విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నిదానముతో సాగుతున్న ఉద్యమంలో విద్యార్థులను భాగస్వామ్యం చేసి ఉద్యమం ఉధృతం చేసిన వ్యక్తి సురవరం సుధాకర్ రెడ్డి అని కొనియాడారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డితో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. ప్రభుత్వాలతో పోరాటం చేసి అనేక సంస్కరణలు తీసుకువచ్చిన వ్యక్తిని కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం కోపరేటివ్ బ్యాంక్ మాజీ చైర్మన్ మానం ఆంజనేయులు మాట్లాడుతూ. సురవరం సుధాకర్ రెడ్డితో తనకున్న అనుబంధాన్ని, ఆయనతో కలిసి పనిచేసిన సందర్భాన్ని గుర్తు చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలేపల్లి వెంకటరమణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. శంకర్రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసాల సుబ్బన్న, సిపిఐ జిల్లా సహాయ కార్య దర్శి రాజన దొరబాబు, జి. గురు బాబు, సిపిఐ నేతలు తాకాసి వెంకటేశ్వరరావు, వై ఎన్ భద్రం, శ్రీరామదాసు అబ్బులు, కోరుబిల్లి శంకర్రావు, పలు ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.

## ఆవఖండాన్ని పరిరక్షించాలని కోరుతూ ఎమ్మెల్యేని కలిసిన పరిరక్షణ వేదిక

**అనకాపల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**



అనకాపల్లి ఆవఖండాన్ని పరిరక్షించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ను కలిసి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆవఖండం పరిరక్షణ వేదిక కన్వీనర్లు వై. ఎన్. భద్రం, కనిశెట్టి సురేష్ బాబు, గాడి బాలు, రాజాన దొరబాబు మాట్లా డుతూ అవఖండంలో వి.ఎమ్.ఆర్. డి.ఎ మాస్టర్ ప్లాన్ కు వ్యతిరేకంగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలు, ప్రకృతి విధ్వంసాలను ఆపకపోతే అనకాపల్లికి పెను జల ప్రమాదం ఉందని, గతంలో 1990 నాటి వరద ప్రమాదాల తీవ్రతను మనం మళ్ళీ చూడవలసి వస్తుందని తెలిపారు. మరీ ముఖ్యంగా విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజనల్ డెవలప్మెంట్ అథారిటీ వారి సూచించిన 2041 ప్రణాళిక ప్రకారం అక్కడ ఎటువంటి నిర్మాణాలు జరపకూడదని, జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్.జీ.టీ.) వారు 2013 లో ఇచ్చిన తీర్పు ప్రకారం సహజసిద్ధ నీటి నిలవ కేంద్రాలను పరిరక్షించాల్సి న బాధ్యత మన అందరిపైన ఉందని తెలిపారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడు తూ ఆవఖండంలో జరుగుతున్న విధ్వంసంపై ఒక ఎక్స్పర్ట్ కమిటీ వేసి, అక్కడ జరుగుతున్న విధ్వంసంపై వివరాలు సేకరించి భవిష్యత్తుకు, ప్రకృతికి విఘాతం కలిగించే అక్రమాలను నియంత్రిం చడానికి ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇక్కడ ఆవఖండంలో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ కొరకు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తానని తెలిపారు.

## స్వయంభు విఘ్నేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా లక్ష్మీ గణపతి హోమం

**చోడవరం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**



భాద్రపద బహుళ చవితి సందర్భముగా గురువారం చోడవరం స్వయంభూ శ్రీ కార్యసిద్ధి విఘ్నేశ్వర స్వామి వారి దేవాలయములో శంకష్ట హర చతుర్థి సందర్భముగా లక్ష్మీ గణపతి హోమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకాలు నిర్వహించారు అనంతరం ఆలయ మండపంలో నిర్వహించిన లక్ష్మీ గణపతి హోమంలో అనేక మంది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని హోమాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

## రణభేరి ప్రచార బైక్ జాతా జయప్రదం చేయండి

### :యుటిఎఫ్ పిలుపు

**నక్కపల్లి, ప్రభాతవార్త**




బడి కోసం పోరు దారి అనే నినాదంతో యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీన రాష్ట్ర రాజధానిలో జరిగే భారీ బహిరంగ సభకు ముందుగా ఈనెల 15 నుండి 19 వరకు జరిగే రణభేరి ప్రచార బైక్ జాత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా గౌరవ అధ్యక్షులు పంపనబోయిన వెంకట్రావు, జిల్లా కార్యదర్శి కే. సతీష్, మండల అధ్యక్షులు డిఆర్ కే శాస్త్రి, మండల ప్రధాన కార్యదర్శి జి. రాజుబాబు, సహాధ్యక్షులు డి. శివయ్య, ఆర్థిక కార్యదర్శి ప్రసాద్, సీనియర్ నాయకులు కిషోర్ శ్రీకాంత్, గోవింద్, నానాజీ తో పాటు పలువురు ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోధ నేతర కార్యక్రమాలు రద్దు చేయాలని, ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని, అస్తవ్యస్తంగా పునర్వ్యవస్థీకరించిన పాఠశాలల వ్యవస్థను సరిదిద్దాలని, పేరుకుపోయిన వేలకోట్ల ఆర్థిక బకాయిలను చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలను వెంటనే మంజూరు చేయాలని, 12వ పిఆర్సి ని ప్రకటించాలని, అంతవరకూ 29 శాతం మధ్యంతర భృతిని ఇవ్వాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ రణభేరి ప్రచార బైక్ జాతా నిర్వహిస్తుంది ఈనెల 15వ తేదీన రాష్ట్రంలోని ఐదు ప్రాంతాల్లో ప్రారంభమై ఆయా జిల్లాల గుండా ప్రయాణిస్తూ 19వ తేదీన ముగుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి సానుకూల స్పందన రాకుంటే సెప్టెంబర్ 25వ తేదీన విజయవాడలో రణభేరి బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఉపాధ్యాయ లోకానికి పిలుపునిచ్చారు.

## వర్షాకాల వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు

### : కలెక్టర్ విజయ కృష్ణన్

**అనకాపల్లి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త**



గ్రామీణ ప్రాంతాలు మరియు పట్టణ మున్సిపాలిటీలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా పేద ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. ఈ క్రమంలో అనకాపల్లి జిల్లాలోని 111 హాబిటేషన్లకు గాను మొత్తం 16,000 దోమతెరలను తొయోత్సో రేర్ ఎర్త్స ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సహకారంతో అందజేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ప్రజలు ముఖ్యంగా వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ, వైరల్ ఫీవర్ వంటి సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కంపెనీ సామాజిక సేవా కార్యక్రమం ద్వారా దోమతెరలను అందించడం అభినందనీయమని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లోని మున్సిపాలిటీలకు గాను అనకాపల్లి మున్సిపాలిటీకి 2,000, నర్సీపట్నం మున్సిపాలిటీకి 1,000, యలమంచిలి మున్సిపాలిటీకి 1,000 దోమతెరలను కేటాయించి, వచ్చే రెండు రోజులలో వాటి పంపిణీ ప్రారంభమవుతుందని కలెక్టర్ వివరించారు. గ్రామీణ హాబిటేషన్లకు కూడా తక్షణమే ఈ దోమతెరలు పంపిణీ చేయబడతాయని కలెక్టర్ తెలిపారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు తోడ్పాటు అందిస్తున్న తొయోత్స్ వంటి సంస్థలు ముందుకు రావడం ద్వారా సమాజంలో వ్యాధుల నియంత్రణ మరింత బలోపేతం అవుతుందని జిల్లా కలెక్టర్ అభిప్రాయపడ్డారు.

## గోవాడలో అఖిలపక్ష రైతు సమావేశం

**చోడవరం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**



చోడవరం మండలం గోవాడ సుగర్ ఫ్యాక్టరీ దగ్గర గోవాడ షుగర్ ఫ్యాక్టరీ కి సంబంధించిన చెరకు రైతులు గురువారం సమావేశం అయ్యారు. భవిష్యత్ కార్యాచరణ ఏం చేయాలన్న దానిమీద రైతులు కార్మికులు చర్చించుకున్నారు. ఈ సమావేశంలో రైతులు కార్మికులు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించారు. ముఖ్యంగా రైతులకు పేమెంట్ చెల్లించాలని, వర్కర్స్ జీతాలు, 2025..26 ఫ్యాక్టరీ క్రిషింగ్ పరిస్థితి, సెప్టెంబర్ 30న జరగవలసిన జనరల్ బాడీ మీటింగ్ గురించి ఈ సమావేశంలో చర్చించారు. వీటిపై ప్రభుత్వం మీద ఏ విధంగా ఒత్తిడి తీసుకురావాలి అన్న దాని పై కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు దండుపాటి తాతారావు, ఏడువాకు శ్రీనివాసరావు,తనకల జగన్, కార్మిక నాయకుడు రాము నాయుడు, రైతు సంఘం నాయకులు కర్రి అప్పారావు, కార్మికులు రైతులు పాల్గొన్నారు. నాలుగైదు రోజుల్లో ఒక పెద్ద కార్యక్రమం చేయాలని తీర్మానించారు. రైతులు కార్మికుల కూడా పార్టీలకు అతీతంగా ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడానికి కార్యక్రమాలు చేస్తేనే మన ఫ్యాక్టరీ కి మన రైతులకి మన కార్మికులకి భవిష్యత్తు ఉంటుందనీ సమావేశం నిర్ణయించింది.

## నర్సీపట్నం డిఎఫ్ కార్యాలయంలో అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**నర్సీపట్నం,సెప్టెంబర్ 11,ప్రభాతవార్త**



నర్సీపట్నం అటవీ శాఖ కార్యాలయంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎఫ్ శామ్యూల్ విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అటవీశాఖ ఉద్యోగుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డీఎఫ్ మాట్లాడుతూ అడవులు, పర్యావరణం కాపాడేందుకు విధి నిర్వహణలో ప్రాణాలదిలిన అటవీ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతీ ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేంజర్లు, నర్సీపట్నం సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అవగాహనతో క్యాన్సర్ దూరం...

**అగనంపూడి, ప్రభాతవార్త**




క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ముందుగానే చేసుకుంటే అటువంటి లక్షణాలు ఉన్నవారు ప్రాణాపాయం నుండి బయటపడేందుకు అవకాశం ఉందని నమ్మిదొడ్డి పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భవ్య అన్నారు. పెదగంట్యాడ మండలం ఇస్లాంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులకు క్యాన్సర్ అవగాహనా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో ప్రతీ ఒక్కరికీ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చాలా వరకు నిర్వహించామని, మిగిలిన వాళ్ళు కూడా సహకరించి ఈ పరీక్షలు చేయించుకోవాలన్నారు. పాఠశాల హెచ్ ఎం గేదెల ప్రమీల మాట్లాడుతూ క్యాన్సర్ బాధితుల బాధ చెప్పలేనిదని, విద్యార్థులు మీ తల్లులకు వీటిపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది వెన్నెల ముత్యాలమ్మ, షైనా పర్వీన్, సుశీల, శ్రావణి, కే .పార్వతీ, కె. లక్ష్మీ, ఉపాధ్యాయులు హేమలత, శారద, నాగరత్నం పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**

భగవాన్ సత్యసాయి బాబా వారి శత వర్ష జయంతిని పురస్కరించుకుని సత్యసాయిసేవాసమితి నక్కపల్లి భజన మండల ఆధ్వర్యంలో పెదబోదుగల్లం హైస్కూల్ లో ఎనిమిది నుండి పదవతరగతి విద్యార్థులకు కర్తవ్యమే దైవం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఎనిమిది నుండి డిగ్రీ చదివే విద్యార్థులకు మాత్రమే రాష్ట్ర సత్యసాయి సేవాసమితి వారి ఆదేశాలమేరకు ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు సేవా ప్రతినిధులు నున్న విశ్వేశ్వరరావు, కొత్త సాయిరాం భగవాన్, కక్కిరాల సురేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా మా నవత విలువలతో కూడిన సత్యసాయి విద్యా విధానము యొక్క విశిష్టతను తెలియజేస్తూ ఈ పోటీలను నిర్వహించడంజరుగుతుందన్నారు.ఈ ఏడాది సత్యసాయిబాబా జయంతిని ప్రభుత్వం రాష్ట్రపండుగగా గుర్తించడం అభినందనీయమన్నారు.

Main tab page 8_Main tab page 8.qxd 9/11/2025 10:32 PM Page 1



## వాగు పొంగితే నరకమే... ప్రతీ ఏటా ఇదే సమస్య...

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలంలో గల ఎర్రంపాడు, గింజర్తి గ్రామాలకు చెందిన గిరిజనులు వర్షాకాలం వచ్చిందంటే హడాలిపోతున్నారు. గురువారం వాగు పొంగినట్లు సర్పంచ్ తెలిపారు. వట్టిగడ్డ గ్రామ ఎర్రంపాడు జంక్షన్ 516 ఈ జాతీయ రహదారి నుండి కేవలం ఐదు కిలోమీటర్లు దూరంలో ఈ రెండు గ్రామాలు ఉన్నాయి . గత ప్రభుత్వం లో పంచాయితీ రాజ్ ప్రాజెక్ట్ విభాగం ద్వారా రహదారి మంజూరై పనులు ప్రారంభించక పోవడం జరిగిందని తంటికొండ పంచాయితీ సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మీ తెలిపారు. ఎర్రంపాడు జంక్షన్ నుండి ఎర్రంపాడు గ్రామం మధ్యలో కాలువ ఉంది.. ప్రతీ వర్షాకాలంలో వాగు పొంగితే ఎర్రంపాడు, గింజర్తి గ్రామాలకు చెందిన గిరిజనులు నిత్యావసర వస్తువులు, వైద్యం, విద్య సమస్యలు ఏర్పడుతున్నాయని సర్పంచ్ సుబ్బలక్ష్మీ అన్నారు. వర్షాకాలంలో వాగు పొంగినప్పుడు భాహ్యాప్రపంచంతో సంబందాలు పూర్తిగా తెగిపోతాయి. ఇప్పటికైనా రహదారి, వంతెన నిర్మించి సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, ఐ. టి. డి. ఏ ప్రాజెక్ట్ అధికారిని కోరుతున్నారు.

## అండర్ 19 టేబుల్ టెన్నిస్‌లో సత్తా చాటిన ఏకలవ్య విద్యార్థి హరిప్రసాద్

**గూడెం కొత్తవీధి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**






మండలంలోని ఏకలవ్య పాఠశాల విద్యార్థులు క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. లక్కవరపుపేట పంచాయతీ లక్కవరపుపేట గ్రామానికి చెందిన కంకిపాటి హరిప్రసాద్ అండర్ 19 టేబుల్ టెన్నిస్ లో సత్తాచాటాడు. పాఠశాల ప్రిన్సిపల్ కెవి రామారావు వారి ఉపాధ్యాయ సిబ్బందితోపాటు తల్లిదండ్రులు కంకిపాటి బుజ్జి పడాల్,పాపి దంపతులు కుమారుడు విజయంతో ఆనందం వ్యక్తం చేశారు. గూడెం కొత్తవీధి ఏకలవ్య పాఠశాలలో పదో తరగతి చదువుతూ క్రీడలు పట్లా ఆసక్తితో టేబుల్ టెన్నిస్ పై ఉన్న మక్కువతో ఇష్టపడి నేర్చుకోవడం జరిగిందనీ. స్కూలు యాజమాన్యం ప్రోత్సహంతో గుంటూరులో జరిగిన అండర్19 టేబుల్ టెన్నిస్ పోటీలలో ప్రథమ స్థానం సాధించాడు.ఏకలవ్య పాఠశాలకు,మండలానికి, గ్రామానికి కీర్తి ప్రతిష్టలను తెచ్చిపెట్టిన కంకిపాటి హరి ప్రసాద్ నీ స్కూల్ యాజమాన్యం ప్రశంసలు కురిపించారు.ఏకలవ్య ప్రిన్సిపాల్ ఎం వి రమణ రావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుల పట్లే కాక ఇతర క్రీడ పోటీలలో కూడా ముందుండాలని ,అప్పుడే జీవితంలో అనేక విజయాలు సాధించగలమని అన్నారు. అదేవిధంగా హరిప్రసాద్ ను ఆశీర్వదిస్తూ ఇంకా ఉన్నత స్థానానికి ఎదగాలని మరియు ఇంకెన్నో గొప్ప విజయాలు సాధించాలని అన్నారు.

## అమ్మవారిని దర్శించి కున్న కేంద్ర మినిస్ట్రీ ఆఫ్ పంచాయితీ రాజ్ డైరెక్టర్ రమిత్ మోర్యా

**పాడేరు,సెప్టెంబర్11, ప్రభాతవార్త**



కేంద్ర మినిస్ట్రీ ఆఫ్ పంచాయితీ రాజ్ డైరెక్టర్ రమిత్ మోర్యా పాడేరు శ్రీశ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని గురువారం దర్శించుకున్నారు. డైరెక్టర్ కు ఆలయ కమిటీ సాంప్రదాయాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ కు అమ్మవారి చిత్రపటాన్ని ఆలయ కమిటీ బహుకరించారు.ఈ కార్యక్రమంలో అమ్మవారి ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు,ఆలయ కమిటీ సభ్యులు చల్ల రామకృష్ణ కొణతాల సతీష్, కిల్లు చంద్రమోహన్, బింగినపల్లి హరిబాబు, ఆలయ కమిటీ గుమస్తాలు గూడెపు సూర్య ప్రకాష్ ఏ. సత్యనారాయణ మరియు పంచాయతీ ఉప సర్పంచ్ బురెడ్డి రాము,కొణతాల ప్రశాంత్ పంచాయతీ అధికారులు పాల్గొన్నారు

## శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దుర్గ నవరాత్రుల పోస్టర్, కరపత్రల ఆవిష్కరణ

**పాడేరు,సెప్టెంబర్11, ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాడేరు శ్రీ ఉమా నీలకం ఠేశ్వర స్వామి వారి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో జరుగు దుర్గా నవరాత్రుల ప్రచార పోస్టర్ ఆవిష్కరణ కరపత్రముల ఆవిష్కరణ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ఆలయ గౌరవ చైర్మన్,పాడేరు మాజీ శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి చేతుల మీదుగా ఆవిష్కరణ చేసారు. ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు కొట్టగుల్లి రమాదేవి , ప్రధాన కార్యదర్శి ఉప్పుల వెంకటరత్నం, ఆలయ ప్రధాన అర్చకులు రామన్ పంతులు అధ్యక్షులుకొట్టగుల్లి రామారావు, భాగ్యలక్ష్మీ ప్రధాన కార్యదర్శులు యాదగిరి శ్రీనివాసరావు, కొమ్మో జి వెంకటరమణ. ఉపాధ్యక్షులు కోనే శివ, కీముడు ప్రభాకర్ శివరాత్రి శ్రీనివాస్, బొడ్డు ముకుంద రావు, సిద్ధాంతి కొండల రావు, వాంతిన్న రాజబాబు,పలాస బాలన్న కోశాధికారులుగా దేశిది బాబురావు, పోతురాజు, దాసరి నాగు, పత్తి మూర్తి, ఉత్సవ కార్యనిర్వాహక సభ్యులు : వియ్యపు ఏడుకొండలు, దేగ సత్యనారాయణ,బొద్దపు విజయ్, గుదేటి మధు కుమార్,కొర్ర భరత్ మహిళా ఆధ్యాత్మిక సేవసభ్యులు కొండపల్లి సత్యవతి,జ్యోతి,వేణుమ్మ, రమణమ్మ, పద్మ పాల్గొన్నారు.

## పీసా చట్టం..గిరిజనులకు వరం కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ సంచాలకులు రమిత్ మోర్య

**పాడేరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**




గిరిజన హక్కుల పరిరక్షణ కోసం ఏర్పడిన పీసా చట్టంపై అందరికీ అవగాహన కల్పించాలని కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ సంచాలకులు రమిత్ మోర్య. తెలిపారు. గురువారం పాడేరు ఐటీడీఏ పరిధిలోని గొందూరు , తడిగిరి పంచాయతీలను సందర్శించి, గ్రామస్థులు, పీసా కమిటీ సభ్యులు, మహిళలతో ఏర్పాటు చేసిన సమావేశాలలో మాట్లాడుతూ హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన గిరిజనులకు పీసా ప్రత్యేక చట్టం వరంగా మారిందన్నారు. ఈ చట్టం వారి తలరాతలను మార్చిందని తెలిపారు. గిరిజనుల సంస్కృతిక, సంప్రదాయాలకు అనుగుణంగా, వారి అభివృద్ధికి దోహదపడేలా కేంద్ర ప్రభుత్వం పీసా చట్టాన్ని రూపొదించిందన్నారు. స్థానిక స్వపరిపాలనను బలోపేతం చేయడం, అధికార వికేంద్రీకరణ, వనరులపై నియంత్రణ, సంస్కృతి పరిరక్షణ, మత్తు పదార్థాల నియంత్రణ, భూమి అన్యాక్రాంతం కాకుండా నిరోధించడం వంటివి పీసా చట్టం పరిధిలోకి వస్తాయని తెలిపారు. తడిగిరి గ్రామంలో మత్తుపదార్థాలు, మాదక ద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించి ఆదర్శ గ్రామంగా నిలిచినందుకు గ్రామస్థులను అభినందించారు. గిరిజన ప్రాంతాల్లో అర్థవంతమైన గ్రామ సభలు నిర్వహించి, ప్రజా పాలన సాగించాలని హితవు పలికారు. ఏజెన్సీలో సాగవుతున్న ఆర్గానిక్ ఉత్పత్తులను నిల్వ చేసుకోవడానికి కోల్డ్ స్టోరేజీ సౌకర్యం కల్పించాలని తడిగిరి గ్రామస్థులు కోరారు. డివిజనల్ పంచాయతీ అధికారి పి.యస్.కుమార్ అధ్యక్షతన జరిగిన ఆయా సమావేశాలలో జిల్లా గ్రామ పంచాయతీ అధికారి చంద్రశేఖర్, పాడేరు మరియు హుకుంపేట యం.పి.డి.ఓ లు తేజ రతన్,సన్యాసిరావు, గొందూరు సర్పంచ్ రాంబాబు, తడిగిరి సర్పంచ్ రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

## నష్టపోయిన కాఫీ రైతులకు ప్రభుత్వం అదనపు సహాయం..

**డిప్యూటీ తహశీల్దార్ సత్యనారాయణ - కాఫీ ఉద్యానవన అధికారి కే.అరుణకుమారి**

**గూడెం కొత్త వీధి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**



గూడెం కొత్త వీధి మండలం, రింతాడ పంచా యతీ, దుచ్చెరపాలెం సచివాలయం లో గురువారం బెర్రీ బోరర్ తెగుళ్లపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా చుట్టు పక్క గ్రామ కాఫీ రైతులకు బెర్రీ బోరర్ పై అవగాహన కల్పించి. అనంతరం కాఫీ తోటలు పరిశీలించి బెర్రీ బోరర్ తెగుళ్లపై కాఫీ ఉద్యానవన అధికారి కే అరుణకుమారి వివరించారు. అధిక ఆదాయాన్ని తెచ్చిపెట్టే కాఫీ పంటకు ఈ తెగులు వలన కాఫీ తోటలు కు నష్టం కలుగుతుందని ఈ నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉంటూ కాఫీ తోటలను సంరక్షించుకోవాలని డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ (స్పెషల్ ఆఫీసర్) తెలియజేశారు. కాఫీ పంట ద్వారా నష్టపోయిన రైతులకు కిలోకు రూ.50/ చొప్పున, అధిక మొత్తంలో నష్టపోయే రైతులకు ఆయా పంట భూమిలో పండించేందుకు ఎకరానికి రూ.5000/ చొప్పున అదనపు సహాయం ప్రభుత్వం అందించనుందని రైతులందరూ కూడా బెర్రీ బోరర్ తెగులు వచ్చినట్లయితే వెంటనే సమాచారం అందించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రింతాడ కాఫీ లైజెన్ వర్కర్ అశోక్ కుమార్, సచివాలయం వ్యవసాయ సహాయకులు సింహాచలం, ఉపాధి హామీ సిబ్బంది, వెలుగు సిబ్బంది, మరియు పలు గ్రామాలు కాఫీ రైతులు పాల్గొన్నారు.

## కాళ్ళ వాపుతో ఉన్న కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి..

**- మాజీ ఎమ్మెల్యే ఎన్. ధనలక్ష్మీ..వ్యాధి బారినపడిన కుటుంబాలు..చనిపోయిన మహిళ కుటుంబీకులను పరామర్శ**

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త**



కాళ్ళవాపు జ్వరాలు బారినపడి మూడు నెలలుగా ఇబ్బందులు పడు తున్న కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందించి ప్రభుత్వం ఆదుకోవాలని రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి దనలక్ష్మీ అన్నారు. రాజవొమ్మంగి మండలం లో లాగరాయి, కింద్ర గ్రామాల్లో కాళ్ళ వాపుకు గురైయి జ్వరంతో మంచా నికే పరిమితమైన కుటుంబాలను గురువారం ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులుతో ధనలక్ష్మీ కలిసి వెళ్లి పరామర్శించారు. కింద్ర మాజీ ఉపసర్పంచ్ శివ, దంపతులను పరామర్శించారు. రెండు నెలల శిశువు, తల్లికి కాళ్ళ వాపుతో ఉన్న పరిస్థితిని చూసి చలించిపోయారు. లాగరాయి పిహెచ్‌సికి వెళ్లి ఇప్పటివరకూ ఎన్ని జేసులు నమోదు, రక్తపరీక్షలను అడిగి తెలుసుకొన్నారు.



వింత పురుగు కుట్టి జ్వరంతో మరణించిన కొంతం జగత్ జనని (30) కుటుంబీకులను పరామర్శించారు. రూ. 10 వేలు సహాయాన్ని అందించారు. మరణించిన జనని ఆరేళ్ళ కుమారుడు సూర్య దీకిట్ దగ్గరకు తీసుకొని కన్నీటి పర్యంత మయ్యారు. అనంతరం పాత్రికేయులతో ధనలక్ష్మీ మాట్లాడుతూ కాళ్ళ వాపు వ్యాదులు తగ్గేవరకూ 24 గంటలు ప్రజలకు వైద్యసేవలు అందించడానికి వైద్యులు అందుబాటులో ఉండేలా చూడాలని, దోమతెరలు ఇవ్వాలన్నారు. ఎప్పటికప్పుడు రక్తపరీక్షలు ఇక్కడే చేసేలా చూడాలని జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మీ, మండల కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, ఎంపిపి గోము వెంకటలక్ష్మీ, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, మిరియాల గణలక్ష్మీ, బూసరి సత్యనారాయణ, చీడి శివ, మండల కో అప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, నాయకులు బొడ్డు వెంకటరమణ, కనిగిరి దుర్గాప్రసాద్, జుర్రా జాన్ బాబు, నాగులపల్లి కుశరాజు, ఆద్య రమేష్, మంతెన ముసలయ్య, కలవలపల్లి రాంబాబు, కొనకం వరలక్ష్మి, బండి చిట్టిబాబు, అనిమిరెడ్డి రాము, సూరిబాబు, జీవరత్నం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు నిరసన.. పట్నంలో భారీ ర్యాలీ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఆటో కార్మికులను ఆదుకోవాలని కోరుతూ బుధవారం నక్కపల్లి పట్టణంలోని ఆటో డ్రైవర్లు భారీ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలులో భాగంగా గత ఆగష్టు 15 నుండి రాష్ట్రంలో స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం అమలు చేయడం ప్రారంభించి ఆటో డ్రైవర్లు పొట్ట కొట్టారని నిరసిస్తూ ఈ ర్యాలీ నిర్వహించారు. మహిళలు ఆటోలు ఎక్కకుండా బస్సు లలో ప్రయాణం చేస్తున్నారు, దీని కారణంగా జాతీయ రహదారిపై ఉన్న ఆటో స్టాండ్ లో గల ఆటోలు ప్రయాణికులు ఎక్కక ఆటో కార్మికులు ఆదాయం కోల్పోయి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆటో డ్రైవర్ కు మద్దతుగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు లు మద్దత పలికారు నక్కపల్లిలో శ్రీ వీర వేంకట రాజేశ్వరి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు. అనంతరం నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్దఆందోళన నిర్వహించి తహశీల్దార్ నరసింహామూర్తికి వినతి పత్రం అందజేశారు. అనంతరం నాయకులు ఎదుట ఆటో కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ ఉచిత బస్సు పథకం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ముప్పై లక్షలు మంది ఉపాధి కోల్పోతున్నారని, ఆటో కార్మికులు,ఆటో మొబైల్ రంగంలో పని చేసే వారు, రిపేరు చేసే వారు, సర్వీసింగ్ చేసేవారు ఇలా వారు కుటుంబాలు నడి రోడ్డు పై పడుతున్నారని కన్నీరు పెట్టుకున్నారు. ఉన్నతమైన చదువులు చదువుకొని ఉద్యోగాలు, ఉపాధి లేక లక్షల రూపాయలు అప్పు లు ఆటోలు పై ఆధారపడి జీవిస్తుంటే కూటమి ప్రభుత్వం అత్యంత దారుణంగా ఉపాధిని దెబ్బతీసిందని అన్నారు.ఒక పథకం అమలు చేసే టప్పుడు దాని కారణంగా వేరే వారు ఉపాధి కి నష్టం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని, అలా కాకుండా మెజారిటీ ఓట్లు మహిళలవి ఉన్నాయని,ఉచిత బస్సు పథకం ప్రవేశ పెట్టి ఆటో కార్మికులు ఉపాధి లేకుండా చేసి మహిళలకు,ఆటో కార్మికులకు మధ్య తగాదా సృష్టించే విధంగా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని తెలిపారు.ఆటో కార్మికుల ఉపాధి ని వారి కి జరుగుతున్న నష్టాన్ని ఎవరైనా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే వారికి మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేయడం ఇష్టం లేదని నేరం మోపాలని చూస్తున్నారు. ప్రభుత్వమే ఈ విధమైన చర్యలకు పూనుకోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అని తెలిపారు. ప్రస్తుతం ఫైనాన్స్ బకాయిలు కట్టలేక, ఇంటి అద్దెలు చెల్లించలేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని మమ్మల్ని కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే వాహన మిత్ర పథకం ద్వారా సంవత్సరానికి ముప్పై వేలు ఆటో కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు, పెనాల్టీ లు లేకుండా చేయాలని, ఆటోలు కొనుగోలు చేసుకోవడానికి సబ్సిడీ పై రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వీసం నానాజీ, యూనియన్ అధ్యక్షులు శీరం నూకరాజు, రాజు, దుర్గా రావు, తాత బాబు,క్రిష్ణ, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వయోజన విద్యా సెంటర్ ఏర్పాటు

**నక్కపల్లి ,ప్రభాతవార్త**



నిరక్షరాశులను అక్షరాస్యులు చేసే కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెద్ద దొడ్డిగళ్ళు శివారు సీతంపాలెం గ్రామంలో తేజ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వయోజన విద్యా సెంటర్ ఏర్పాట్లు చేశారు. ఈ సెంటర్ ను సర్పంచ్ భర్త గొర్ల నాగ అప్పలరాజు ,ఎంపీటీసీ భర్త గొర్ల గోవిందు ,ఈగల గూడుపు ల చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. సంస్థ డైరెక్టర్ దూలపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న నిరక్షరాస్యులను అక్షరాస్యులు చేయడమే కాకుండా ప్రభుత్వ పథకాలపై పెద్ద ఎత్తున ప్రచారం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య కార్యకర్త పాల్గొన్నారు.

## రహదారి సమస్య పరిష్కారానికై కదలిరండి

**- ఆదివాసి జేఏసి నేతలు పిలుపు**

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త**



12 తేదీన తలపెట్టిన ఏలేశ్వరం నుండి గొంటువాని పాలెం,జె అన్నవరం వరకూ రహదారి నిర్మాణ సమస్య పరిష్కారం కొరకు ఏజెన్సీ వాసులు కదలి రావాలని ఆదివాసీ జెఏసీ జిల్లా నాయకులు వంతు బాలకృష్ణ గురువారం పిలుపు నిచ్చారు. గురువారం రాజవొమ్మంగిలో జేఏసీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా నాయకులు వజ్రపు అప్పారావు మాట్లాడుతూ రహదారి సమస్య పరిష్కా రం కొరకు రహదారిపై ఈనెల 12న రాస్తారోకో ఆందోళన కార్యక్రమం చేపట్టనున్న నేపథ్యంలో ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో గిరిజన గ్రామ వాసులంతా తరలి రావాలని పిలుపునిచ్చారు. చలో గొంటువాని పాలెం కార్యక్రమానికి జేఏసీ నేతలు గురువారం రాజవొమ్మంగి లో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు.. .ఈ కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ నేతలు వజ్రపు అప్పారావు, గుమ్మడి ప్రసాదు, సింగిరెడ్డి అచ్చారో కుంజం జగన్నాథం, బీరబోయిన రామకృష్ణ పాల్గొన్నారు.

## కాఫీ తోటల్లో డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వ విద్యాలయ శాస్త్రవేత్తలు, విద్యార్థులు సర్వే

**అరకులోయ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**



అరకులోయ, డుంబ్రిగుడ మండలాల్లోని బెర్రి బోరార్ పురుగు సోకిన కాఫీ తోటలను వెంకట రామన్నగూడెం, అంబాజీపేట కు చెందిన డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వ విద్యాలయం కు చెందిన శాస్త్రవేత్తలు , విద్యార్థులు సందర్శించి, బెర్రి బోరార్ తెగులు ఉనికిపై అధ్యయనం చేస్తున్నారు. ఇటీవల అరకులోయ మండలంలో ని చినలభుడు పంచాయతీ పరిధిలోకి వచ్చే పకనకుడి గ్రామంలో బెర్రీ బోరారు పురుగు సోకడం కారణంగా కాఫీ పంట నాశనం కావడంతో ప్రభుత్వం స్పందించి నివారణ చర్యలను చేపట్టింది. దీనిలో భాగంగా వెంకట రామన్న గూడెం డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం కు చెందిన ఐదుగురు శాస్త్రవేత్తలు, 51 మంది విద్యార్థులు అరకులోయ కు చేరుకుని అరకులోయ, డుంబ్రిగుడ మండలాల్లోని కాఫీ తోటలను సందర్శించి బెర్రీ బోరార్ పురుగుపై సర్వే చేస్తున్నారు. అలాగే ఈ పురుగు నియంత్రణకు 100 కేజీల బ్యూ వేరియా బెసియానా జీవ శిలీంద్ర నాశినని ఉద్యాన శాఖకు అందించారు. అదేవిధంగా మరో 400 కేజీల జీవ శిలీంద్ర నాశినని అందివ్వడానికి సన్నాహాలు చేస్తున్నారు. కాగా మండలంలోని గరడగుడ గ్రామంలోని కాఫీ రైతులకు గురువారం శిలీంద్ర నాశిని పిచికారి పై డెమోను శాస్త్రజ్ఞులు ఇప్పించారు. ఇదిలా ఉండగా రెండు మండలాల్లో 15 గ్రామాల్లో శాస్త్రవేత్తలు విద్యార్థులు సర్వే చేపట్టగా, 13 గ్రామాల్లో బెర్రి బోరార్ పురుగు ఉనికి కనిపించలేదని డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు తెలియజేశారు. అయితే డుంబ్రిగుడ మండలం శాంతినగర్ లో ని కాఫీ తోటల్లో బెర్రీ బోర్డర్ పురుగు ఉనికి కనిపించినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఎస్ సూర్యకుమారి, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ డి వి స్వామి, శాస్త్రవేత్తలు, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

## టిడిపి బూత్ యూనిట్ క్లస్టర్ సమావేశం

**చింతూరు, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**




తెలుగుదేశం పార్టీ బూత్ యూనిట్ క్లస్టర్ సమావేశం గురువారం టిడిపి మండల అధ్యక్షుడు ఎం.డి జమాల్ ఖాన్ అధ్యక్షతన నిమ్మలగూడెం గ్రామంలో జరిగింది. టిడిపి కార్యకర్తలు యూనిట్ సభ్యులు రానున్న స్థానిక ఎన్నికల్లో పూర్తి అవగాహనతో పనిచేసే ప్రభుత్వ పథకాలను ప్రజల్లో తీసుకువెళ్లి తెలుగుదేశం ప్రభుత్వ అభివృద్ధి విధి విధానాలను ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ పార్టీ ఎదుగుదలకు తోడ్పడాలని అధ్యక్షుడు జమాల్ ఖాన్ ఈ సందర్భంగా తెలిపారు. మండలంలో ఉన్న మోలిక సమస్యలు ముఖ్యంగా రోడ్లు త్రాగునీరు వంటి వాటిపై ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పార్టీ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. స్థానిక ఎన్నికల్లో అందరూ ఐకమత్యంగా ఉండి విభేదాలకు తావు లేకుండా పార్టీ కోసం ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడాలన్నారు. గిరిజన గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా వ్యవసాయ రైతులకు సేంద్రియ ఎరువులు అందే విధంగా ప్రయత్నం చేయాలన్నారు. పేగా గ్రామంలో రోడ్డు సమస్యలు ఇతర ప్రజా సమస్యలపై అధ్యక్షులకు దరఖాస్తులు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో మాజీ మండల అధ్యక్షులు ఎండి జహంగీర్, ఇ ల్లా చిన్నారెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులు పి. సాల్మన్ రాజు, సొసైటీ అధ్యక్షులు చిట్టిబాబు, ఎంపీటీసీ వేగి చిన్న, క్లస్టర్ ఇంచార్జ్ ఓబులనేని నరసింహారావు, మాజీ సర్పంచ్ కరణం లక్ష్మణ్, సోడే శ్రీను, మంగ వేణి, పి రామారావు, ముత్యాల శ్రీరామ్, చిన్న ముత్తయ్య, అనీగి చంద్రయ్య, బూత్, యూనిట్ క్లస్టర్ సభ్యులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబానికి భరోసా

**- మృతిరాలి కుటుంబానికి 5000 రూ. ఆర్థిక సహాయం**

**అనంతగిరి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**



మండలంలోని తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్తకు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ భరోసా ఎల్లప్పుడు ఉంటుందని అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ మండల నాయకుడు కొత్తూరు పంచాయతీ ఉపసర్పంచ్ గాలి నరేంద్ర అన్నారు. గురువారం మండలంలోని టోకూరు పంచాయతీ పులుగుడ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త గెమ్మెల రాజు కుమార్తె గెమ్మెల అనిత( 25) విశాఖపట్నం కేజీహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం 7:30 అనారోగ్యంతో మృతి చెందింది.. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మండల నాయకుడు, కొత్తూరు ఉప సర్పంచ్ గాలి నరేంద్ర, టీడీపీ నాయకులతో కలసి పులుగుడ గ్రామానికి వెళ్లి, గెమ్మెల రాజు కుటుంబానికి పరామర్శించారు.. అనంతరం గెమ్మల రాజు కుటుంబానికి గాలి నరేంద్ర తన సొంత నిధులు రూ.5 వేలను ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ అధ్యక్షులు అంటిపర్తి.బుజ్జిబాబు, తడబారికి ఆనంద్ దొన్ను చిరంజీవి కృష్ణ సోమన్న పెద్ద దొన్ను కళారాజ్ చంద్రరావు స్థానిక సర్పంచ్ మొసియా భీమన్న గురుమూర్తి లచ్చన్న తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు..

## ఎంవిపి రైతు బజార్‌ను సందర్శించిన సిఈఓ మాధవి లత



విశాఖపట్నం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

నగరంలోని ఎం వి పి కాలని రైతుబజార్‌ను మార్కెటింగ్ శాఖ సిఇఓ మాధవి లత గురువారం సందర్శించి పరిశీలించారు. రైతు బజార్లకు ప్రభుత్వం సప్లై చేస్తున్న కర్నూలు ఉల్లిపాయల స్టాల్స్ వద్దకు వెళ్లి వాటి క్వాలిటీ మరియు ధరలను పరిశీలించారు. రైతు బజార్లోని రైతులతో మాట్లాడి వారి సాధక బాదకాలను అడిగి తెలుసుకున్నారు. రైతు బజార్ కు వచ్చిన వినియోగదారులతో మాట్లాడి రైతు బజార్ లో గల సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇంత వరకు రైతు బజార్లో జరిగిన పనులు పై ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారితో చర్చించి ఇంకనూ తీసుకోవలసిన చర్యలపై తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు బజార్ జాయింట్ డైరెక్టర్ సుధాకర్, డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ కిరణ్, మార్కెట్ కమిటీ సెక్రటరీ రవికుమార్, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ డి.ఈ, ఏ.ఈ, రైతు బజార్ ఎస్టేట్ అధికారి వరహాలు సహాయకులు కనక రాజు, వాచ్ మన్ శంకర్, రైస్ కౌంటర్ మురళి, ఎగ్స్ కౌంటర్ సాగర్, రైతులు, వినియోగదారులు పాల్గొన్నారు.

# వి పుల్ వ్యవస్థ బలోపేతం చేయండి

## జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్



విశాఖపట్నం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ బ్లూమ్‌బర్గ్ మేయర్స్ చాలెంజ్ 2025లో ప్రపంచవ్యాప్తంగా ఎంపికైన 50 ఫైనలిస్ట్ నగరాలలో ఒకటిగా నిలిచిందని, పట్టణ సమస్యలకు వినూత్నమైన పరిష్కారాలు కనుగొనడంలో అంతర్జాతీయ గుర్తింపుగా ఈ గౌరవం లభించిందని, ఈ కార్యక్రమంలో భాగంగా, జివిఎంసి వైజాగ్-ప్రజాముఖి అర్బన్ లివింగ్ ల్యాబ్ (వి పుల్ ) మోడల్‌ను బలోపేతం చేయడానికి జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తన చాంబర్లో నిర్వహించిన జివిఎంసి ఉన్నతస్థాయి అధికారుల సమావేశంలో పేర్కొన్నారు. వీ పుల్ ను సంస్తాగతికరన చేయుటకు నిర్ణయించబడిందని, ఈవీ పుల్ వేదిక ప్రజలు, సంస్థలు, సాంకేతిక నిపుణులు, ఇతర లబ్ది దారులు అందరూ కలిసి కో-క్రియేషన్ పద్ధతిలో పరిష్కారాలు కనుగొనేందుకు ఒక వేదికగా పనిచేస్తుంద న్నారు. ప్రతి పౌరుడు ముందుకు వచ్చి విపుల్ ద్వారా తమ ఆలోచనలు, సూచనలను పంచుకోవాలని, ప్రతి ఆలోచన విలువైనదేనని, సమిష్టి జ్ఞానం, చర్యల ద్వారా అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేసి బలమైన, సురక్షితమైన, స్థితిస్థాపకమైన విశాఖపట్నం నిర్మించవచ్చునని కమిషనర్ తెలిపారు. వీ పుల్ ద్వారా అధికారులు, ప్రజలు, వివిధ లబ్దిదారులు కలిసి పనిచేయుటకు, సమిష్టి నిర్ణయాలు తీసుకొనుటకు తద్వారా గవర్ననెన్సీ ను అభివృద్ధి చేయుటకు ఉపయోగకరంగా వుంటుందని కమిషనరు తెలిపారు. ఈ వీ పుల్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పి4 కార్యక్రమాలను కూడా సమర్ధవంతంగా ముందుకు తీసుకొనివెళ్ళడానికి సులభత రం కావచ్చున్నారు. వార్డు సభలను నిర్వహించుట, వార్డు సచివాలయం వ్యవస్థను వి పుల్ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేసి ప్రజలకు ఉపయోగకరంగా చేయుటకు ప్రణాళికలను చేయాలని పేర్కొన్నారు. విపుల్ ద్వారా ప్రజలు వారి సమస్యలను అధికారులకు తెలియపరచి తగు సూచనలను కూడా ఇవ్వడంతో పాటు వారి సూచనలను ప్రభుత్వం నిపుణులతో చర్చించి అవి అమలకు అనుకూలమైతే వాటిని అమలు పరచవచ్చునన్నారు. ఈ సమావేశంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ, ప్రధాన ఇంజినీరు పివివి సత్యనారాయణరాజు, సిసిపి ఎ.ప్రభాకారరావు, ప్రధాన వైద్యాధికారి డా.ఇ.ఎన్.వి నరేష్ కుమార్, పిడి-యుసిడి పి.ఎమ్.సత్యవేణి, పర్యవేక్షక ఇంజినీర్లు, ఎస్ఆర్‌యు ప్రతినిధులు పాల్గొన్నారు.

## హెచ్ఎంఎస్ఐ, సేఫ్టీ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ సెంటర్‌లో రోడ్ సేఫ్టీపై 5 ఏళ్ల వార్షికోత్సవం




విశాఖపట్నం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

సురక్షితమైన రోడ్ల పట్ల తన నిబద్ధతను పున రుద్ఘాటిస్తూ, హెూండా మోటార్‌సైకిల్ స్కూటర్ ఇండియా నగరంలో తన సేఫ్టీ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ సెంటర్ (ఎస్‌డిఈసి) 5వ వార్షికోత్స వాన్ని జరుపుకుంది. ఈ కార్యక్రమానికి రవాణా అధికారి వి.జయ ప్రకాష్ (ప్రస్తుతం ఇన్‌ఛార్జ్ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌గా పనిచేస్తున్నారు) ఇతర ప్రముఖులు హాజరయ్యారు. 2020లో స్థాపించబడినప్పటి నుండి, విజాగ్ ఎస్డిఇసి ఇప్పటివరకు 1.51 లక్షల మందికి పైగా శిక్షణను అందించింది వీరిలో పాఠశాల విద్యార్థులు, కాలేజ్ విద్యార్థులు, ఉద్యోగ వృత్తిపరులు ఉన్నారు. ఈ శిక్షణలు ఆచరణాత్మక సిద్ధాంతాత్మక సెషన్‌ల ద్వారా ఆసక్తికరంగా నిర్వహిం చబడ్డాయి. 5వ వార్షికోత్సవ వేడుకలో, లెర్నింగ్ లైసెన్స్ అభ్యర్థుల కోసం సేఫ్టీ రైడింగ్ సెషన్‌లు నిర్వహించ బడ్డాయి, వీటి ఉద్దేశ్యం వాస్తవ జీవన రహదారి అవగాహనను పెంపొందించడం. కార్యక్రమం చివరలో కేక్ కటింగ్ సెరిమనీతో పాటు, రోడ్డు భద్రత అనేది సక్రమమైన నిర్ణయాలతోనే ప్రారంభమవుతుంది' అనే సందేశాన్ని మరోసారి గుర్తు చేశారు. సురక్షిత రహదారుల వైపు ప్రయాణాన్ని కొనసాగిస్తూ, విజాగ్ దేశవ్యాప్తంగా జరుగుతున్న పెద్ద ప్రయత్నంలో భాగమైంది, ఎక్కడ రోడ్ సేఫ్టీ సహజసిద్ధమైన సంస్కృతిగా మారేలా కృషి చేస్తోంది.

# శ్రీ వరాహ లక్ష్మి నరసింహ స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే అతిథి గజపతి

విశాఖపట్నం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త



శ్రీ వరాహ లక్ష్మి నరసింహ స్వామివారిని విజయనగరం శాసన సభ్యురాలు అతిథి గజపతి దర్శించుకున్నారు. ఆలయ సహాయ కార్య నిర్వహణాధికారి కె.తిరు మలేశ్వరరావు ఆమెకు స్వాగతం పలికారు. ముందుగా శాసనసభ్యురాలు అతిథిగజపతి ముందుగా కప్ప స్తంభముల మాలింగనముల స్వామివారి దర్శనం చేసుకుని, అనంతరం వేదపండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం అందజేశారు. ఆలయ అధికారులు శ్రీ స్వామివారి ప్రసాదాలను సమర్పించారు.

# నగర పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచండి

## శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు ఉదయం 6 గంటల నుండి విధుల్లో ఉండాలి : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం సెప్టెంబర్ 11, ప్రభాతవార్త




ప్రజా ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని నగర పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ప్రజా ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 3, 4 జోనల్ పరిధిలోని 19, 20, 30 వార్డులలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ ముందుగా 4వ జోన్ పరిధిలో 30వ వార్డులోని జగదాంబ జంక్షన్, లేపాక్షి, పూర్ణ మార్కెట్ తదితర ప్రాంతాలలో పర్యటిస్తూ శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు, పారిశుద్ధ్య కార్మికుల హాజరను ఫోన్ లో పరిశీలిస్తూ, వ్యర్థాలు చాలా చోట్ల కనిపిస్తున్నాయని శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు, పారిశుధ్య సిబ్బంది విధులు పట్ల అలసత్వం వహించరాదని ఆదేశించారు. ప్రజారోగ్యపు అధికారులు, సిబ్బంధి ఉదయం 6 గంటల నుండి విధుల్లో ఉండేలా చర్యలు చేపట్టాలని అన్ని జోన్ల కమిషనర్లను వాకీ టాకీ ద్వారా ఆదేశించారు. వార్డులలో పర్యటిస్తూ పలువురు పారిశుధ్య కార్మికులను వారి విధులను, హాజరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం 3వ జోన్ పరిధిలో ఉషోదయ జంక్షన్ నుండి రామలక్ష్మి అపార్టుమెంట్ వరకు పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ డ్రోన్ పరిశీలన ద్వారా పరిశీలించగా వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ అధికంగా కనిపిస్తున్నాయని సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రామలక్ష్మి అపార్టుమెంట్ వద్ద రోడ్డును ఆక్రమించి కాయగూరల వ్యాపారం నిర్వహిస్తున్న దుకాణదారుని యొక్క కాయగూరల దుకాణాన్ని తొలగించేలా చర్యలు చేపట్టి వారి వ్యాపారానికి ఇబ్బంది లేకుండా ప్రతి జోన్లో వెండింగ్ జోన్లు ఏర్పాటు చేస్తున్నాం కాబట్టి వారికి ఒక దుకాణాన్ని అక్కడ ఏర్పాటు అయ్యేలా చూడాలని కమిషనర్ జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్ ను ఆదేశించారు. పారిశుధ్య కార్మికులు చేసే పనిని ఎప్పటికప్పుడు ఫోటోలు తీసి తమ లాగిన్ లో ఉంచుకోవాలని కమిషనర్ శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులకు ఆదేశించారు. ఉషోదయ జంక్షన్ ఉన్న ఫ్రీ లెఫ్ట్ లలో బడ్డీలు ఆక్రమణలో ఉన్నాయని వెంటనే ఆ బడ్డీలను తొలగించి వారికి వెండింగ్ జోన్ లో అవకాశం కల్పించాలని, అలాగే జంక్షన్ లో వాహనాల రాకపోకలకు ఫ్రీ లెఫ్ట్ లలో 50 మీటర్ల వరకు ఆక్రమణలు లేకుండా చూడాలని నూతనంగా నిర్మిస్తున్న భవనాలదారులు నిర్మాణ సామాగ్రిని రోడ్డును ఆక్రమించి వేస్తున్న వాటిని గమనించి నిర్మాణల లోపల మాత్రమే సామాగ్రి ఉండాలని అసిస్టెంట్ సిటీ ప్లానర్ కు ఆదేశించాలని జోనల్ కమిషనర్ కు సూచించారు. నిత్యం అధికారులు వార్డుల్లో పర్యటిస్తూ పారిశుద్ధ్యం మెరుగుకు కృషి చేయాలని కమిషనరు ఆదేశించారు. ఈ పర్యటనలో ఏ.ఎమ్.ఓ.హెచ్ ఓ.బి.ప్రసాదరావు, శానిటరీ సూపర్ వైజర్ సత్యనారాయణ, శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# యు ముంబా మురిసింది

## 40-39తో పట్నా పైరేట్స్‌పై ఉత్కంఠ విజయం -ప్రొ కబడ్డీ లీగ్ సీజన్ 12



విశాఖపట్నం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

ఆఖరు పది క్షణాల్లో అద్భుతం చేసిన యు ముంబా.. పట్నా పైరేట్స్‌పై ఒక్క పాయింట్ తేడాతో ఉత్కంఠ విజయం సాధించింది. గురువారం విశాఖపట్నంలోని రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన ప్రొ కబడ్డీ లీగ్ (పీకెఎల్) సీజన్ 12 లీగ్ మ్యాచ్‌లో పట్నా పైరేట్స్‌పై 40-39తో యు ముంబా గెలుపొందింది. చివరి పది క్షణాల ఆట వరకు 39-37తో ముందంజలో నిలిచిన పట్నా పైరేట్స్ స్టార్ రెయిడర్ అయాన్ కూతలో నియంత్రణ కోల్పోయి గీత దాటడంతో చేతుల్లోకి వచ్చిన విజయాన్ని జారవిడిచింది. పట్నా పైరేట్స్ తరపున అయాన్ 21 పాయింట్లతో సూపర్ ట్వంటీ షో చేశాడు. యు ముంబా తరపున అమీర్ మొహమ్మద్ 12 పాయింట్లు, మోహన్ సింగ్ 9 పాయింట్లు సాధించారు. పీకెఎల్12లో యు ముంబాకు ఇది ఆరు మ్యాచుల్లో నాల్గో విజయం కాగా.. పట్నా పైరేట్స్ ఐదు మ్యాచుల్లో నాల్గో పరాజయం చవిచూసింది.

### ప్రథమార్ధంలో యు ముంబా ముందంజ

మూడు సార్లు చాంపియన్ పట్నా పైరేట్స్‌తో మ్యాచ్‌లో యు ముంబా తొలి అర్ధభాగంలో పైచేయి సాధించింది. పట్నా పైరేట్స్ రెయిడర్లు రాణించినా..ఆ జట్టు డిఫెండర్లు తొలి 20 ఆటలో తేలిపోయారు. యు ముంబా తరపున ఆమీర్‌మొహమ్మద్, అనిల్ మోమన్ సింగ్ సహా విజయ్ కుమార్ రాణించారు. పట్నా పైరేట్స్ తరపున అయాన్ ఒక్కడే ఒంటరి పోరాటం చేశాడు. కీలక సమయంలో పట్నా పైరేట్స్‌ను ఆలౌట్ చేసిన యు ముంబా.. ప్రథమార్ధంలో ఎనిమిది పాయింట్ల ఆధిక్యం సాధించింది. 23-15తో తొలి 20 నిమిషాల ఆటను మెరుగ్గా ముగించింది.

# సెప్టెంబర్ 27న 5వ జోన్‌లో బహిరంగ వేలం

విశాఖపట్నం సెప్టెంబరు 11 ప్రభాతవార్త



మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 5వ జోన్ పరిధిలోని పలు దుకాణాలు, కళ్యాణ మండపాలు, రోడ్ సైడ్ మార్కెట్లకు సెప్టెంబరు 27 ఉదయం 11 గంటలకు 5వ జోన్ (జ్ఞానాపురం) జోనల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించబడునని జోనల్ కమిషనర్ బి.రాము గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. మహా విశాఖ నగర పాలక సంస్థ, జ్ఞానాపురం, జోన్-5, పరిధిలోని వార్డు నెం.40 నుండి 63 వరకు ఖాళీగా ఉన్న దుకాణాలు, కళ్యాణ మండపములు, రోడ్డు సైడ్ మార్కెట్ల కు ఈనెల 27 ఉదయం 11.00 లకు 5వ జోనల్ కార్యాలయము, జ్ఞానాపురం నందు దిగువ తెలిపిన వివరాలు ప్రకారం బహిరంగ వేలము నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వార్డు నెం.60 గుల్లల పాలెం షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం. 22,23,24,28,46,47,55,57, అశోక్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణం నెంబర్ 1,2,3 మరియు ములగాడ షాపింగ్ కాంప్లెక్సు లో దుకాణము నెం.03 మరియు సుబ్బలక్ష్మి నగర్ షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం.2,9,13 షాప్ లకు, ప్రకాష్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం.05 లకు మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు మరియు వార్డు నెం 51 లోని మాధవ స్వామి కళ్యాణ మండపం నకు మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు, మార్కెట్లలో గుల్లలపాలెం దుకాణము, రోడ్ పక్కన మార్కెట్లకు (హాకర్ మండలం) ఒక సంవత్సరం కాల పరిమితి వరకు వేలం పాట జరుగునని 5వ జోన్ జోనల్ కమిషనర్ తెలిపారు. కావున ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనేటప్పుడు వేలంపాటకు సంబంధించి ధరావత్తు మొత్తం డి.డి రూపంలో తీసుకురావాలని, ఎస్.సి రిజర్వుడు కేటగిరి వారు సంబంధిత కుల ధృవీకరణ పత్రం సమర్పించవలసి ఉంటుందని, వేలం పాటలో పాల్గొనే ప్రతి ఒక్కరు ఆధార్, పాన్ కార్డు కలిగి ఉండాలని, తదుపరి పూర్తి వివరణ కొరకు జోన్-5, జ్ఞానాపురం కార్యాలయము పని దినములలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

# మంత్రి నారా లోకేష్ చొరవతో సురక్షితంగా బయటపడ్డ నేపాల్‌లో చిక్కుకున్న తెలుగు వారు

## ఖాట్మాండూ విమానాశ్రయం నుంచి రాష్ట్రానికి బయలుదేరిన 144 మంది -బీహార్ సరిహద్దు ద్వారా భారత్ లోకి ప్రవేశించిన 22 మంది -సిమికోట్ నుంచి ప్రత్యేక విమానం ద్వారా భారత సరిహద్దులోని నేపాల్ గంజ్ కు చేరుకున్న 12 మంది -నేపాల్‌లో చిక్కుకున్న ప్రతి తెలుగువారిని రక్షించేవరకు కొనసాగనున్న హెల్ప్ లైన్ సెంటర్




విశాఖపట్నం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

నేపాల్ దేశంలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో అక్కడ చిక్కుకున్న రాష్ట్రానికి చెందిన వారిని సురక్షితంగా తీసుకువచ్చేందుకు విద్య,ఐటీ,ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ చూపిన ప్రత్యేక చొరవ ఫలించింది. గత రెండు రోజులుగా ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఢిల్లీలోని ఏపీ భవన్ అధికారులు, కేంద్ర ప్రభుత్వం, నేపాల్ రాయబార కార్యాలయం, రాష్ట్రానికి చెందిన మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించారు. ఖాట్మాండూ, హేటౌడా, పోఖరా, సిమికోట్ తదితర ప్రాంతాల్లో తెలుగువారు తలదాచుకున్నారు. వీరందరినీ ప్రత్యేక విమానాలు, రోడ్డు మార్గం ద్వారా రాష్ట్రానికి తీసుకువస్తున్నారు. మంత్రి లోకేష్ కృషి కారణంగా నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారు సురక్షితంగా బయటపడ్డారు.

### ఖాట్మాండూ విమానాశ్రయం నుంచి రాష్ట్రానికి బయలుదేరిన 144 మంది ఏపీ వాసులు

ఇప్పటికే ఖాట్మాండూ విమానాశ్రయం నుంచి ఏపీ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రత్యేక విమానంలో 144 మంది బయలుదేరారు. వీరిలో 104 మంది విశాఖ విమానాశ్రయానికి చేరుకోనుండగా.. మరో 40 మంది తిరుపతి విమానాశ్రయానికి చేరుకుంటారు. విశాఖ, తిరుపతి విమానాశ్రయాల్లో తెలుగువారికి స్వాగతం పలకాలని మంత్రి లోకేష్ కూటమి ఎమ్మెల్యేలకు ఆదేశాలు జారీ చేశారు. ఆయా విమానాశ్రయాల నుంచి వారిని స్వస్థలాలకు చేర్చేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. మరోవైపు నేపాల్ లోని హేటౌడా నుంచి బస్సులో బయలుదేరిన 22 మంది తెలుగువారు బీహార్ సరిహద్దు ద్వారా భారతదేశంలోకి ప్రవేశించారు. అటు నేపాల్ సిమికోట్ నుంచి ప్రత్యేక విమానం ద్వారా 12 మందిని భారత సరిహద్దులోని నేపాల్ గంజ్ కు తరలించారు. అక్కడి నుంచి వీరిని వాహనాల ద్వారా లక్నోకు తరలించారు. లక్నో నుంచి ప్రత్యేక విమానంలో వీరు రాష్ట్రానికి చేరుకోనున్నారు. నేపాల్ లో చిక్కుకున్న ప్రతి తెలుగువ్యక్తిని సురక్షితంగా స్వస్థలాలకు చేర్చే బాధ్యత తీసుకున్న మంత్రి లోకేష్ కు ఈ సందర్భంగా ఏపీ వాసులు ధన్యవాదాలు తెలిపారు.

### చివరి తెలుగు వ్యక్తిని రాష్ట్రానికి తీసుకువచ్చే వరకు కొనసాగనున్న హెల్ప్ లైన్ సెంటర్

నేపాల్ లో చిక్కుకున్న చివరి తెలుగు వ్యక్తిని రాష్ట్రానికి సురక్షితంగా తీసుకువచ్చేంత వరకు ఏపీ భవన్, ఆర్టీజీఎస్ కేంద్రంలో ఏర్పాటుచేసిన హెల్ప్ లైన్ సెంటర్ కొనసాగనుంది. వారిని తీసుకువచ్చే బాధ్యత కూడా కూటమి ప్రభుత్వం తీసుకోనుంది. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగింది.



## సమగ్ర శిక్ష ఉద్యోగుల జీతాలు.. సకాలంలో ఇవ్వాలి

నెల్లిమర్ల, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

సమగ్ర శిక్ష - విద్యాశాఖలో పని చేస్తున్న ఉద్యోగులకు జీతాల చెల్లింపులు సకాలంలో చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జేఏసీ రాష్ట్ర కమిటి సభ్యులు ఆరికతోట రామకృష్ణ, లెంక సంతోష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు నెల్లిమర్ల ఎంఎల్ఏ లోకం నాగ మాధవిని కలిసి వినతి పత్రం అందచేశారు. వారు మాట్లాడుతూ మండల విద్యాశాఖ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, భవిత సెంటర్, కెజి బివిలలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 25 వేలమంది ఉద్యోగులు పని చేస్తున్నారని తెలిపారు. జీతాలు పడితేనే కానీ రోజు గడవని పరిస్థితిలో చిరుద్యోగులు ఉన్నారని ఆయన తెలిపారు. గతంలో ప్రతి ఏడాది ఒకే బడ్జెట్ కేటాయించడం వలన సమగ్ర శిక్ష ఉద్యోగులకు ప్రతి నెలా జీతాలు సక్రమంగా చెల్లింపు జరిగేవని తెలిపారు. ఈ మేరకు సమస్యల పరిష్కారం కోరుతూ నెల్లిమర్ల నియోజకవర్గ శాసనసభ్యురాలు లోకం మాధవికి వినతిపత్రం అందజేసినట్లు రామకృష్ణ, సంతోష్ తెలిపారు.

## సాగదీతలో ఆర్‌ఓబి పనులు.. ప్రజల అవస్థలకు స్వస్తి పలికేదెన్నడు.. దృష్టి సారించని పాలకులు..

చీపురుపల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



చీపురుపల్లి వాసులకు శాపమో ..లేదా పాపమో.. తెలియదు గాని గత నాలు గేళ్లుగా చీపురుపల్లి మీదుగా ప్రయాణం చేయాలంటే నరకాన్ని చూస్తున్నామంటూ పలువురు భయభ్రాంతులకు గురవుతున్నారు. పాలకుల నిర్లక్ష్యమో.. అధికారుల అలసత్వమమో.. చీపురుపల్లి పట్టణ పరిధిలోని నాలుగు సంవత్సరాలుగా నిర్మాణం జరుగుతున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు నత్త నడకగా కొనసాగుతున్నడంతో ఆర్‌ఓబి అవస్థలకు స్వస్తి పలికేది ఎన్నడు అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాకముందు నుండి జరుగు తున్న రైల్వే వంతెన పనులు నేటికీ పూర్తి కాకపోవడంతో విజయనగరం పాలకొండ ప్రధాన రహదారిలో నిత్యం ప్రయాణాలు సాగించే ప్రయాణికులు అవస్థలు గురవుతున్నారు. చీపురుపల్లి శాసనసభ్యునిగా గెలు పొందిన కిమిడి కళా వెంకట్రావు సైతం నిత్యం ఇదే రహదారిలో తిరుగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బం దులను ప్రత్యక్షంగా గమనిస్తున్నప్పటికీ రైల్వే వంతెన పనులు వేగవంతం కాకపోవడం విచారకరం. ఇప్పటికైనా పాల కులు దృష్టి సారించి త్వరితగతన ఈ ఏడాది చివరినాటికి పనులు పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు.

## నానో యూరియా వాడి పంట దిగుబడి పెంచండి ఎవో



రామభద్రపురం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

రామభద్రపురం మండలం రామభద్రపురం గ్రామం, సోంపురంలో రైతులకు యూరియా, నానో యురియా వాడకంపై అవగాహన కార్య క్రమం నిర్వహిం చారు. నానో నానో యూరియా వాడడం వలన మొక్కలు నేరుగా పీల్చుకొని అధిక దిగుబడి రావడానికి అవ కాశం ఉంది. గుళికల రూపంలో యూరియా వాడడం వలన బ్రదర్ ఎక్కువగా అవుతుంది కావున ఎకరానికి అర లీటర్లను వేరే పిచికారి చేయవలెను. సోంపురం సర్పంచ్, బొబ్బిలి సహాయ వ్యవసాయ సంచారకులు ఎం.మధుసూదన్‌రావు మండల వ్యవసాయ అధికారి, రైతు సేవా కేంద్ర సిబ్బంది జి.వరలక్ష్మి, బి.దినేష్ పాల్గొన్నారు.

వార్త ప్రభావం



## వార్తా కథనానికి స్పందించిన అధికారులు

దత్తిరాజేరు సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

గ్రామ సచివాలయం పక్కనే మద్యం సీసాలు అన్న వార్తా శీర్షికలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు సచివాలయం పక్కన ఉ న్న ఖాళీ స్థలంలో మద్యం సీసాలు.చెత్త లేకుండా పరిశుభ్రం చేశారని కాలువలో పూడికతీత పనులను చేపట్టి దోమల మందు స్ప్రే చేస్తామన్నారు.

## నేపాల్ బాధితుల పట్ల లోకేష్ ఆపద్భాంధవుడుగా నిలిచారు : ఎమ్మెల్యే కళ కితాబు

చీపురుపల్లి సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌కి చెందిన పలువురు నేపాల్‌లో చిక్కుకొనడంతో వారిని రక్షించి తీసుకురావడానికి ఆపద్బాంధవుడులా మంత్రి నారా లోకేష్ కృషి చేశారని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు కితాబు ఇచ్చారు. గురువారం నాడు ఆయన విడుదల చేస్తూ నేపాల్‌లో తెలుగు బాధితులకు ధైర్యాన్ని నింపిన మంత్రి లోకేష్ బాబు కృషి అభినందనీయం అన్నారు. నేపాల్ అల్లర్లలో చిక్కుకు పోయి ప్రాణాలు కాపాడమని ఆర్తనాదాలు చేస్తున్న తెలుగు బాధితులను నేనున్నానని ధైర్యం చెప్పిన చంద్రబాబు తనయుడు లోకేష్ బాబు బాధితుల పట్ల అండగా నిలిచారన్నారు. మంత్రి నారా లోకేష్ చేసిన ఈ కృషి చరిత్రలో నిలుస్తుందని పేర్కొన్నారు.



## మల్లీ కే ఎరువుతో ప్రయోజనాలు : ఏవో "కిరణ్ కుమార్"

గజపతినగరం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

మల్లీకే ఎరువు వాడకం వల్ల రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని గ్రామంలో "మల్లీ కే" (13-0-45) ఎరువు చిరుపొట్ట దశలో ఉన్న వరి చేనులో డ్రోన్ ద్వారా పిచికారీ చేయించారు. ఆయన మాట్లాడుతూ సాధారణంగా రైతులు చిరుపొట్ట దశలో యూరియా 25కెజి, పోటాష్ 25 కెజి వరకు రైతులు వాడుతారని, దాని స్థానంలో "మల్లీ కే "ఎరువు వాడడం ఎంతో ఉపయోగకరమన్నారు. తక్కువ సొమ్ముతో 1 ఎకరా వరి పొలం 7-8 నిమిషాల్లో డ్రోన్ ద్వారా పిచికారీ చేయవచ్చన్నారు. స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకులు నిర్మల జ్యోతి, రైతులు పాల్గొన్నారు.

## వేపాడ సబ్ స్టేషన్‌కు ఏఇని నియమించండి..

వేపాడ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



వేపాడ విద్యుత్తు సబ్ స్టేషన్‌కు ఏఇ లేకపోవడంతో సమస్యలు పరిష్కారం కావడం లేదని విద్యుత్ వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ స్టబ్ స్టేషన్లో పనిచేసిన ఏఇ సూరిబాబును కొత్తవలసకు బదిలీ చేసి నెల రోజులు కావస్తున్న వేపాడలో ఎఇని నియమించక పోవడంతో తామంతా అనేక అవస్థలు పడుతున్నామని వాపోయారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో విద్యుత్ సరఫరాకు తరచుగా అంతరాయం కలుగుతుందని దీనిపై ఎవరికి మొరపెట్టుకోవాలి అన్న కార్యాలయంలో అధికారులు లేకుండా పోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే ఏఇ, సబ్ ఇంజనీర్ పోస్టులను భర్తీ చేయాలని విద్యుత్ వినియోగదారులంతా కోరుతున్నారు.



## ఆయిల్ ఫామ్ సాగుతో లాభాలు

గజపతినగరం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు లాభాలు చేకూరుతాయని జిల్లా ఉద్యానవనశాఖ అధికారి చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండలంలోని లోగీశ రైతు సేవా కేంద్రంలో రైతులకు ఉద్యానవన పంటలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆయిల్ ఫామ్ పంట ప్రాముఖ్యత ను వివరిస్తూ, ఈ పంట సాగు వల్ల కలిగే ప్రయోజనాలు తెలిపారు. ఈ పంట సాగు వల్ల వచ్చే రాయితీ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి దీప్తి, రోజా, రామకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## పశువులలో ఖనిజ లవణ లోపాలు నివారించాలి..

వేపాడ, సెప్టెంబరు 11, ప్రభాతవార్త



పశువులలో ఖనిజలవణ లోపాలను రైతులు నివారించు కున్నప్పుడే పాడి పశుసంపద లాభదాయకంగా ఉంటుందని మండల పశువైద్యాధికారిణి డా.కోరాడ గాయత్రి సూచించారు. గురువారం మండలంలోని నల్లబిల్లి గ్రామపంచాయతీ శివారు చిన నల్లబిల్లి గ్రామంలో పశు ఆరోగ్య, గర్భ కోశ వ్యాధుల చికిత్సా శిబిరం నిర్వహించారు. ఏహెచ్ఎలు పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సారా కేసులు ఎక్కువగా నమోదైన వారిపై పిడి యాక్ట్ : అసిస్టెంట్ కమిషనర్ రామచంద్రావు



కురుపాం సెప్టెంబర్12 ప్రభాతవార్త

సారా కేసులు ఎక్కువగా నమోదైన వారిపై పిడి యాక్టివ్ నమోదు చేయాలని ప్రొహిబిషన్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ పైడి రామ చంద్రావు అన్నారు. గురువారం కురుపాం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ ను అకస్మాత్తుగా పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కురుపాం ఎక్సైజ్ సర్కిల్‌ను ఆకస్మిక తనిఖీలో భాగంగా సందర్శించి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.శ్రీనివాస్ రావు సిబ్బందితో సమావేశం నిర్వహించి పెండింగ్ కేసులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ఎక్సైజ్ ఎస్.ఐ.జె రాజ శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## అదుపు తప్పి బోల్తా పడిన లారీ తప్పిన పెను ప్రమాదం


లక్కవరపుకోట, సెప్టెంబర్12 ప్రభాతవార్త

మండలం లోని విశాఖపట్నం అరకు ప్రధాన రహదారి పై రంగరాయపురం గ్రామ సమిపం లో లారీ అదుపు తప్పి బోల్తా పడిన సంఘటన గురువారం సాయంత్రం జరిగింది లారీ బ్రేక్లు ఫెయిల్ అయిన కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు లారీ డ్రైవర్ తెలిపాడు ఈ ప్రమాదం కారణంగా ఆ సమయంలో రోడ్డు పై దగ్గరలో మనుషులు గాని వాహనాల రాక పోకలు లేక పోవడం వలన ఎటువంటి ప్రాణనష్టం ఆస్థి నష్టం జరుగలేదు అయితే లారీ ముందు భాగం దగ్గర లోని మధుమును గుద్దడం వలన నుజ్జు నుజ్జు అయ్యింది.

## సచివాలయాల ఆకస్మిక సందర్శన

మక్కువ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

మండలంలోని సీబిల్లి పెద్దవలస, సంబర గ్రామ సచివాలయాలను ఎంపీడీవో అర్జునరావు గురువారం ఆకస్మికంగా సందర్శించారు. కౌసల్యం సర్వే, ఈటీపీఎస్ డాక్యుమెంట్ అప్లోడింగ్ పై సమీక్ష చేసి త్వరతగతిని పూర్తి చేయవలసినదిగా సిబ్బందికి ఆదేశించారు. అనంతరం నంద పంచాయితీ ఎన్ బొడ్డవలస, ఎన్ కే గైసిల, నంద గ్రామాలలో ఆది కర్మయోగి కార్యక్రమంలో పాల్గొని గ్రామస్తులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండల పంచాయతీరాజ్ ఏఈ బి రజిత్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజశ్రీ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.





## విజయనగరం కొత్త కలెక్టర్‌గా రామసుందర రెడ్డి

విజయనగరం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి

ఉమ్మడి విజయనగరం జిల్లా కలెక్టర్లు బదిలీ అయ్యారు. విజయనగరం కొత్త కలెక్టర్‌గా రామ సుందర రెడ్డి, మన్యం కొత్త కలెక్టర్‌గా ప్రభాకర రెడ్డి నియమితులయ్యారు.



## సైకిల్స్ పంపిణీ, ఉపకార వేతనం పంపిణీకి సిద్ధం

బాడంగి, సెప్టెంబర్12 ప్రభాతవార్త

శుక్రవారం స్థానిక బాడంగి జడ్పీ పాఠశాలలో శ్రీకాకుళం, పార్వతీ పురం మన్యం, విజయనగరం జిల్లాలో వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుండి 10 వరకు చదువుతున్న అమ్మా నాన్న లేని 100 మంది బాలికలకు వికె ఫ్యామిలీ ఫౌండేషన్ సౌజన్యంతో క్రెజీబీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన వివేక్ వేద సమకూర్చిన నిధులతో నెలకు1000 చొప్పున 100 మంది అనాధ బాలికలకు డిగ్రీ పూర్తి అయ్యేవరకు వరకు ఉపకారవేతనం, 100 మంది అనాధ బాలికలకు కెనరా బ్యాంకు సమకూర్చిన సైకిల్స్‌ను ఏపి రావ్ డిజిఎం విజయవాడ సర్కిల్, కె.వినోద్ ఆర్ఓ కెనరా బ్యాంక్ విజయనగరం, జిల్లా విద్యాశాఖ అధికారి మాణిక్యం నాయుడు, సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రొజెక్ట్ కోఆర్డినేటర్ డా.ఏ రామారావు చేతుల మీదుగా అందజేయనున్నామని విద్యార్థుల ఎంపిక మెరిట్ ప్రకారం చేయడం జరిగిందని ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు తెలిపారు.

## 50 సంవత్సరాలకే పింఛన్ ఇవ్వాలి

గజపతినగరం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



విశ్వబ్రాహ్మణులకు 50 సంవత్సరాలకే పింఛన్ సదుపాయం కల్పించాలని జిల్లా కార్పెంటర్స్ కార్యవర్గం డిమాండ్ చేసింది. శుక్రవారం స్థానిక విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్‌లో జిల్లా కార్పెంటర్స్ కార్యవర్గ సమావేశం అధ్యక్షులు అండ్లూరి గణేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఏకగ్రీవంగా పలు తీర్మానాలు చేశారు. కార్పెంటర్లకు వర్క్ షెడ్లు నిర్మించి ప్రభుత్వం అందజేయాలని, 50 సంవత్సరాలకే పెన్షన్ ఇవ్వాలని, కమ్యూనిటీ హాల్ కొరకు స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గణేష్ తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా కోశాధికారి, గౌరవ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కూడా పాల్గొన్నారు.



## డ్వాక్రా మహిళా సంఘాలను బలోపేతం చేయాలి

దత్తిరాజేరు సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

గ్రూపులో ఉన్న మహిళలకు బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించాలని వెలుగు ఏపిఎం రమణ అన్నారు. వెలుగు సమాఖ్య భవనంలో విబి కే ఎమ్మెస్ కేలు సిసిలతో మండల కార్యవర్గ సమావేశాన్ని గురువారం నిర్వ హించారు. ఆయన సమావేశంలో మాట్లాడుతూ మహిళలకు ఉపాధి కొరకు గ్రూపు రుణాలు కాకుండా ఇండివిజ్వల్ రుణాలు ఇప్పించాలన్నారు గ్రామాల్లో ఉన్న అన్ని గ్రూపు సభ్యులతో ప్రతి నెల బ్యాంకులకు పొదుపు లోను డబ్బులు కట్టించాలని శ్రీనిధి లోను డబ్బులు ప్రతినెల 5వ తేదీ లోపు బ్యాంకులో కట్టించాలన్నారు బుక్ కీపర్ల ఎన్ని గ్రూపులు ఎంతమంది సభ్యులు ఎంతమంది రుణాలు వాడుకొన్నారు శ్రీనిధి డబ్బులు ఎన్ని గ్రూపులు వాడు కొన్నారు అన్ని పక్కగా రికార్డులు రాసుకోవాలని వీ.బి.కెలకు తెలిపారు. నాలుగు మండలాలు ఏపిఎంలు సీసీలు పాల్గొన్నారు

## ఎరువులు సరఫరాపై వాస్తవాలు ప్రజలకు స్పష్టంగా తెలియాలి : ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి

కురుపాం, సెప్టెంబర్11ప్రభాతవార్త



ప్రతి కార్యక్రమాన్ని రాజకీయ చేస్తూ, రైతుల పేరుతో నాటకాలు ఆడటమే వైసీపీ పద్ధతి అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ ఫేక్ ప్రచారాలు కుట్రలతో మోసం చేసే ప్రయత్నం చేస్తూ, గత ఐదేళ్ల రైతుల కష్టాలను పట్టించుకోని జగన్ ఇప్పుడు రైతుల పేరుతో రాజకీయం చేయటం ఇది డ్రామా తప్ప మరొకటి కాదుని ఆమె అన్నారు. ఎరువుల లభ్యత, సరఫరాలు వైసీపీ ప్రభుత్వంలో కన్న చాల ఎక్కువగా వచ్చాయని ఆమె అన్నారు. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ కోసం మొత్తం 6.91 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయింపు జరిగిందిని, ఇప్పటివరకు రైతులు 6.11 లక్షల మెట్రిక్ టన్నులు వినియోగించారు అన్నారు. గత ఏడాది సెప్టెంబర్ 10 వరకు 5.6 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేయగా, ఈ ఏడాది అదనంగా 1.04 లక్షల మెట్రిక్ టన్నులు ఎక్కువగా రైతులు కొనుగోలు చేశారున్నారు.

## డిల్లీలో ఎస్సీ కమిషన్‌ను కలిసిన నిర్వాసితులు

### జిందాల్ సంస్థ నమ్మక ద్రోహం చేసింది.. మేము భూములు కోల్పోయాం..మాకు న్యాయం చేయాలి

శృంగవరపుకోట,సెప్టెంబర్11,ప్రభాతవార్త



జిందాల్ సంస్థ మాకు నమ్మక ద్రోహం చేసిందని మేము భూములు కోల్పోయామని మేము ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మాకు న్యాయం చేయాలని కోరుతూ గురువారం ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ఆధ్వర్యంలో డిల్లీలోని జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వనను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం జిందాల్ సంస్థ పరిశ్రమను ఏర్పాటు చేస్తామని నమ్మించి రైతుల నుంచి భూములు లాక్కుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందని గతంలో రైతులకు ఇచ్చిన హామీలను ఏఒక్కటి నెరవేర్చ లేదని జిందాల్ యాజమాన్యం చేసిన దగా, కుట్ర, మోసాలను కమిషన్ చైర్మన్‌కు ఎమ్మెల్సీ వివరించారు. డిల్లీలో నిర్వాసితులు గాంధీ సమాధికి కూడా వినతిపత్రం సమర్పించారు. బొడ్డవర, కిల్తంపాలెం, ముషిడిపల్లి ప్రాంతాలకు చెందిన భూనిర్వాసితులు పాల్గొన్నారు.

## సంకల్పం ఉంటే ఏదైనా సాధిస్తాం : ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి

శృంగవరపుకోట, సెప్టెంబర్11, ప్రభాతవార్త

సంకల్పం ఉంటే ఏదైనా సాదించగలమని ఎస్.కోట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పివి.కృష్ణమూర్తి తెలిపారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీడీపీఓ అచ్యుత అధ్యక్షతన సంకల్ప్ యాత్ర పేరుతో విద్యార్థులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ పాల్గొని మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి తమ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను ఇప్పటి నుంచే రూపొందించుకోవాలని ఆయన సూచించారు. సీడీపీఓ అచ్యుత మాట్లాడుతూ బాల్య వివాహాలు వలన జరిగే దుష్ఫలితాలు,కష్టాలు గురించి వివరించారు. ఐసీపీఎస్ లీగల్ ఎడ్వైజర్ జయలక్ష్మి,ఏఎస్ఐ గోవింద్, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు దేవి, నాగరత్నం,లక్ష్మీ,అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కళా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి : ప్రభుత్వ డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణారావు



నెల్లిమర్ల, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

విద్యార్థులు సృజనాత్మకతను, కళా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఇక్కడి వేణుగోపాలపురం ప్రభుత్వ డైట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే రామకృష్ణారావు అన్నారు. ఆ కళాశాలలో రెండు రోజులు పాటు జరగనున్న కళా ఉత్సవ్ 2025 సాంస్కృతిక పోటీలను కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణారావు గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మన భారతీయ కళలు, నైపుణ్యాలు, సృజనాత్మకతను పెంపొందించడం ద్వారా మన ప్రాంతీయకళలను ప్రోత్సహించడం కళా ఉత్సవ్ నిర్వహణ ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం ను ఏవిధంగా కొనసాగిస్తున్నామో దీని ద్వారా అందరూ గుర్తించాలని అన్నారు. ప్రముఖ వ్యాఖ్యాత వెలమల శ్రీనివాసరావు మాట్లాడుతూ మనం విద్యాంశాలతో పాటు కళలను కాపాడుకుంటూ ముందడుగు వేయాలన్నారు. 2047లో వికసిత్ భారత్ ఉద్దేశం సాకారం కావాలని అన్నారు.అధ్యాపకులు సూరిబాబు, శ్రీనివాసరావు, రమేష్, మురళి, అప్పారావు, లక్ష్మణరావు, సూర్యకళ,సోమయాజులు, గోపాలకృష్ణ, శర్మ, శశిభూషణరావు రావు పాల్గొన్నారు.

## గ్రీన్‌ఫీల్డ్ హైవే రహదారి నిర్మాణతో మాతుమూరు రైతులకు ఇబ్బందులు.

పాచిపెంట, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



గ్రీన్ ఫీల్డ్ రహదారి నిర్మాణం వలన మాతూమూరు గ్రామం సమీపంలో ఉన్న పంట పొలాలో పండించిన పంటలకు ఇంటికి తీసుకురావడానికి రహదారి అడ్డంకిగా ఉన్నందున హైవే అధికారులు ప్రత్యామ్నాయ త్రోవ ఇవ్వనందువలన ఇబ్బంది పడుతున్నారని సిపిఎం నాయకులు కోరాడ ఈశ్వరరావు తెలిపారు. రైతులకు ఇబ్బంది లేకుండా రైతులకు సహకరించాలని గ్రీన్‌ఫీల్డ్ హైవే అధికారులతో జిల్లా కలెక్టర్ స్పందించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. అధికారులు వెంటనే స్పందించి హైవే రోడ్డు కుండా ఉన్నటువంటి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. నేను వెంట రైతులు నాయకులు పాల్గొన్నారు.

## తిరుమల్ సాయిలో మరో విద్యార్థి నవోదయకి ఎంపిక



కురుపాం సెప్టెంబర్11 ప్రభాతవార్త

ఉమ్మడి జిల్లా కోటలో తిరుమల సాయి హై స్కూల్ కు జవహర్ నవోదయ కు మరో విద్యార్థి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ప్రతివాడ శంకర్రావు తెలిపారు. 2024 25 విద్యా సంవత్సర%శీ% నకు ఈ పాఠశాల నుండి 16 మంది ఎంపిక కాగా ఉత్తరాంధ్రలోని అగ్రస్థానం గా నిలిచింది. కాండ్రేగుల రాకేష్ ఈ పాఠశాలలో ఏడో తరగతిలో ఉమ్మడి జిల్లా మెరిట్ జాబితాలో ఎంపికయ్యారు. దీంతో పాఠశాల కరెస్పాండెంట్ రౌతు సరళ, సిబ్బంది, పాఠశాల యజమాన్యము అభినందనలు తెలియజేశారు.

## రేపు మెగా లోక్ అదాలత్....

గజపతినగరం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

ఈనెల 13వ తేదీ శనివారం స్థానిక కోర్టు ఆవరణములో మెగా లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు స్థానిక ఫస్ట్ క్లాస్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ ఏ.విజయ్ రాజ్ కుమార్ గురువారం తెలిపారు. కక్షిదారులు ఈ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్న చిన్న తగాదాలతో కోర్టులను ఆశ్రయించిన వారు ఈ అదాలత్ ద్వారా రాజీ కావచ్చని పేర్కొన్నారు.



## కురుపాంలో ఏపిటిఎఫ్ నిరసన

కురుపాం, సెప్టెంబర్11ప్రభాతవార్త

కురుపాం మండలంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసారు.గురువారం ఉపాధ్యాయుల దీర్ఘ కాలిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపిటిఎఫ్ వారం రోజుల నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ మేరకు కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసారు. ఎపిటీఫ్ అధ్యక్ష కార్యదర్శులు జగదీశ్వర రావు, ఉపేంద్ర ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ప్రధానోపాధ్యాయులు తోట శంకర్ రావు, భమిడి పాటి మూర్తి పాల్గొన్నారు.

## నోటరీ అడ్వకేటుగా బీవీఎస్ రామారావు

శృంగవరపుకోట, సెప్టెంబర్11ప్రభాతవార్త

ఎస్.కోట మండలం, తిమిడి గ్రామానికి చెందిన న్యాయవాది బీవీఎస్ రామారావుకి నోటరీ మంజూరు చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా ఆయన గురువారం మాట్లాడుతూ తనను సంప్రదించిన వారికి ఇక మీదట అవసరమైన నోటరీ అఫిడవిట్లు, ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. కాగా న్యాయవాది రామారావుకి నోటరీ మంజూరు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ కావడం పట్ల ఎస్.కోట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.సూరిదేముడు, ఉపాధ్యక్షుడు బొడ్డు వెంకటరావు, సంయుక్త కార్యదర్శి బొడబల్ల రామకృష్ణ, ట్రెజరర్ బి.త్రిమూర్తులు, మీడియా సెక్రటరీ డబ్ల్యు.ఎన్.శర్మ, లైబ్రరీ సెక్రటరీ ఆర్.సత్యనారాయణ, పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## ఏ పి టి ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన వారం ప్రారంభం

నెల్లిమర్ల, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపిటిఎఫ్) తలపెట్టిన నిరసన వారం లో భాగంగా తొలిరోజు గురువారం పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులు విధులకు నల్లబ్యాడ్జీలతో హాజరై నిరసన తెలిపారు. ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమలరెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సిపిఎస్ రద్దు చేయాలని, మెమో 57ను తక్షణం అమలు చేయాలని, 12వ పిఆర్సి కమిషన్ నియమించి ఐఆర్ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుని ధనలక్ష్మి పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు గరివిడి విద్యార్థులు



గరివిడి సెప్టెంబర్,11 ప్రభాత వార్త

రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు గరివిడి ఉన్నతపాఠశాలకు చెందిన 11 మంది విద్యార్థులు ఎంపికయ్యారు.జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.మాల్ కంబో (పోల్ పై విన్యాసాలు) క్రీడలో విద్యార్థులు ప్రతిభ కనబరిచి,జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో జరిగే ఆటల పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం.నిర్మల తెలిపారు. రాష్ట్ర స్థాయి ఆటల్లో విద్యార్థులు పతకాలు సాధించాలని పాఠశాల హెచ్ ఎం నిర్మలతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు ఎం ఉదయ్ కుమార్, ఆలమూరు సత్య శ్రీనివాస్, ఎం.రామునాయుడు, మానాప్రగడ సాహితీ, బడిగంటి బంగార్రాజు కాంక్షించారు.విద్యార్థుల ప్రతిభను వారు కొనియాడారు.

## మిషన్ వాత్సల్య, మిషన్ శక్తిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

### సంకల్ప అవగాహన సదస్సులో ఐసిడిఎస్ సూపర్వైజర్ తాడ్డి శ్రీదేవి

మెరకముడిదాం,సెప్టెంబర్,11 ప్రభాతవార్త



మిషన్ శక్తి, మిషిన్ వాత్సల్యాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ పర్యవేక్షకురాలు తాడ్డి శ్రీదేవి అన్నారు. గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలోపది రోజుల సంకల్ప అవగాహన సదస్సులో భాగంగా బైరిపురం జెడ్.పి.హెచ్ స్కూల్‌లో సంకల్ప అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ బాల్యవివాహాలు ఎన్నో అనర్ధాలకు దారి తీస్తాయని ఆమె అన్నారు. ఎంఎస్ కె బి.రాములమ్మ, అంగన్‌వాడీ టీచర్స్ ఎస్ రాధ, ఆర్‌సుజాత,ఎం కృష్ణవేణి, బి గౌరమ్మ పాల్గొన్నారు.

## గర్భాం క్లస్టర్ పరిధిలో విద్యా సంవత్సర క్యాలెండర్‌ల పంపిణీ

మెరకముడిదాం,సెప్టెంబర్,11 ప్రభాతవార్త

మండలంలో గర్భాం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల క్లస్టర్ పరిధిలో ఉన్న ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు మరియు ఏపీ మోడల్ స్కూల్లో గురువారం 2025 -26 విద్యా సంవత్సరానికి గాను అకడమిక్ క్యాలెండర్ల పంపిణీ జరిగింది. సిఆర్‌ఎంటిలు ఈ క్యాలెండర్ల ను ప్రతి పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గర్భాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సూర్యనారాయణ, సిఆర్‌ఎంటిలు రాజి నాయుడు, స్వప్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వేడుకగా శానిటరీ ఇన్స్పెక్టర్ బర్తడే సెలబ్రేషన్

సాలూరు సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

సాలూరు మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న శాని టరీ ఇన్స్పెక్టర్ ఎల్.బాలకృష్ణ బర్త్డే వేడుకలు కమీషనర్ టిటి రత్నకుమార్ దగ్గరుండి నిర్వహించడం విశేషం. గురువారం బర్త్డే సెలబ్రేషన్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో కమీషనర్ శానిటరీ ఇన్స్పెక్టర్‌తో కేక్ కట్ చేయించి తినిపించి ఆనందం వ్యక్తపరిచారు.

## ఎల్.కోట సబ్‌స్టేషన్‌లో సాంకేతిక లోపం కారణంగా చీకట్లో మండలం

లక్కవరపుకోట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

మండలంలో గురువారం సాయంత్రం పిడుగులతో కూడిన వర్షం కారణంగా ఎల్ కోట 33 కెవిసబ్ స్టేషన్‌లో కరెంటు ట్రాన్స్ఫర్మర్ కాలిపోయిన కారణంగా మండలంలో అనేక గ్రామాలు రాత్రి 8 గంటల వరకు చీకట్లో మగ్గాయి దీని కారణంగా దోమలు కుట్టి వెలుతురు లేక ప్రజలు ఇబ్బంది పడ్డారు విద్యుత్ అధికారులు విద్యుత్ పునరుద్దరణ పనులు చెప్పటగా ఎట్ట కేలకు కరెంటు రావడం తో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు


### టెండరు నోటీసు
### పాలకొండ నగర పంచాయితీ

ఆర్.సి.నెం.499/2025/e-proc./ఇ1, తేది : 11-09-2025

పాలకొండ నగర పంచాయితీకి చెందిన ఈ దిగువ తెలిపిన పనుల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరబడుచున్నవి.

| | | |
|---|---|---|
| 1 | 15వ ఆర్థిక సంఘం నిధులు,2022-23 (1 పని) | అంచనా కాంట్రాక్ట్ విలువ రూ.2,17,000/- |
| 2 | సాధారణ నిధులు, 2025-26 (11 పనులు) | రూ.24,36,905/- |

| | |
|---|---|
| బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది & సమయం | 12-09-2025, 10.00 AM |
| బిడ్ డౌన్‌లోడ్ ఆఖరు తేది & సమయం | 18-09-2025, 5.00 PM |
| బిడ్ సమర్పించుటకు ముగింపు తేది & సమయం | 18-09-2025, 5.05 PM |

ఇతర వివరములకు కాంటాక్ట్ నెం.98499 44722 కు సంప్రదించి తెలుసుకోవచ్చు.

కమీషనర్
పాలకొండ నగర పంచాయితీ



పంజాబ్ నేషనల్ బ్యాంక్ ... విశ్వాసానికి మరో పేరు ! (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

అస్సెట్ రికవరీ మోనిటరింగ్ బ్రాంచ్ : వైజాగ్, డి.నెం. 30-15-169, 1వ అంతస్తు, కెఎస్ టవర్, సరస్వతి పార్క్ దగ్గర, దాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530020.

### ఉద్దేశించిన అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) ప్రకారం

వీరికి :
**శ్రీమతి అరసాడ నాగజ్యోతి,** భర్త : ఎ. ఆదిశేఖర్, ఫ్లాట్ నెం.202, ఎస్వీ సౌధ, రైతు బజార్ దగ్గర, నరసింహ నగర్, అల్లిపురం, విశాఖపట్నం - 530001. **వేరొక చిరునామా: శ్రీమతి అరసాడ నాగజ్యోతి,** భర్త : ఎ. ఆదిశేఖర్, ప్లాట్ నెం.156, రింగ్ రోడ్డు, కృష్ణరాజుపురం, విజయనగరం - 535002. **శ్రీ అరసాడ ఆదిశేఖర్,** ఫ్లాట్ నెం.202, ఎస్వీ సౌధ, రైతు బజార్ దగ్గర, నరసింహ నగర్, అల్లిపురం, విశాఖపట్నం - 530001. **వేరొక చిరునామా : శ్రీ అరసాడ ఆదిశేఖర్,** ప్లాట్ నెం.156, రింగ్ రోడ్డు, కృష్ణరాజుపురం, విజయనగరం - 535002.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)తో చదువబడే SARFAESI చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(4) & 13(8) ప్రకారం సెక్యూర్డు ఆస్తుల అమ్మకం

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం పంజాబ్ నేషనల్ బ్యాంక్, సర్కిల్ ఆఫీస్ - విశాఖపట్నం వారు జారీ చేసిన **03.02.2023** నాటి నోటీసు మరియు **తేది.12.05.2023న** దిగువ తెలిపిన ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు దిగువ సంతకందారు జారీ చేసిన **తేది.12.05.2023** నాటి స్వాధీనత నోటీసును కూడా చూడుము. సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు/ తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

సెక్యూరిటీల వివరములు

విశాఖపట్నం, జివిఎంసి పరిధి, జోన్-5, రైతు బజార్, అల్లిపురం, నరసింహ నగర్, వార్డు నెం.34, ప్లాట్ నెం.11, ఎస్.నెం.538/6&7, "ఎస్వీ సౌధ" నివాస ఫ్లాట్ మొదటి అంతస్తు నందు డోర్ నెం.45-57-12/4తో గల ఫ్లాట్ నెం.202, **ఆస్తి హద్దులు (స్థలం / భూమి) : తూర్పు :** ప్లాట్ నెం.10లోని ఆస్తి (శ్రీ సాయి నరసింహా టవర్స్), **దక్షిణం :** రోడ్డు, **పడమర :** రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం.12ఎలోని ఆస్తి. **ఆస్తి హద్దులు (ఫ్లాట్) : తూర్పు :** ఖాళీ స్థలం, **దక్షిణం :** కారిడార్, లిఫ్ట్ & ఫ్లాట్ నెం.201 తదుపరి మెట్లు, **పడమర :** ఖాళీ స్థలం, **ఉత్తరం :** ఖాళీ స్థలం.

దీనికి సంబంధించి, పైన పేర్కొన్న నోటీసులలో తెలిపిన విధంగా చెల్లించవలసిన **రూ.37,71,061/-** (అక్షరాల ముప్పై ఏడు లక్షల డెబ్బై ఒక్క వేల అరవై ఒక్క రూపాయలు మాత్రమే) బకాయిలను తాజా వడ్డీ మరియు ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు మరియు ఆ తర్వాత వాటిని సంరక్షించడానికి దిగువ సంతకందారు చేసిన ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు చెల్లించి, దిగువ సంతకందారు నుండి పైన పేర్కొన్న ఆస్తులను విడిపించుకోమని ఇందుమూలముగా మిమ్మల్ని కోరుతున్నాము. ఒక వేళ మీరు పైన పేర్కొన్న మొత్తాలను నిర్ణీత సమయంలోపు చెల్లించకపోతే, బకాయిలను వసూలు చేయడానికి పైన పేర్కొన్న ఆస్తులను విక్రయించడానికి మరియు పైన పేర్కొన్న చట్టం మరియు నియమ నిబంధనల ప్రకారం తగినట్లుగా భావించే ఇతర చర్యలు తీసుకోవడానికి దిగువ సంతకందారు హక్కు కలిగి ఉన్నారు.

తేది : 30-08-2025 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం: విశాఖపట్నం పంజాబ్ నేషనల్ బ్యాంక్

11-9-TERA PAGE 8.qxd:11-9-TERA PAGE 8.qxd 1/1/02 5:52 AM Page 1



# "లిటిల్ హార్ట్స్‌తో " మరిన్ని మంచి చిత్రాలు..



మౌళి తనూజ్, శివానీ నాగరం జంటగా నటించిన "లిటిల్ హార్ట్స్" సినిమా ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చి ఘన విజయాన్నిసొంతంచేసుకుంది. ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. ఆదిత్య హాసన్ నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమాను అద్భుతంగా ప్రమోట్ చేసి నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్స్ బన్నీ వాస్ తన బీవీ వర్క్స్, వంశీ నందిపాటి తన వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా థియేట్రికల్‌గా రిలీజ్ చేశారు. ఈ సినిమా థ్యాంక్స్ మీట్‌ను ఈ రోజు హైదరాబాద్ లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలోనటుడు నిఖిల్ మాట్లాడుతూ, ఈ చిత్రంలో మౌళి ఫ్రెండ్ క్యారెక్టర్‌లో నటించాను. మా మూవీని పెద్ద హిట్ చేసిన ఆడియెన్స్ కు కృతజ్ఞతలు. నేను మ్యూజిక్ డైరెక్టర్ సింజిత్ ఫ్రెండ్స్. మేము కలిసి సినిమా చేయాలని అనుకునేవాళ్లం. "లిటిల్ హార్ట్స్"తో కలిసి వర్క్ చేశాం అన్నారు.నటుడు హరి మాట్లాడుతూ " కిషోర్ క్యారెక్టర్ కు కథలో ఇంపార్టెన్స్ ఇచ్చారు. నాకు మంచి గుర్తింపు వస్తోంది. ఈ టీమ్ లోని వారు మంచి ఫ్రెండ్స్ అయ్యారు అన్నారు.నటి పద్మినీ మాట్లాడుతూ, ఈ చిత్రంలో అంజలిగా మీ ముందుకు వచ్చాను. నేను గతంలో అనేక చిత్రాలకు ఆడిషన్స్ ఇచ్చాను. కానీ చాలాసార్లు రిజల్ట్ ఏంటనేది చెప్పేవారు కాదు. కానీ "లిటిల్ హార్ట్స్" కు ఆడిషన్ ఇచ్చాక అంజలి పాత్రకు తీసుకుంటున్నామని డైరెక్టర్ మార్తాండ్ వెంటనే చెప్పాడు. ఈ రోల్ నాకు దక్కడం సంతోషాన్నిచ్చింది అన్నారు. . "లిటిల్ హార్ట్స్" తర్వాత . హీరోయిన్ శివానీ నాగరం మాట్లాడుతూ, "లిటిల్ హార్ట్స్" సినిమాను మిగతా మీడియాతో పాటు మీమర్స్ బాగా ప్రమోట్ చేస్తున్నారు. మా సినిమాను ఒక్కొక్కరు రెండు మూడు సార్లు చూశామని చెబుతుండటం హ్యాపీగా ఉంది. డైరెక్టర్ సాయి మార్తాండ్ మాట్లాడుతూ, ఈ సినిమాకు ప్రీమియర్స్ నుంచే ప్రేక్షకుల్ని రప్పించింది మౌళి. అతను ఈ సినిమా తర్వాత కాదు సినిమాకు ముందే స్టార్. "లిటిల్ హార్ట్స్" థియేట్రికల్ గా బాగుంటుందని ఫస్ట్ నమ్మింది మౌళి.బన్నీవాస్, వంశీ నందిపాటి గ్రాండ్ గా రిలీజ్ చేశారు. బన్నీవాస్‌రోజూ మా మూవీని ఫాలో చేస్తూ ఎంత కలెక్షన్స్ ఏంటనేది చెబుతూ మమ్మల్ని సంతోషపెడుతున్నారు. అన్నారు.హీరో మౌళి తనూజ్ మాట్లాడుతూ మేము ఊహించిన దానికంటే పెద్ద విజయాన్ని అందించిన ప్రేక్షకులకు థ్యాంక్స్. ప్రీమియర్స్ నుంచే ఆదరణ చూపించారు, మొదటి రోజే 2.5 కోట్లరూపాయల వసూళ్లు వచ్చాయి. అది మా మూవీ బడ్జెట్ కంటే ఎక్కువ. ఒక్క వారం కాదు ఈ వారం వచ్చేవారం..అలా మా మూవీ ప్రదర్శితమవుతూనే ఉంటుంది. ఇకపైనా మీకు నచ్చే చిత్రాలే చేస్తాను, నిర్మాతలకు లాభాలు తీసుకొచ్చే కంటెంట్ తోనే వస్తాను అన్నారు.ఇలాంటి కథను నమ్మి సినిమా చేసిన ఈటీవీ విన్ సాయి కృష్ణ, నితిన్‌ను అప్రిషియేట్ చేయాలి. మేము హీరోలతో వెళ్లాలని అనుకుంటాం,. డైరెక్టర్‌గా సాయి మార్తాండ్ తన ప్రతిభ చూపించాడు. క్లోజ్ షాట్స్ తో తను చేసిన సీన్స్ కొత్తగా ఉన్నాయి. మౌళి గొప్ప స్థాయికి వెళ్తాడు. తన పర్ ఫార్మెన్స్‌తో అందరినీ ఆకట్టుకున్నాడు. శివానీకి కూడా ఇంకా మంచి అవకాశాలు రావాలని కోరుకుంటున్నా. ఆదిత్య హాసన్ తన తొలి చిత్రంతో నిర్మాతగా పెద్ద సక్సెస్ అందుకున్నాడు. బన్నీ వాస్ అన్నతో కలిసి ఈ సినిమా డిస్ట్రిబ్యూట్ చేయడం హ్యాపీగా ఉంది. అన్నారు. నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ బన్నీ వాస్ మాట్లాడుతూ కంటెంట్ బాగున్న సినిమాను తప్పకుండా ప్రేక్షకులు ఆదరిస్తారు అని నమ్మే వాళ్లం మేమంతా. ప్రేక్షకుల మీదున్న ఆ నమ్మకంతోనే "లిటిల్ హార్ట్స్" చేశాం. ఈ రోజు మా అంచనా నిజమైంది. ప్రేక్షకులు "లిటిల్ హార్ట్స్" చిత్రాన్ని బాగా ఆదరిస్తున్నారు. అరవింద్ కూడా మూవీ చూశారు. ఈ చిత్రంతో వచ్చే ప్రతి రూపాయి నాకు కోటి రూపాయలతో సమానం. ఎందుకంటే నా బీవీ వర్క్స్ బ్యానర్ మీద రిలీజ్ చేసిన ఫస్ట్ మూవీ ఇది. బన్నీ యంగ్ టీమ్ ను ప్రిపేర్ చేసుకోండని చెబుతుంటారు. నాకు అలాంటి యంగ్ టీమ్ "లిటిల్ హార్ట్స్" రూపంలో దొరికింది. ఈ సినిమా చూస్తున్నప్పుడే గట్టి సక్సెస్ కొడుతున్నామనే ఫీల్ కలిగింది. ఈ సినిమా నాకు ఇచ్చిన కాన్ఫిడెంట్ తో మరిన్ని చిత్రాలు చేస్తాను. మా వంశీ నందిపాటి ప్రమోషన్, రిలీజ్.. ప్రతిదీ దగ్గరుండి చూసు కున్నా డు. మౌళిని స్క్రీన్ మీద చూస్తూ ప్రేక్షకులు ఈలలు వేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా అంతగా రీచ్ అయ్యాడు మౌళి. . డైరెక్టర్ సాయి నాతో నెక్ట్స్ సినిమా కాకపోయినా ఎప్పుడైనా ఒక మూవీ చేయమని కోరుతున్నా.

# అద్భుతమైన సినిమా అనుభవాన్ని ప్రేక్షకులకు ఇస్తుంది




సూపర్ హీరో తేజ సజ్జా మోస్ట్ ఎవైటెడ్ పాన్‌ఇండియా విజువల్ వండర్ మిరాయ్. ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు పవర్ ఫుల్ పాత్ర పోషించారు. రితికా నాయక్ హీరోయిన్ గా నటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే గ్లింప్స్, టీజర్, ట్రైలర్ మ్యాసీవ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. సెప్టెంబర్ 12న ఈ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా హీరో తేజసజ్జా విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**హనుమాన్ కి ఇప్పటికి మీలో వచ్చిన మార్పు ఏమిటి?**

మార్పు ఏమీ లేదండి. సినిమాకి పడే కష్టంలో ఎలాంటి తేడా లేదు.

**మిరాయ్ లో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

ఒక మామూలు కుర్రాడు తన ధర్మాన్ని తెలుసుకొని, తనకి యోధులు కి ఉన్న అనుబంధాన్ని తెలుసుకుని, ఒక పెద్ద ఆపదని ఆపడానికి తను ఎంత దూరం వెళ్తాడు? తన తల్లి ఆశయం కోసం ఎంత దూరం వెళ్తాడు? ఇతిహాసాల్లో ఉన్న సమాధానం కోసం జర్నీ చేసే క్యారెక్టర్ లో కనిపిస్తాను.

**ఇందులో ఛాలెంజింగ్ అనిపించిన యాక్షన్ బ్లాక్ ఏమిటి?**

మొత్తం దాదాపు 9 యాక్షన్ బ్లాక్ ఉన్నాయి. ప్రతి యాక్షన్ సీక్వెన్స్ దేనికదే చాలెంజ్. ఎన్ని రిస్కులు ఛాలెంజ్లో తీసుకున్న సరే.. ఆడియన్స్ రిలీజ్ రోజు ఎంత థ్రిల్ అవుతారు...అదొక్కటే గుర్తొస్తుంటుంది.

**శ్రీయ, జగపతిబాబుతో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

శ్రియ జగపతిబాబుతో నేను చిన్నప్పుడు కలిసి నటించాను. వాళ్ళందరితో మళ్ళీ ఇప్పుడు కలిసి పని చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**మనోజ్ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

మనోజ్ చాలా పవర్ ఫుల్ క్యారెక్టర్ చేస్తున్నారు. ఒక జీవితాన్ని చూసి వచ్చిన పాత్ర.ఆ పాత్రకిఒక ఫిలాసఫీ ఉంటుంది.

**ట్రైలర్ రిలీజ్ అయిన తర్వాత ఇండస్ట్రీ నుంచి వచ్చిన బెస్ట్ కాంప్లిమెంట్ ఏమిటి?**

చిరంజీవి ఒక పెద్ద మెసేజ్ పెట్టడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. అలాగే నాని అన్న కూడా ఒక మంచి మెసేజ్ పెట్టారు. చాలామంది దర్శకులు ఎన్నో మంచి కాంప్లిమెంట్స్ ఇచ్చారు.

**మిరాయ్ లో శ్రీరాముల వారి నేపథ్యం ఎలా ఉంటుంది?**

మన ఇతిహాసాలతో చాలా ఆర్గానిక్ గా బ్లెండ్ అయిన కథ ఇది.

.మిరాయ్ గురించి ఆడియన్స్ కి ఏం చెప్తారు?

మిరాయ్‌వెరీక్లీన్ ఫ్యామిలీ ఫిలిం. అందరికీ నచ్చే సినిమా అవుతుంది. ముఖ్యంగా పిల్లల్నిఎక్కువగాఆకట్టుకునేసినిమాఅవుతుంది.ఆడిటోరియంఎక్స్పరియన్స్ ఉన్నఫిల్ ఇది. థియేటర్స్ లోఎక్స్ట్రార్డినరీ ఎక్స్పరియన్స్ ఇస్తుంది.

# తెలుసు కదా అక్టోబర్17 విడుదల

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ, శ్రీనిధి శెట్టి, రాశి ఖన్నా, ఎస్ థమన్, నీరజా కోన, టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెలుసు కదా రిఫ్రెషింగ్ స్టైలిష్ లవ్ డ్రామా టీజర్ రిలీజ్ స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ మోస్ట్ ఎవైటెడ్ మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్టైనర్ "తెలుసు కదా" అక్టోబర్ 17న విడుదలకు సిద్ధమవుతోంది. ప్రముఖ స్టైలిస్ట్‌ఫిల్మ్ మేకర్ నీరజా కోన దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం దాని ప్రోమోలతో చాలా బజ్ క్రియేట్ చేసింది. ఫస్ట్ సింగిల్ మల్లికా గంధ మ్యూజిక్ చార్టులలో అగ్రస్థానంలో ఉంది. ఇప్పుడు మేకర్స్ సినిమా టీజర్‌ను రిలీజ్ చేశారు. టీజర్ ఒక ట్రైయాంగిల్ ప్రేమకథను అద్భుతంగా ప్రజెంట్ చేసింది. సిద్ధు పాత్ర రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి పాత్రలతో కాంప్లెక్స్ రిలేషన్ ఆసక్తికరంగా వుంది. "లవ్ యు2" అనే ట్యాగ్‌లైన్ మరింత క్యూరిరియాసిటీని పెంచింది.హ్యాపీ నెస్, లవ్, కాన్ఫ్లిక్ట్, ఎమోషనల్ మూమెంట్స్ తో టీజర్‌అదిరిపోయింది. నీరజ కోన నెరటివ్ ని చాలా మెచ్యూర్ గా ప్రజెంట్ చేశారు. ఫన్, డ్రామాఅద్భుతంగా వర్క్ అవుట్ అయ్యాయి. సిద్ధు జొన్నలగడ్డ డిజే టిల్లు పాత్రకు భిన్నంగా న్యూ ఛార్మింగ్ అవతార్ లో కనిపించారు. చాలా స్టైలిష్‌గా ఆకట్టుకున్నారు. ఇద్దరు హీరోయిన్స్ తో కెమిస్ట్రీ చాలా కొత్తగా వుంది. రాశి ఖన్నా ట్రెడిషినల్ మోడరన్ లుక్స్‌లో కనిపిస్తుంది. శ్రీనిధి శెట్టి పాత్ర కూడా కట్టిపడేసింది. ఇద్దరూ సిద్ధుతో లవ్ మూమెంట్స్ షేర్ చేసుకున్నారు. సిద్ధు ఫ్రెండ్ గా వైవా హర్ష తనదనై హ్యూమర్ తో ఆకట్టుకున్నాడు,టీజర్ లో విజువల్స్ అద్భుతంగా వున్నాయి. జ్ఞాన శేఖర్ జులీ అద్భుతమైన సినిమాటోగ్రఫీ కాపర్ ఫుల్ గా వుంది. ఎస్ థమన్ మ్యూజిక్ న్యూ ఏజ్ లవ్ స్టోరీ మూడ్ ని సెట్ చేసింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణ విలువలు ఉన్నంతగావున్నాయి.టీజర్ సినిమాపై మరిన్ని అంచనాలు పెంచుతుంది.



# ఎప్పటికీ గుర్తుండిపోయే చిత్రం..


నేను నటించిన మంచి సినిమాల్లో ఒకటిగా నిలిచిపోయే చిత్రం నేనెవరు?. దర్శకుడు



చిరంజీవి ఈ కథ నాకు చెప్పినప్పుడు లిటరల్ గా షాక్ అయ్యాను. ఇంత గొప్ప కథను కరెక్ట్ గా తెరకెక్కించగలడా అని సందేహపడ్డాను కూడా. కానీ షూటింగ్ కి వెళ్ళాక కానీ... అతను ఎంత జీనియస్ అన్నది అర్థం కాలేదు. నిర్మాతలు కూడా ఎంతో తపన, నిబద్ధత కలిగిన వ్యక్తులు.వాళ్ళకునేనెవరు? ..చిత్రంతో ఘన విజయం సొంతం కావాలిఅన్నారు !!ఇటీవల కాలంలో చాలా సెలెక్టివ్ గా సినిమాలు చేస్తున్న నటకిరీటి డా:రాజేంద్రప్రసాద ముఖ్య పాత్రపోషించిన నేనెవరు?చిత్రం అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని, దసరా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా ఆడియో, టీజర్ విడుదలకార్యక్రమం హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్ లో ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ మాజీ మేయర్ మాజీ శాసనసభ్యులు ప్రముఖ విద్యావేత్త తీగల కృష్ణారెడ్డి, ప్రముఖ దర్శకులు వి.సముద్ర ముఖ్య అతిధులుగా హాజరైన ఈ వేడుకలో రాజేంద్రప్రసాద్ పాల్గొని, ఈ చిత్రంలో నటించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేసి, దర్శకుడిగా చిరంజీవికి ఉజ్వల భవిష్యత్‌ఉందని పేర్కొన్నారు. నువ్వేకావాలి, ప్రేమించు వంటి సూపర్ హిట్ ఫిల్మ్స్ ఫేమ్ సాయికిరణ్, జోగిని శ్యామలముఖ్యపాత్రల్లో యువ ప్రతిబాశాలి చిరంజీవి తన్నీరు దర్శకత్వంలో సందేశభరిత వినోదాత్మకంగా "నేనెవరు?చిత్రం జై చిరంజీవ మూవీ మేకర్స్ పతాకంపై సరికొండ మల్లిఖార్జున్ సమర్పణలో అండేకర్ జగదీష్ బాబు సకినాన భూలక్ష్మి సంయుక్తంగా నిర్మించారు. ఈ చిత్రంతో వైజాగ్ సత్యానంద్‌శిష్యులుఅభిలాష్,సాయిచెర్రి హీరోలుగా పరిచయమవుతున్నారు. దీపిక సోనాక్షి జబర్దస్త్ రాజమౌళి ఇతర పాత్రలు పోషించారు. రాజేంద్రప్రసాద్ వంటి లెజెండరీ ఆర్టిస్టుతో నేనెవరు? చిత్రం రూపొందించే అవకాశం లభించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని దర్శకనిర్మాతలు అన్నారు.దసరా కానుకగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.

ఇంత గొప్ప చిత్రంలో పార్ట్ అవ్వడం గర్వంగా ఉందని నటీనటులు, యూనిట్ సభ్యులు అన్నారు!! ఈ చిత్రానికి పి.ఆర్.ఒ: ధీరజ్ అప్పాజీ, మాటలు: శ్రీనివాస్, పాటలు: ఎస్.ఎస్.వీరు, మ్యూజిక్: చిన్నికృష్ణ, ఎడిటర్: నందమూరి హరి తారకరామారావు, సినిమాటోగ్రఫీ: నాయుడు ప్రసాద్ కొల్లి, సమర్పణ: సరికొండ మల్లిఖార్జున్, నిర్మాతలు: అండేకర్ జగదీష్ బాబు సకినాన భూలక్ష్మి, రచన దర్శకత్వం: చిరంజీవి తన్నీరు.

# విజయ్ ఆంటోనీ 25వ చిత్రం భద్రకాళి



విజయ్ ఆంటోనీ, అరుణ్ ప్రభు, రామాంజనేయులు జవ్వాజీ, సర్వంత్ రామ్ క్రియేషన్స్, విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్ భద్రకళి గ్రిప్పింగ్ ఇంటెన్స్ ట్రైలర్ రిలీజ్ విజయ్ ఆంటోనీ 25వ చిత్రం భద్రకాలి అతని కెరీర్‌లో మైల్ స్టోన్ గా రూపుదిద్దుకుంటోంది. అరువి ఫేమ్ అరుణ్ ప్రభు దర్శకత్వం వహించిన ఈ నియోనోయిర్ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ సెప్టెంబర్ 19న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. తాజాగా విడుదలైన గ్రిప్పింగ్ ఇంటెన్స్ ట్రైలర్ అదిరిపోయింది. తాత తన మనవడికి జీవిత పాఠాలను నేర్పడంతో ట్రైలర్‌ప్రారంభమవుతుంది. ఆ తర్వాత కథ నేరుగా వెయ్యి కోట్ల రాజకీయ స్కామ్ లోకి వెళుతుంది. ఆ స్కామ్ వెనక ఒక మిస్టీరియస్ మ్యాన్. విజయ్ ఆంటోనీ పాత్రే ఆ పజిల్. సర్వెంట్, పొలిటికల్ ఫిక్సర్, పవర్ ప్లేయర్ అన్నీ అయి కనిపిస్తాడు. కానీ అతని అసలు ఐడెంటిటీ మాత్రం మిస్టరీగానే వుండటం సస్పెన్స్‌ను ఎలివేట్ చేస్తోంది.భద్రకాళి నారేషన్ స్ట్రైట్ ఫార్వర్డ్‌గా కాకుండా, అరుణ్ ప్రభు లేయర్డ్, గ్రిటీగా చూపిస్తూ ఆడియెన్స్‌ని ఎంగేజ్ చేశారు. ట్రైలర్ మొత్తం విజయ్ ఆంటోనీ ప్రెజెన్స్ తో అదిరిపోయింది. అతని కాంప్లెక్స్ పెర్ఫార్మెన్స్ సినిమాకు మెయిన్ పిలర్‌గా ఉంటుందనే హింట్ ఇస్తుంది. టెక్నికల్‌గా కూడా సినిమా స్ట్రాంగ్‌గా ఉంది. షెల్లీ కాలిస్ట్ సినిమాటోగ్రఫీ సినిమాకి గ్రౌండెడ్ టోన్ ఇస్తే, విజయ్ ఆంటోనీ స్వయంగా చేసిన మ్యూజిక్, బీజీఎం స్కోర్‌తో టెన్షన్‌ని పెంచుతుంది. ప్రొడక్షన్ వాల్యూస్ కూడా అంబిషస్‌గా వున్నాయి తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్, రాణా దగ్గుబాటి స్పిరిట్ మీడియాతో కలిసి రిలీజ్ చేయబోతోంది. ఇదే స్ట్రాటజీతో విడుదలైన మార్గన్ బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ట్రైలర్ చూస్తుంటే భద్రకాళ్ళి కేవలం ఒక పొలిటికల్ థ్రిల్లర్ మాత్రమే కాకుండా, పవర్, డెసెప్షన్ చుట్టూ తిరిగే క్యారెక్టర్ డ్రైవన్ జర్నీగా అనిపిస్తోంది. ఈ గ్రిప్పింగ్ ట్రైలర్ తో అంచనాలు మరింతగా పెరిగాయి. నటీనటులు: విజయ్ ఆంటోని, వాగైచంద్రశేఖర్, సునీల్ కృపలానీ, సెల్ మురుగన్, తృప్తి రవీంద్ర, కిరణ్, రినీ బోట్, రియా జిత్తు, మాస్టర్ కేశవ్ సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం అరుణ్‌ప్రభు నిర్మాతరామాంజనేయులు జవ్వాజి (సర్వంత్ రామ్ క్రియేషన్స్) సమర్పకులు విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పొరేషన్ మీరా విజయ్ ఆంటోని .

# 'కాంత' చిత్ర ం రిలీజ్ వాయిదా

మలయాళ హీరో దుల్కర్ సల్మాన్‌కు తెలుగులోనూ సాలిడ్ క్రేజ్ ఏర్పడింది. ఆయన నటించే సినిమాలకు తెలుగులోనూ మంచి ఫాలోయింగ్ క్రియేట్ అయ్యింది. ఇక ఆయన స్ట్రెయిట్ తెలుగు చిత్రాల్లో నటిస్తూ కూడా బిజీగా ఉన్నాడు. అయితే, ఆయన ప్రస్తుతం 'కాంత' చిత్రంతో పాటు డీక్యూ 41 చిత్రంలో నటిస్తూ బిజీగా ఉన్నాడు.'కాంత' సినిమా పూర్తి పీరియాడిక్ డ్రామాగా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ఈ సినిమాలో దుల్కర్ సల్మాన్ పర్ఫార్మెన్స్ మరోసారి ప్రేక్షకులను మెప్పించడం ఖాయమని ఇప్పటికే రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ నిరూపించింది. కాగా, ఈ చిత్రాన్ని తొలుత సెప్టెంబర్ 12న గ్రాండ్ రిలీజ్ చేయాలని మేకర్స్ భావించారు. కానీ, కొన్ని కారణాల వల్ల ఈ సినిమా రిలీజ్ వాయిదా పడినట్లు మేకర్స్ తాజాగా వెల్లడించారు. ప్రేక్షకులకు మరింత మెరుగైన అనుభూతిని కలిగించేందుకు చిత్ర యూనిట్ శ్రమిస్తుందని.. ఇందుకోసం తాము మరికొంత సమయం తీసుకుంటున్నట్లు.. అందుకే 'కాంత' చిత్ర రిలీజ్ వాయిదా వేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఇక ఈ సినిమాలో అందాల భామ భాగ్యశ్రీ బొర్సె హీరోయిన్‌గా నటిస్తుండగా సముద్రఖని మరో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాను సెల్వమణి సెల్వరాజ్ డైరెక్ట్ చేస్తుండగా రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్ ప్రొడ్యూస్ చేస్తున్నారు






# 'కిష్కింధపురి' సినిమా తో సాయికి హిట్ రావాలని కోరుకుంటున్నా : అనిల్ రావిపూడి

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మిస్టీరియస్ అకల్ట్ థ్రిల్లర్ కిష్కింధపురి. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రానికి కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచనాలు పెంచింది. ఈ చిత్రం సెప్టెంబర్ 12న విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. డైరెక్టర్ అనిల్ రావిపూడి, బుచ్చిబాబు సాన, నిర్మాత సుస్మిత కొణిదెల ముఖ్యఅతిధులు హాజరైన ఈ ప్రీరిలీజ్ వేడుకచాలా గ్రాండ్ గా జరిగింది. ప్రీరిలీజ్ ఈవెంట్ లో హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ,ఇక్కడికి విచ్చేసిన ప్రేక్షకులకు, మీడియాకు, నన్ను, సినిమాను ప్రేమించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. ఈ వేడుకకు అతిథులుగా వచ్చిన అనిల్ రాపూడికి బుచ్చిబాబుకి సుస్మితకి ధన్యవాదాలు.

వారు మా సినిమాని సపోర్ట్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ తెలుగు ఆడియన్స్ కి ఒక కొత్త ఎక్స్పీరియన్స్ ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ సినిమాని చాలా హార్డ్ వర్క్ చేసి చేసాం. కిష్కింధపురి సెప్టెంబర్ 12న మీ ముందుకు వస్తోంది. భయ పెట్టడం కూడా ఒక ఆర్ట్. ఈ సినిమాతో ఆడియన్స్ ని భయపెడతాం. ఆడియన్స్ కు ఒక మంచి విజువల్, సౌండ్ ఎక్స్పీరియన్స్ తో పాటు ఒక మంచి కథ చూశామనే శాటిస్ఫాక్షన్ ఉంటుంది. అద్భుతమైన కథ చేసిన మా డైరెక్టర్ కౌశిక్ గారికి థాంక్యూ సో మచ్. కౌశిక్ ఈ సినిమాతో చాలా మంచివి స్థాయికి వెళ్తారు. చిన్మయి గ్రేట్ విజువల్స్ ఇచ్చారు. చైతన్ భరద్వాజ్ తన మ్యూజిక్ తో బద్దలు కొట్టేశారు. సెప్టెంబర్ 12న థియేటర్ దద్దరిల్లిపోతుంది. ఫస్ట్ ఫ్రేం నుంచి లాస్ట్ ఫ్రేమ్ వరకు ఆడియన్స్ లీనమైపోతారు. ఒక సినిమాకి ఎంతోమంది కష్టం ఉంటుంది. ఎన్నో కలల తోటి చాలా కష్టపడి ఒక సినిమా చేస్తాం. మీ అందరికీ ఒక మంచి ఎక్స్పీరియన్స్ ఇవ్వాలనుకుంటాం. మీరందరూ మా టీమ్ అందర్నీ సపోర్ట్ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మా సినిమానే గూస్ బంప్. కిష్కింధపురి మీ అందరికీ దద్దరిల్లిపోయే ఎక్స్పీరియన్స్ ఇస్తుంది. నేను చాలామంది ప్రొడ్యూసర్స్ చూశాను. సాహు గారు చాలా మంచి ప్రొడ్యూసర్. ఇంత మంచి ప్రొడ్యూసర్ ఇండస్ట్రీలో ఉండాలి. మాలాంటి వాళ్ళకి ప్రోత్సాహం ఉంటుంది. పది మంచి సినిమాలు వస్తే ఇండస్ట్రీ బాగుంటుంది. ఆయన నాతో ఒక కమర్షియల్ సినిమా తీయాలని కోరుకుంటున్నాను. అర్చన గారు చాలా సపోర్ట్ చేశారు. ఈ టీంకు సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. అనుపమ నేను రాక్షసుడు తో మంచి హిట్ కొట్టాం. అందరూ రాక్షసుడు 2 ఎప్పుడు అని అడిగారు. కానీ దానికి మించిన సినిమా చేసాం. అదే కిస్కిందపురి. ఈ సినిమా చూశాక కిష్కింధపురి 2 ఎప్పుడని అడుగుతారు

. అంత కాన్ఫిడెంట్ గా ఉన్నాము. ఈ సినిమాని అందరూ సపోర్ట్ చేసి ఒక మంచి స్థాయిలో నిలబెట్టాలని కోరుకుంటున్నాను. నేను ఇండస్ట్రీకి వచ్చి పదేళ్ల అయింది. చాలా హ్యాపీగా ఉంది. చాలా గర్వంగా ఉంది. కొంచెం వెలితిగా కూడా ఉంది. అది కిష్కింధపురి తీరుతుందని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మీ అందరి సపోర్ట్ తో అది అవుతుందని గట్టిగా నమ్ముతున్నాను. డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ... ఈ సినిమా ప్రమోషన్స్ తో కూడా భయపడుతున్నారు. డైరెక్టర్ కి ఆల్ ది వెరీ బెస్ట్. అనుపమ డిఫరెంట్ జానర్స్ ట్రై చేస్తున్నారు. సాయి చాలా వెరీ హార్డ్ వర్కింగ్ మెంటాలిటీ ఉన్న హీరో. తను ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న బిగ్ సక్సెస్ ఈ సినిమాతో రావాలని కోరుకుంటున్నాను. నిర్మాత సాహు గారితో నాకు ఎనిమిదేళ్లుగా జర్నీ. ఆయనతో కలిసి భగవంతుకేసరి సినిమా చేశాను. మేము కలిసి చేసిన ఫస్ట్ సినిమానే మా జీవితంలో ఒక మెమొరబుల్ మూవీ అయింది. ఇప్పుడు చిరంజీవి గారితో సినిమా ఆయన నిర్మాణంలోనే చేస్తున్నాను. మా సినిమా రిలీజ్ అయిన సక్సెస్ అయ్యే ముందే కిష్కింధపురి సినిమా హిట్ అయి నాకు మంచి గిఫ్ట్ ఇస్తారని కోరుకుంటున్నాను. నాకు హారర్ సినిమాలు అంటే భయం. కానీ ఈ సినిమా మా నిర్మాత సాహు గురించి చూస్తాను. అందరికీ ఆల్ ది బెస్ట్. డైరెక్టర్ బుచ్చిబాబు సాన మాట్లాడుతూ, అందరికి నమస్కారం. సాహు ఎప్పుడూ సినిమా గురించే మాట్లాడుతుంటారు. సాయి సినిమా కోసం చాలా కష్టపడతారు. ఈ సినిమా రాక్షసుడులానే పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను.

అనుపమ ఒక సినిమా ఒప్పుకున్నారంటే కచ్చితంగా అందులో కంటెంట్ ఉంటుందని నమ్మకం. డైరెక్టర్ చాలా కాన్ఫిడెంట్ గా మాట్లాడారు. కచ్చితంగా హిట్ అవుతుందనే నమ్మకం ముందే వచ్చేస్తుంది. ఈ సినిమా హిట్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ, అందరికి నమస్కారం. సాహుతో ఇది నాకు రెండో సినిమా. వారి ప్రొడక్షన్లో పని చేయడం చాలా ఆనందంగా ఉంటుంది. చాలా మంచి ఫుడ్ పెడతారు. సినిమాని ద బెస్ట్ క్వాలిటీ తో తీస్తారు. డైరెక్టర్ అద్భుతంగా తీశారు. ఈ సినిమాకి ప్రతి ఒక్కరు చాలా హార్ట్ వర్క్ చేశారు. అది మీకు స్క్రీన్ మీద కనిపిస్తుంది. సాయితో ఇది నా సెకండ్ ఫిలిం. మేము కలిసి చేసిన ఫస్ట్ సినిమా రాక్షసుడు చాలా పెద్ద హిట్ అయింది. ఆ సినిమాలో ఒక డిఫరెంట్ సాయి ని చూశారు. ఈ సినిమాలో కూడా అంత డిఫరెంట్ గా ఉంటుంది. రాక్షసుడు లాగే ఇది కూడా మంచి హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను. తప్పకుండా అందరూ థియేటర్స్ లో సినిమా చూడాలని కోరుకుంటున్నాను ప్రొడ్యూసర్ సాహు గారపాటి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. సుస్మితకి, బుచ్చిబాబు గారికి, అనిల్ రావు పూడి గారికి థాంక్యూ సో మచ్. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. హారర్ సినిమాలో చాలా వస్తుంటాయి. కానీ ఇందులో హారర్ ఎలిమెంట్స్ తో పాటు ఒక బ్యూటిఫుల్ సోల్ ఉంది. సౌండ్ ఎఫెక్ట్స్ విజువల్ ఎఫెక్ట్స్ అన్ని టెక్నికల్ చాలా పర్ఫెక్ట్ గా ఉంటుంది. సినిమా హాలీవుడ్ మూవీ స్టాండర్డ్ లో ఉంటుంది. సినిమా మీద పూర్తి నమ్మకం ఉంది. అందుకే షోస్ ముందే ప్లాన్ చేస్తున్నాం. మాతో పాటు మిరాయ్ సినిమా కూడా వస్తుంది. తేజ, టీంకి ఆల్ ది బెస్ట్.